ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 67, పేజీలు : 10+6 వెల : 6.50



కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరుతున్న మాజీ సిఎంలు 13లో

50శాతం పూర్తయిన అయోధ్య రామాలయం


# వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు



### ముస్లిం మైనార్టీ విద్యార్థుల కోసం రూ.75 కోట్లతో 5 గురుకుల పాఠశాలలు

### గుంటూరులో గత ప్రభుత్వహయాంలో నిలిచి పోయిన క్రైస్తవ భవనం నిర్మాణం పూర్తికి చర్యలు: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వక్ఫ్ బోర్డుల ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా ప్రత్యేక కార్యచరణను చేపట్టింది.పభుత్వ ఉప ప్రణాళిక ద్వారా మైనార్టీల సంక్షేమానికి నిధులు అధికంగా సమకూరతాయని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.మైనార్టీ వర్గాలఉప ప్రణాళిక రూపకల్పనకు అనుగుణంగా అధికారులు చర్యలను వేగవంతంగా చేపట్టాలని జారీ చేసారు.ఆ మేరకు మైనార్టీ సంక్షేమశాఖ తెలిపిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి అధికారులతో ఆయా సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ భూములు,ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విజయవాడ,గుంటూరు పరిసర ప్రాంతాల్లో హాజ్‌హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సీఎం జగన్మోహనరెడ్డి ఎదుట ప్రవేశపెట్టారు.ఈ ప్రతిపాదనపై సీఎం జగన్మోహనరెడ్డి సానుకూలరీతిలో స్పందిస్తూ కచ్చితంగా హౌస్ నిర్మిస్తామని తెలిపారు.ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు. హాజ్ కమిటీలు, వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో జాప్యం ఉండకూడదన్నారు. కమిటీల ఏర్పాటు దిశలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన రుణ,రాయితీ పథకాలను వారికే అందజేయాలన్నారు.ఆయా పథకాలకు సంబంధించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వం గుంటూరులో నిర్మాణం చేపట్టి, అర్ధాంతరంగా నిలిపివేసిన క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. అసంపూర్ణంగా వున్న ఈ భవన నిర్మాణాన్ని చేపట్టి,పూర్తి చేయాలన్నారు. ట్రిబ్యునల్ ద్వారా సమస్యలను తక్షణం పరిష్కరించుకోవాలన్నారు.వైఎస్సార్ జగనన్న సమగ్ర భూసర్వేతోపాటు వక్ఫ్ భూముల సర్వే జరగాలన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 500 ఎకరాల వక్ఫ్‌బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకున్నామని అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఇతరుల స్వాధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. మైనార్టీశాఖలో ఖాళీ పోస్టుల వివరాలను అధికారుల నుంచి సీఎం తెలుసుకుంటూ ఆయా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉద్యోగాల నియమాకానికి సంబంధించి ఆర్థిక శాఖ అధికారులతో సమావేశమై, అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్నారు.మైనార్టీలకు ఇబ్బందికరంగా మారిన అంశం తగిన స్మశాన వాటికలు లేక పోవడమన్నారు.మైనార్టీలకు ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి సమక్షంలో బిజెపిలో చేరుతున్న మాజీ సిఎం కిరణ్‌కుమార్ రెడ్డి

# మాజీ సిఎం కిరణ్ బిజెపిలోకి

### పార్టీలోకి ఆహ్వానించిన కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ నిర్మాణం, పేదరిక నిర్మూలన కోసం భారతీయ జనతా పార్టీ చేస్తున్న కృషి నచ్చడంతోనే ఆ పార్టీలో చేరినట్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఢిల్లీ లోని భారతీయ జనతాపార్టీ కేంద్ర కార్యాలయంలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి, ఆ పార్టీ ముఖ్యనేతలు అరుణ్‌సింగ్ లక్ష్మణ్ సమక్షంలో కిరణ్‌కుమార్‌రెడ్డి కాషాయి కండువా వేసారు.ఈ సందర్భంగా ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ కిరణ్‌కుమార్‌రెడ్డి భారతీయ జనతాపార్టీలో చేరి రాజకీయాల్లో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నారన్నారు. దీంతో ఏపీలో తమ పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి. 2010-14 మధ్య ఆయన ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా పనిచేసారు. బిజెపి పార్టీలో చేరిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సహా పార్టీ కార్యకర్తల అమోఘమైన కృషివల్లే భారతీయ జనతా పార్టీ బలీయమైన శక్తిగా తయారైందన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్‌లో అలాంటి పరిస్థితి లేదన్నారు. అక్కడ పార్టీ పటిష్టత,కార్యచరణపై నాయకులతో కనీస చర్చ కూడా ఉండదని కిరణ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. తప్పనిసరి పరిస్థితుల్లో కాంగ్రెస్‌తో తమ కుటుంబానికి ఆరు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకున్నట్లు చెప్పారు.అధిష్టానం తప్పుడు నిర్ణయాలతో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిందన్నారు.రాష్ట్ర విభజన తరువాత ఏపీలో పార్టీ నాయకత్వం చెల్లాచెదురైంది.ఎవరి నాయకత్వంలో పనిచేయాలో తెలియని అయోమయం ఏర్పడిందన్నారు. భారతీయ జనత పార్టీ ఎదిగే కొద్ది కాంగ్రెస్ నాయకత్వం దిగజారుతూ వచ్చిందన్నారు.పరిస్థితులు, పరిణామాలను అర్ధం చేసుకుని కాయకల్ప చికిత్స చేసుకోవడంలో ఆపార్టీ విఫలమైందన్నారు. వాస్తవాలు గ్రహించకుండా మేం చేసిందే సరైన ≫2

# ప్రజల నెత్తిన రూ.10 కోట్ల కుచ్చుటోపీ

### చిత్తూరులో బోర్డు తిప్పేసిన ఎఆర్‌టి సంస్థ

### లబోదిబోమంటున్న బాధితులు

**చిత్తూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని ప్రజల నెత్తిపై మరో మాయదారి ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ 10 కోట్ల రూపాయల మేరకు కుచ్చుటోపి పెట్టింది. తమ సంస్థలో డిపాజిట్లు చేసిన వారికి అధిక మొత్తంలో వడ్డీ ఇస్తామని చెప్పిన ఆ సంస్థ




చిత్తూరులో బోర్డు తిప్పేసిన సంస్థ

ప్రజల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి ఊడాయించింది. గత నెల రోజులుగా సంస్థలో విధులు నిర్వహించే సిబ్బంది కన్పించకపోవడం, సంస్థ కార్యాలయంకు తాళాలు వేసి వుండటంతో తాము మోసపోయామని ఆలస్యంగా గుర్తించిన బాధితులు నోర్లు బాదుకొంటున్నారు. ఎలాగైనా తమను మోసం చేసిన సంస్థ నిర్వాహకులను పట్టుకొని తాము డిపాజిట్ చేసిన మొత్తాలను తమకు తిరిగి ఇప్పించాలని బాధితులు న్యాయ పోరాటం ప్రారంభించారు. ఈ మేరకు చిత్తూరు ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం బాధితులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమను సంస్థ నిర్వాహకులు, సిబ్బంది ఎలా మోసం చేశారనే విషయాలను వివరించారు. తమ సంస్థ ≫2

# ఇక జనంలోకి జగనన్న సైన్యం



### ఎంపి విజయ సాయి రెడ్డి

**విశాఖపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నుంచి సీఎం సైనికులుగా పార్టీ పదాతీదళం ప్రతి ఇంటికి వెళ్లనుందని రాజ్యసభ సభ్యులు వైఎస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు 175 నియోజకవర్గాల్లో ఏడు లక్షల మందితో వైఎస్ఆర్‌సిపీ పదాతీదళం ప్రతి ఇంటికి వెళ్లడం ద్వారా ఐదు కోట్ల మంది ప్రజలతో మమేకం కానున్నారని చెప్పారు. ఐదు ప్రశ్నలతో ప్రజామద్దతు పుస్తకంలో వివరాలు నమోదు చెయ్యనున్నారని వెల్లడించారు. **వైద్య ఆరోగ్య చరిత్రలో గొప్పమార్పునకు శ్రీకారం:** సామా ≫2

# యేడాదిలో అధికారంలోకి



శుక్రవారం నెల్లూరులో జరిగిన పార్టీ జోన్-4 సమీక్షలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

### ముఖ్యమంత్రి పతనానికి ఎమ్మెల్సీ ఎన్నికలే నాంది

### దమ్ముంటే సెల్ఫీ-చాలెంజ్ స్వీకరించాలి

### పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థానం దక్కుతుంది

### టిడిపి అధినేత చంద్రబాబు

**నెల్లూరు, ఏప్రిల్ 7ప్రభాతవార్త-విద్య:** మరో యేడాదిలో రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో తాము తప్పక విజయం సాధించి అధికారంలోని రానున్నామని ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని ఎస్పీజిఎస్ కళాశాల మైదానంలో నిర్వ హించిన పార్టీ జోన్-4 సమీక్షా సమావేశంలో చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రానికి కేన్సర్ గడ్డలాంటివాడు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మన శరీరంలో కేన్సర్‌వ్యాధి వస్తే దేహం మనదైనా ఆపరేషన్ చేయక తప్పదని, అలాగే బాగుపడాలంటే జగన్‌ను ఇంటికి పంపకతప్పదన్నారు. ప్రజాధనంతో గౌరవ వేతనాలు ఇస్తూ వాలంటీరు వ్యవస్థను పార్టీకోసం పనిచేయించుకుంటే చూస్తూ ఊరుకోబోమన్నారు. రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతుందన్నారు. కూలీలు, రైతులు, పేదలు, మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి, వర్తకులు, వ్యాపారులు ఇలా అన్ని వర్గాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బటన్ నొక్కుతూ పేదలకు ఇచ్చేది రూ.100, కానీ వారివద్దనుండి రూ.10,000లు లాకుంటున్నారని ఎద్దేవా చేశారు. దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రముఖ్యమంత్రి జగన్ ఇప్పటికే 10లక్షల 50వేల కోట్ల అప్పును తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తిపై రూ.2లక్షల అప్పు ఉన్నట్లేనని స్పష్టంచేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రానిది మూడవ స్థానమని, కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండవ స్థానంలో ఉందన్నారు. బాదుడే బాదుడు పేరుతో ప్రజలకు నరకం చూపిస్తున్నారని, ≫2

# 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం

**విజయవాడ,ఏప్రిల్ 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమానికి శుక్రవారం నుంచి అధికార వైకాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని మంత్రులు, ఎంఎల్ఎలు,ఎంఎల్సీలు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడులక్షలమంది గృహసారధులను వైకాంగ్రెస్‌పార్టీ ఈ కార్యక్ర ≫2

# 'అనంత'లో పేలుడు ఒకరు మృతి

### తునాతునకలైన శరీరం

**అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం నగరంలోని ఆర్టిఓ కార్యాలయం సమీపంలో శుక్రవారంజరిగిన పేలుడులో సతీష్‌అనే వ్యక్తిమృతి చెందాడు.ఈ పేలుడులో సతీష్ శరీరం పూర్తిగా ≫2



శుక్రవారం లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న సినీ నటుడు బాలకృష్ణ

# 800 కి.మీకి చేరిన లోకేష్ పాదయాత్ర

### మర్తాడు వద్దే చీనీ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పుతానని హామీ

### పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలకృష్ణ 2లో




08-04Pg2exHMNWJQE:Layout 1 4/8/23 12:32 AM Page 1




శుక్రవారం అసోంలోని కజిరంగా నేషనల్ పార్కులో రాష్ట్రపతి ముర్ము

# యేడాదిలో అధికారంలోకి

≫ వైకాపా అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో 7సార్లు కరెంటు చార్జీలు, 3సార్లు ఆర్టీసీ చార్జీలు, పెట్రో, డీజిల్,గ్యాస్ ధరలు దేశంలోనే అధిక స్థాయిలో ఉన్నాయన్నారు. సంక్షేమాలను రాష్ట్రంలో మెట్టమొదటగా ప్రవేశపెట్టిన ఘనత తమ పార్టీకే దక్కుతుందన్నారు. తమ నాయకులు అన్న నంద మూరి తారకరామారావు ఆధ్వర్యంలో 2 రూపా యల కిలోబియ్యం వంటివి ప్రవేశ పెట్టామన్నారు. రానున్న రోజుల్లో ఎన్‌టిఆర్ జయంతి ఉత్సవాలను సుమారు 100కుపైగా ప్రాంతాల్లో నిర్వహించి నివా ళులు అర్పించనున్నామన్నారు. రాజశేఖర్‌రెడ్డి కుమారుడిగా ఎన్నికల్లో గెలిచిన జగన్ ఆరోగ్యశ్రీని ఆటకెక్కించారన్నారు. కళ్యాణమస్తు, చంద్రన్న బీమా, పేదలకు నాణ్యమైన భోజనాన్ని అందించే అన్నా క్యాంటీన్లు, పేదల పెన్షన్ వంటి వాటిని నిలుపుదల చేశారన్నారు. మాట ఇవ్వటం మడమ తిప్పటం జగన్‌కు పరిపాటి అని, అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా సిపిఎస్ రద్దుచే యాలని, సంపూర్ణమద్యపానం చేస్తామని హామీ ఇచ్చి కల్తీ మద్యాన్ని వందలరెట్లు అధిక ధరలతో విక్రయాలు చేస్తూ ప్రజా జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. మా నమ్మకం జగన్ కాదని రాష్ట్రానికి పట్టిన దరిద్రం జగన్ అని తెలిపారు. వై నాట్ కుప్పం, వై నాట్ 175 అంటూ ప్రగల్బాలు పలికిన జగన్‌కు గ్రాడ్యుయేట్ ఎన్నికలు తగిన బుద్ధి చెప్పాయన్నారు. వైకాపా పతనం ఎమ్మెల్సీ ఎన్నికలతోనే ప్రారంభమైం దన్నారు. ప్రజలు, విద్యావంతులు తమతోనే ఉన్నారు అనేందుకు పులివెందుల, తూర్పురాయలసీమ, వంటి ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకోవటమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. రా ష్ట్రంలో గన్ కల్చర్, మారక ద్రవ్యాల కల్చర్ పెరుగుతుందని దీనిని నివారించాల్సిన ప్రభుత్వం వాటిని పెంచి పోషిస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమితో జగన్ నేలమీద ఉన్నట్లు మాట్లాడుతున్నారని, 175 స్థానాల్లో వైకాపా చిత్తుగా ఓడిపోయేందుకు అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. తమపాలనలో ప్రారంభించిన అనేక ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ వారిఫోటోలు వేసుకునే దుస్థితిలో వైకాపా ఉండడం హాస్యాస్పదమన్నారు. పార్టీకోసం కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో సముచిత స్థానం దక్కుతుందని, రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పోరాడా లన్నారు. గత ఎన్నికల్లో తమకు అండగా నిలిచిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రెండు నెలలకు ఓ మారు ఇలా సదస్సులు, సమావేశాలు నిర్వహించి నాయకులకు, కార్యకర్తలు మరింత దగ్గరగా ఉంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరిగే ఎన్నికలు అభివృద్ధి ఎంతో కీల కమని అందరూ కష్టపడి పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దమ్ముంటే సెల్ఫీచాలెంజ్ రావాలని కోరారు. నెల్లూరు నగరంలో ఆయన హయాంలో నిర్మించిన పేదల ఇళ్ల వద్ద ఆయన తీసుకున్నట్లుగానే ముఖ్యమంత్రి కూడా నిర్మించిన ఇళ్లముందు సెల్ఫీ తీసుకుని పంపించాలన్నారు. ముఖ్యమంత్రి అ సమర్థ పాలన అందరికి తెలిసేలా ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మలివిడతగా ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజెరపు అచ్చెన్నా యుడు, నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీదా రవిచంద్ర, అబ్దుల్‌అజీజ్, ఆనం వెంకట రమ ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక చర్యలు

≫ కొత్త స్మశాన వాటికలు ఏర్పాటు చేయాల న్నారు. ఇమామ్‌లు,మౌజమ్‌లు,పాస్టర్లకు సకాలం లో గౌరవ వేతనాలు చెల్లింపులు జరగాలన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం కోసం కొత్త దరఖా స్తులు వచ్చినట్టు అధికారులు సమాచారం అందిస్తు న్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ విద్యార్థుల వసతి గృహాలు అద్దె భవనాలలో కొనసాగు తున్నట్లు అధికారులు తెలిపిన సమాచారంపై సీఎం జగన్మోహనరెడ్డి స్పందిస్తూ ఈ హాస్టళ్లకు సొంత భవనాల నిర్మాణం జరగాలన్నారు. రూ.75కోట్లతో 5 గురుకుల పాఠశాలలు, రెండు వసతి గృహాలు ఏర్పాటు చేస్తున్నట్టు వాళ్లనాన్నారు. కల్పించాలని అవసరాలు వేయాలన్నారు. మైనార్టీ శాఖలో పెండింగ్ సమస్యలపై పూర్తి స్థాయిలో నివేదికను ఇవ్వా లన్నారు. మైనార్టీ యువకుల్లో,విద్యార్థుల్లో నైపు ణ్యాభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. వారిలోని నిపుణతను గుర్తించి,ఆ రంగంలో వారు మరింతగా రాణించే దిశలో చర్యలు చేపట్టాల న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల సేవలను వినియోగించుకో వాలన్నారు. కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు పనులపై అధికారులు దృష్టి పెట్టి పని చేయాలన్నారు. నాడు,నేడు తరహాలో ఈ పనులు చేపట్టాలన్నారు.కర్నూలులో వక్ఫ్ ట్రిబ్యూనల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు వేగవంతం చేసా మన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల ప్రయోజ నాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోం దన్నారు. ఇందులో భాగంగా వారికి ఆర్థిక గాను, సామాజికంగా సమున్నత స్థానాన్ని కల్పించ చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వారికి ఉపాధి దిశలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోం దన్నారు. రాష్ట్రం వక్ఫ్ ఆస్తులను కాపాడే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిం దన్నారు. వక్ఫ్ ఆస్తులను ఆక్రమాకాంతం చేసే దిశలో వ్యవహరించిందన్నారు. మైనార్టీలను ఎంత మాత్రం పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం ఈ రెం డేళ్లకాలంలో మైనార్టీలకు అండగా నిలిచిందన్నారు. అధికారులు వక్ఫ్ భూములపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సం రక్షణలో భాగంగా ఆయా భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు కార్యాచరణను చేయాలన్నారు. ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. అకాడమీని ఎలా అభివృద్ధి చేయాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పాఠశాలల నిర్మాణాలు మైనార్టీ శాఖ ఐదేళ్లలో చేయాలన్నారు. మైనార్టీ సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందన్నారు. పరిరక్షణ, మజీదులు, ఇమామ్,మౌజమ్‌లకు గౌరవ వేతనం,ఇతరంశాలపై మైనార్టీ సంక్షేమశాఖ అధికారులకు సీఎం జగ్మో హనరెడ్డి కీలక ఆదేశాలు జారీ చేసారు.

# 800 కి.మీకి చేరిన లోకేష్ పాదయాత్ర

**అనంతపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త బ్యూరో :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం నాటికి 800 కిలోమీటర్లకు చేరుకుంది. అనంత పురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం, మర్తాడు గ్రామం వద్ద పాదయాత్ర 800 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా శిలా ఫలకాన్ని నారా లోకేష్ ఆవిష్కరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మర్తాడు గ్రామం వద్దే చీనీ ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పాలని నిర్ణయించుకున్నట్లు నారా లోకేష్ తెలిపారు. యువ గళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం మర్తాడు వద్ద నుంచి గార్ల దిన్నె వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో నారా లోకేస్‌కు మద్దతుగా సినీ నటుడు బాలకృష్ణ కూడా పాల్గొ నడంతో కార్యకర్తలు, అభిమానుల్లో జోష్ వచ్చింది. దారి వెంట భారీ ఎత్తున ప్రజలు పాదయాత్రలో పాల్గొని నారా లోకేష్‌తో సెల్ఫీ తీసుకున్నారు. పాదయాత్ర టీడీపీకి జోష్ నింపే విధంగా జరుగుతుండటంతో కార్యకర్తలు ఆనందంలో ఉన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్, ఎమ్మెల్యే బాలకృష్ణతోపాటు టీడీపీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, శింగ నమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు, శింగన మల టీడీపీ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ, తాడిపత్రి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అస్మిత్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గంజాయి వద్దు బ్రో.. :** యువనాయకుడు నారా లోకేష్ పాదయాత్రలో ఎమ్మెల్యే బాలకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో గంజాయి వద్దు బ్రో.. అని రాసి ఉన్న టోపీలను పాదయాత్రలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ధరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగానారా లోకేష్ మాట్లాడుతూ.. జగన్ పాలనలో గంజాయి ఎక్కువైందని, తిరుమలలో కూడా గంజాయి దొరుకుతోందని, యువత నాశనం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో 40వేల కోట్ల విలువ విలువ చేసే గంజాయిని తగలబెడితే.. ఇప్పుడు ఏకంగా వైసీపీ నాయకులే గంజాయి పంటలు వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాను పాదయాత్ర చేస్తుండగా చంద్రగిరిలో ఓ తల్లి వచ్చి తన కుమార్తె గంజాయికి బానిస అయిందని చెప్పిన సంఘటన నన్ను కలిచి వేసిందన్నారు. అందుకే గంజాయికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేయాలని నిర్ణయించుకున్నట్లు నారా లోకేష్ తెలిపారు. పాద యాత్రలో భాగంగా గార్లదిన్నెలో జరిగిన భారీ బహిరంగ సభలో యువనేత నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వ పాలనపై విరుచుకు పడ్డారు. వైసీపీ పాలనను పెకిలించి టీడీపీని గెలిపించాలని టీడీపీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:07/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 827573
2nd Prize Rs.7000/- 51534
3rd Prize Rs.3500/-
11476 16203 20172 28439 34381
37630 42080 51811 62510 77239
4th Prize Rs.200/-
1266 1545 1782 2244 3880 4171 6234
9012 9026 9515
5th Prize Rs.100/-
0428 1671 3636 4188 4673 5689 6638
6699 6856 7828
6th Prize Rs.50/-
0388 1604 3141 4495 5842 7083 8597
0452 1740 3201 4527 5883 7137 8611
0507 1884 3257 4662 5902 7261 8632
0532 2056 3514 4744 5994 7363 8828
0544 2063 3626 4809 6205 7448 8859
0776 2083 3638 4831 6435 7638 8922
1012 2230 3767 4908 6559 7678 9020
1215 2330 3863 4915 6644 7747 9225
1223 2430 3891 5147 6750 7762 9234
1313 2440 3992 5316 6854 7849 9326
1406 2496 4060 5332 6897 7870
1425 2554 4094 5339 6961 8014
1450 2827 4110 5520 6983 8089
1461 2875 4231 5718 7010 8309
1518 3079 4293 5776 7017 8345

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 941485
2nd Prize Rs.7000/- 67226
3rd Prize Rs.3500/-
01218 15587 20938 28839 30601
34025 35193 40437 45932 97561
4th Prize Rs.200/-
0032 0696 3053 3266 3979 6457 6578
6872 7853 8974
5th Prize Rs.100/-
1876 2400 2443 3594 3597 3919 7413
7524 8079 8501
6th Prize Rs.50/-
0044 1342 2639 3534 5582 7221 9268
0100 1561 2707 3666 5651 7715 9295
0129 1645 2712 3673 5782 7794 9444
0165 1678 2855 3720 5841 7795 9497
0228 1693 2901 3878 5902 7825 9519
0399 1795 2918 3941 5995 7907 9585
0560 1819 3175 3994 6112 8197 9611
0886 1862 3213 4179 6175 8297 9615
0964 1912 3281 4405 6652 8564 9731
0978 2020 3292 4436 6686 8933 9754
1241 2305 3335 4822 6737 8989
1266 2313 3380 5078 6745 8993
1273 2414 3497 5505 6792 9017
1277 2465 3508 5514 6866 9049
1299 2586 3526 5579 6976 9157

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:07/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 655134
2nd Prize Rs.7000/- 15823
3rd Prize Rs.3500/-
09392 13099 23367 24061 25203
55408 62827 65292 74787 77704
4th Prize Rs.200/-
0409 0728 1387 2507 3540 3760 4007
7291 8396 8606
5th Prize Rs.100/-
2208 3562 3843 5357 5765 5829 7032
7644 8448 9821
6th Prize Rs.50/-
0304 1021 2625 4490 6137 7678 8985
0347 1081 2676 4589 6222 7747 9100
0357 1132 2936 4600 6548 7913 9244
0429 1350 3081 4675 6556 7988 9269
0456 1494 3202 4698 6560 7998 9420
0513 1527 3225 4813 6634 8098 9465
0626 1573 3277 4822 6716 8167 9684
0632 1599 3308 4926 6847 8171 9779
0637 1669 3410 4937 7009 8236 9798
0694 1868 3504 4960 7088 8379 9872
0730 1951 3570 5140 7096 8605
0732 2025 3613 5404 7177 8662
0778 2090 3698 5775 7190 8811
0968 2100 3829 5941 7523 8818
1018 2535 3938 5944 7659 8936

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 943628
2nd Prize Rs.7000/- 17018
3rd Prize Rs.3500/-
05859 14352 25171 34901 43106
48520 67513 69414 75506 83492
4th Prize Rs.200/-
1812 2120 2565 2994 4003 4293 5547
5714 5792 7986
5th Prize Rs.100/-
1165 2776 2879 3210 3651 4351 4372
4679 6388 8639
6th Prize Rs.50/-
0036 1394 3118 4707 6646 7877 9108
0152 1482 3156 4904 6881 7928 9217
0185 1743 3211 4997 7080 8101 9429
0326 1837 3504 5055 7142 8116 9464
0429 1893 3529 5148 7183 8222 9504
0512 1912 3539 5153 7223 8409 9537
0550 2061 3796 5189 7243 8461 9671
0670 2190 3839 5205 7289 8513 9711
0692 2374 3876 5329 7365 8551 9835
0956 2791 3950 5351 7374 8567 9913
1083 2871 4335 5705 7414 8684
1192 2915 4400 5766 7463 8733
1306 2953 4451 6507 7641 8820
1313 2960 4466 6553 7770 8854
1368 3085 4705 6617 7815 8881

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:07/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 298941
2nd Prize Rs.7000/- 79129
3rd Prize Rs.3500/-
01800 29964 56824 61451 64074
70626 73373 82519 92650 97065
4th Prize Rs.200/-
0043 0788 0902 1216 1620 3173 6760
7361 9374 9873
5th Prize Rs.100/-
0684 0810 1705 4778 5031 6341 7116
9157 9241 9635
6th Prize Rs.50/-
0087 1560 3287 4396 5393 7054 8930
0156 1763 3317 4423 5394 7304 8947
0171 1810 3320 4747 5478 7429 8965
0190 2009 3387 4861 5641 7480 9155
0191 2030 3537 4888 5657 7484 9476
0205 2181 3567 4892 5735 7689 9492
0391 2225 3628 4915 5820 7764 9508
0559 2379 3647 4965 5855 7799 9677
0589 2415 3767 5011 5928 8041 9702
0636 2497 3777 5051 6287 8073 9727
0763 2507 3807 5073 6294 8111
0831 2649 3839 5079 6449 8182
1154 3133 3971 5087 6485 8418
1464 3141 4132 5167 6791 8882
1514 3146 4189 5235 6963 8898

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 413967
2nd Prize Rs.7000/- 54562
3rd Prize Rs.3500/-
02214 08067 08597 21417 25557
26871 55236 71304 78019 91479
4th Prize Rs.200/-
0836 0858 1228 2429 2977 3234 5492
8132 9247 9882
5th Prize Rs.100/-
0480 1847 2507 3981 4136 6799 7366
7784 9032 9276
6th Prize Rs.50/-
0148 1658 3003 5043 6101 7498 8645
0234 1660 3062 5049 6271 7627 8709
0285 1874 3317 5136 6293 7727 8743
0439 1982 3438 5246 6302 7810 8925
0593 1984 3482 5317 6305 7839 9122
0608 2061 3622 5333 6393 8049 9209
0647 2067 3878 5369 6567 8142 9268
0803 2102 3923 5376 6657 8173 9412
0827 2137 3973 5439 6911 8399 9425
0938 2269 4128 5547 7152 8422 9828
1377 2390 4148 5656 7172 8465
1459 2404 4474 5811 7231 8547
1511 2412 4481 5826 7333 8560
1512 2735 4541 5828 7354 8606
1630 2760 4884 5995 7475 8630

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:07/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 529176
2nd Prize Rs.7000/- 16975
3rd Prize Rs.3500/-
06722 09822 19214 29155 47568
60399 65992 76061 81668 99279
4th Prize Rs.200/-
0431 0648 2017 4426 4775 4792 6502
7421 8349 9518
5th Prize Rs.100/-
3193 3509 3949 4938 5938 6029 6522
8254 8428 9714
6th Prize Rs.50/-
0026 1181 2317 3704 5295 7196 8970
0047 1326 2321 3795 5379 7486 9023
0072 1335 2332 3819 5429 7736 9024
0106 1353 2342 3852 5779 7805 9169
0119 1378 2399 4041 5859 7862 9211
0137 1381 2401 4211 5989 8014 9305
0306 1402 2410 4253 6033 8033 9470
0395 1461 2434 4504 6050 8091 9594
0705 1774 2682 4516 6438 8116 9655
0754 1778 2905 4957 6511 8434 9773
0892 1816 2982 5060 6747 8521
1107 1916 3028 5132 6929 8673
1132 1934 3180 5225 7017 8729
1152 2084 3406 5258 7105 8847
1163 2192 3617 5266 7151 8882

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 943617
2nd Prize Rs.7000/- 61891
3rd Prize Rs.3500/-
08716 10208 10663 25217 25803
26947 68118 85327 89374 99971
4th Prize Rs.200/-
0237 1624 2868 3268 5203 7264 7691
8435 9526 9734
5th Prize Rs.100/-
0377 0459 1765 2385 3608 3846 6251
7362 7833 8409
6th Prize Rs.50/-
0193 1678 3121 4762 5901 7228 9527
0234 1682 3131 4893 5930 7359 9609
0295 1724 3164 5021 5979 7404 9651
0408 1791 3233 5212 6105 7918 9694
0443 1901 3250 5226 6206 8058 9702
0502 1986 3287 5236 6301 8162 9707
0529 2081 3383 5269 6466 8450 9771
0533 2311 3442 5321 6474 8491 9827
0607 2404 3461 5397 6498 8900 9917
1204 2544 3618 5445 6551 9071 9974
1269 2577 3893 5501 6643 9232
1277 2913 4217 5560 6800 9278
1466 3051 4385 5752 7038 9379
1520 3052 4483 5765 7139 9461
1599 3053 4620 5878 7201 9500

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:07/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 256734
2nd Prize Rs.7000/- 78516
3rd Prize Rs.3500/-
02913 22776 41961 50577 56175
61092 75458 76001 77562 81189
4th Prize Rs.200/-
0279 0720 2687 4620 5302 6575 8062
8664 8715 9051
5th Prize Rs.100/-
1971 2852 3213 3490 4191 4850 7944
8130 9869 9993
6th Prize Rs.50/-
0008 1726 3342 4454 5640 6850 8767
0077 1925 3393 4566 5725 6917 8849
0106 2100 3714 4602 5761 7013 8945
0179 2108 3735 4764 5771 7324 9134
0254 2247 3773 4808 5807 7490 9265
0327 2296 3844 4943 5826 7557 9277
0947 2335 3944 5010 5843 7635 9322
0959 2429 4000 5035 5855 7675 9572
1047 2567 4037 5146 5900 7734 9582
1069 2746 4076 5160 5935 7956 9595
1101 2838 4208 5238 5944 7972
1262 2858 4225 5370 5952 8056
1524 2884 4253 5398 6207 8112
1569 2982 4257 5522 6466 8653
1725 3093 4276 5614 6594 8760

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 178278
2nd Prize Rs.7000/- 64445
3rd Prize Rs.3500/-
00133 03998 17279 37700 47374
49210 51768 80054 86720 97859
4th Prize Rs.200/-
0799 0848 2606 2959 3468 4813 6266
7492 8481 8842
5th Prize Rs.100/-
0764 3619 5542 5580 5867 6302 6496
6632 7485 8900
6th Prize Rs.50/-
0130 1449 2908 4775 6615 7455 8986
0193 1715 3176 4882 6639 7578 9102
0396 1762 3370 4993 6664 7798 9145
0588 1778 3484 5257 6705 7804 9236
0753 1850 3505 5280 6707 7812 9377
0786 1856 3520 5371 6788 7817 9411
0803 2079 3534 5501 6794 7950 9511
0906 2253 3572 5600 6822 8059 9638
1092 2424 3765 5669 6867 8077 9712
1168 2588 4045 5677 6887 8319 9887
1194 2632 4081 5727 7058 8484
1205 2646 4408 6038 7091 8661
1220 2671 4486 6124 7119 8697
1288 2692 4585 6251 7184 8854
1305 2712 4749 6553 7205 8909

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:07/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 761425
2nd Prize Rs.7000/- 83549
3rd Prize Rs.3500/-
14232 25745 33567 42341 56979
63548 68468 71756 89542 96897
4th Prize Rs.200/-
0544 1693 2406 3104 3545 4752 4877
6947 8714 9703
5th Prize Rs.100/-
0466 1820 2319 3513 5037 7893 8924
9072 9204 9639
6th Prize Rs.50/-
0037 1419 2892 4480 5706 8148 9040
0165 1430 3107 4531 5915 8183 9098
0229 1511 3156 4554 5938 8214 9135
0332 1809 3163 4564 6097 8268 9190
0376 1954 3205 4572 6163 8296 9284
0396 2077 3374 4793 6248 8381 9289
0537 2149 3399 4803 6412 8543 9431
0622 2251 3474 4983 6561 8613 9637
0791 2345 3753 5012 6749 8665 9772
0874 2447 3910 5060 6765 8673 9944
0932 2494 3951 5071 6790 8718
0948 2558 4105 5484 7071 8791
1153 2654 4107 5540 7780 8828
1241 2731 4140 5565 8009 8829
1384 2798 4422 5667 8128 8946

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 371714
2nd Prize Rs.7000/- 14236
3rd Prize Rs.3500/-
16896 25861 36257 45784 56897
63241 71586 79242 83469 92575
4th Prize Rs.200/-
1954 2487 2752 2999 5067 5646 8686
8930 9606 9819
5th Prize Rs.100/-
5110 5243 5919 5926 6323 6648 7118
8232 8458 8514
6th Prize Rs.50/-
0069 1681 3367 5091 6248 7618 8940
0102 1829 3381 5138 6281 7658 9183
0182 2068 3420 5140 6528 7681 9413
0275 2221 3510 5219 6541 7734 9431
0283 2358 3587 5246 6598 7888 9538
0300 2414 3597 5441 6624 7915 9588
0396 2616 4299 5579 6676 7986 9722
0465 2856 4327 5712 6740 8189 9835
0469 2861 4347 5740 6827 8228 9847
0514 2954 4390 5875 6933 8236 9910
0997 2978 4411 5969 7200 8336
1115 3081 4432 5983 7406 8445
1426 3096 4531 6032 7423 8616
1448 3127 4825 6137 7502 8758
1507 3347 5074 6146 7612 8938


శుక్రవారం తిరుమలలో శ్రీవారి ప్రసాదాన్ని హైకోర్టు సిజె జస్టిస్ మిశ్రా దంపతులకు అందచేస్తున్న దృశ్యం

# కుటుంబసమేతంగా గోవిందుని దర్శనంలో హైకోర్టు సిజె జస్టిస్ మిశ్రా

**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు పాల్గొన్నారు. శుక్రవారం వేకువజామున జరిగిన స్వామివారి విశేషమైన అభిషేక సేవలో పాల్గొన్న తరువాత మళ్లీ జస్టిస్ మిశ్ర దంపతులు విఐపి బ్రేక్ సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనం తరం ఆనందనిలయంలోకి చేరుకుని వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకుని ఆశీస్సులం దుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం రంగనాయకుల మండపంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రం బహుకరించారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మిశ్రా వెంట 3వఅదనపు జిల్లా న్యాయమూర్తి జస్టిస్ వీర్రాజు, కోర్టు ప్రొటోకాల్ అధికారి ధనుంజయనాయుడు పాల్గొన్నారు.

# మాజీ సిఎం కిరణ్ బిజెపిలోకి

≫ దనే ధోరణి కాంగ్రెస్‌లో ఉందన్నారు.దేశ నిర్మాణం పట్ల భారతీయ జనతాపార్టీ నాయకత్వంలో స్పష్టమైన అవగాహన ఉందన్నారు.శక్తివంతమైన నాయకులే ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటారు.పేదలకు సేవ చేయడమే జాతి నిర్మాణ సంకల్పం భారతీయ జనతా పార్టీకి ఉందన్నారు.దేశం కోసం ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్‌షా కంకణబద్దులై ఉన్నారన్నారు.

# 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం

≫మంలో భాగస్వాములను చేసి ఒది.వారు రాష్ట్రంలోని 1.60 కోట్లు ప్రతి ఇళ్ళ వెళ్ళి ముఖ్యమంత్రి పక్షాన ఆయా కుటుంబాల వారితో మాట్లాడతారు.తమను మా జగనన్న పంపారని చెప్పి 10 నిమిషాలు ప్రభుత్వకార్యక్రమాలను వారికి వివరిస్తారు.జగన్ ఇచ్చిన సందేశాన్ని వారికి అందించిన సందేశాన్ని వారికి ఇచ్చి వస్తారు.ఎ.అన్ని కులాలు,మతాలు, ఇతర రాజకీయ కుటుంబాలను వారిని కలుస్తారు.ఈ కార్యక్రమాన్ని ఆయా జిల్లాల్లో మంత్రులు జోగిరమేష్,తానేటి వనిత, ధర్మాన ప్రసాదరావు,బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్,ఆర్కేరోజా,పినిపె విశ్వరూప్,మాజీ మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాసరావు,కురసాల కన్నబాబు,కొడాలినాని,పేర్నినాని,ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను,ఎంఎల్ఏలు మొండితోక జగన్మో హనరావు,వసంత కృష్ణప్రసాద్,మల్లాది విష్ణు ప్రారంభించారు.గృహ సారధులు ఇంటింటికి వెళ్ళి గతంలో ప్రభుత్వపాలన ఏ విధంగా జరిగింది,ఇప్పుడు ఏ విధంగా జరుగుతుంది అనే అంశంపై వారి అభిప్రాయాలు తీసుకుంటారన్నారు.దేశంలో ఎవరూ చేయని కార్యక్రమం తాము చేస్తునా న్నమని వివరి స్తున్నారు.మీకు ఈ నాలుగేళ్ళలో ప్రభుత్వసాయం అందితేనే తమకుఓటేయమని జగన్ అంటు న్నారన్నారు.ఆయా కార్యక్రమాలకు సంబంధించి కుటుంబాల వారికి ప్రభుత్వబ్రోచర్లు,ముఖ్యమంత్రి జగన్‌లేఖాసందేశపత్రాలను అందజేస్తున్నారు.

# 'అనంత'లో పేలుడు: ఒకరు మృతి

≫ తునాతునకలు కావడంతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. చాలా ఏళ్లపాటు నిల్వ ఉంచిన పెయింట్ డబ్బాను ఓపెన్ చేస్తుండటంతో ఈ సంఘటన జరిగిందని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. అనంతపురం ఆర్టీఓ కార్యాలయం సమీపంలో శ్రీ బాలాజీ స్టిక్కర్స్ స్పేర్స్ దుకాణం ఉంది. ఎన్నో ఏళ్ల నుంచి ఆ దుకాణం అక్కడ ఉంది. ప్రస్తుతం ఆషాపును ఖాళీచేసి మరొకరికి అద్దెకు ఇవ్వాలని షాపు ఓనర్ ఇస్మాయిల్ నిర్ణయించారు. ఈ పరిస్థితుల్లో దుకాణంలో ఉన్నటువంటి స్పేర్స్ డబ్బాలను ఇతర వాటిని విక్రయించాలని అక్కడే అపార్ట్‌మెంట్‌లో ఉన్న వాచ్‌మెన్ సతీష్‌కు ఆ షాపు యజమాని ఇస్మాయిల్ చెప్పినట్లు తెలుస్తోంది. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో స్ప్రేయర్ డబ్బాలను ఓపెన్ చేస్తున్న సమయంలో భారీ పేలుడు సంభవించి సతీష్ శరీరం ముక్కలు ముక్కలుఅయింది. ఈ సంఘటన జరిగిన వెంటనే పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇక జనంలోకి జగనన్న సైన్యం

≫ న్యుడికి వైద్యం అందించడంలో దేశ చరిత్ర లోనే కనీవినీ ఎరుగని ఒక గొప్ప మార్పునకు జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ విధానం పూర్తి స్థాయిలో అమలు కావడం ద్వారా గ్రామంలో ఇంటిముంగిటికే అన్ని వైద్య సేవాలు అందనున్నాయాని చెప్పారు. మంచానికే పరిమితమైన రోగులకు ఇంటి వద్దే వైద్యం అందనుందని ఖర్చులకు వెనకాడకుండా విప్లవాత్మక కార్యక్రమానికి ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఈమేరకు పలు అంశాలపై ఆయన శుక్రవారం సోషల్ మీడియాలో స్పందించారు.

# ప్రజల నెత్తిన రూ.10 కోట్ల కుచ్చుటోపీ

≫లో డబ్బులు డిపాజిట్ చేస్తే అధిక మొత్తంలో వడ్డీ ఇప్పి స్తామని చిత్తూరు కొంగారెడ్డిపల్లిలో ఎఆర్‌టి సంస్థ కార్యాలయంను నిర్వాహకులు ప్రారం భించారు. తమ సంస్థ చిత్తూరు, తిరుపతిల్లో కార్యాలయాలు ఏర్పాటు చేసిందని ఈ సం స్థలో డబ్బులు డిపాజిట్ చేసిన వారికి వారం కు3శాతం వడ్డీ చెల్లిస్తామని సంస్థ నిర్వాహ కులు, ప్రతినిధులు ప్రజలను నమ్మించారు. ఈ మేరకు ఒక లక్ష రూపాయలు డిపాజిట్ చేసిన వారికి ఒక నెలకు 12 శాతం వడ్డీ సంస్థ చెల్లిస్తుండటంతో ఈ సంస్థలో ప్రజలు పోటీ పడి డిపాజిట్లు చేయడం ప్రారంభించారు. ప్రారంభంలో ఒకటి రెండు నెలల పాటు డిపాజిట్లకు సక్రమంగా వడ్డీ చెల్లించిన సంస్థ ఆపై వడ్డీ చెల్లించకుండా తమ సంస్థలో ఇతర పథకాల్లో వడ్డీ మొత్తంను డిపాజిట్ చేస్తే మరింత లాభం వుంటుందని నమ్మబలికి వడ్డీని సైతం చెల్లించడం నిలిపివేసింది. ఈ మేరకు చిత్తూరు నగర పంరిసర ప్రాంతాల్లో ఓవంద మంది బాధితులు సుమారు 5 కోట్ల రూపాయల మేరకు సంస్థలో డిపాజిట్లు చేశారు. అలాగే తిరుపతి కార్యాలయ పరిధిలో మరో వంద మంది ప్రజలు మరో 5 కోట్ల రూపాయల మేరకు ఈ సంస్థలో డిపాజిట్లు చేశారు. అయితే గత నెల రోజులుగా సంస్థ నిర్వాహకులు, సిబ్బంది డిపాజిటర్లకు కన్పించకుండా పోవడంతో తాము మోసపోయామని గుర్తించిన బాధితులు వారి ఆచూకీ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే సంస్థ నిర్వాహకులు, ప్రతినిధులు ఇది వరకు వినియోగించిన ఫోన్‌నెంబర్లకు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో నిజంగానే తాము మోసపోయామని భావించి బాధితులు రోడ్లెక్కారు. అలాగే ఈ సంస్థ ఒక గ్రాము బంగారంపై 4,200రూపాయల మేరకు రుణం మంజూరు చేస్తామని దీనికి వడ్డీ వుండ దని చెప్పి బాధితులనుండి భారీగా బంగారంను సేకరించింది. ప్రస్తుతంసంస్థ నిర్వాహకులు, సిబ్బంది ఆచూకీ తెలియకపోవడంతో తాముసంస్థలో కుదవ పెట్టినబంగారం పరిస్థితిఏమిటని బాధితులు విలవిల్లాడుతున్నారు.

**స్థానికుడు మోసం చేయడని భావించి..:** చిత్తూరులో నిర్వహిస్తున్న ఎఆర్‌టి సంస్థ నిర్వాహకుడు రామ్‌నగర్ కాలనీకి చెందిన వ్యక్తికావడంతో అతనిని నమ్మి చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు సంస్థలో పెద్ద ఎత్తున డిపాజిట్లు చేశారని అయితే అతను గత నెల రోజులుగా కన్పించడం లేదని బాధితులు ఆక్రోశించారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం బాధితులు విలేకరులతో మాట్లాడుతూ తమ డిపాజిట్లకు ఎక్కువ మొత్తంలో వడ్డీ వస్తుందని ఆశ పడి తమ వద్ద వున్న లక్షల రూపాయలు ఎఆర్‌టి సంస్థలో డిపాజిట్లు చేశామని, ఒకటి రెండు నెలల పాటు సకాలంలో వడ్డీ చెల్లించిన సంస్థ నిర్వాహకులు ఆపై సంస్థలోనే ఇతర పథకాలకు తమ నిధులు మళ్ళిస్తున్నట్లు మీరు సంస్థలో పెట్టిన పెట్టుబడికి పెద్ద మొత్తంలో వడ్డీ లభిస్తుందని నమ్మించి కాగితాలు, నోటితోనే ఇంత పెద్దమొత్తంలో డబ్బులు మీకు వస్తాయని చెప్పిమోసం చేశారని ఆరోపించారు. అనామక సం స్థలో పెట్టుబడులు పెట్టిమోసపోయిన తమకు పోలీసులు న్యాయంచేయాలని బాధితులు ఆవేదనతో చెప్పారు.

## ఉద్యోగుల మలిదశ ఆందోళన: సిఎస్‌కు కార్యాచరణ లేఖ అందజేత

**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం తమ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తోందని ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆరోపించారు.తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఉద్యమాన్ని నిర్వహిస్తామన్నారు.ఇందులో భాగంగా మలిదశ ఉద్యమ కార్యచరణను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)ను ఆయనకార్యాలయంలో కలిసి లేఖను అందించామన్నారు.బొప్పరాజు మీడియాతో మాట్లా డితే ఉద్యోగులకు ప్రతినెల 1వతేదిన జీతాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.సకాలంలో జీతా లు ఇవ్వకపోతే ఉద్యోగులకుటుంబాలు ఆందోళన చెందుతున్నాయని బొప్పరాజు తెలిపారు.ఈఎంఐలు చెల్లిం చలేదని బ్యాంకులువడ్డీలు వసూలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.జీతాలు రాక లోన్‌యాప్స్‌లో లోన్ తీసుకుని ఉద్యోగులు ఆత హ్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.అనంతపురానికరి చెందిన డీఆర్డీఏ ఉద్యోగి జీతంరాక లోన్‌యాప్‌లో రుణం తీసుకుని ఆత్మహత్య చేసుకున్నారన్నారు.మిగిలిన సంఘాలను ఉద్యమంలోకి రావాలని కోరామని బొప్పరాజు అన్నారు.డీఏ లెక్కలు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. జీతం పెరిగితే సంతోషించే స్థితి నుంచి జీతాలు పడితే చాలు అన్న స్థితికి తెచ్చారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎందుకు అనా ్యయం చేస్తున్నారన్నారు.నాలుగేళ్ళగా పేస్కేళ్ళు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. వైద్య, పోలీస్ విభాగాలరు ఇచ్చే స్పెషల్ వేతనాలపై సైతం నోరు కదపడం లేదన్నారు.62 ఏళ్ళకు సర్వీస్ అన్నారు తప్పించి. అన్ని శాఖల్లో వర్తింపచేయడం లేదన్నారు.

## వారం - వర్జ్యం

8-4-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కారి రేవతి
విదియ ఉ.09-49; స్వాతి మ.01-47
వర్జ్యం రా.07-22 ల 08-57
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తి.

**వృషభం:** ఉన్నతాధికారం లభిస్తుంది. వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**కర్కాటకం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదా యకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**కన్య:** ఉద్యోగ సౌఖ్యం. వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**తుల:** సాహితీ మిత్రులను కలుసుకుం టారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృశ్చికం:** సామాన్యంగా ఉంటుంది. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**ధనుస్సు:** మనస్పర్థలకు అవకాశం. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి.

**మకరం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు సన్మాన యోగం.

**కుంభం:** రుణాలు తీరుస్తారు. శుభ సమాచారం తెలుసుకుంటారు.

**మీనం:** ధార్మిక చింతన అలవడుతుంది. సామాన్య ఫలితాలు ఉంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నంది అవార్డులపై అపోహలున్నాయి: పోసాని



**విజయవాడ,ఏప్రిల్7,ప్రభాతవార్తప్రతినిధి:** చలనచిత్రా లకు ఇచ్చే నంది అవార్డులపై అనేక అపోహలున్నా యని, గతంలో వీటిని గ్రూపులు,కులాల వారిగా పం చుకునే వారని ఏపీ చలనచిత్ర, టీవీ,నాటకరంగ అభి వృద్ధి మండలి చైర్మన్ పోసాని కృష్ణమురళీ విమర్శిం చారు.చంద్రబాబు హయాంలో అవార్డుల పంపకం ఈ విధంగానే జరిగాయన్నారు. శుక్రవారం ఏపీ ఫైబ రోనెట్ 'ఫస్ట్ డే ఫస్ట్ షో' ప్రారంభ ప్రచార పోస్టర్ ఆవి ష్కరణ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు హయాంలో అవార్డులు పంపకాలు అత్యంత దారుణం గా కుల ప్రాతినిధ్యంతో జరిగాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో ఫైబర్‌నెట్‌లో సినిమాలు చూసే అవకాశం ఏపీ ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. తాను రచయిత అనేక సినిమాలకు మాటలు రాసా నన్నారు.నటుడిగాను పలు చిత్రాల్లో నటించాను, దర్శ కత్వం వహించానన్నారు.ఏ చిత్రానికి అవార్డు ఇవ్వాలే దన్నారు. ఒక వర్గానికి చెందిన వారు గ్రూపులుగా ఏర్పడి అవార్డులు పంచుకున్నారన్నారు. చంద్రబాబు హయాంలో నంది అవార్డుల పంపకం ఎంత వివా దమైందో ఎవ్వరు మరువలేదన్నారు. మహా దిగ్గజాల పేరుతో ఏర్పాటు చేసిన అవార్డులు అప్‌కమింగ్‌కు కులం ప్రాధాన్యంగా ఇచ్చారన్నారు.అవార్డుల విషయంలో పలు అక్రమాలు జరిగాయన్నారు. టెం పర్‌లో నటనకుగాను కర్మకాలి తనకు అవార్డు ఇచ్చార న్నారు.అది కూడా తప్పక ఇవ్వని పరిస్థితుల్లో వేరు ఆప్షన్ లేక నాకు ఇచ్చారన్నారు. తాను కూడా అవార్డు తీసుకుందామనుకుని వెళ్లాన్నారు.అసలు ఎవరెవరికి ఏయే అవార్డులు ఇచ్చారో చూసానన్నారు. అప్పుడు అవార్డులు కమిటీలో 11మంది ఒక వర్గం వారే ఉన్నార న్నారు.దీంతో అవార్డులు ఇచ్చిన తీరు చూసి నవ్వక నాకు వచ్చిన దాన్ని కూడా వద్దని చెప్పానన్నారు. ఆ అవార్డు కులం కంపుకొట్టిందన్నారు. అవార్డులు అనేవి కులాలు,మతాలకు సంబంధం లేకుండా ఇవ్వాలన్నారు. తెలుగు ఇండస్ట్రీని కులాలు, మతాలు కాదు శాసించేది డబ్బు ఒక్కటేనన్నారు. ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా సల హాదారు,నటుడు ఆలీ మాట్లాడుతూ చలనచిత్ర రం గానికి అన్ని విధాలుగా ముఖ్యమంత్రి జగన్ అండ దండగా ఉంటున్నారు.ఏపీ ఫైబర్‌నెట్ 'ఫస్ట్‌డేఫస్ట్ షో' అనేది నిజంగా ఒక సంచలన ప్రయోగాత్మకం అన్నారు. సీఎం జగన్ చలనచిత్ర రంగాభివృద్ధికి కం కణం కట్టుకున్నారు. ఫస్ట్‌డేఫస్ట్‌షో చూడటం అందరికి సాధ్యపడదని,అంతదాకా ఎందుకు థియేటర్‌లో సిని మా చూడటం చాలా మందికి సాధ్యం కాని అంశమేనని ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ క్రియే టివ్ హెడ్, నటుడు జోగి నాయుడు అన్నారు. సినిమా ఇండస్ట్రీకి సీఎం జగన్ ప్రభుత్వం ఎంతో గౌరవం ఇచ్చిందన్నారు. సినిమా వాళ్ళంటే ఆయనకు ఎంతో గౌరవం అన్నారు.చిన్న నిర్మాతలు ఏపీ ఫైబర్‌నెట్ 'ఫస్ట్‌డేఫస్ట్ షో' వరమని ఫైబర్‌నెట్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి అన్నారు. నిర్మాత మండలి అధ్యక్షుడు సి.కళ్యాణ్, నిర్మాత రామ సత్యనారాయణలు మాట్లాడుతూ ఏపీ ఫైబర్‌నెట్ 'ఫస్ట్‌డేఫస్ట్ షో' మంచి కార్యక్రమం అన్నారు.

## దేశప్రజలు సంతోషంగా ఉండాలి

### కేంద్రమంత్రి స్మృతి జుబిన్ ఇరానీ



**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియు గప్రత్యక్షదైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సుల తో దేశప్రజలు సంతోషంగా ఉండాలని, ప్రజలకు మంచి జరగాలని కేంద్ర మహిళాశిశుసంక్షేమ వ్యవహారాలశాఖ మంత్రి స్మృతి జుబిన్ ఇరానీ స్వామివారిని ప్రార్థించారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో మంత్రి ఇరానీ ఆలయం లోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకుని ఆశీస్సులందుకు న్నారు. వేదాశీర్వచనం అనంతరం రంగనా యకుల మండపం లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,అర్చకులు స్వామివారి తీర్థప్ర సాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రం కప్పారు. కేంద్రమంత్రి వెంట బిజెపి అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.



## ఎస్వీబిసి ట్రస్ట్‌కు రూ.20లక్షలు విరాళం

**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని ఎస్వీబిసి ట్రస్ట్‌కు దాత 20లక్షలు రూపాయలు చెక్కులను అందజేశారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో జంషెడ్‌పూర్‌కు చెందిన సర్‌లాల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి వై.రాఘువేంద్ర 20లక్షలు రూపాయలు విరా ళాల చెక్కులను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందించారు.

# అన్నప్రసాదాల తయారీకి మిల్లర్ల నుంచి బియ్యం సేకరణ!

## వేసవిలో రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు

## 29నుండి మే 1వరకు పద్మావతి పరిణయోత్సవాలు: ఇఒ



**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడ వేంకటరమణా గోవిందా...గోవింద అంటూ నిత్యం లక్షమందిభక్తులు తిరుమలకు చేరుకుని ఇష్టదైవమ్ దర్శనానంతరం, దర్శనానికి ముందు మాతృశ్రీ తరి గొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో అన్నప్ర సాదాలు స్వీకరిస్తున్న భక్తులకు మరింత మెరుగ్గా నాణ్యమైన అన్నప్రసాదాలు వడ్డించేందుకు మిల్లర్ల నుంచి నేరుగా బియ్యం సేకరించేందుకు చూస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ప్రస్తుతం అన్నప్రసాదాల తయారీకి టెండర్లుద్వారా బియ్యం దిగుమతిచేసుకుంటున్నామని, దీనివల్ల కొందరు భక్తులు బియ్యం నాణ్యతపై ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. భక్తులకు మరింత రుచికరంగా, నాణ్యమైన అన్నప్ర సాదం అందించేందుకు నేరుగా మిల్లర్ల నుంచే మంచి నాణ్యతతో బియ్యం సేకరించాలని ఆలోచన చేస్తున్నా మన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో 'డయల్‌యువర్ ఇఒ'కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు సూచనలు, సలహాలు,ఫిర్యాదులు చేశారు. ఇంకా పలు అంశాలపై టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సిఇ నాగేశ్వరరావు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి వీటిపై ఇఒ ఏవి ధర్మారెడ్డి మీడియాప్రతినిధులతో పలు అంశాలపై చర్చించారు. వెంగమాంబ అన్నదానం భవ నంలో భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాల నాణ్యత మరింత పెంచడానికి గతంలో లాగే మిల్లర్ల నుంచి బియ్యం సేకరించాలని నిర్ణయించమన్నారు. తిరుపతి లోని ఎస్వీవేదవిశ్వవిద్యాలయంలో ఆస్ట్రాలజీ కోర్సు ను, ఆకల్ట్ సైన్సెస్ విభాగాలను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రానున్న వేసవిసెలవుల్లో వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విశేషంగా విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఏప్రిల్ 15నుంచి జులై 15వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అం దువల్ల సామాన్యభక్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ విఐపి బ్రేక్, శ్రీవాణి బ్రేక్, టూరిజం కోటా, వర్చువల్ సేవలు, 300 రూపాయలు టిక్కెట్లను టిటిడి బోర్డు తగ్గించిందన్నారు. సామాన్యభక్తులకు వీలైనంత త్వరగా, సంతృప్తికరంగా దర్శనం చేయించాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇఒ ఉద్ఘాటించారు. తిరు మలలో ఉన్న 7,500గదుల్లో 85శాతం సామాన్య భక్తులకే కేటాయిస్తున్నామన్నారు. తిరుమలలో ఆన్‌లైన్‌లో గదులు బుక్‌చేసుకున్న భక్తులు స్వయంగా వచ్చి,సిఆర్ఓ ప్రాంగణంలోని ఏఆర్‌పి కౌంటర్‌లో స్కానింగ్ చేసుకోవాలన్నారు. వారికి గది కేటాయిం చినట్లుగా మెసేజ్ వచ్చిన తరువాత సంబంధిత సబ్ కార్యాలయానికి వెళ్ళి గదులు పొందాల్సి ఉంటుంది. ఇతరులు ఎవరు వచ్చినా గదులు పొందలేరు. నిర్ణీత సమయం రెండుగంటల్లోపు భక్తులు గది తీసుకోకపోతే కాలపరిమితి ముగుస్తుందన్నారు. గదికి చెల్లించిన అద్దె తిరిగి ఇవ్వబడదు. ఫేస్‌రికగ్నషన్ టెక్నాలజీ వల్ల గదుల కేటాయింపు, నిర్ణీతసమయంలో గదులు ఖాళీ తదితర వివరాలను గణాంకాలతో ఇఒ మీడియాకు వెల్లడించారు. గతంలో కంటే మరిన్ని ఎక్కువ గదులు భక్తులకు కేటాయించే అవకాశం కలుగుతోందన్నారు. మే 2వతేదీ నుంచి 5వరకు తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక వసంతోత్సవాలు నిర్వ హిస్తామన్నారు. తిరుమల నారాయణగిరి ఉద్యాన వనాల్లో ఈనెల 29నుండి మే 1వతేదీ వరకు మూడు రోజులపాటు పద్మావతి పరిణయోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. మార్చినెలలో తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించుకున్న భక్తుల సంఖ్య 20.57లక్షలుమంది ,కా నుకల రూపంలో శ్రీవారి హుండీకి ఆదాయం 120.29 కోట్ల రూపాయలు లభించింది. 1.02కోట్లు లడ్డూలు విక్రయించారు. 8.25లక్షలమంది భక్తులు మొక్కు బడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించారు.

## మొదటిఘాట్‌లో చెట్టును ఢీ కొన్నకారు



**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాత వార్త ప్రతినిధి:** వేంకటేశ్వర స్వామి దర్శనానంతరం తిరుగు ప్రయాణమైన కర్నాటకరాష్ట్రం కోలారు సమీపంలోని భక్తులు ప్రయాణిస్తూ కారు మొదటి ఘాట్‌లో అలిపిరికి చివరన శుక్రవారం సాయంత్రం అదుపుతప్పింది. రోడ్డుపక్కనే చెట్టును ఢీ కొంది. ఈ ప్రమాదంలో భక్తులు స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాదం జరగడంతో ఘాట్‌లో వాహనాలు ఆగిపోయి ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న టిటిడి విజిలెన్స్,వాహనాల క్లియరెన్స్ అంబులెన్స్ కారును పక్కకు తొలగించడంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యింది. డ్రైవర్ అజాగ్రత్తతోనే ఈ ప్రమాదం జరిగింది.

# స్వామివారి నిజపాదదర్శనం సేవను పునరుద్ధరించండి



## పిఎసి 2లో పారిశుధ్యం అధ్వాన్నం

## 'డయల్ యువర్ 'ఇఒ'కు భక్తుల ఫిర్యాదు

**తిరుమల,ఏప్రిల్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళరూపాన్ని కళ్ళారా వీక్షించి తరించాలనే ఆకాంక్ష కోట్లాదిమంది భక్తుల్లో రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇదే సమయంలో కలి యుగప్రత్యక్షదైవానికి ప్రతి శుక్రవారం వేకువజామున నిర్వహించే పవిత్రమైన 'అభిషేకం' సేవ తరువాత ఉదయం నిజపాదదర్శనం సేవ కల్పించేవారు. స్వామివారి పవిత్రపాదాలను భక్తులు వీక్షించే భాగ్యం ఉండేది. అయితే కరోనా వైరస్ ప్రభావం తరువాత తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపయ్యింది. ఈ నేపథ్యంలో ఉదయంవేళ విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని టిటిడి అధికారులు మార్పు చేశారు. శుక్రవారం ఉదయం స్వామివారి పాదాలను దర్శించుకునే భాగ్యం కొద్ది మంది భక్తులకు మాత్రమే కలిగేది. ఈ సేవను కొం తకాలం క్రిందట టిటిడి పాలకమండలి రద్దుచేసింది. తాజాగా శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమానికి తమిళనాడు వేలూరునుంచి జగదీష్ అనే భక్తుడు నిజపాదదర్శనం సేవను పునరు ద్ధరించాలని కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ ఏవి ధర్మారెడ్డి స్పందిస్తూ వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో రాత్రివేళ నిరీక్షించే సామాన్యభక్తులకు ఎక్కువమందికి ఉదయం వేంకటేశ్వరస్వామి దర్శనం కల్పించే ఉద్దేశ్యంతో స్వామివారి నైవేద్యం ఆలస్యం కాకుండా ఉండేందుకే శుక్రవారం ఉదయం జారీచేసే నిజపాదదర్శనంసేవ టిక్కెట్లను టిటిడి బోర్డు తాత్కాలికంగా రద్దుచేసిందని తెలిపారు. నెల్లూరునుండి లీలాసాగర్ మాట్లాడుతూ ఇష్టదైవమ్ దర్శనానికి కుటుంబంతో కలసి కొద్దిరోజుల క్రితం తిరుమలకు వచ్చామని, పిఎసి 2లో లాకర్ తీసుకున్నాం. పారిశుధ్యం సరిగా లేదని, బాత్ రూముల్లో బక్కెట్లు లేవని, వెంగమాంబ భవనంలో భోజనం నాణ్యత సరిగా లేదని, లడ్డూలు గట్టిగా ఉంటున్నాయని ఆవేదన చెందారు. వీటన్నిటిపై ఇఒ సమాధానంగా పిఎసిల్లో పారిశుధ్యం మెరుగుపడేలా చూస్తామన్నారు. నాణ్యమైన భోజనం అందిస్తున్నామ న్నారు. జగిత్యాలనుండి గోవర్ధన్ మాట్లాడుతూ తిరుమలకు వచ్చినపుడు కరెంట్‌బుకింగ్‌లో లక్కీడిప్‌లో ఆర్జితసేవా టిక్కెట్ వచ్చింది. అరగంట ఆలస్యంగా వెళ్ళడంతో టిక్కెట్ రద్దయ్యింది. గూగుల్‌పే ప్రవేశపెట్టడం వల్ల భక్తులకు సులభంగా నగదు చెల్లించే అవకాశం కలుగుతుందని సూచించారు. దీనిపై సమాధానంగా లక్కీడిప్‌లో సేవా టిక్కెట్ పొందిన భక్తులు సొమ్ము చెల్లించేందుకు గూగుల్‌పే, ఫోన్ పే విధానాన్ని ప్రవేశపెడతామని వివరించారు. బెంగ ళూరు నుండి చైతన్య మాట్లాడుతూ కల్యాణి విశ్రాంతి గృహంలో గదిని పొందామని, అయితే గది తీసుకున్న అర్ధగంట వరకు కూడా శుభ్రం కాలేదని, దీనివల్ల స్నానం చేసి దర్శనాలకు వెళ్ళడం ఆలస్యమవుతోందని అన్నారు. ఇలాంటి వాటిపై పర్యవేక్షణ మరింతగా వుండేలా చూస్తామని ఇఒ తెలిపారు. విశాఖపట్నం నుంచి అప్పన్న మాట్లాడుతూ శ్రీవారి సేవకులతో తిరునామం పెట్టించాలని, విశాఖలోని టిటిడి వెంకన్న ఆలయంలో ఆర్జితసేవలకు భక్తులను అనుమతించాలని కోరారు. ఇక్కడ కూడా భక్తులకు వెంకన్న లడ్డూప్రసాదం,అన్నప్రసాదాలు అందించాలని కోరారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి స్పందిస్తూ నెలరోజుల్లో ఆర్జితసేవలకు భక్తులను అనుమతిస్తామని, లడ్డూప్ర సాదం,అన్నప్రసాదం అందించేందుకు చర్యలు తీసుకుం టామన్నారు.

కరీంనగర్‌నుండి సరితారెడ్డి మాట్లాడుతూ అం గప్రదక్షిణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో ఇవ్వండని కోరారు. ఇం దుకు సమాధానంగా అంగప్రదక్షిణ టోకెన్లు పరిమితం కావున, ఆఫ్‌లైన్‌లో భక్తులు అందుకోవడానికి ఎక్కువ సమయం వేచివుండాల్సి వస్తోంది. ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నామన్నారు. విజయవాడకు చెందిన సుబ్రమ ణ్యం మాట్లాడుతూ వృద్ధులకు దర్శన టోకెన్లతోబాటు గదులు కూడా కేటాయించాలని కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా లక్షమం దివరకు రోజుకు భక్తులు వస్తున్నారు. పరిమితంగా గదులు ఉన్నాయి. దర్శన టోకెన్లు, టిక్కెట్లు కలిగిన భక్తులు తిరుపతిలో గదులు పొంది తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శనం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, రవాణా జిఎం శేషారెడ్డి, డిప్యూటీ ఇఒలు భాస్కర్(ఆర్2), శెల్వం,ఐటి విభాగం జిఎం సందీప్‌రెడ్డి, కేటరింగ్ అధికారి శాస్త్రి,ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీని వాసులు, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఓ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## స్కేటింగ్ రింగ్ ప్రైవేటీకరణ జరపాలి

### క్రీడాకారుల తల్లిదండ్రులు



శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్

**తిరుపతి (విద్య), ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** తిరుపతి స్పోర్ట్స్ అథారిటీ విసి ఎండి హర్షవర్ధన్ వెంటనే తిరుపతి స్కేటింగ్ రంక్ ప్రైవేటీకరణ చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఉన్న స్కేటింగ్ గ్రౌండ్ పిల్లల తల్లిదండ్రులైన తాము మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని ఇండోర్ స్టేడియం అయిన ఫటిల్ కోర్టు టెన్నిస్ కోర్టులు ప్రైవేటీకరణ చేయడంవల్ల అక్కడ విద్యార్థులకు సౌకర్యంగా ఉందని అదే విధంగా స్కేటింగ్ గ్రౌండ్‌ను కూడా నిష్ణాతులైనటువంటి కోచ్ ద్వారా శిక్షణ అందించాలని ఉద్దేశంతో ప్రైవేటీకరణను కోరుకుంటున్నట్లు స్కేటింగ్ క్రీడాకారుల తల్లిదండ్రులు తెలిపారు.

## డివిస్ ల్యాబ్‌చే రూ.కోటితో 8 ఆర్‌ఒ ప్లాంట్లు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలో దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల నుంచి విరాళాల వెల్లువ వస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాదుకు చెందిన డివైస్ లాబోరేటరీస్ అధి నేత మురళి శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు.వారికి ఆలయ మర్యాద లతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దర్శన ఏర్పాట్లు చేసారు. స్వామి అమ్మవార్లనుదర్శించుకున్న ఆయనకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. అలాగే ఆలయ పరిపాలన, తరువాత భక్తులకు సంబందించిన సౌకర్యాల కల్పనకు సంబంధించి, ఆలయంలో అమలు చేస్తున్న కాటేజీల పథకాలకు సంబంధించి వివరించారు. ఈ పథకాలతో పాటు నిత్యాన్నదాన పథకానికి సంబంధించి మురళికి తెలిపారు. దాంతో మురళి మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులు వస్తున్న సందర్బంగా తాము ప్రతినిధులతో చర్చించుకొని నిర్ణయం తీసుకుం టామని అయితే రూ.కోటి విలువ చేసే ఆర్‌ఓ ప్లాంట్లను ఏర్పాటుకు భరోసా ఇచ్చారు. అలాగే దేవస్థానంకు సంబంధించిన 8 ప్రదేశాల్లో ఆర్‌ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయుటకు పరిశీలించినట్లు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు.దేవస్థానం అతిథి గృహాలైన కైలాససదన్,గంగా సదన్, భరద్వాజ సదన్,టూరిస్టు బస్టాండు,రాజగోపురం వద్ద ఆర్‌టిసి బస్ షెల్టర్, దేవస్థానం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. 'శివయ్య జలప్రసాదం' అనే పేరుతో డివైస్ సంస్థ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో డివైస్ లాబోరేటరీస్ అధినేత మురళికి వినతి పత్రం అందిస్తున్నచైర్మెన్ శ్రీనివాసులు

# మేలు జరిగిందని నమ్మితేనే ఆశీర్వదించాలని అడుగుతున్నాం: మంత్రి అంబటి రాంబాబు

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** రాష్ట్రం లో వైకాపా ప్రభుత్వం పారదర్శకంగా అందించిన సంక్షేమ పథకాలపై ప్రజల స్పందనను నేరుగా తెలు సుకునేందుకే 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వ హిస్తున్నామని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 1.60 లక్షల గృహాలను గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు సందర్శించి మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదంతో ప్రజల స్పందనను తెలుసుకుంటారన్నారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం, ఏ పార్టీ చేయని విధంగా ఎన్నికలకు సమయం ఉండగానే ఇప్పటివరకు ప్రజలకందిన సంక్షేమాన్ని, సుపరి పాలనను తెలుసుకొనేందుకు ప్రజల వద్దకు వెళ్తున్నా మన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా నకరికల్లు మండలంలోని కుంకలగుంట, రాజుపాలెం మండలంలోని అంచులవారిపాలెం గ్రామాలలో స్వయంగా నేను పర్యటించానని 10 ఇళ్ళకు వెళ్ళి పరిశీలించామన్నారు. వారి స్పందన సంతోషకరంగా ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వ పాలన కంటే మెరుగైన విధంగా చిత్తశుద్ధితో పారదర్శకంగా పని చేస్తున్నామని ప్రజలు విశ్వసించారన్నారు. కులం, మతం పేరు చెప్పి ప్రజలలో విద్వేషాలు రెచ్చగొట్టకుండా మేలు జరిగిందని నమ్మితేనే మమ్మల్ని ఆశీర్వదించమని, ముఖ్యమంత్రి జగన్‌కు అండగా ఉండమని అడుగుతున్నామన్నారు. సచివాలయం పరిధిలో ప్రతి క్లస్టర్‌లో 14 రోజుల్లో ఈ కార్యక్రమం పూర్తవుతుందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు వెన్న హనుమారెడ్డి, మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబ శివరావు, మార్కెట్‌యార్డు చైర్మన్ పెండెం బాబూరావు, మండల కన్వీనర్లు షేక్.నాగూర్ మీరాన్, ఏపూరి శ్రీనివాసరావు, రాయపాటి పురుషోత్తమరావు, మండల నాయకులు ఎంజెఆర్ లింగారెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివా సరెడ్డి, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

## ఒబిసిల ఉద్యమానికి స్టాలిన్ నాయకత్వం అభినందనీయం: కేసన

**గుంటూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో ఓబిసిల కులాల గణాం కాలను కోరుతూ చేపడుతున్న ఉద్యమానికి బహుజనుల నేత తమిళనాడు సిఎం స్టాలిన్ కీలకపాత్ర పోషించటం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. ఇటీవల న్యూయియఢిల్లీలో కాంగ్రెస్ సహా భాజపా యేతర పార్టీ నాయకులతో సమా వేశం నిర్వహించిన స్టాలిన్ ఓబిసి గణాంకాలను సేకరిం చాల్సిందే అని లేదంటే అసలు జనాభా గణనే బహిష్కరించాలనే తరహాలో కేంద్రప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేయ టం సమంజసమే అన్నారు. కేంద్రంలో ఉన్న ఓబిసి కమిషన్ మొక్కుబడిగా పనిచేస్తోందని విమర్శించారు. అధికార పార్టీ బిసిల సంక్షేమ పథకాల గురించి మోసపూరిత ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. నిజంగా భాజపాకు బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణం బిసి కులాల గణాంకాల సేకరణకు ఉత్తర్వులు జారీచేయాలని డిమాండ్ చేశారు.. బీహార్, హార్యానా వంటి ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు బిసి గణాంకాలు సేకరించటానికి ముందుకు వచ్చాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కాకుండా కేంద్రప్రభుత్వమే ఎస్సీ,ఎస్టీ తరహాలో బిసి కులాల వివరాలను సేకరించాల్సిందేననీ కేసన' డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, బిసి సాంస్కృతిక కళామం డలి రాష్ట్ర కార్యదర్శి ముప్పానా వెంకటేశ్వర్లు, యువ జన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, బిసినేతలు తాడికొండ నరసింహారావు, పూర్ణచంద్ర, గోపీ, ఎస్సీ నాయకులు సముద్రాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న అధ్యక్షుడు కేసన తదితరులు

# నౌకాదళ కమాండో గోవింద్‌కు అంతిమ వీడ్కోలు

● స్వగ్రామం పర్లలో సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు ● వందలాదిగా తరలివచ్చిన యువత ● నివాళులర్పించిన మాజీ ఎంపి బొత్స ఝాన్సీ, నేవీ అధికారులు

**విజయనగరం, ఏప్రిల్7 ప్రభాతవార్త :** తూర్పు నౌకా దళంలో మెరైన్ కమాండోగా శిక్షణ పొందుతూ కోల్‌కతా లో ప్రమాదవశాత్తూ మృతి చెందిన చీపురుపల్లి మం డలం పర్ల గ్రామానికి చెందిన చందక గోవింద్ భౌతిక కాయానికి ఆయన స్వగ్రామమైన పర్లలో శుక్రవారం అభిమానులు, స్నేహితులు, బంధువుల అశ్రునయనాల మధ్య పూర్తి సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. విశాఖ నుంచి నావికాదళ అధికారులు గోవింద్ భౌతిక కాయాన్ని పర్ల గ్రామానికి శుక్రవారం ఉదయం సైనిక వాహనంలో తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన, పరిసర గ్రామాలకు చెందిన యువత పెద్ద ఎత్తున మోటారు సైకిళ్లతో అంతిమయాత్రలో పాల్గొని పర్లలోని గోవింద్ ఇంటికి ఆయన భౌతిక కాయాన్ని తీసుకువెళ్లారు. గోవింద్ విధులు నిర్వహిస్తున్న విశాఖలోని ఐ.ఎన్.ఎస్.కర్ణ కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ చేతన్ ఆర్ ఉపాధ్యాయ గోవింద్ భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం వుంచి నివా ళులు అర్పించారు. ఐ.ఎన్.ఎస్.కర్ణలో విధులు నిర్వ హిస్తున్న గోవింద్ సహ అధికారులు, సిబ్బంది అం త్య క్రియల్లో పాల్గొని తమ సహచరుడికి ఘనంగా నివా ళులు అర్పించారు. జిల్లా యంత్రాంగం తరపున చీపు రుపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి అప్పారావు, స్థానిక ఇన్‌ఛార్జి తహశీల్దార్‌లు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం తరపున గోవింద్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించారు. అంత్యక్రియలకు అవసరమైన ఏర్పాట్లు నిర్వహించారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అంత్యక్రియలకు హాజరయ్యారు.



**గోవింద్ కుటుంబాన్ని ఆదుకుంటాం : మాజీ ఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి:** అమరజవాన్ చందక గోవింద్ కుటుం బాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, మాజీ ఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి హామీ ఇచ్చారు. చీపురుపల్లి మం డలంలోని పర్ల గ్రామంలో గోవింద్ మృత దేహానికి సైనిక లాంచనాలతో శుక్రవారం అంత్య క్రియలు జరి గాయి. ఈ కార్యక్రమానికి బొత్స ఝాన్సీ లక్ష్మి హాజరై, గోవింద్ కుటుంబాన్ని ఓదార్చారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. అంత్యక్రియలకు హాజరైన నేవి, సైనిక సంక్షేమశాఖ అధికారులతో మాట్లాడారు. వెం ట నే పించన్ మంజూరుచేయాలని, ఆ కుటుంబానికి అం దాల్సిన సహాయంత్వరగా అందేలా చూడాలని కోరారు. అవసరమైన సర్టిఫికెట్లను త్వరగా మంజూరు చేయాలని తహశీల్దార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనికసంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు, ఇప్పిలి అనంత, బెల్లానవంశీ,గణేష్,పలువురుఅధికారులు పాల్గొన్నారు.

8-4Pg4 :Layout 1 4/8/23 11:49 PM Page 1



వార్త

నియంతృత్వంతో సహా, ఏ అధికారమైనా చివరకు ప్రజాభిప్రాయం మీదే ఆధారపడి ఉంటుంది. -బెంజ

-క్యూమాన్

## వాయిదాలపర్వం!


ఎన్నో ప్రజాసమస్యలు ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజలకు దిశదశా నిర్దేశించాల్సిన, ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా, రాజ్యాంగాన్ని పుట్టినిల్లుగా భావిస్తున్న దేశ అత్యున్నత సభాసమావేశాలు అధికార విపక్షాల పరస్పర డిమాండ్లు, నిరసనలు, గొడవల మధ్య ఏ అంశంపై సజావుగా, సమగ్రంగా చర్చ జరగకుండానే గురువారం ముగిశాయి. జనవరి 31వ తేదీన ప్రారంభమైన ఈ బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరిగాయి. అయితే ఇందులో ప్రజా సమస్యల కంటే పారిశ్రామికవేత్త అదానీ అవకతవకలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించి విచారణ చేయించాలని విపక్షాలు, బ్రిటన్‌లో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని అధికార పక్షం పట్టు విడుపు లేకుండా పోరాడడంతో మొత్తం సమావేశాలు వాయిదాలపర్వంలోనే నడిచాయని చెప్పొచ్చు. ముఖ్యమైన అంశాలపై తమకు మాట్లాడేఅవకాశం లభించలేదని విపక్షాలు, ఈ వాయిదాలపర్వానికి విపక్షాలే కారణమని అధికారపక్షం పరస్పర విమర్శనాస్త్రాలు సంధించుకున్నాయి. సమావేశం జరిగిన చివరి రోజు కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. సభ ప్రారంభమైన వెంటనే కాంగ్రెస్ డిఎంకె ఎంపిలు నినాదాలతో వెల్‌లోకి దూసుకువచ్చారు. దీంతో సభను నిరవధికంగా వాయిదావేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. ఆరునిమిషాల్లోనే సభ ముగిసిపోయింది. రాజ్యసభలోనూ సమావేశాలు ఇందుకు భిన్నంగా జరగలేదు. పార్లమెంట్ ఉభయసభలు వాయిదాపడిన తర్వాత అక్కడి నుంచి విజయ్‌చౌక్ వరకు 'తిరంగా మార్చ్' పేరుతో విపక్షాలు నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. సంప్రదాయం ప్రకారం స్పీకర్ ఇచ్చిన తేనేటి విందుకు పలువురు విపక్షనేతలు గైర్హాజరయ్యారు. దాదాపు యాభై లక్షల కోట్ల బడ్జెట్‌తోపాటు ఎన్నో బిల్లులను ఎలాంటి చర్చకు అవకాశం లేకుండా ఆమోదముద్ర వేశారు. పార్లమెంటు జరుగుతున్న తీరుపట్ల ప్రజాస్వామ్యం మంటగలిసిపోతుందని ప్రజాస్వామ్యవాదులు ఆవేదన చెందుతున్నారు. అర్థవంతమైన చర్చలకు అవకాశం లేకుండాపోతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అటు లోక్‌సభలో కానీ, రాజ్యసభలోకానీ ఎంతో అర్థవంతమైన, లోతైనచర్చలు జరిగేవి. గౌరవసభ్యులు కూడా ఎంతో హుందాగా ప్రవర్తించడమేకాక తాము మాట్లాడబోయే సబ్జెక్టుపై సమగ్ర అధ్యయనం చేసుకొని వచ్చి పార్లమెంటులో ప్రసంగించేవారు. 1954లో అత్యున్నతమైన ఈ సభలు 137రోజుల నుంచి 151 రోజులవరకు నిర్వహించేవారు. ఇది క్రమేపీ తగ్గుకుంటూవచ్చి 2018 నాటికి 63 రోజులకు కుదించబడింది. దేశంలో రాష్ట్రాలకు చెందిన ఎన్నో చట్టసభల సమావేశాలకు ప్రజాప్రతినిధులకు అనుకరణీయంగా, ఆచరణీయంగా, ఆదర్శంగా ఉండాల్సిన దేశ అత్యున్నత ప్రజావేదిక పార్లమెంటులోనే చర్చలకు అవకాశం లేకపోవడం సమస్యలు సృష్టించుకొని దానిపై పట్టుబట్టడంతో వాయిదాలపర్వం కొనసాగడం దురదృష్టకరం. రాజ్యాంగం ప్రకారం స్పష్టమైన నిబంధనలతో ఏర్పడ్డ దేశఅత్యున్నత పార్లమెంటులో పరిస్థితి ఈవిధంగా ఉంటే శాసనసభల్లో జిల్లాపంచాయతీ, మున్సిపాలిటీలు, తదితర స్థానికసంస్థల సమావేశాల్లో ఏవిధంగా జరుగుతాయి? ఈసభల నిర్వాకంద్వారా ఎలాంటి సంకేతాలిస్తున్నారో పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. రోజుల తరబడి సభను వాయిదాలు వేస్తున్నారంటే అధికారంలోఉన్న నేతలు అనుకుంటే సభలు నిర్వహించలేకపోయే వారా? అనే సంశయం కలగకతప్పదు. అందుకే 'పలుకేడిది భాగవతమంటా పలికించేడివాడు రామభద్రుడట' అన్నట్లు చర్చకు రాకూడదనే వ్యూహంలో భాగంగానే అలా వ్యవహరించారనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. ఇక ప్రజాస్వామ్యంలో అత్యున్నత వేదిక లోక్‌సభకు సంబంధించి సర్వాధికారి స్పీకరే. ఏకోణంలో చూసినా అత్యున్నత గౌరవం ఇవ్వాల్సిన కుర్చీ అది. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ఏదో ఒకరిద్దరు ఒకటి, రెండు సందర్భాల్లోతప్ప అందరూ ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించారు. సామాన్య ప్రజల్లో కూడా స్పీకర్ అంటే ఇప్పటికీ గౌరవ భావాలున్నాయి. పాలకపక్షాన్ని ఇబ్బంది పెట్టకుండా ప్రతిపక్షాన్ని అసంతృప్తికి గురిచేయకుండా స్పీకర్ నిష్పక్షపాతంగా చాకచక్యంగా హుందాగా వ్యవహరించాలి. ఇది కత్తిమీద సాములాంటిది. అందులో సందేహం లేదు. ప్రధానంగా సొంతపార్టీ ఆగ్రహానికి గురికాకుండా ప్రజా సమస్యలను సమగ్రంగా చర్చించేందుకు అవకాశంఇస్తూ ప్రజాప్రయోజనాలను కాపాడుతూ మరొకపక్క స్పీకర్ పదవికి పక్షపాతదృష్టి సోకకుండా వ్యవహరించాల్సిన అత్యంత క్లిష్టమైన బాధ్యతఅది. చెప్పినంత సులభంకాదు. దీనికి ఎంతో ఓర్పు, నేర్పు, విషయ అవగాహన అన్నింటి కంటే మించిసమయస్ఫూర్తి ఎంతోఅవసరం. ఇప్పటివరకు లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరించిన వారందరూ ఆస్థాయిలో వ్యవహరించారని చెప్పలేం కానీ అధికశాతం ఈ పదవికి వన్నెతెచ్చారు. ప్రస్తుత స్పీకర్ ఓంబిర్లా బాధ్యతాయుతంగా సభ హుందాతనాన్ని కాపాడుతూ, నిర్వహించడంలో అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోయారేమోననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సమావేశాల నిర్వహణకు కోట్లాదిరూపాయలు ప్రజాధనం వెచ్చిస్తున్నారు. ఏది ఏమైనా ఇంతపెద్దఎత్తున ప్రజాధనాన్ని ఖర్చుయ్యే పార్లమెంటు సమావేశాలు సమగ్రమైన చర్చలేకుండా ముగియడం దురదృష్టకరం. పాలకులు, ప్రతిపక్షాలు ప్రజాప్రతినిధులు అనుకునేవారు ప్రజాధనానికి కాపలాదారులనే విషయం విస్మరించకూడదు. పార్లమెంటు ఉభయసభలు జరిగిన తీరు ప్రజాస్వామ్యవాదులెవరికైనా బాధ కలుగుతుంది. రాజకీయ వ్యవస్థపై విరక్తి కలుగుతుంది. పరిపాలనా వ్యవస్థ పట్ల అవిశ్వాసం పెరుగుతుంది. ఇది ప్రజాస్వామ్యవ్యవస్థ మనుగడకే ప్రమాదకరం.

ఒకరిని పొగడటానికి ముందు ఆ పొగడ్తకు అతను అర్హుడో కాదో తెలుసుకోవాలి.



శామ్యూల్ జాన్సన్

జీవన పోరాటంలో పొదుపు సగభాగం ఆక్రమిస్తుంది. సంపాదించడం కన్నా దానిని సక్రమంగా ఖర్చు చేయడమే కష్టమైన పని.



స్పర్జాన్

# ప్రజా చైతన్యమే పరిష్కారం

**నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. అక్రమాలను ఆపలేరు, నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు, అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎంతో ప్రతిష్టాకరంగా ఒకనాడు తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ పాలకపెద్దల పనిముట్టుగా ఉపయోగపడుతుందనే ఆరోపణలు చాలా కాలంగా వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా రాజకీయాలు పతనావస్థకు చేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. ముఖ్యంగా కొందరు నేతలు తాము ఊదిందే నాదం, వాగిందే వేదంలా వ్యవహరించడం కూడా ఈ దురదృష్టపు పరిస్థితులకు దారితీస్తున్నది. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప పరిస్థితుల్లో మార్పువచ్చే అవకాశాలు కన్పించడం లేదు.**

దామెర్ల సాయిబాబ

నిజం గెలిచే మాట వాస్తవమే కావొచ్చు. కానీ గెలిచేదంతా నిజమే అనుకోవడం పొరపాటే. కళ్లముందు కన్పించేదంతా నిజం కాకపోవచ్చు. కొంతకాలం నిజం అని నమ్మినా, నమ్మించినా కాలం గడిచేకొద్దీ వాస్తవాలు బయటపడక తప్పదు. అందుకే గతంలో ప్రజానేతలు ఎంతో క్రమశిక్షణతో ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండేందుకు ప్రయత్నించేవారు. బంధుప్రీతికి పాల్పడేందుకు ఏమాత్రం ఇష్టపడేవారుకాదు. వారి అంతరంగాల్లో స్నేహితులకు, అనుచరులకు, బంధువులకు సహాయపడాలనే కోరిక కొందరి నేతలకు ఉన్నా బయటకు కన్పించకుండా చట్టనిబంధనలను అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. తమను ఎప్పుడూ వెయ్యికళ్లు నిశితంగా పరిశీలిస్తున్నాయనే భయం, జంకు ఆనాటి నేతలకు ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. రాజకీయాలకు అర్హత డబ్బు అనేది తేలిపోయిన తర్వాత ఈ వ్యాపారం, ఆ వ్యాపారం అని కాదు. ఎక్కడ లాభాలు ఉంటే అక్కడ వాలిపోతున్నారు. ఇది రానురానుపెరిగిపోతుండడం ఆందోళన కలిగించడమే కాదు. ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నది. అందుకే ప్రభువులు వ్యాపారులు అయితే ప్రజలు బికారులు అవుతారని, కచ్చితంగా పాలకులు వ్యాపారాల్లోకి అడుగిడరాదని చాణుక్యుడు ఆనాడే చంద్రగుప్తుడికి ఉపదేశించారు. వ్యాపారాలు, వ్యాపారస్తులు గీత దాటితే ధరలు పెంచో, కల్తీకి పాల్పడో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు వారిని నియంత్రించి గాడిలో పెట్టే సర్వాధికారాలున్న ప్రభువులే వ్యాపారాల్లో భాగస్వాములు అయితే ప్రజల సంగతేమిటనే ప్రశ్న ఆనాడే ఉదయించింది. ఆ ఆలోచనలతోనే ఆనాటి ప్రభువులు వ్యాపారాలు చేసేందుకు ఇష్టపడేవారు కాదు. అంతేకాదు తమ ఆస్థానంలో కీలకపదవుల్లో ఉన్నవారిని చేయనిచ్చేవారు కాదు. స్వాతంత్ర్యం రాకముందు రాజులు, రాజ్యాల చరిత్ర పరిశీలించినా నేరుగా వ్యాపారాల్లోకి దిగినట్టు అంతగా కన్పించదు. రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులయ్యారు. స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో రాజకీయాల్లో విలువలు పాటించేవారు. పదవి వస్తే అదొక బాధ్యతగా భావించేవారు. ప్రజలకు, వారిసొమ్ముకు తాము కాపలాదారులమనే విషయాన్ని ఎప్పుడూ విస్మరించేవారు కాదు. అందుకే ఎంతో మంది ప్రజాప్రతినిధులు రెండు, మూడుసార్లు కీలకమైన మంత్రి పదవి, ముఖ్యమంత్రిత్వం నిర్వహించినా చివరకు తమకంటూ ఏమీ మిగుల్చుకోకుండా కీర్తిని మాత్రమే మూటకట్టుకునిపోయారు. ఇలాంటి నేతలు ఎందరో ఉన్నారు. సర్దార్‌వల్లభాయ్ పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్‌నంద వంటి మహానుభావులు ఎందరో, మన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి టంగుటూరి ప్రకాశం పంతులు, దామోదరం సంజీవయ్య వంటివారు ముందు వరుసలో ఉంటారు. ముఖ్యమంత్రిగా పనిచేసినా ఎలాంటి ఆరోపణలకు, అవకతవకలకు అవకాశం లేకుండా అవినీతి జిడ్డు అంటకుండా నిరాడంబరంగానే జీవనం సాగించిన రాజకీయ నేత ప్రకాశం పంతులు. అలాగే సంజీవయ్యకూడా నిరాడంబరతకు, నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచారు. ఆయనను ముఖ్యమంత్రిగా హస్తినలోని ఆనాటి కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన తర్వాత ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు ఫిర్యాదులు అందాయట. కొందరు ఢిల్లీ నుంచి కాంగ్రెస్ నేతలు కర్నూల్‌కు వచ్చి స్థానిక నాయకుడు ఒకరిని వెంటబెట్టుకొని సంజీవయ్య ఇంటికి వెళ్లి పూరింట్లో ఉన్న ఆయన తల్లికి కుమారుడు సంజీవయ్య ముఖ్యమంత్రి అయ్యారని సమాచారం అందించి శుభాకాంక్షలు తెలిపితే 'మావాడికి ఏమైనా జీతం పెరుగుతుందా అని అడిగిందట. జీతం పెరిగితే ఈ కట్టెలపొయ్యిని వదిలించుకొని బొగ్గులపొయ్యిఅయినా కొనుక్కుంటాను' అనడంతో కాంగ్రెస్ పెద్దలు విస్తుపోయారట. అంతటి స్థాయికాకపోయినా వావిలాల గోపాలకృష్ణయ్య, జువ్వాడి చొక్కారావు లాంటివారిని ఎందరినో ఉదహరించుకోవచ్చు. కానీ రానురాను అలాంటి నిస్వార్థపరుల సంఖ్య తగ్గిపోతున్నది. వ్యాపారాలను నియంత్రించి అక్రమాలను నిరోధించి ప్రజలను దోపిడీ, దగాలకు గురికాకుండా నిత్యం కాపాడాల్సిన అధికారాలున్న ప్రజా ప్రతినిధులు వ్యాపారాల్లోకి అడుగుపెడితే ప్రజల పరిస్థితి ఎంత భయంకరంగా మారుతుందని రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే ఊహించి ప్రజాప్రతినిధులకు కొన్ని నియమనిబంధనలు చట్టంలో

### ఒక్క మాట

పొందుపరిచారు. 1951 ప్రజాప్రాతినిధ్యచట్టం ప్రకారం ఆదాయం సమకూర్చే ఏ పోస్టులోకానీ, ఏ కాంట్రాక్టులో కానీ, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కారాదని, ఎన్నికల్లో పోటీ చేయకముందే వాటన్నింటిని వదులుకోవాలని నిబంధనలు విధించారు. కానీ ఇప్పుడు జరుగుతున్నదేమిటి? నిబంధనల్లోని లొసుగులను ఆధారంగా చేసుకొని వ్యాపారాల్లోకి దిగిపోతున్నారు. లాభసాటి వ్యాపారం ఏదైనా ఉందంటే అక్కడ వాలిపోయేది రాజకీయ నాయకులే. ఇటీవల కొందరు కీలకపదవుల్లో ఉన్న ఉద్యోగులు కూడా ఈ వ్యాపారంలో భాగస్వాములు అవుతున్నారు. ప్రత్యక్షంగా కాకపోయినా, మిత్రుల పేరుతోనో, సన్నిహితుల పేరుతోనో వ్యాపారాలు నిరాటంకంగా సాగిస్తున్నారు. ఇదీఅదీ అని కాదు. లాభాలు అధికంగా ఉన్నవాటిని దక్కించుకుంటున్నారు. గతంలో జరిగిన పెట్రోలు పంపుల కేటాయింపులను పరిశీలించినా, గ్యాస్ డీలర్‌షిప్ తీసుకోండి కాంట్రాక్టులు చూడండి, రియల్‌ఎస్టేట్ వ్యాపారం చివరకు విద్య, మద్యం వ్యాపారాల్లో కూడా భాగస్వామ్యమైపోయారు. ఒకనాడు మద్యం వ్యాపారులు అంటేనే సంఘంలో ఎంతో చులకనగా ఉండేది. ఇప్పుడు పాలకులే నేరుగా మద్యం దుకాణాలు పెట్టి అమ్మిస్తున్నారు. ఇక కాంట్రాక్టుల విషయం పరిశీలిస్తే ఏ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఎవరిదో ప్రజలకు తెలుసు. లాభసాటిగా ఉన్న ఏ బడావ్యాపారం అయినా తీసుకోండి అందులో పరోక్షంగా పెద్దలపాత్ర కన్పించకపోదు. వాటిలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకుంటున్నా కన్నెత్తి చూసే సాహసం అధికారులు చేయలేకపోతున్నారు. దేశవ్యాప్తంగా ఎవరెవరు ఏయే కాంట్రాక్టులు చేసుకుంటున్నారు, ఎవరికి మద్యం వ్యాపారాలున్నాయి? కార్లు, డీలర్‌షిప్‌లు ఎవరివి? విద్యాసంస్థలు ఎవరివి? ఎవరు నడుపుకుంటున్నారు? ఇదంతా జగమెరిగిన సత్యమే. ఆయా ప్రాంతాల్లో ఎవరిని అడిగినా చెప్తారు. ఈ ధోరణి ఇలాగే పెరిగిపోతే అసలు వ్యాపారస్తులు ఉంటారా? ఉంటే ఈ పోటీలో నిలబడగలుగుతారా? ప్రజల పరిస్థితి ఏమవుతుంది? కొమ్ములు తిరిగిన అపార అనుభవం ఉన్న బడావ్యాపారులు సైతం వీరితో పోటీపడలేకపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రాజకీయ నాయకుల అండదండలు లేకుండా వ్యాపారాలు నడవని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఒకవేళ అధికారంలో ఉన్న వారికి దక్షిణతాంబూలాలు సమర్పించుకొని వారి దయను సంపాదించుకుని వ్యాపారాలు కొనసాగించుకొంటే, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ పరాజయం పాలైతే మరోపార్టీ అధికారంలోకి వస్తే అలాంటి వ్యాపారులకు చుక్కలు చూపిస్తున్నారు. ఆ ఒత్తిడులు, వేధింపులు తట్టుకోలేక కొందరు తమవ్యాపారాలకే మంగళం పాడుకుంటున్నారు. కొందరు కాంట్రాక్టర్లకైతే ఏళ్ల తరబడి బిల్లులు రావు. మరెన్నో ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తున్నది. కొందరు సంపన్నులు భారతదేశ పౌరసత్వాన్ని వదులుకొని అమెరికా, ఆస్ట్రేలియా, ఐరోపా, న్యూజిలాండ్ లాంటి దేశాలకు వెళ్లిపోతున్నారు. అక్కడ ఏదో వ్యాపారం చేసుకుంటూ స్థిరపడిపోవాలనే వారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. 2015-19లో ఏకంగా దాదాపు ఆరులక్షల డెబ్భైఆరువేల మంది భారతీయులు మనదేశ పౌరసత్వాన్ని వదులుకొని విదేశాలకు వెళ్లినట్లు ఆ మధ్య పార్లమెంటులో కేంద్రహోంశాఖ సహాయమంత్రి ప్రకటించారు. అయితే డొనాల్డ్‌ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత ఆయన వ్యవహారశైలితో అక్కడ కూడా పరిస్థితులు వికటించడంతో కొంతవరకు తగ్గినా ఇప్పుడు బైడెన్ రాకతో పుంజుకుంటున్నది. రెండూ దేశాల్లో ఏకకాలంలో పౌరసత్వం కలిగి ఉండేందుకు మన రాజ్యాంగం అనుమతించదు. అందుకే మన సంపన్నులు విదేశీ పౌరసత్వం కోసం మన పౌరసత్వాన్ని వదులుకుంటున్నారు. ఇక నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. అక్రమాలను ఆపలేరు, నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు, అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎంతో ప్రతిష్టాకరంగా ఒకనాడు తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ పాలకపెద్దల పనిముట్టుగా ఉపయోగపడుతుందనే ఆరోపణలు చాలాకాలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా రాజకీయాలు పతనావస్థకుచేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. ముఖ్యంగాకొందరు నేతలు తాము ఊదిందే నాదం, వాగిందే వేదంలా వ్యవహరించడం కూడా ఈ దురదృష్టపు పరిస్థితులకు దారితీస్తున్నది. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప పరిస్థితుల్లో మార్పువచ్చే అవకాశాలు కన్పించడం లేదు. ●

# సమాజాభివృద్ధిలో సామాజిక శాస్త్రాలు కీలకం


రావుశ్రీ

ఈ రోజు మనం చూస్తున్న, నివసిస్తున్న ఈ నవ నాగరికత ప్రపంచం ఇలా ఉండటానికి కారణం అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరిణామాలు. తద్వారా నాగరికత రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతూ అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోంది. ఒక దేశం ఒక క్రమ పద్ధతిలో అభివృద్ధి సాధించాలంటే సామాజిక శాస్త్రాలు, చరిత్ర, పౌరశాస్త్రం, రాజనీతి, ఆర్థిక, తత్వ, కళ, న్యాయ శాస్త్రాలు తప్పకుండా అధ్యయనం చేయాలి. చరిత్ర తెలుసుకోవడం ద్వారానే భవిష్యత్తును రూపుదిద్దుకోగలం. గతంలో జరిగిన మంచి, చెడు సంఘటనలు తెలుసుకోవడం ద్వారా వర్తమాన, భవిష్యత్తును తీర్చిదిద్దుకోగలరు. మానవ పరిణామ క్రమం, ప్రపంచ యుద్ధాలు, అనేక అనారోగ్య మహమ్మారులు, పాలకుల విధానాలు, రాజకీయ, ఆర్థిక విధానాలు, వ్యాపారాలు, మార్కెట్లు, మత విశ్వాసాలు నమ్మకాలు, కొత్త ఆవిష్కరణలు, నిర్మాణాలు వంటివి తెలుసుకోవడం ద్వారానే ప్రస్తుత కాలంలో ప్రతీఒక్కరూ తమబాధ్యత, హక్కుల దిశానిర్దేశనం చేసుకుంటూ ప్రస్తుతం ఉన్న అసమానతలు, ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తూ ముందుకు సాగుతూ మరింత ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మించుకుని సమానత్వంతో శాంతియుతంగా జీవించడానికి తోడ్పడతాడు. అయితే ఇటీవల కాలంలో చాలా మంది తల్లిదండ్రులు సామాజిక శాస్త్రాలు చదవడానికి తమ పిల్లలకు అవకాశం ఇవ్వడం లేదు. త్వరితగతిన చదువు పూర్తి చేసుకుని, లక్షల డబ్బులు ప్యాకేజీలు చేతికివచ్చే చదువులకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ప్రస్తుతం సమాజంలో అనేక అసమానతలకు కారణం అవుతుంది. చదువు అంటే కేవలం డబ్బు సంపాదించడమే అనేధోరణి అందరిలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. దీంతో సమాజంలో అందరం బాగుండాలి, అందులో నేను ఉండాలి అనే భావన మటుమాయం అవుతుంది. చివరికితనను కన్న తల్లిదండ్రులను సైతం చివరిదశలో చూసే పరిస్థితి కనపడటం లేదు. వృద్ధాశ్రమాలే శరణ్యం అవుతున్నాయి. ముక్కు పచ్చలారని మూడేళ్ల వయసులోనే కుటుంబ సభ్యులకు దూరంగా చదువు పేరుతో హాస్టల్లో చేరిపించుటచే పిల్లలకు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మధ్య ఆత్మీయ అనురాగాలు దూరం అవడంతో పెద్ద అయిన తర్వాత కూడా తమ తల్లిదండ్రుల కోసం పరితపించే పరిస్థితి కనడటం లేదు. అంతా డబ్బు సంపాదించడం, ఆస్తులు కూడబెట్టడమే. దీని అంతటికీ కారణం సామాజికశాస్త్రాల్లో కనీస అవగాహన లేకపోవడం. ఒక దేశాధినేత సరిగా పాలించడం లేదు అంటే మనం సింపుల్‌గా హిట్లర్‌తో పోలుస్తాం. హిట్లర్ చరిత్ర అలా మారడానికి కారణం, ప్రపంచ యుద్ధాలకు కారణం, ఫలితాలు వంటివి పూర్తిగా అవగాహన చేసుకోవాలి అంటే చరిత్రచదవాలి. ఈఫిల్‌టవర్, తాజ్‌మహల్ వంటివి నిర్మాణాలు, ప్రపంచ భౌగోళిక స్వరూపాలు, వివిధ దేశాల స్వాతంత్ర్య సమరాలు, వాతావరణాలు, భాషలు, మతాలు, ఖగోళ విజ్ఞానం, పరిపాలన, మానవ హక్కులు, బాధ్యతలు, వివిధ అంతర్జాతీయ సంస్థలు, విధులు, విదేశాంగా విధానాలు, ఉగ్రవాదం, మతతత్వం, న్యాయవ్యవస్థ, రాజ్యాంగాలు మానవ సంబంధాలు వంటివి తెలుసుకోవాలంటే సామాజిక శాస్త్రాలు అధ్యయనం చేయాలి. లేకపోతే భవిష్యత్తులో మహాత్మాగాంధీ, నెల్సన్ మండేలా, అబ్రహం లింకన్, అంబేద్కర్ వంటివారు ఎవరు అని అడిగే పరిస్థితి ఏర్పడుతుంది. కనీస కుటుంబ సామాజిక బాధ్యతలు నేర్పకపోవడంవల్లనే కరోనా సమయంలో సొంత కుటుంబ సభ్యులే అనేకమంది తమ సభ్యులను దూరంగా ఉంచడం జరిగింది. మానవ సంబంధాలను మట్టిలోకలిపారు. ప్రపంచాన్ని కుదిపివేసిన జాతి వివక్షత, నేటికీ మనదేశంలో కొనసాగుతున్న కుల, మత, లింగ, వివక్షత గూర్చి పూర్తి విషయాలు అవగాహన కోసం, శరణార్థులు, వలసలు వంటి అంశాలు అవగాహనకోసం సామాజికశాస్త్రాలు చదవాలి. మనదేశస్వాతంత్ర్య సమర పోరాటం, మనదేశంలో, మన రాష్ట్రాల్లో ప్రస్తుత పరిపాలన, ప్రభుత్వ విధానాలు, అధిక ధరలు, నిరుద్యోగం, పౌరహక్కులు, ప్రజాస్వామ్యవిలువలు, ప్రజాపోరాటాలు, నిరసనలు విశ్లేషణ చేయాలి. అప్పుడు మాత్రమే ప్రతీ ఒక్కరూ సమసమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవడానికి అవకాశం ఉంటుంది. ●

# ఆల్మట్టి-పెన్నా అనుసంధానమేమైంది?

వి.శంకరయ్య

గోదావరి కావేరి అనుసంధానం ప్రతిపాదన చేసిన సందర్భంలో తొలిదైన మహానది గోదావరి అనుసంధానం ముందుగా అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసినప్పుడు నిత్యక్షామపీడిత ప్రాంతమైన రాయలసీమ దాహార్తి తీర్చే తొమ్మిది అనుసంధానాల్లో అయిదవదైన ఆల్మట్టి పెన్నా అనుసంధానం గురించి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అడగడం లేదు? మహానది, గోదావరి అనుసంధానం పక్కన పెట్టినట్లు ఆల్మట్టి, పెన్నా అనుసంధానాన్ని అందరూ కలిసి అటకెక్కించారు. దక్షిణాదిలో నదుల అనుసంధానం గురించి చర్యలు సాగుతున్న ఈ దశలో ఆల్మట్టి, పెన్నా అనుసంధాన ప్రతిపాదన ఒకటి ఉందని దాన్ని గురించి డిమాండ్ చేయాలనే ఆలోచన సీమవాసుల్లో కూడా లేదు. పైగా రాష్ట్రంలోనే అంతర్గత నదుల అనుసంధానం జరిగితే గోదావరి మిగులు జలాలు దాదాపు 300 టియంసిలు మెట్టప్రాంతాలకు వాడుకొనే అవకాశం వదలిపెట్టి పోలవరంనుండి గోదావరి కావేరి అనుసంధానం చేయమనిరాష్ట్ర ప్రభుత్వం ఎలా కోరుతుంది? దేశంలో వివిధ నదుల అనుసంధానానికి కేంద్ర ప్రభుత్వం సరికొత్త సంస్థను నెలకొల్పబోతోంది. కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉన్న జాతీయ జల అభివృద్ధి సంస్థస్థానంలో నేషనల్ ఇంటర్ లింకింగ్ ఆఫ్‌రివర్స్ ఆథారిటీ అనే సంస్థను నెలకొల్పనున్నారు. నదుల అనుసంధానాలకు వివిధ రాష్ట్రాలు అంగీకరించితే పథకాల అంచనా వ్యయంలో 90 శాతం నిధులు కేంద్రం భరిస్తుందట సంబంధిత రాష్ట్రాలు 10శాతం మాత్రమే భరించాలి. మోడీ ప్రధాని పదవి చేపట్టినప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాల్లో పాగా వేసేందుకు గోదావరి కావేరి అనుసంధానం తెరమీదకు తెచ్చారు. వివిధ దశల్లో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అడ్డుపడ్డారు కాబట్టి సరిపోయింది. లేకుంటే పరిస్థితి వేరుగా ఉండేది. జాతీయ జల అభివృద్ధి సంస్థ 1989లో ప్రతిపాదించిన పలు అనుసంధానాల్లో మహానది, కావేరి అనుసంధానం ఒకటి. 1989లో ప్రతిపాదించబడిన ఇందులో తొమ్మిది అనుసంధానాలున్నాయి. అప్పట్లో ఒడిశా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు వ్యతిరేకించాయి. మొత్తం ప్రతిపాదన దస్త్రాలకే పరిమితమైనది. కేంద్రంలో బిజెపి అధికారంలోనికి వచ్చిన తర్వాత ఒడిశా ముఖ్యమంత్రి ఏమాత్రం అంగీకరించకపోవడంతో మహానది గోదావరి అనుసంధానంతోపాటు ఆల్మట్టి, పెన్నా అనుసంధానం పక్కన పెట్టిగోదావరి కావేరి అనుసంధానం అమలుకు మాత్రం అహర్నిశలు పట్టువదలని విక్రమార్కుడుగా కేంద్రం వ్యవహరిస్తోంది. వీటిలో అయిదవ అనుధానం కృష్ణ(ఆల్మట్టి)పెన్నా అనుసంధానం అమలుకు పూనుకుంటే కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమకు నీళ్లు అందుతాయి. తొలి రోజుల్లో మహానది గోదావరి అనుసంధానం జరిగిన తర్వాతనే గోదావరి కావేరి అనుసంధానం గురించి మాట్లాడమని మొండికేసిన తెలంగాణ ఇటీవల స్వరం మార్చింది. గోదావరి



నదిలో తమ వాటా 967టియంసిల నికర జలాలను మినహాయించి మిగిలిన నీరు వుంటే తీసుకోవచ్చని చెబుతూ ఆ మేరకు తాము గోదావరిపై పంపిన డిపిఆర్‌ల ఆమోదం షరతుగా పెట్టింది. ఇందుకు కేంద్ర జలశక్తిశాఖ సలహాదారు నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ తలూపినట్లు వార్తలు వచ్చాయి. గోదావరి ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నికర జలాల్లో ఎవరి వాటా ఎంతో రెండు తెలుగు రాష్ట్రాలు వేర్వేరు గణాంకాలు చెబుతున్నాయి. అసలు గోదావరిలో మిగులు జలాలు లేవని కేంద్ర జలసంఘం చెబుతోంది. అయినా కేంద్ర ప్రభుత్వం పట్టువదలడం లేదు. తొలినాళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గోదావరిలో మిగులు జలాలు లేవంటూ పాటపడి అంతిమంగా పోలవరం నుండి కావేరి అనుసంధానం అమలు చేయమని ఇటీవల జరిగిన సమావేశంలో ప్రతిపాదించడమంటే రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాల ప్రజల గొంతుకోసేందుకు సిద్ధమైనట్లే. కర్ణాటకలో తమ ప్రభుత్వం ఉన్నందున ఆల్మట్టి, పెన్నా అనుసంధానం గురించి ప్రస్తావన కేంద్రం తీసుకురాకపోవడం లేదు. గోదావరి మిగులు జలాలను అంతర్గత నదుల అనుసంధానం ద్వారా మెట్ట ప్రాంతమైన రాయలసీమ నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు తీసుకెళ్లేందుకు నిధులులేవు. కాబట్టి ఈ ప్రతిపాదన చేసినట్లుంది. దాదాపు 300 టియంసిలు అంతర్గతంగా వినియోగించుకొనే అవకాశం పక్కన పెట్టి కేవలం 80 టియంసిలు కేంద్రం వదలిపెట్టే భిక్షకు సిద్ధమైనదంటే ఏమని భావించాలి? నికర జలాలు ఉంటేనే కేంద్ర జలసంఘం నుండి ఆమోదం లభిస్తుంది. పోలవరం వద్ద నికర జలాలు లేవు. అందుకే ఛత్తీస్‌గఢ్ వాడుకోని 140 టియంసిలను చూపెట్టి ఆమోదం పొంది ఇచ్చంపల్లి నుండి వాటితోపాటు గోదావరి మిగులు జలాలు కూడా తరలించే యత్నాలను కేంద్రం ముమ్మరం చేస్తోంది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. తమ వాటా నీళ్లు ఇవ్వమని తెగేసి చెప్పింది. దేశంలో ఎచ్చటైనా నదుల అనుసంధానం జరగాలంటే ఆ నదీలోయప్రాంత అవసరాలు పూర్తిగా తీరాలి. పైగా తత్సంబంధిత రాష్ట్రాల అంతర్గత అవసరాలు తీరిన తర్వాతనే ఇతర నదీ లోయ ప్రాంతాలకు తరలించాలి. ఈ సహజ సూత్రం కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దేశంలో నదీజలాల వినియోగం రాజ్యాంగపరంగా రాష్ట్రాల పరిధిలోని అంశం. అయితే కేంద్రప్రభుత్వం నదుల అనుసంధానం పేరుతో తలదూర్చి అనుకూలంగా మలుచుకొనేందుకు రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమవుతోంది. దేశంలో పలు రాష్ట్రాలు కొత్తగా అవతరించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న అంతర్ రాష్ట్ర జలవివాదం మరెక్కడా లేదు. ఈ కాష్టం రగులుతూ ఉండాలనే కేంద్ర ప్రభుత్వం కోరుకొంటోంది. పరస్పరం ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో రెండు తెలుగు రాష్ట్రాలు వ్యవహరించి ఉంటే కేంద్రం చేతికి జుట్టు ఇచ్చేవారు కాదు. వాస్తవంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలు పరిష్కారం కాకపోవడానికి కెసిఆర్ సెంటిమెంట్ రాజకీయాలు జగన్మోహన్ రెడ్డి నిధుల లేమితో అటు దక్షిణ తెలంగాణ ఇటు రాయలసీమ ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. ●

(రచయిత: విశ్రాంత పాత్రికేయులు)

## ప్రజావాక్కు

### సరళమైన భాషలోనే బిల్లులు రావాలి

బిల్లుల ముసాయిదాలనుసామాన్యులు అర్థంచేసుకునేలా సరళమైన భాషలో రూపొందించాలని పార్లమెంటరీ ప్యానెల్ సిఫార్సును కేంద్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలి. ప్రస్తుతం కేంద్ర న్యాయమంత్రిత్వశాఖలోని ముసాయిదా బిల్లులన్నీ దేశంలోని మేధావులు, చట్టపరమైన చతురత, పరిజ్ఞానం ఉన్నవారే అర్థం చేసుకోగలరని పేర్కొంది. ఎంపిలకు కూడా పార్లమెంటుకు సమర్పించే బిల్లులను అర్థం చేసుకొని తద్వారా అర్థవంతమైన చర్చలో పాలు పంచుకోలేకపోతున్నప్పుడు ఒక సామాన్యులు అర్థంచేసుకోవడం చాలా కష్టం. అందువల్ల ప్రతిపాదిత లక్ష్యంగురించి సామాన్యుడికి కూడా అర్థమయ్యేలా సరళమైన భాషలో బిల్లులను రూపొందించాలి. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2022, ఇండియన్ టెలికమ్యూనికేషన్ బిల్లు-2022వంటి బిల్లులను ప్రభుత్వంఇటీవల తీసుకొచ్చింది. వాటిని అర్థం చేసుకోవడం సామాన్యులకు చాలా కష్టం. శాసన విభాగం కీలకమైన ఆదేశం ఏమిటంటే కీలకమైన ప్రభుత్వ పత్రాలనుపరిశీలించడం, వివిధ మంత్రిత్వశాఖల ముసాయిదా ఆర్డినెన్స్‌లు, బిల్లులను రూపొందించడంలో సహాయపడటం, తద్వారా అవి పార్లమెంటరీ, న్యాయపరమైన పరిశీలన సమయంలో మంచిగా ఉండగలవు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆలోచించి ఎన్నుకోండి!

రాజకీయాలు ప్రజాస్వామ్యంలో చాలా కీలకమైనవి. డెమొక్రసీ గురించి అందరికీ తెలియాలి. రాజకీయ పార్టీలు తమకు మేలు చేయాలని అందరూ కోరుకుంటారు. కేవలం కాలయాపన చేసి, దిగిపోయి ఎక్స్ ఎమ్మెల్యే, మినిస్టర్ అని చెప్పుకునే వారికి చెల్లుచీటిపడాలి. నిరుద్యోగం, పేదరికం, నిరక్షరాస్యతతో దేశం ముందుంది. ఆత్మహత్యలు, హత్యలు కూడా లెక్కలేనన్ని జరుగుతున్నాయి. ప్రజాసమస్యలను పట్టించుకునే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### ఆరోగ్యభారత్

ప్రభుత్వాలు ప్రజలకు కనీస వసతులుఅయిన నీరు, ఆహారం, రక్షణ కల్పించాల్సిన ప్రాథమిక హక్కు. భారత్‌లో పెరు గుతున్న జనాభాకి తగిన వైద్యసిబ్బంది, ఆరోగ్యంపై ఆరుశాతం వ్యయంకేటాయింపుతో అవయవదానంపై అవగాహనంతో అందరికీ ఆరోగ్యంసాధ్యం. యుఎన్ఒ 2030 సంవత్సరం నాటికిఅందరికీ ఆరోగ్యం అందించాలని కృషి చేస్తున్నది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ప్రారంభించింది.

-షేక్ మీరా, రాజమండ్రి

### పౌర స్పందనకు తిలోదకాలు!

నేటిస్వార్థపూరిత సమాజంలో 90శాతం జనాభా నీతి, నిజాయితీ, న్యాయం, మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. వారికి చేసిన మేలును తుంగలోతొక్కి చిన్న, పెద్దమనుషులు అని చూడకుండా తమకు గిట్టని వారిపై దారికాచి దౌర్జన్యాలు, దాటి హత్యాయత్నానికి పాల్పడుతున్నారు. కుటుంబ తగాదాలు, అణచివేత ధోరణి, పాతకక్షలతో కక్షసాధిస్తున్నారు. అందులో సంఘం, కులాలు, పాలోళ్ల వంటి వర్గీయుల్లోని అమాయకులను ఘోరమైన చిత్రహింసలకు గురి చేస్తున్నారు. జుట్టుపట్టి కొట్టి, బూతులు తిడుతూ మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. అయితేకళ్లముందే ఇంతజరుగుతున్నా తమకు పట్టనట్టు సమాజం, ప్రజలు, పౌరులు ప్రతిస్పందనకు తిలోదకాలిస్తున్నారు. అన్యాయాన్ని అడ్డుకోకుండా చోద్యం చూస్తున్నారు. అంతేకాకుండా నిజమేదో, అబద్ధమేమిటో తెలుసుకోకుండానే బాధితులనే ఈసడిస్తూ ఆరోపణలు, విమర్శలు చేయడం గమనార్హం.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ర్యాగింగ్ వద్దు

ర్యాగింగ్ ఘటనలు పెరుగుతున్నాయి. ర్యాగింగ్ రక్కసిని ఎదుర్కొనేందుకు పక్కాగా చట్టాలు ఉన్నా వాటి అమలు సక్రమంగా జరగడం లేదు. ర్యాగింగ్ నిరోధక చట్టం సక్రమంగా అమలు చేసి దోషులను కఠినంగా శిక్షించాలి. అభంశుభం తెలియని విద్యార్థులు ఆత్మహత్య చేసుకోకుండా కాపాడి, వారికి బంగారు భవిష్యత్తు అందించాలని ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండేందుకున్ని విద్యాసంస్థల్లోనూ, విద్యార్థి సంఘాలతో కలుపుకొనిఅవగాహనసదస్సులు జరపాలి. అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘంఎన్నికలు నిర్వహించాలి. ర్యాగింగ్ వద్దని సినీ యర్లు భావించాలి. జూనియర్లకు సలహాలివ్వాలి. సహాయం చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### అతిథిగృహాలను ఏర్పాటు చేయాలి

పాత మండల కేంద్రాలలో అతిథిగృహాలను ఏర్పాటు చేయవలసిన అవశ్యకతను ప్రభుత్వంగుర్తించాలి. ప్రస్తుతం ఈ అతిథిగృహాలు అరకొరగానే ఉన్నాయి. అతిథిగృహాలను నిర్మించడం వల్ల మంత్రులు, జిల్లాస్థాయి అధికారులు వచ్చినప్పుడు వారు ఈ గృహాలలో కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి, ప్రజలను కలవడానికి కూడా అవకాశం ఉంటుంది. ఈ గృహాల ఏర్పాటుకు అవసరమయ్యే నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. కేవలం నిధులను విడుదల చేయడమేకాదు గృహాల నిర్మాణ పనులు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

-షేక్అస్లాం ఫరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com




## వైవి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు

విశాఖపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని శుక్రవారం విశాఖపట్నం వచ్చిన నేపథ్యంలో విశాఖ విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా గాజువాక మహిళా నాయకురాలు రోజారాణి, గన్నమనేని వెంకటరమణ (జీవీ)మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి ఇతర వైసీపీ శ్రేణులు ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు.




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం 8 ఏప్రిల్ 2023



# జనంలోకి జగనన్న సైన్యం..

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

జనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నుంచి సీఎం సైనికులుగా పార్టీ పదాతీదళం ప్రతి ఇంటికి వెళ్లనుందని రాజ్యసభ సభ్యులు వైఎస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు 175 నియోజకవర్గాల్లో ఏడు లక్షల మందితో వైఎస్ఆర్సిపీ పదాతీదళం ప్రతి ఇంటికి వెళ్లడం ద్వారా ఐదు కోట్ల మంది ప్రజలతో మమేకం కానున్నారని చెప్పారు. ఐదు ప్రశ్నలతో ప్రజా మద్దతు పుస్తకంలో వివరాలు నమోదు చేయ్యనున్నారని వెల్లడించారు.

### వైద్య ఆరోగ్య చరిత్రలో గొప్ప మార్పునకు శ్రీకారం

సామాన్యుడికి వైద్యం అందించడంలో దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని ఒక గొప్ప మార్పునకు జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ విధానం పూర్తి స్థాయిలో అమలు కావడం ద్వారా గ్రామంలో ఇంటిముంగిటికే అన్ని వైద్య సేవాలు అందనున్నాయాని చెప్పారు. మంచానికే పరిమితమైన రోగులకు ఇంటి వద్దే వైద్యం అందనుందని ఖర్చులకు వెనకాడకుండా విప్లవాత్మక కార్యక్రమానికి ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఈమేరకు పలు అంశాలపై ఆయన శుక్రవారం సోషల్ మీడియాలో స్పందించారు.

# ఆసరాతోనే మహిళాభ్యుదయం

**-ఉత్తర నియోజకవర్గంలో ఆసరా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుబ్బారెడ్డి**

విశాఖపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

వైఎస్సార్ ఆసరాతోనే మహిళాభ్యుదయం జరుగుతుందని ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఉత్తర నియోజకవర్గం పరిధిలోని డిఎల్బి క్రీడా ప్రాంగణం నందు స్వయం సహాయక సంఘాలకు వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు సందర్భంగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, ఉత్తరు నియోజకవర్గం సమన్వయకర్త నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున, ఎమ్మెల్సీ వరదు కళ్యాణి,






వైఎస్ఆర్సిపీ నగర అధ్యక్షులుపంచకర్ల రమేష్‌బాబులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగిన్నాడు దేశాభివృద్ధి జరగుతుందని నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమ పథకాల అమలుపరుస్తున్నారని పేర్కొన్నారు. నేడు వైఎస్సార్ ఆసరా వారోత్సవాల సందర్భంగా ఉత్తర నియోజకవర్గం పరిధిలోని ఎస్‌హెచ్‌జి 3,232 గ్రూపులలోని 33, 249 మంది సభ్యులకు రూ. 20.30 కోట్ల రూపాయలు వారి బ్యాంకు ఖాతలో జమ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నవరత్నాలలో భాగంగా వైఎస్సార్ ఆసరా మూడవ విడత ఎస్ హెచ్ జి గ్రూపులకు జమ చేస్తున్నారని దేశ చరిత్రలోనే మహిళా అద్భుతయానికి విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి మన జగనన్ననని తెలిపారు. ప్రభుత్వ పాలనలో 50శాతం రిజర్వేషన్ మహిళకే కేటాయించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని జగనన్నే మన భవిష్యత్తు మిగతా7లో

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో భారీగా వైఎస్ఆర్ ఆసరా సంబరాలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న వై.వి.సుబ్బారెడ్డి

విశాఖపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

పొదుపు సంఘాల అక్కచెల్లమ్మలకు బాసటగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వరుసగా మూడవ ఏడాది వైఎస్ఆర్ ఆసరా నిధులు విడుదల చేసిన శుభసందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆద్వర్యంలో శుక్రవారం కైలాసపురం డిఎల్‌బి గ్రౌండ్లో లబ్దిదారులతో భారీ సమావేశం ఏర్పాటు చేసి వైఎస్ఆర్ ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ అనకాపల్లి, విజయనగరం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మన రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. మహిళలు భద్రత కోసం అభ్యున్నతి కోసం ఆహర్నిశలు పాటు పడుతున్న మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి





మహిళలందరూ వెన్నుదన్నులా ఎల్లవేళలా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ హరివెంకటకుమారి విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, విశాఖ జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్, ఎస్ఏ రహ్మాన్, జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామారావు, రాష్ట్ర కార్యదర్శులు రొంగలి జగన్నాథం, సనపల చంద్రమౌళి, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనుక్, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్లు సారిపల్లి గోవింద్, బర్కత్ ఆలి, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు సీనియర్ నాయకులు, రాష్ట్ర బిసి కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు బూత్ కన్వీనర్లు సభ్యులు సచివాలయం కన్వీనర్లు గృహసారథులు, కార్యకర్తలు అభిమానులు ఆసరా లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్‌ఫ్రైడే వేడుకలతో కిక్కిరిసిన చర్చిలు

**-ధ్యానించిన సిలువపై పలికిన ఏడు మాటలు - యేసు ప్రభువు సిలువ శ్రమల ప్రదర్శన**

విశాఖపట్నం ఏప్రిల్7, ప్రభాతవార్త

గుడ్‌ఫ్రైడే వేడుకలను నగరంలోని పలుచర్చిల్లో క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు.ప్రతి చర్చిలోని పాస్టర్లు యేసుక్రీస్తు శిలువ శ్రమలను భక్తులకు వివరించారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలనుంచే క్రైస్తవులు చర్చిలకు కుటుంబాలతో తరలివచ్చారు. ఈ సిలువ ధ్యాన సందేశాలు 12 గంటల నుంచి 3 గంటల వరకు యేసుప్రభువు సిలువపై పలికిన ఏడు మాటలను ధ్యానించి బైబిల్‌లోని అనేక విషయాలను సంబంధించి ప్రస్తావించి భోధించారు. దీనిలో భాగంగా జగదాంబ జంక్షన్లో గల ట్రినిటి లూథరన్ చర్చి, అల్లిపురం కల్వరి బాప్టిస్టు చర్చి, ఎవిఎన్ కళాశాల సమీపంలో గల





క్రైస్ట్‌చర్చి, ఆంధ్రా బాప్టిస్టు చర్చి, రామ్‌నగర్‌లోని యెరూషలయిమ్ చర్చి, సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో దైవసేవకులు పిజె స్టీఫెన్‌పాల్, సిస్టర్ షైలాపాల్ స్టీఫెన్‌పాల్ ప్రేయర్ సెంటర్, చర్చిలల్లో ప్రార్థనలు నిర్వహించారు. జ్ఞానాపురం రక్షణగిరి పుణ్యక్షేత్రం నుంచి యేసుక్రీస్తు వేషధారి శిలువ చేత పట్టుకుని కొండపైకి మోసుకుంటూ వెళ్ళిన దృశ్యం అందరికి కన్నీళ్ళు తెప్పించింది. యేసుప్రభువు సిలువపై పడిన శ్రమ, లోకపాపులకు మోక్షం కల్పించడానికి, రక్షణమార్గంలోకి నడిపించడానికి యేసుప్రభువు సిలువపై ప్రాణత్యాగం చేసారని పాస్టర్లు వివరించారు. గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకుని పలువురు ఉపవాస ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్

**-పేదరిక నిర్మూలన జగనన్న లక్ష్యం : మేయర్ గొలగాని హరివెంకటకుమారి**



విశాఖపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతని పేదరిక నిర్మూలనతో పాటు మహిళాభివృద్ధి కే పెద్దపీట వేస్తున్నారని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె రెండవ జోన్ మధురవాడ పరిధిలోని 5, 6, 7, 8 వార్డుల పరిధిలోని వార్డుల పరిధిలోని స్వయం సహాయక సంఘాల గ్రూపులకు మూడవ విడత వైఎస్సార్ ఆసరా వారోత్సవాల సందర్భంగా భీమిలి నియోజకవర్గం శాషనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా పైకి మిగతా7లో

## జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంలో పర్యటించిన ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, బాలరాజు

'విశాఖపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మాజీ మంత్రివర్యులు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు 'జగనన్నే మా భవిష్యత్' ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. దీనిలో భాగంగా సాయిరాంకాలనీ మధురవాడ, పద్మనాభ మండలం మద్దిగ్రామం, భీమిలి ఎగువపేట సచివాలయం, మధురవాడ పిఎంపాలెంలో ముందుగా పాల్గొన్నారు. ముందుగా పద్మనాభం జంక్షన్ వద్ద నుండి మద్దిగ్రామం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైఎస్సార్‌సిపి ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందజేస్తుందని కుల, మత, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా లబ్దిదారులకు సంక్షేమ పథకాల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తుందని తద్వారా సంక్షేమ పథకాల అమలులో మధ్యవర్తులు, అవినీతికి తావులేకుండా చేసిందని, కానీ టిడిపి హయాంలో





పథకాలు అందాలంటే ప్రజలు జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చేవారని విమర్శించారు. ఈ పరిస్థితిని వైఎస్సార్‌సిపి ప్రభుత్వం పూర్తిగా మార్చివేసిందని, మన బడి నాడు నేడు కార్యక్రమం ద్వారా జగనన్న ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ మిగతా7లో

## అభివృద్ధి సంక్షేమంపై సర్వే - దమ్మున్న ముఖ్యమంత్రి జగన్

**- పశ్చిమంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం - ప్రచారం ప్రారంభించిన ఆడారి ఆనంద్**



గోపాలపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రజల నుంచి రిఫరెండం కోరేందుకు కార్యక్రమం చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దమ్మున్న నాయకుడని, దేశంలోనే ఇటువంటి ముఖ్యమంత్రి మరొక్కరు కానరారని ఎంఎస్ ఎం ఈడిసి డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, పశ్చిమ వైకాపా ఇంఛార్జి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. స్థానికంగా ఏర్పాటుచేసిన కుమారి కళ్యాణమండపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల మిగతా 7లో



## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నగర మేయర్



విశాఖపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

విశాఖలో జగనన్నతోనే మన భవిష్యత్తు అని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె విశాఖ తూర్పు నియోజకవర్గం 16వ వార్డు రాజకవీధి కమ్యూనిటి హాల్ నందు సచివాలయం పరిధిలో విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ మిగతా7లో



## జగనన్నే మా భవిష్యత్ -మా నమ్మకం




7లో

## మసీదు ఆర్చ్ నిర్మాణానికి శంకుస్థాపన

విశాఖపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

గాజువాక సమీపంలో ఇస్లాంపేటలో సున్ని జామియా మసీదులో శుక్రవారం మసీదు ప్రధాన ద్వారం నిమిత్తం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనార్టీ శాఖ ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్.ఫరూఖీ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ 77వ వార్డు కార్పొరేటర్ బొట్టు సూర్యకుమారి, 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ ఆలీ, 77వ వార్డు అధ్యక్షులు షణ్ముఖ శివకుమార్, ఇస్లాంపేట గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## కార్పొరేటర్ పివి సురేష్ ఓవర్‌యాక్షన్

**-దళితుడి జీవనాధారం మట్టుపెట్టిన వైనం-దిక్కుతోచని పరిస్థితుల్లో బాధితుడు**

విశాఖపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



సాధారణంగా వార్డులో కార్పొరేటర్లు ప్రజల సంక్షేమం కోసమే పాటుపడతారు. కాని 60వ వార్డు కార్పొరేటర్ పివి సురేష్ అందుకు విరుద్ధంగా వుంటారు. తన మాట వినని వారిపై జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బందితో వేధింపులకు గురి చేస్తూ తన 30ఏళ్ల జీవనాధారని నేల మట్టం చేయంచారు. మల్కాపురం ప్రాంతానికి చెందిన ములగాడ కనకరాజు గత 30ఏళ్ల నుండి 60వ వార్డు శ్రీహరిపురం గాంధీ మార్కెట్ చింతచెట్టు దగ్గర బ్యాగులు కుట్టుకుని తన జీవనాన్ని సాగిస్తున్నారు. చెట్టు దగ్గర ఎండకు అడ్డుగా జై భీమ్ బ్యాగ్ వర్క్స్ అని బ్యానర్‌ను కనకరాజు పెట్టారు. బ్యానర్‌పై ఒకవైపు అంబేద్కర్ ఫోటో, మరో వైపు బాబు జగజీవన్ రామ ఫోటోలు వేయించారు. వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ మిగతా7లో

# వినోదభరితం సింహాద్రినాథుని ఉంగర సేవ

## సింహగిరిపై ముగిసిన కల్యాణోత్సవాలు



సింహాచలం ప్రభాతవార్త

అప్పన్న కల్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాజగోపురం ఎదుట వినోదోత్సవం రసవత్తరంగా జరిగింది. తొలుత స్వామికి సుప్రభాతసేవ, ఆరాధన నిర్వహించారు. అనంతరం గోవిందరాజుస్వామికి మహారాజు అలంకరణ చేసి పల్లకిలో అధిష్టింపజేశారు. ముఖ్య అర్చకులు సీతారామచార్యులు ఆలయ బంటుగా వ్యవహరిస్తూ భక్తుల్ని తాళ్లతో బందించి తీసికొచ్చారు. స్థానాచార్యులు టిపి రాజగోపాలాచార్యులు భక్తుల్ని స్వామి ఎదుట నిలబెట్టి విచారించారు. విశాఖపట్టణంకు చెందిన భక్తుడి కుటుంబ సభ్యులు తాము ఉంగరం తీయలేదంటూ వాపోయారు. శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన యువతి నేనే దొంగను కాదంటూ కంటతడి పెట్టుకుంటుంది. తరువాత అర్చకులు ఇది వినోద ఉత్సవం అని తెలియజేసి స్వామి ఆశీస్సులు అందించడంతో అందరు నవ్వుతూ తమకు ఈ భాగ్యం కలగడం ఎంతో అదృష్టంగా భావించారు. ఈ ఆలయ ముఖద్వారం వద్ద అమ్మవార్లు అయ్యవార్లను పూబంతులాట ఉత్సవం వేడుకగా జరిగింది.



**శేషతల్పంపై అప్పన్న దర్శనం**

కల్యాణోత్సవాలను పురస్కరించుకుని ఆలయ ఆస్థాన మండపంలో అప్పన్న స్వామి పుష్పయాగం వైభవంగా జరిగింది. స్వామి శేషతల్పంపై తన దివ్య తేజస్సును తిలకించే భాగ్యం భక్తులకు కల్పించాడు. సాయంత్రం 6 గంటలకు భక్తుల దర్శనాలు నిలుపు చేశాక ఉభయ దేవేరులతో స్వామికి ప్రత్యేక అలంకరణ చేసి శేషతల్పంపై అదిష్టింపజేశారు. విశ్వక్సేన, పుణ్యాహవచనం పూజలు నిర్వహించి హరినామ సంకీర్తనలతో ఆరాధించారు. స్వామి పుష్పయాగంతో అప్పన్న కల్యాణ మహోత్సవాలు ముగిశాయి.

# ఎడ్లవీధిలో మా నమ్మకం నువ్వే జగన్

చోడవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



చోడవరం ఎడ్లవీధి సచివాలయంలో-3 పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మశ్రీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పథకాలు ప్రజలు అందరికి అందుతున్నాయి, ప్రతి ఇంటికి స్టిక్కర్స్, సెల్‌ఫోను స్టిక్కర్స్ పథకాలు క్యాలెండర్, సీఎంకి 8296082960 మిస్డ్ కాల్ ఏయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి శ్రీను, వార్డు మెంబర్ ఒరుగంటి నాగమణి నెహ్రూబాబు, దూది సత్తిబాబు, ఒరుగంటి గణేష్, వలంటీర్ రమణ, వంశీ, ఖతిజా, నందిని మాధవి గృహ సారధులు సిరసపల్లి వెంకటి కుచేలా వరలక్ష్మీ, సారా వెంకటేశ్వరరావు, షేక్ అలీషా, నాగోజు భాను, ఒరుగంటి అజయ్ పాల్గొన్నారు.

# ఆపదలో ఆపద్భాంధవుడు అబ్బాస్



చోడవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

చోడవరం ప్రాంతానికి చెందిన పైడం నాయుడు అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునే ఆర్థిక పరిస్థితి లేక మేనత్త కొడుకు సహాయంతో విశాఖ కేజీహెచ్‌కు వెళ్లగా అక్కడ జాయిన్ చేసుకోలేదు. ఆ విషయం తెలుసుకున్న కొట్టానా లక్ష్మమ్మ సేవ ఫౌండేషన్ ఫౌండర్ యువ కానిస్టేబుల్ కొట్టాన ప్రసాద్ అలియాస్ అబ్బాస్ హుటాహుటీన కేజీహెచ్‌కు వెళ్లి డాక్టర్లతో సంప్రదించి కేజీహెచ్‌లో జాయిన్ చేసి చికిత్స అందేవిధంగా సహాయ కార్యక్రమాన్ని చేపట్టాడు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలు మన్ననలు పొందుతున్నాడు. ప్రజలంతా ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చి తనవంతు సహాయంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు.

# జగనన్నే మా భవిష్యత్.. ఇదేమాట యావత్తు..

## వైసిపి'మంచి', టిడిపి' చెడు'ను ప్రజలకు వివరిస్తున్న వైసిపినేతలు



కొయ్యూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

జగనన్నే మా భవిష్యత్ అనే మాట మండలంలోనేకాక, జిల్లాలోనేకాక యావత్తు రాష్ట్రప్రజల మనస్సుల్లో ఉందని ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపి అప్పలవెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు జల్లిబాబులు అన్నారు. శుక్రవారం మండలంలోని రత్నంపేట గ్రామ పంచాయితీలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపినేతలు ఇంటింటికి వెళ్లి ప్రస్తుత వైసిపిపాలనలో జరుగుతున్న మంచిని, అభివృద్ధిని, సంక్షేమాన్ని వివరించడంతో పాటు, గత టిడిపిపాలనలో సాగిన చెడును, అరాచకాలను వివరించారు. వైసిపిప్రభుత్వంపై టిడిపిచేస్తున్న అసత్యప్రచారాలను తిప్పికొట్టేప్రయత్నం చేశారు. గత టిడిపిప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో, ప్రస్తుత వైసిపిప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఎన్నినెరవేర్చారో అనేది సోదాహరణా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రస్తుత పాలనపై ప్రజల అభిప్రాయాలను సేకరించడంతోపాటు, ఇంకా తీసుకోవాల్సిన చర్యలు, పాలనామార్పులపై ప్రజలనుండి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. తద్వారా పార్టీపై, ప్రభుత్వంపై ప్రజలకు మరింత నమ్మకం కలిగించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరలా వైసిపిని అధికారంలోనికితెచ్చి, జగనన్నను సిఎం చేయడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. జగనన్నే మా విశ్వాసం పేరిట ఉన్న స్టిక్కర్లను అందించారు. ఈ స్టిక్కర్లలోని ఫోన్‌నెంబర్‌కు మిస్డ్‌కాల్ ఇచ్చి, అభిప్రాయాలను తెలియపర్చవచ్చని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, మండలకన్వీనర్ బండిసుధాకర్, సర్పంచులఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు, ప్రచారకార్యదర్శి ధోనిబాబ్జీ, ఎంపిటిసిలు బిడిజలప్పారావు, వడ్డా మల్లేశ్వరి, సర్పంచులు వంధరావు, శేఖర్, గాడిఅచ్చిరాజు, ఎఎంసిడైరెక్టర్ అమ్మత్, రత్నంపేట రవి, రేమెలగంగాధర్, చద్దాసావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# అండగా.. వైసిపి ఉండగా.. ఇక చింతెందుకు దండగ

## అగ్ని బాధితులకు ఆర్థికసాయమందించిన వైసిపి నేతలు

కొయ్యూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



అగ్నిబాధితులకు అండగా తామున్నాం, ఇక చింత ఎందుకు దండగ అనే వందంగా శుక్రవారం మండలంలోని పెదమాకవరం పంచాయితీ, గానుగుల గ్రామంలో అగ్నిబాధితులను పరామర్శించిన వైసిపినేతలు ఎంపిపి బడుగు రమేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపి అప్పలవెంకటరమణ, వైసిపి మండలాధ్యక్షులు జల్లిబాబులు, ఎఎంసిచైర్మన్ రాజులమ్మ తదితరులు బాధితులకు రూ.10వేలు తక్షణసాయమందించారు. అంతేగాక జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్ళగా బాధితులకు రూ.25వేలు చొప్పున ఆర్థికసాయం ప్రకటించినట్లు వైసిపినేతలు బాధితులకు వివరించి వారికి భరోసానిచ్చే ప్రయత్నం చేశారు. ఇటీవల మండలంలోని పెదమాకవరం పంచాయితీ, గానుగుల గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదంలో గ్రామానికిచెందిన దుప్పలపుడి సరస్వతి, దుప్పరిబంగారమ్మ, దుప్పరిసింగారమ్మ కుటుంబాలు నివసిస్తున్న పూరిళ్లు దగ్ధమై వారు నిరాశ్రయులైన సంగతి విధితమే. ఈమేరకు శుక్రవారం గ్రామానికివెళ్లిన వైసిపినేతలు ప్రభుత్వంద్వారా మూడు కుటుంబాలకు రూ.75వేలు ఆర్థికసాయం మంజూరైనట్లు తెలిపి, రూ.50వేలు విలువగల నిత్యావసర సరుకులు అందించారు. దీంతో వైసిపినేతల స్పందనపై బాధితకుటుంబాలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. కార్యక్రమంలో ఇంకా వైసిపిఎంపిపి అంబటినూకాలమ్మ, మండలకన్వీనర్ బండిసుధాకర్, సర్పంచులఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు, ధోనిబాబ్జీ, బిడిజలప్పారావు, సర్పంచ్ సుర్లనర్సింహులు, రత్నంపేట శేఖర్, ఎఎంసిడైరెక్టర్ అమ్మత్, రేమెలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ వైవీ సుబ్బారెడ్డికి వినతి

గాజువాక, ఏప్రిల్ 7, ప్రభాతవార్త




జీవీఎంసీ 60వ వార్డు కోరమండల్ గేట్, శ్రీహరిపురం దరి మహాత్మ గాంధీ షాపింగ్ కాంప్లెక్సు వర్తక సంఘం శుక్రవారం విశాఖ వచ్చిన వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని ఎయిర్‌పోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చారు. 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ పై పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో దళిత ద్రోహిగా అబండాలు వేసిన వారి మీద చర్యలు తీసుకోవాలని షాపింగ్ కాంప్లెక్సు అనధికార ఆక్రమణలను తొలగించాల్సిందిగా కోరారు.

# జగనన్న పాలనే ప్రజలు కోరుకుంటున్నారు



గాజువాక, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మళ్లీ జగనన్న పాలనే ప్రజలు కోరుకుంటున్నారని 68వ వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ అన్నారు. శుక్రవారం వార్డు పరిధి అయిన అక్కిరెడ్డిపాలెంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని గృహ సారధులతో కలిసి ప్రారంభించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం జగనన్న సుపరిపాలన పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగనన్న చేసిన సంక్షేమం ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అందువల్లే మళ్లీ జగనన్ననే కోరుకుంటున్నారని అన్నారు.

# పుట్టిన 30 గంటలలోపు శిశువుకు సంక్లిష్టమైన గుండె శస్త్రచికిత్స

## విశాఖ కిమ్స్ కడల్స్ ఆస్పత్రి వైద్యుల ఘనత

గాజువాక, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



విశాఖపట్నం నగర చరిత్రలోనే తొలిసారిగా కేవలం పుట్టిన 30 గంటలలోపు శిశువుకు సంక్లిష్టమైన గుండె శస్త్రచికిత్స జరిగింది. ప్రముఖ చిన్న పిల్లల గుండె శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ అనిల్‌కుమార్ ధర్మపురం నేతృత్వంలోని బృందం కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో ఈ ఘనత సాధించింది. ఇందుకు సంభందించిన వివరాలను కార్డియోథోరాసిక్ సర్జన్, చిన్న పిల్లల గుండె శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. ఒక యువ జంటకు పుట్టిన శిశువుకు పుట్టుకతోనే అబ్‌స్ట్రక్టెడ్ టోటల్ ఎనామలస్ పల్మనరీ వీనస్ కనెక్షన్ అనే సమస్య ఉంది. దాంతో శిశువుకు ఊపిరి అందక ఇబ్బంది పడుతుండటంతో అత్యవసరంగా కడల్స్ ఎన్ఐసీయూలో చేర్చాలు. డాక్టర్ నిఖిల్ తెన్నేటి నేతృత్వంలోని శిశు వైద్య నిపుణులు బృందం వెంటనే ఆ శిశువుకు గుండె సమస్య ఉందని అనుమానించారు. చిన్న పిల్లల గుండె వైద్య నిపుణురాలు డాక్టర్ శాంతిప్రియ వెంటనే ఆ శిశువును పరీక్షించగా టీఏపీవీసీ అనే సంక్లిష్టమైన గుండె సమస్య ఉందని గుర్తించారు. దీని కారణంగా ఊపిరితిత్తుల నుండి గుండెకు శుద్ధి చేసిన రక్తాన్ని తీసుకెళ్లే రక్తనాళాలు గుండెకు ఎడమ వైపు కాకుండా కుడి వైపు డ్రెయిన్ అవుతున్నాయి. ఇలా కుడివైపు కలిసే రక్తనాళాల దగ్గర ఒక పెద్ద బ్లాక్ ఉంది. దాని వల్ల ఊపిరితిత్తుల నుంచి గుండెకు రక్తసరఫరాకు ఆటంకం కలిగింది. దీని వల్ల ఊపిరితిత్తుల పై ఒత్తిడి పెరిగి పల్మనరీ హైపర్‌టెన్షన్ ఏర్పడింది. ఈ కారణంగా శిశువుకు ముందు వెంటిలేటర్ మీద పెట్టాల్సి వచ్చింది. సమస్య గుర్తించి వైద్య బృందం దాదాపు 8గంటల పాటూ శ్రమించి శిశువుకు గుండె చికిత్స చేసి సురక్షితంగా కాపాడగలిగారు. ప్రస్తుతం శిశువుకు ఆరోగ్యంగా ఉందని వారు తెలిపారు. దీంతో శిశువు ప్రాణాలు కాపాడిన కిమ్స్ కడల్స్ ఆస్పత్రి వైద్య బృందానికి, నర్సులు, ఇతర సిబ్బందికి, యాజమాన్యానికి శిశువు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పెతకంశెట్టి సతీష్‌కుమార్, డాక్టర్ సాయి బలరామకృష్ణ, డాక్టర్ నికిల్ టేనేటి పాల్గొన్నారు.

# గుడ్‌ఫ్రైడే సందర్భంగా దుర్గవానిపాలెంలో చలివేంద్రం ప్రారంభం




గాజువాక, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మారనాత మిషన్స్ ఎపీఎం సొసైటీ సీయోను ఆరాధన కేంద్రం నిర్వహించిన గుడ్ ఫ్రైడే సందర్భంగా పెదగంట్యాడ దుర్గవానిపాలెంలో చలివేంద్రం ప్రారంభించారు. వేల మందికి చల్లని మజ్జిగను ఆ ఏసుక్రీస్తు పేరుతో పంపినీ చేశారు. దీనికి రాజకీయ ప్రముఖులు, గ్రామ పెద్దలు అయిన గంట్యాడ గురుమూర్తి, గొందేశి మహేశ్వరరెడ్డి, మార్టుపూడి పరదేశి, ఎంపీఎం సొసైటీ అధ్యక్షులు కేతా సాంసన్ రాజు, ఉపాధ్యక్షులు శామ్యూల్‌రెడ్డి, సెక్రటరీ కేతశ్రీదేవి, రమణ, రాజు, రాజ్ కిరణ్, సీయోను సంఘ సభ్యులు స్థానిక ప్రజల సహకారంతో నిర్వహించామన్నారు. అలాగే సొసైటీ తరుపున వస్త్రములు, చదువుకున్న వారికి పుస్తకాలు, పేదలకు ఆహారం పంపిణీ చేశారు.

# కనకరాజుకు డీసీపీ-2 ఆనంద్‌రెడ్డి అభినందనలు

గాజువాక, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మార్చి 21 నుండి 25వరకు ఇటీవల ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో జరిగిన 71వ ఆల్ ఇండియా పోలీస్ అథ్లెటిక్స్ క్లస్టర్ మీట్‌లో ఖోఖో విభాగంలో కాంస్య పథకం సాధించిన ఎం.కనకరాజును గాజువాక డీసీపీ-2 ఆనంద్‌రెడ్డి అభినందించారు. ఆయన వద్ద పర్సనల పీఏగా విధులు నిర్వహిస్తున్న కనకరాజు క్రీడారంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకొని రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. ఆనంద్‌రెడ్డి ప్రోత్సాహంతో ఈ పథకం సాధించానని క్రీడారంగంలో ఇలాంటి అధికారులు ప్రోత్సాహం మాకు ఉంటేనే ఇంకెన్నో పథకాలు భవిష్యత్తులో సాధిస్తామని కనకరాజు తెలిపారు.

# మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం ప్రారంభించిన తిప్పల దేవన్‌రెడ్డి



గాజువాక, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమానికి 67వ వార్డు బొజ్జన్నకొండ ప్రాంతంలో శుక్రవారం ముఖ్య అతిధిగా హాజరయిన గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ప్రారంభించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ఎన్.సూర్య నారాయణ, నాయుడు, రాజేష్, గంటా కామినాయుడు, పెనుగు రమణమ్మ, బుజ్జి, గృహసారధులు, కన్వీనర్లు, వాలంటీర్లు, వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కణితి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పరదేశమ్మ అమ్మవారి మహోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



గాజువాక, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు కణితికాలనీలో గల కణితి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పరదేశమ్మ అమ్మవారి పండగ మహోత్సవ కార్యక్ర మాలు ఈనెల 8వ తేదీ నుంచి నిర్వహించుటకు గ్రామ దేవతల కమిటీ నిర్ణయించింది. కార్యక్రమాల వివరాలను సదన పట్టు దగ్గర కరప్రతాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతే పండుగ వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో విజయరామరాజు, ప్రగడ వేణుబాబు, సూరిశెట్టి పెంటారావు, దుగ్గపు దానప్పలు, బొడ్డేటి మోదినాయుడు, ప్రగడ శ్రీనివాస్, బొడ్డ గోవింద్, వడ్లపూడి ఈశ్వరరావు, వి.సన్యాసిరావు, పేరూరు గణేశ్వరరావు, మల్ల రాము, అతికింశెట్టి రవి, పిడుగు రమణ, ఎస్.పాపారావు, డి.అప్పారావు, పోతల కృష్ణ, ఈ.లక్ష్మణ్‌రావు, నర్సింగరావు, వివిద కుల సంఘాల పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ వాత్సల్యం

## అనాథల జీవితాల్లో వాత్సల్య వెలుగులు

## పథకానికి ఆఖరు తేదీ ఈనెల 15

నక్కపల్లి, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త)



అనాథలు, దిక్కులేని పిల్లలకు మిషన్ వాత్సల్య అక్కున చేరుకోనుంది. తల్లిదండ్రులను కోల్పోయి నిస్సహాయ స్థితిల్లో పిల్లలకు ఈ పథకం ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఈ పథకం వేలాది చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపనుంది. కరోనా వైరస్‌తో పాటు పలు ప్రమాదాలవల్ల తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు అనాథలుగా జీవనం గడుపుతున్నారు. కుటుంబ కలహాల వల్ల ఎంతో మంది దిక్కులేనివారుగా మిగిలారు. మానవత్వంతో పలువురు పిల్లలు బంధువుల ఇళ్ల వద్ద తలదాచుకోగా ఎంతో మంది పిల్లలు దిక్కులేనివారుగా ఉన్నారు. ఏళ్ల తరబడి నిరాదరణకు గురవుతున్నాయి. బంధువుల ఆశ్రయంతో కొంతమంది పిల్లలు అనాథలుగా బతుకుతుండగా ఎంతో మంది పిల్లలు తిండిలేక అల్లాడుతూ మృత్యువాత పడుతున్నారు. ఇటువంటి పిల్లలను ఆదుకోవడానికి కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన వాత్సల్య పథకంపట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఈ పథకంలో అర్హులైన పిల్లలకు నెలకు రు.4వేల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ పథకం అమలు చేయడానికి సన్నద్ధమయ్యాయి. మహిళా శిశుసంక్షేమ శాఖ, జిల్లాల బాలల విభాగం ఆధ్వర్యంలో ఐసీడీఎస్ విభాగం సిబ్బంది లబ్ధిదారులను గుర్తించే కార్యక్రమం ప్రారంభమయింది. ఈ పథకం అమలు చేసేందుకు కేంద్రప్రభుత్వం 60శాతం నిధులు, రాష్ట్రప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయించనుంది.

**అర్హులు వీరే....**

వితంతువు లేదా విడాకుల తీసుకున్న భార్యభర్తలు విడిచిపెట్టిన పిల్లలు, తల్లిదండ్రులను కోల్పోయి ఇతర కుటుంబాల్లో ఆశ్రయం పొందుతున్న చిన్నారులు, ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్నతల్లిదండ్రుల పిల్లలు, ఆర్థికంగా వెనుకబడి శారీరకంగా పిల్లలను పెంచలేనివాళ్లు, జువైవల్ జస్టిస్ చట్టం-2015 ప్రకారం గుర్తించిన బాల కార్మికులు, ఇంటి నుంచి పారిపోయి వచ్చి బాల యాచకులు, పునరావాసం కోసం ఎదురుచూసే బాలికలు, కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, హెచ్ఐవి బాధితుల, దివ్యాంగుల, హింస, దోపిడీకి గురవుతున్న పిల్లలు, పిఎం కేర్ చిల్డ్రన్ పథకంలో లబ్ధి పొందుతున్న చిన్నారులు, గ్రామాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రు.72వేల లోపు, పట్టణ ప్రాంతంలో రు.96వేల మించని వారి పిల్లలు కూడా అర్హులు.

**అవసరమైన ధృవపత్రాలు...**

తల్లి లేదా తండ్రి చనిపోతే మరణ ధృవపత్రం, భార్యభర్తలు విడాకులు పొంది విడిగా ఉన్నట్టయితే వీఆర్‌వో నుంచి ధృవీకరణపత్రం, తల్లిదండ్రులు, పిల్లల ఆధార్ కార్డులు, బాలల పుట్టిన తేదీ ధృవపత్రం, పాస్‌పోర్ట్‌సైజు ఫొటోలు, విద్యార్థి స్టడీ సర్టిఫికెట్, తల్లి తండ్రి, సంరక్షకుడితో పాటు పిల్లలతో జాయింట్ బ్యాంకు ఖాతా లేదా బిడ్డ పేరున ఉన్న ఖాతా, ఇద్దరు పిల్లలు ఉంటే రెండు ఖాతాలు అవసరం ఉంటుంది. అంగన్వాడీ కేంద్రాలవద్ద దరఖాస్తులు తీసుకుని ఈనెల 15వ తేదీలోగా సమర్పించాలి.

**వాలంటీర్ల విస్తృత ప్రచారం...**

మిషన్ వాత్సల్య పథకం విజయవంతం చేయడానికి గ్రామ వాలంటీర్లు విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో వాలంటీర్ల పరిధిలో ఉన్న ఇళ్ల వద్ద వాత్సల్య పథకానికి అవసరమైన వివరాలు సేకరిస్తున్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగన్‌కు శ్రీకారం

## ఈనెల 20వ తేదీ వరకూ కార్యక్రమం : మీట్‌ది ప్రెస్‌లో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



పాడేరు, ఏప్రిల్ 7,ప్రభాతవార్త

జగనన్నే మాభవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి శుక్రవారం శ్రీకారం చుట్టారు.పాడేరు ఎమ్మెల్యే తలారిసింగ్‌లో ఉన్న క్యాంప్ కార్యాలయ ంలో ట్రైకార్ చైర్మన్ సతకబుల్లిబాబు,వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి వైసిపి నాయకులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అలాగే మానమ్మకం నువ్వేజగన్ అనే పోస్టర్‌ను ఎమ్మెల్యే,పార్టీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైసిపి అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు ఈనెల 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ జగనన్న మాభవిష్యత్.. మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరగబోయే గొప్ప కార్యక్రమానికి శక్రవారం శ్రీకారం చుట్టబోతున్నా మన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదంతో ప్రజల్లోకి వెళుతూ ఈ నాలుగేళ్ల వైసిపి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు పథకాలను ప్రజలకు వివరించనున్నామన్నారు.ప్రజా ప్రతినిధులు ప్రజలకే జవాబుదారిగా ఉండాలని నిరంతరం ప్రజల్లో ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ బృహత్తర కార్యక్రమం పార్టీ రూపొందించింద న్నారు.సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలుమేరకు గత ఏడాది మే నెల నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతీ గడపకు ప్రపతీ సచివాలయానికి వెళ్లి ప్రజలు



కష్టాలు తెలుసుకోవడానికి ప్రయత్నిం చామన్నారు. ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం స్రపజలకు చేసినటువంటి మేలును వివరించే ప్రమత్నం చేయనున్నామన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలా చేరుతున్నాయి వాటిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా తదితర ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం రూపిందించినట్టు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వివరించారు.ఈ కార్యక్రమం విజయవంతంగా ఒక ప్రక్క జరుగుతునే దీంతో పాటు పార్టీ ఎమ్మెల్యేలతో పాటు వైసిపి శ్రేణులు కూడా బాధ్యతలు అప్పగించాలనే ఉద్దేశ్యంతో ప్రతీ సచివాలయంలోనూ ముగ్గురు కన్వీనర్లను,ప్రతీ వాలంటీర్ పరిధిలో ముగ్గురు గృహ సారధులను నియమించడం జరిగిందన్నారు. అందులో ఒకరిని వాలంటర్ కుటుంబ సభ్యులను నియమించాలని పార్టీ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు.ఈ వ్యవస్థ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు,వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు డా.మత్స్యరాస వెంకటలక్ష్మి,జోన్ అధ్యక్షులు కిముడు విశ్వ,వ్యవసాయ సలహామండలి చైర్మన్ సరస్వతీ,మాజీ ఎంపిపి రమణమూర్తి, సీదరి మంగ్లన్నదొర,పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,ఎంపిటిసి లకే రామకృష్ణ పాత్రుడు, కన్వీనర్ కోటి,రాజేశ్వరి, సర్పంచులు వంతల రాంబాబు,లక్ష్మణ్‌దొర,మినుములు కన్నా పాత్రుడు, అల్లాడ నాగేష్,దన్నేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న నూతనంగా ఐటిడిఎ పిఒ

## బాధ్యతలు చేపట్టనున్న అభిషేక్ -ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ



పాడేరు, ఏప్రిల్ 7,ప్రభాతవార్త

పాడేరు సబ్‌కలెక్టర్ బాధ్యతలు నిర్వహిస్తున్న వి.అభిషేక్ కు పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో మన్యప్రజల ఇలవేల్పు,పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని పిఒగా బాధ్యతలు చేపట్టనున్న వి.అభిషేక్ శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అభిషేక్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని అందజేసారు.అనంతరం పిఒగా బాధ్యతలు చేపట్టనున్న అభిషేక్ అమ్మవారిని దర్శించుకోవడానికి రావడంతో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలం నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుళ్లి రామారావు,ఉప్పల వెంకటరత్నం, ఉత్సవ కమిటీ సభ్యులు రాజుబాబు,బాలన్న మాస్టార్ తదితరులు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.



# వైసిపిని విమర్శిస్తున్నది ప్రజలే.. టిడిపి నేతలు కాదు

## టిడిపి ఇన్‌ఛార్జిలు లోతా సింహాచలం, పాంగి భీమరాజు



కొయ్యూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ప్రస్తుత వైసిపి పాలనను టిడిపినేతలు పనిగట్టుకుని విమర్శించాల్సిన అవసరంలేదని, పాలనపై విసిగెత్తిపోయిన ప్రజలే ఎక్కడికక్కడ విమర్శలు చేస్తున్నారని టిడిపి నల్లగొండ యూనిట్ ఇన్‌ఛార్జి లోతా సింహాచలం, బూత్‌ఇన్‌ఛార్జి పాంగి భీమరాజు ఎద్దేవా చేశారు. టిడిపినేతలు పనిగట్టుకుని వైసిపిని విమర్శిస్తురన్నారంటూ ఎఎంసి చైర్మన్ రాజులమ్మ విమర్శించడంపై వారిలా స్పందించారు. ప్రతి గ్రామంలో ప్రస్తుతం తాగునీరు, విద్యుత్, రోడ్లు, పారిశుధ్యం తదితర మౌళిక సదుపాయాలులేక ప్రజలే విమర్శిస్తున్నారన్నారు. మండలకేంద్రంలో జరిగిన ఆసరా కార్యక్రమానికి డ్వాక్రా మహిళలు స్వచ్ఛంధంగా రాలేదని, వైసిపినేతలు బెదిరించి తీసుకువచ్చారని అందరికీ తెలిసిందేనని ఆరోపించారు. వైసిపినేతలు లేనిపోని విమర్శలుమాని అభివృద్ధిపై దృష్టిసారించాలన్నారు. ఎన్ని ప్రగల్భాలు పలికినా రానున్న ఎన్నికల్లో వైసిపికి భంగపాటు తప్పదని, టిడిపి అత్యధికమెజార్టీతో గెలవడం, చంద్రబాబు సిఎంకావడం, పాడేరులో గిడ్డి ఈశ్వరి ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రికావడం తధ్యమని వారు ధీమా వ్యక్తం చేశారు.

## ఆసరాతోనే మహిళాభ్యుదయం

5వ పేజీ తరువాయి

అనే వినూతన కార్యక్రమానికి శ్రీకారం నేటి నుంచి చుట్టారని దీనిలో పెద్దఎత్తున మహిళలు పాల్గొంటున్నారని గత నాలుగు సంవత్సరాలు నుంచి అభివృద్ధితో పాటు జగనన్న అమలు చేస్తున్న నవరత్నాలలో ఉన్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరువేసి వివరించడం జరుగుతుందని గత ప్రభుత్వం అమలుచేసిన జన్మభూమి కమిటీకి నేడు జగనన్న ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థకు వ్యత్యాసం చూడాలని తెలిపారు. జగనన్న ప్రవేశపెట్టిన సచివలయం వ్యవస్థ ద్వారా ప్రతి పథకం పేదవాడి ఇంటి ముందుకే సంక్షేమ పథకాలు అందుతుందని పేర్కొన్నారు. అనంతరం నగర మేయర్ హరివెంకటకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతని వారి అభ్యుదయానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వారిని పైకి తీసుకురావడం జరుగుతుందని అందులో భాగంగా వైఎస్సార్ ఆసరా కింద స్వయంసహాయక సంఘాలకు నగదు బ్యాంకులో జమ చేయడం జరిగిందని తెలిపారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందుతున్నాయని ప్రతి అవ్వ తాతకు జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం ప్రతినెల ఒకటవ తేదీ నిద్రలేపి పింఛను అందిస్తారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీకే సీ ఆర్ చైర్ మన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, మాజీ శాసనసభ్యులు తైనాల విజయకుమార్, బీసీ కార్పొరేషన్ సభ్యులు పక్కి దివాకర్, వైయస్సార్సీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ కంప హనూక్ సారిపల్లి గోవింద్, అల్లు శంకరరావు, అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, బర్కత్ ఆలీ, ముర్రు వాణి, రొయ్యి వెంకటరమణ, వావులపల్లి ప్రసాద్, వైఎస్సార్సీపీ మహిళా నాయకురాలు పిరమణకుమారి, మాజీ కార్పొరేటర్ వెంగళరావు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, ప్రాజెక్ట్ డైరెక్టర్ పాపి నాయుడు, పెద్దఎత్తున మహిల లబ్ధిదారులు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్

5వ పేజీ తరువాయి

తీసుకురావడం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని ప్రభుత్వం ఏర్పడే నాటికి 78.94 లక్షల ఎస్ హెచ్ జి సభ్యులకు రూ. 26.680కోట్ల రూపాయలు అప్పు ఉండేది అన్నారు. ప్రభుత్వం ఎప్పటి వరకు మూడు విడతలగా రూ. 19,260 కోట్ల రూపాయలు విడుదల చేసిందన్నారు. ప్రస్తుతం రెండవ జోన్ పరిధిలోని 1382స్వయం సహాయ సంఘాల లోని 13,935 మంది లబ్ధిదారులకు 3వ విడత కింద 10.62 కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలిపారు. జగనన్న ప్రభుత్వం గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం కాదని ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందాలని ఉద్దేశ్యంతో సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి మంచి పాలన అందిస్తుందన్నారు. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి సంఘాలను మరింత అభివృద్ధి పరిచేందుకు నవరత్నాలలో భాగంగా వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టి వారికి చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి పాలన అందిస్తున్న మన జగనన్న పై ప్రతిపక్షాలు ఎన్నో కుట్రలు చేస్తున్నాయని వాటన్నింటిని తిప్పుకొట్టవలసిన బాధ్యత మహిళలగా మనకే ఉందన్నారు. నాటి జన్మభూమి కమిటీ, నేడు సచివాలయం వ్యవస్థకు వ్యత్యాసం గమనించాలని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్నే మా భవిష్యత్తు అనే మంచి కార్య క్రమానికి శ్రీకారం చుట్టారని మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ ప్రజలు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగరాల కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, కార్పొరేటర్ లోడగల అప్పారావు, మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, వివిధ వార్డ్ అధ్యక్షులు, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు, పెద్దఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావుతో కలిసి పాల్గొని లబ్ధిదారులకు అందుతున్న జగనన్న సంక్షేమ పథకాలు వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరోపక్క అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలుచేస్తూ పేద ప్రజలను ఆదుకుంటున్నారని ఇటువంటి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని నేరుగా లబ్ధిదారు ఖాతాలో జమయ్యే విధంగా వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టారని ఎక్కడ కూడా అవినీతికి ఆస్కారం లేకుండా పాలన సాగిస్తున్నారని ఇటువంటి ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తద్వారా జగనన్నే మా భవిష్యత్తు అని తెలిపారు.

## 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంలో పర్యటించిన ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, బాలరాజు

5వ పేజీ తరువాయి

పాఠశాలలకు ధీటుగా తీర్చిదిదద్దిదందని, దీంతో పేద విద్యార్థులకు డిజిటల్ క్లాస్‌రూంలు, అధునాతనట్యాబ్‌లు, మెరుగైన టాయిలెట్లు వంటి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని ఇంగ్లీష్‌మీడియం చదువులతో పిల్లల బంగారు భవిష్యత్ బాటలు వేస్తుందని, అదే గత టిడిపి హయాంలో ప్రభుత్వ పాఠశాల భవనాలు శిధిలావస్తకు చేరి కనీసం తాగునీరు, టాయిటెట్లు ఉండేవికావన్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా బిసిలను వెన్నుముకగా గుర్తించి వారికి రాజకీయాల్లో కీలకపదవులు ఇచ్చి సిఎం జగన్‌చరిత్రను తిరగరాశారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమ, ఆర్థిక పురోగతికోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. కానీ గత టిడిపి హయాంలో చంద్రబాబు ఎస్సీ, ఎస్టీలను కించపరుస్తూ ఎవరు మాత్రం ఎక్కువగా పుట్టాలని కోరుకుంటారు. అని తీవ్రంగా అవమానించారు. చంద్రబాబు తన పాలనలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఆర్థికంగా, రాజకీయంగా అణచివేసి తీవ్రంగా వేదించారన్నారు. ప్రజా మద్దతు పుస్తకం ద్వారా ప్రజల వద్దకు వెళ్ళివారి సమస్యలు, వారు పొందిన పథకాలు ద్వారా సంతృప్తి చెందారో లేదా తెల్సుకుని జగనన్నే మా భవిష్యత్ తలుపు స్టిక్‌ర్‌సెల్‌ఫోన్ స్టిక్కర్లను అతికించి తమ మద్దతును సెల్‌నెంబర్ 8296082960కి మిస్డ్‌కాల్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమంపై సర్వే - దమ్మున్న ముఖ్యమంత్రి జగన్

5వ పేజీ తరువాయి

సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలను మార్చి కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలకు చెమటలు పట్టించిన ఘనత జగన్మోహన్‌రెడ్డి దక్కుతుందన్నారు. అమ్మఒడి, జగనన్న గోరుముద్ద తదితర పథకాలతో పాటు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశ పెట్టి విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేసింది వైకాపా ప్రభుత్వమన్నారు. గత ప్రభుత్వం అర్థం లేని విధానాలతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినప్పటికి ప్రజా సంక్షేమమం కోసం లక్షల రూపాయలు వెచ్చించి పేద బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు వేల కోట్ల రూపాయలను వివిధ పథకాల ద్వారా అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. తన పరిపాలన తీరుపై ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించే ప్రయత్నాన్ని చేపట్టి దేశంలోనే మిగిలిన ముఖ్యమంత్రులకు ఆదర్శంగా నిలిచారన్నారు. గత ఎన్నికలల్లో ఇచ్చిన మేనిఫెస్టో అంశాలను శతశాతం అమలు పరచిన ముఖ్యమంత్రి రానున్న ఎన్నికలలో ప్రజలకు అందించాల్సిన మరింత ఉపయోగకర అంశాలను పొందుపరచేందుకు, ఆనక అమలుపరిచేందుకు సర్వే చేపడుతున్నామన్నారు. సర్వే కోసం రాష్ట్రంలోని పార్టీకి చెందిన ఏడు లక్షల మంది సైనికులు 14 రోజుల పాటు శ్రమించి 1.6 కోట్ల కుటుంబాలను అయిదు కోట్ల మంది ప్రజలను కలిసి వివరాలు సేకరిస్తామన్నారు. సమావేశంలో ఆయనతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల జేసిఎస్ కోఆర్డినేటర్ హర్షవర్ధన్‌రెడ్డి, జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆల్ఫా కృష్ణ, కార్పొరేటర్లు ముర్రు వాణి, పివి.సురేష్, గునిశెట్టి శ్రీనివాసరావు, గేదెల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### సర్వే ప్రారంభం

అనంతరం 92 వార్డు పరిధి 477 సచివాలయంలోని ఇందిరానగర్‌లో 30 గడపలను ఆడారి ఆనంద్‌కుమార్ సందర్శించి సర్వే చేపట్టారు. గత ప్రభుత్వ పాలనను, జగన్మోహన్‌రెడ్డి పాలనను బేరీజు వేస్తూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తు ఆయా కుటుంబాల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానికంగా వున్న సమస్యలను అడిగి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు.

## వినియోగదారులకు మరింత చేరువలో స్కోడా

ఆరిలోవ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

వినియోగదారులకు సురక్షితమైన స్కోడా ఆటో వాహనాలు మరింత చేరువయ్యాయని ఆ సంస్థ మీడియా విభాగం ఓ ప్రకటనలో తెలిపారు. దేశంలో ఏకైక తయారీ దారునిగా స్కోడా ఆటో వాహనమన్నారు. ఇటీ పూర్తి క్రాష్ టెస్టెడ్ కార్లు తో పాటు మంచి భద్రతా ప్రమాణాలు కల్గిన స్కోడా కార్లుగా తెలిపారు. ఇప్పటికే ఫైవ్ స్టార్ రేటింగ్ సాదించినట్లు తెలిపారు. కుటుంబం భద్రత హ్యూమన్ టచ్ యొక్క బ్రాండ్ విలువలకు ఖచ్చితంగా సరిపోలుతుంది స్కోడా ఉత్పత్తులను మరింత చేరువలో మార్కెట్లో ప్రవేశ పెట్టినట్లు తెలిపారు.

## తామరంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం

మాకవరపాలెం ఏప్రిల్ 7 ప్రభాతవార్త



ముఖ్యమ ంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు అన్ని సంక్షేమపథకాలు పారదర్శికంగా నేరుగా అందుతున్న విషయం ప్రతీ ఒక్కరూ గమనించాలని వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు తామరం గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ గొంతిన హరిబాబు అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని తామరం గ్రామంలో జగననన్నే మాభవిష్యత్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తామరం గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వ పరంగా అందిస్తున్న పలు సంక్షేమపథకాలుపై విస్తృతప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో వైస్.ఎంపిపి రుత్తల లక్ష్మి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఎటువంటి దళారి వ్యవస్థతకు తావులేకుండా నేరుగా అబ్ధిదారుల ఖాతాలో సొమ్ము జమచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా తామరం గ్రామంలోని ప్రతీ ఇంటికి ముఖ్యమంత్రి జగన్ చిత్రపటంతో కూడిన స్టికర్లు అతికించారు. కార్యక్రమంలో సిఎస్ డైరెక్టర్ అయ్యన్న వైసిపి గ్రామకమిటి అధ్యక్షులు నారాయణరావు కన్వీనర్లు వెంకట శ్రీధర్ సత్యమాధవి పాలసొసైటి అధ్యక్షులు అప్పారావు మాజీ అధ్యక్షులు కృష్ణ గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నగర మేయర్

5వ పేజీ తరువాయి

తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త విఎంఆర్డిఏ చైర్మన్ అక్రమాని విజయనిర్మల ఏపీఐఐసీ డైరెక్టర్ మొల్లి అప్పారావు తో కలసి జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద ప్రజల మన న్నంలో పొందుతున్నారని ఈ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అమలు వారవలేని ఎల్లో మీడియా చంద్రబాబునాయుడు, తదితరులు ఎన్నో కుట్రలో దుప్రసారాలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి పథకం ప్రజల వద్దకే చేరాలని మంచి ఉద్దేశంతో నేడు జగనన్న 175 నియోజకవర్గాలలో 14 రోజులు పాటు నాడు నేడు పాలన వ్యత్యాసాన్ని తెలిపేందకు జగనన్నే మా భవిష్యత్తు అనే వినూతన కార్యక్రామనికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఈ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా రజక వీధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రజలు ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొని హారతులు పట్టారన్నారు. అప్పటి జన మ్మభూమి కమిటీ, ఇప్పటి వాలంటీర్ వ్యవస్థ తేడాను ప్రజలకు వివరించగా జనం జగనన్నకు జేజేలు కొట్టారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నాలుగు సంవత్సరాలు నుంచి సంక్షేమ పథకాలు ప్రజల ముందుకే తీసుకెళుతున్న జగనన్న ప్రభుత ్వం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాల అమలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించేందుకు సీఎం జగన్ సైనికుల పార్టీ పదాతిదళం ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుస్తుందని, తద్వారా ప్రభుత్వంపై ప్రజల నాడిని తెలుసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై ఐదు ప్రశ్నలతో ప్రజల నుంచి వివరాలు సేకరించడం జరుగుతుందని తద్వారా మా నమ్మకం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, మువ్వలలక్ష్మి, సురేష్, రోహిణి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతల గోవింద్, వార్డు అధ్యక్షులు చొల్లంగి నాగేశ్వరరావు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు అప్పారి గిరి. పెద్ద ఎత్తున మహిళలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్ - మా నమ్మకం
## నువ్వే జగనన్న కార్యక్రమం వెంకన్నపాలెంలో ప్రారంభం

గాజువాక, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మాట తప్పకుండా అమలు చేస్తున్నారని నవరత్నాలతో పాటు ఇతర పథకాలను అమలు చేస్తున్న మహా నాయకుడని గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి కొనియాడారు. శుక్రవారం జీవీఎంసీ 64వ వార్డు వెంకన్నపాలెంలో జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇల్లు లేని వారికి ఇళ్లు కట్టించి ఇస్తున్నారని, పాఠశాలలు నాడు నేడు ద్వారా ఆధునీకరణ, అమ్మఒడి, వైఎస్సా ఆర్ ఆసరా, డ్వాక్రా సంఘాలకు రుణాలు, ఫీజ్ రాయితీలు ఇస్తున్నారన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి సంక్షేమాలు, సమస్యలు తెలుసుకోవాలని అలాగే పార్టీ పై అభిప్రాయాలు సేకరించాలని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, కేబుల్ మూర్తి, రాజాన రామారావు, ఉరుకూటి చందు, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, వార్డు ఇంచార్జి ధర్మాల శ్రీను, 76వ వార్డు నాయకులు దొడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ పివి సురేష్ ఓవర్‌యాక్షన్

5వ పేజీ తరువాయి

బ్యానర్‌లో పై ఫోటోలు కాకుండా తన ఫోటో ఎందుకు వేయించలేదని కనకరాజుతో గొడవకు దిగి దుకాణం కూల్చి వేయిస్తానని బెదిరించి వెళ్లిపోయినట్లు కనకరాజు తెలిపారు. ఈ తరుణంలో గతనెల 29న రాత్రి 7.30 గంటల సమయంలో ముందుస్తు నోటిసు ఇవ్వకుండా సచివాలయానికి చెందిన ఆరుగురు ప్లానింగ్ సెక్రటరీ లు అక్కడికి చేరుకుని ప్రైవేట్ ప్రోక్లిన్ తో కనకరాజు దుకాణం కూల్చివేశారు. కార్పొరేటర్ సురేష్ జ్ఞానాపురం జోన్ లోని ఏసిపి రమణమూర్తి ఒత్తిడి తెచ్చి కూల్చివేయించినట్లు బాధితుడు ఆరోపిస్తున్నారు. జీ 20 సదస్సుకు సంబంధించి రోడ్ల ఆక్రమణల తొలగింపుపై టౌన్ ప్లానింగ్ సిబ్బంది బిజీగా ఉండగా ప్లానింగ్ సెక్రటరీ విషయం ఏసీపీ రమణమూర్తికి చెప్పకుండా కనకరాజు దుకాణం రోడ్డు ఆక్రమణలో ఉందని చెప్పడంతో ఆయన తొలగించమని ఆదేశించారని జోనల్ సిబ్బంది తెలిపారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు లేకుండా, నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని కనకరాజు ప్రశ్నిస్తున్నారు. 60వ వార్డులో కార్పొరేటర్ పివి సురేష్ తన అనుచరులను పెట్టి షాప్‌ల దగ్గర డబ్బులు వసూలు చేయడం అక్రమ దందా కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. అంతేకాకుండా సచివాలయం ఉద్యోగులను అతనికి అనుకూలంగా వాడుకుంటున్నారని తెలిపారు. మాట వినని వారికి షోకజ్ నోటీసులను పంపించే ఏర్పాటు చేస్తున్నారని కనకరాజు మండపడ్డారు. ఇందులో భాగంగా నే ప్లానింగ్ సెక్రటరీ అయేశకు నోటీసులు వచ్చాయని ఆమె దానికి వివరణ ఇచ్చిందన్నారు. దళితుడైన తనకి తన కుటుంబానికి న్యాయం చేయాలని పోలీసు కమిషనర్ జీవీఎంసీ కమిషనర్‌కి కనకరాజు ఇప్పటికే ఫిర్యాదు చేశారు. వైసీపీ నేతలు ఈ తరహా ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకుంటే బాగుంటుందని, లేనిపక్షంలో ప్రజల్లో పార్టీ పై చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు.

## నాకు వచ్చిన గౌరవ డాక్టరేట్ అవార్డును వేంపాడు ప్రజలకు అంకితం చేస్తున్నాను
## గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత అయినంపూడి నారాయణరాజు

నక్కపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మ్యూజిక్ అండ్‌ఆర్ట్స్ యూనివర్సిటీన్యూఢిల్లీ ఆధ్వర్యంలో మ్యూజిక్ బుక్‌ఆఫ్ రికార్డుచైర్మన్ చేతులమీదుగా గౌరవడాక్టరేట్ అవార్డును న్యూఢిల్లీలో అయినంపూడి నారాయణమూర్తిరాజు అందు కున్నారు. అనకాపల్లిజిల్లా నక్కపల్లి మండలం వేంపాడుగ్రామంలో జన్మించి అదేగ్రామంలో జెడ్‌పిహెచ్ఎస్ వేంపాడులో హైస్కూలునందు విద్యను అభ్యశించారు. అనంతరం వైద్యవృత్తిపై ఉన్న ఆశక్తితో కొంతమంది క్వాలిఫైడ్ డాక్టర్సు వద్ద పనిచేసిన అనుభవపూర్వకంగా వేంపాడులో గ్రామీణవైద్యునిగా సేవలు అందిస్తూ అనేక సంక్షేమకార్యక్రమాలు పల్సుపోలియో, ఎయిడ్సు, వంటి కార్యక్రమాలలో పాల్గొని అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు సేవలు అందిస్తూ అలాగే సామాజికసేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ చుట్టూ ఉన్న 20 గ్రామాలలో నిరుపేదలకు వైద్యం అందిస్తూ సలహాలు సూచనలు తెలియచేసేవారు. నారాయణమూర్తిరాజు రెడ్‌క్రాస్ లైఫ్‌మెంబరుగా ఉన్నారు. బేసిక్‌మెడికల్ ప్రొవెడర్సు వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రసీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా ఉన్నారు. నారాయణరాజు చేస్తున్న సాంఘీసంక్షేమకార్యక్రమాలు అలాగే హెల్తుకేర్ సర్వీసులకు గాను శుక్రవారం న్యూఢిల్లీలో మ్యూజిక్ అండ్‌ఆర్ట్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మ్యూజిక్ బుక్‌ఆఫ్‌రికార్డు వారు మ్యూజిక్ బుక్‌ఆఫ్ రికార్డుచైర్మన్ డాక్టర్ సిపియాదవ్, సుప్రీంకోర్టున్యాయవాది డాక్టర్‌రామ్ అవతారశర్మ, ఎడ్యుకేషనల్ చైర్మన్ ఠాకూర్‌హలేందర్‌సింగ్, మినార్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్‌షేక్‌కోహిల్లా చేతులమీదుగా అయినంపూడి నారాయణరాజు డాక్టరేట్ ఆవార్డును అందుకున్నారు. గౌరవడాక్టరేట్ అవార్డు గ్రహీత అయినంపూడి నారాయణరాజు మాట్లాడుతూ తనకు గౌరవడాక్టరేట్ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉంద న్నారు. తనకు ఈ అవార్డు రావడానికి సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తూ ఈ గౌరవడాక్టరేట్ అవార్డును వేంపాడు పరిసరప్రాంతప్రజలకు అంకితం చేస్తున్నట్లు అయినంపూడి నారాయణరాజు తెలియచేసారు.

## బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేఅంశాన్ని తెరలేపింది తెలుగుదేశం పార్టీ

### లోకేష్ ప్రకటనను ఎందుకు టిడిపి నాయకులు కండించలేదు - గిరిజన సంఘాలు.. పార్టీలు కలిసి వస్తే ప్రభుత్వంతో చర్చిద్దాం - ఎస్టీ ఎమ్మెల్యేలంతా సిఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లాం : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, ఏప్రిల్ 7,ప్రభాతవార్త



బోమవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశాన్ని తెరపైకి తీసుకువచ్చిందని గతంలో అసెంబ్లీ సాక్షి చంద్రబాబునాయుడు తీర్మాణం చేసారని అప్పుడు తెలుగుదేశం పార్టీ గిరిజన ప్రజా ప్రతినిధులు ఎందుకు ఖండించలేదని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రశ్నించారు. శుక్రవారం పాడేరు లో స్థానిక విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడారు. మన్యంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని గతంలో కొన్ని కారణాలు వలన కేంద్ర వెనక్కి పంపిందని నారాలోకేస్ ప్రకటించిన అంశాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని జరుగుతన్న ధర్నాలు ఆందోళనలో పాల్గొని వ్యతిరేకిస్తూ ఈ ప్రాంతం మా హాయాంలోనే అభివృద్ధి చెందిందని చెబుతున్నా టిడిపినాయకులు ఎందుకు యువగళంలో నారలోకేష్ చేసిన ప్రకటనను ఖండించలేదని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. రాజకీయ అంశంగా తీసుకొని రాజకీయం చేస్తున్నారన్నారు. రాజకీయాలు ప్రక్కన పెట్టి దీనిపై అసలైన గిరిజనులకు ఎంత ఇంఫాక్ట్ ఉంటుందో ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎస్టీ ఎమ్మెల్యేల మంతా కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహాన్‌వద్దకు వెళ్లి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెంది ఉన్న బిసిఎ కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చే అంశాన్ని అసెంబ్లీలో ప్రకటించడంతో మన్యంలో తీవ్ర పరిణామాలు వచ్చాయని సిఎం కు ఎస్టీ ఎమ్మెల్యేలమంతా వివరించడం జరిగిందన్నారు. గిరిజనులకు అన్యాయం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నటికీ చూడరన్నారు. స్థానిక గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సచివాలయం వ్యవస్థ తీసుకువచ్చి నూటికి నూరు శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజన యువతీ యువకులకు ఇచ్చారని అలాగే పాడేరులో మెడికల్ కాలేజీ, సాలూరులో గిరిజనయూనివర్సిటీ, కురుపాంలో ఇంజనీరింగ్ కాలేజీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌ఖ ఏర్పాటు చేసారని అయితే ఇవన్నీ ఉద్యమాలు చేస్తే సిఎం జగన్ ఇవ్వలేదని గిరిజనులంటే అభిమానంతో ఇచ్చారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. బోయవాల్మీలకును ఎస్టీ జాబితాలో చేర్చడంతో వచ్చే పరిణామాలపై గిరిజప సంఘాలు, పార్టీలు కలిసి రండని గిరిజన ఎమ్మెల్యేల మంతా కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. సిఎం వద్దకు వెళ్లి కలిసి కట్టుగా ప్రయత్నాలు చేద్దామని ఎమ్మెల్యే గిరిజన సంఘాలకు, వివిద పార్టీలకు పిలుపు నిచ్చారు. సిఎం జగన్ గిరిజనులంటే ఎంతో ప్రేమన్నారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతారనే ఆలోచనలు వలన గిరిజన ప్రజల్లో అభద్రతా బావం ఏర్పడిందన్నారు. దీంతో ప్రజా ప్రతినిధులను ఎక్కడిక్కడే అడ్డుకోవడం జరుగుతున్న సంఘటనలు వాస్తవమే అని అయితే ఒక అంశాన్ని ప్రజలంతా గమనించాలని అన్ని సంఘాలకు తెలుసు ఈ అంశాన్ని తెరలేపించి టిడిపి పార్టీనేనని ఎమ్మెల్యే గుర్తు చేసారు. రాష్ట్రంలో ప్రతిపక్ష హోదాను కూడా తెలుగుదేశం పార్టీ కోల్పోయిందని అబద్ధాన్ని పదేపదే చెబుతూ ఉన్నారని భాగ్యలక్ష్మి ఆరోపించారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని అమె అన్నారు. జగనన్నే మాభవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 15వేల సచివాలయాల్లో ఈ కార్యక్రమం అన్ని జిల్లాల్లో, మండలాల్లో గ్రామ స్థాయిల్లో అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల వద్దకు వెళ్లి వారికి ఇంకా ఏంకావాలో వాటిని తెలుసుకొని 2024 ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపరిచి ఈ అంశాలపై దృష్టి సారించేలా పార్టీకి గ్రామస్థాయిలో ఉన్న బలాన్ని మరింత పెంచుకునేలా కార్యక్రమాలు సిఎం వైఎస్ జగన్ రూపొందించనున్నారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, ఎస్టీ సెల్‌రాష్ట్ర అధ్యక్షురాలు డా.మత్స్యరాస వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా కోటిన్నర కుటుంబాలను కలిసే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం

మాడుగుల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా కోటి 60 లక్షల కుటుంబాలను కలిసే అద్భుత కార్యక్రమం జగనన్నే మా భవి ష్యత్తు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చెప్పారు. ఈ కార్యక్రమం ప్రారంభ సందర్భంగా ఆయన శుక్రవారం సాయంత్రం తారువా క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగన్ అన్నది ప్రజల నినాదమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల మంది పార్టీ సైనికులు 14 రోజుల్లో పాటు ఏప్రిల్ 7 నుంచి 20 వరకు 1.60 కోట్ల కుటుంబాలను నేరుగా కలుస్తారన్నారు.

### కోటి 60 లక్షల కుటుంబాలను కలిసే గొప్ప కార్యక్రమం

జగనన్నే మా భవిష్యత్తు పేరిట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని 1.60 కోట్ల కుటుంబాలను నేరుగా కలిసే భారీ కార్యక్రమానికి శుక్రవారం నుంచి శ్రీకారం చుట్టామన్నారు. అధికారంలో ఉన్న పార్టీగా, వైఎస్ఆర్‌సీపీ పదాతిదళం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలతో మమేకమయ్యే భారీ సర్వే కార్యక్రమంగా దీన్ని చూడాలి. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మొదలై ఈనెల 20 వరకు కొనసాగుతోందనీ ప్రతీ ఇంటి గడపకు ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైనికులుగా పార్టీ పదాతిదళం గా, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు కలిసి ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తారు. గృహ సారథులు ఇంటింటికీ వెళ్తారన్నారు. వారిని సచివాలయ కన్వీనర్లు కో-ఆర్డినేట్ చేస్తారు. దాదాపు 7 లక్షల మంది గృహసారథులు రాష్ట్రంలోని 1 కోటి 60 లక్షల ఇళ్లను ఈ 14 రోజుల్లో (ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 20) సందర్శిస్తారు. దాదాపు ఐదుకోట్ల మంది ప్రజలను ప్రత్యక్షంగా కలిసి మమ్మల్ని మా జగనన్న పంపారు. మీతో మాట్లాడి.. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై, ప్రభుత్వ పనితీరుపై మీ అభిప్రాయాల్ని తెలుసుకునేందుకు వచ్చాం.. అని చెబుతారు. ఈ విధంగా మా పార్టీ పదాతిదళం కలిసే వారిలో అన్ని కులాలు, మతాలకు చెందిన వారితోపాటు రాజకీయంగా భిన్నాభిప్రాయాలు కలిగిన కుటుంబాలు కూడా ఉంటాయి. అధికారంలో ఉన్న ఒక పార్టీ తరఫున అన్ని ఇళ్లకు నేరుగా మా సైని కులు వెళ్తారు. ఒక ఇంటికి వెళ్లినప్పుడు 'మీకు మా ప్రభుత్వం ద్వారా ఏమేమి అందాయి..? గత ప్రభు త్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను ఏం గమనించారు..? అని అడిగే సాహసోపేతమైన కార్యక్రమం ఇది. జగన్‌మోహన్‌రెడ్డి మెసేజ్‌ను ఇంటింటికీ వినిపించి.. ప్రజల నుంచి వచ్చే మెసేజ్‌ను స్వీకరించి.. వారి మద్ధతుకోరి.. వారి మద్ధతు తీసుకుని మరో ఇంటికి వెళ్తారనీ కార్యక్రమం జరిగే తీరును ఆయన సుదీర్ఘంగా వివరించారు. వాక్ ది టాక్ అన్న విధంగా ఇంతటి సాహసోపేతమైన భారీ కార్యక్రమాన్ని ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమే.. వైఎస్ఆర్‌సీపీ పార్టీనే ఎలా చేయగలుగుతుందంటే.. వాక్ ది టాక్ అన్నట్లు స్వాతంత్ర్యానంతరం ఎక్కడాలేని విధంగా కులమతాలకు అతీతంగా పూర్తి పారదర్శకంగా, మనం ఏదైతే మాట్లాడతామో.. దాన్నే ఆచరించాలనే సిద్ధాంతంతో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ముందు కెళ్తుందని గర్వంగా చెబుతున్నామన్నారు. ఎక్కడా ఒక్క రూపాయి లంచం లేకుండా అర్హత ప్రమాణాల్లో పేదలను ఎక్కువగా చేరుస్తూ వారి సాధికారత దిశగా సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు.

## ఘనంగా పుష్పాంజలి సేవ

మాడుగుల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

శ్రీరామనవమి ఉత్సవాలు ముగింపు సందర్భంగా శుక్రవారం రాత్రి స్వామివారి పుష్పాంజల సేవ అంగరంగ వైభవంగా జరిగింది. మాడుగుల పార్థసారథి స్వామి వారి ఆలయ కొండపైన స్వామి వారికి అనేకమంది భక్తులు పుష్పాలు సమర్పించారు. అలయ అర్చకుడు నున్న శ్రీనివాసచార్యులు బుల్లిబాబుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులు మండల వెంకటసుబ్బయ్య దంపతుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు భారత నిర్మాణ సేన ట్రస్ట్ సభ్యులు మంచినీటి సదుపాయం కల్పించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో గతనాల 30వ తేదీ నుంచి శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పుష్పాంజలి సేవతో ఉత్సవాలు ముగి సాయి. అలాగే స్థానిక సీతారామ స్వామి వారి ఆలయంలో, గవరవీధి రామాలయంలో కూడా శుక్ర వారం రాత్రి పుష్పాంజలి సేవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అనేక మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కంటి శస్త్ర చికిత్సల్లో అద్భుత పనితీరు సాధించిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి

పీఎం పాలెం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాణ్యమైన కంటి వైద్యం అందించడంలో ప్రఖ్యాతి గాంచిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, నాయుడుతోట విశాఖపట్నం గడచిన 2022-23సంలో అత్యధికంగా శస్త్రచికిత్సలు చేయ డం, రికార్డు సంఖ్యలో అవుట్ పేషెంట్‌లను పరీక్షించడం ద్వారా అద్భుతమైన పనితీరు సాధిం చింది. ఎ.విజయ్‌కుమార్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ శంకర్ ఫౌండేషన్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ అద్భుత పనితీరును సాధించిన ఉద్యోగులకు డాక్టర్లకు అభినందనలు తెలిపారు. సంస్థ పురోభివృద్ధికి ఉద్యోగులు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, నూతన వరవడులుతో రోగులు సంతృప్తిని సాధించడానికి కృషిచేయాలని కోరారు. ఆసుపత్రి కమిటీ ఐ కేర్ సిబ్బంది ద్వారా గ్రామాల్లో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అంధత్వ నివారణ కార్యక్రమం డా.వైఎస్సార్ కంటి వెలుగు ద్వారా కంటి సేవలను అందిస్తూ సమాజంలో శంకర్ ఫౌండేషన్ మంచి గుర్తింపు సాధించిందని పేద ప్రజల కళ్లల్లో వెలుగులు నింపుతుందని శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పటల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కె. బంగార్రాజు తెలిపారు.

## బూత్ కన్వీనర్లు క్లస్టర్లుతో అనిత ప్రత్యేక సమావేశం

పాయకరావుపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలంలో భూత్ కన్వీనర్లు, క్లస్టర్లుతో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేటనియోజకవర్గ ఇన్‌చార్జు వంగలపూడి అనిత శుక్రవారం ప్రత్యేకసమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జరిగిన సమావేశంలో అనిత మాట్లాడుతూ టిడిపిపార్టీ బలోపేతానికి వచ్చేఎన్నికలలో పార్టీగెలుపుకు కృషిచేయాలని చెప్పారు. టిడిపి హయాంలో చేపట్టిన అభివృద్ధిపట్ల ప్రజలకు అవగాహన కలుగచెయ్యాలన్నారు. వైసిపిపాలనా వైఫల్యాలను ప్రజలకు విడమరచి చెప్పాలన్నారు. టిడిపినాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా సైనికుల్లా పనిచేసి 2024 ఎన్నికల్లో పార్టీవిజయానికి తోడ్పడాల్సిందిగా అనిత తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, చింతకాయలరాంబాబు, పల్లావిలియంకేరి, జూరెడ్డిప్రసాద్, బొందు కాశీవిశ్వ నాదం, వేములపూడిఅప్పారావు, కంకిపాటివెంకటేశ్వరరావు, గుల్లానాగరాజు, పండు, ఆది, కురందాసుశివ, కీర్తి సీతారాం, సర్పంచ్‌లు వంకారమణ గారా కృష్ణప్రసాద్, సన్యాసమ్మ, శాంతమ్మ, రాజబాబు, దొర, తదితరులు పాల్గొన్నారు.

## పేటలో కోతలే... కోతలు

### - అధికారంగా కరెంట్ కోతల్లేవ్
### - మెయింటినెన్సుకోసం విధించే కోతలే

పాయకరావుపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



పాయకరావుపేటలో ఇటీవల జరుగుతున్న విద్యుత్ కోతలపై వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. వేసవికాలం మొదలుకావడంతో ఉక్కపోత మొదలైంది. కొంతమంది ఫ్యాన్లు మరికొంతమంది ఏసీలు లేకుండా ఉండలేకపోతున్నారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో విద్యుత్‌కోతలు చూసి వేసవికావడంతో ప్రభుత్వం విద్యుత్‌కోతలు మొదలుపెట్టిందని విద్యుత్ వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. వినియోగదారులు ఆందోళన చెందుతున్నట్టు ప్రభుత్వం విద్యుత్ కోతలు విధించమని ఎలాంటి ఆదేశాలు మాత్రం జారీ చేయలేదు. కేవలం మెయింటినెన్సులో భాగంగా కొన్ని ప్రాంతాలలో కెపాసిటీ పెంచి కొత్త ట్రాన్స‌ఫార్మర్లు, విద్యుత్‌స్తంభాలు వైర్లు వేస్తున్నారు. ఈ కారణాల వల్ల విద్యుత్‌కోతలు విధిస్తున్నారే తప్ప అధికారంగా ఎలాంటి విద్యుత్‌కోత లేదు. పాయకరావుపేట ప్రజలకు శుభవార్త ఏమిటంటే గతంలో పాయకరావుపేటలో ఎక్కడైనా విద్యుత్‌వైర్లు తెగినా, ట్రాన్సుఫార్మర్లు ప్రేలినా, మరమ్మత్తులకు గురైనా అటువంటి ప్రాంతాలతో పాటు మొత్తం పాయకరావుపేట పట్టణం అంతా విద్యుత్ సరఫరా నిలిపివేసేవారు. దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ప్రస్తుతం ఉన్న విద్యుత్ ఇన్‌చార్జి ఏఈ సుబ్రహ్మణ్యం చొరవతో పాయకరావుపేట మొత్తాన్ని నాలుగు ఫీడర్లగా విభజించి విద్యుత్‌సరఫరా చేస్తున్నారు. ఈసారి ఏ విద్యుత్ పీడర్ పరిధిలో కరెంటు సమస్య తలెత్తినా ఆపీఢర్ పరిధిలో మాత్రమే విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. మిగిలిన మూడు విద్యుత్‌పీడర్ల పరిధిలో యధావిధిగా విద్యుత్ సరఫరా ఉంటుంది. సుమారు మూడు నెలల నుంచి పాయకరావుపేట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ప్రభుత్వ ఆదేశాలు విద్యుత్‌శాఖ ఏఈ చొరవతో అతి తక్కువ సమయంలో నాలుగు పీడర్లుగా పాయకరావుపేటను విభజించారు. ఈ విషయంలో విద్యుత్‌శాఖ ఉన్నతాధికారుల అభినందనలు ఏఈ సుబ్రహ్మణ్యం అందుకున్నారు. పాయకరావుపేట సబ్‌స్టేషన్ పరిధిలో పాయకరావుపేట, నామవరం, సీతారామపురం, పిఎల్‌పురం, గుంటపల్లి గ్రామాలు ఉన్నాయి. మొత్తం 14వేల విద్యుత్ కనెక్షన్‌లు ఈ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్నాయి. విద్యుత్ సరఫరా పరిమితికి మించి విద్యుత్ వినియోగం జరిగితే సబ్‌స్టేషన్‌లో గ్రిడ్సు ట్రిప్ అయ్యి విద్యుత్ సరఫరా ఆటోమేటిక్‌గా ఆగిపోతుంది. ప్రస్తుతం విద్యుత్ సరఫరాకు మించి వినియోగం లేనందున ప్రస్తుతం ఎలాంటి కరెంటు కోతలు లేవు. విద్యుత్ వినియోగదారులు కోతలు ఉన్నాయని ఎటువంటి అపోహాలు చెందాల్సిన అవసరంలేదు. విద్యుత కోతపై ఇన్‌చార్జి ఏఈ సుబ్రహ్మణ్యంను ప్రభాతవార్త వివరణ కోరగా పాయకరావుపేటలో ఎలాంటి విద్యుత్‌కోతలు లేవని మెయింటినెన్సులో భాగంగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు తదితర పనులు చేపడుతున్నామని ఈ పనులలో భాగంగానే అప్పుడప్పుడు కరెంటు కోత విధిస్తున్నామని చెప్పారు. విద్యుత్ సరఫరా విషయంలో విద్యుత్ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన పనిలేదని మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు అన్నివిధాలా చర్యలు తీసుకున్నామని ఏఈ సుబ్రహ్మణ్యం తెలిపారు.



## మా నమ్మకం నువ్వే జగనన్న

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు బంగారుమెట్ట పంచాయితీ మెట బాది పుట్టు పరిసర గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగనన్న నాయకత్వంలో మా నమ్మకం నువ్వే జగనన్న ఈ కార్యక్ర మాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన సందర్భంగా మండల కేంద్రంలో బంగారు మెట్ట పంచాయితీలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు మల్లికార్జున, స్థానిక సర్పంచ్ రత్న, స్థానిక ఎం పిటిసి కొండమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులం మతం ప్రాంతం పార్టీలు చూడకుండా జగనన్న విప్లవాత్మక గ్రామ వార్డు సచివాలయం వాలంటీర్ వ్యవస్థను తెచ్చి లబ్ధి దారులకు లేదా వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు బదిలీ చేస్తూ అవినీతికి తావు లేకుండా చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ, మల్లికార్జునతో పాటు గ్రామ సచివాలయ కన్వీనర్లు కొం డలరావు, జగన్నాథం, మార్కెటింగ్ డైరెక్టర్ చిలకమ్మ, గృహ సారధులు, పరశురాం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ పాంగి పులిరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేలకు ఒరిగిన చెట్టు



యలమంచిలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ప్రధాన రహదారి సన్యాసమ్మ చెరువు వద్ద ఆంజనేయస్వామి గుడి సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమీపంలో పెద్ద చెట్టు ఒక్కసారిగా నేలకు ఒరిగిపోయింది. అటుగా ఎవరూ రాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. యలమంచిలి పట్టణంలోని ప్రధాన రహదారి ప్రక్కనే ఈ సంఘటన జరిగింది. ఎక్కువగా రద్దీ ఉండే ఈ ప్రాంతంలో ఎండ తీవ్రతకు ఎవరు అడ్డుగా ప్రయాణించకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు.

## పట్టణంలో భానుడి ప్రతాపానికి విలవిలలాడిన ప్రజలు



యలమంచిలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

పట్టణంలో శుక్రవారం ఉదయం నుంచి భానుడు విశ్వరూపం దాల్చాడు. 11గం.కు ప్రాంతంలో ప్రధాన రహదారి నిర్మానుషంగా మారింది. ప్రజలందరూ రోడ్డు మీదకు రాడానికి భయపడ్డారు. సాయంత్రం 5గం. అవుతున్న సూర్య ప్రతాపం ఏమాత్రం తగ్గలేదు. వయసు పైబడిన వారికి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది చంటి పిల్లలతో ఉన్న వారు కూడా భానుడి ప్రతాపానికి జాగ్రత్తలు తీసుకొని అవసరం ఎంతైనా ఉందని వైద్యులు సలహాలు సూచనలు చేస్తున్నారు. అవసరమైతే తప్ప బయటికి రాకూడదని సూచిస్తున్నారు.

## పట్టణంలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

### బహిరంగ శిలువ మార్గాన్ని ప్రదర్శించిన క్రైస్తవులు

యలమంచిలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో క్రైస్తవ (ఆర్సిఎం) సంఘం బహిరంగ శిలువ మార్గాన్ని నిర్వహించారు. పట్టణంలో శుక్రవారం తులసి నగర్ నుండి ప్రారంభమైన ఈ శిలువ మార్గం ఆనాడు జెరూసలేంలో ఏసుప్రభు ప్రజల కోసం అనుభవించిన శ్రమలను 14 ఘట్టాలుగా విభజించి ఒక్కొక్క స్థలంలో వేషధారణ వేసుకుని విధించడం, శిలువ వేయటం, క్రైస్తవులకు శిలువపై కొట్టడం తదితర ఘట్టాలను బహిరంగంగా ప్రదర్శించడంతో క్రైస్తవులు ప్రజలు శ్రద్ధలతో తిలకించారు. పట్టణంలో మెయిన్ రోడ్డు మీదుగా సాగిన ఈ ప్రదర్శన సెంట్ మేరీస్ స్కూల్ గ్రౌండ్‌లో చివరి ఘట్టాలను ప్రదర్శించారు. భక్త శ్రద్ధలతో చర్చిలో ప్రవేశించారు. యలమంచిలి కేథలిక్ క్రైస్తవ సంఘం ఆర్సియం విచారణ గురువు ఫాదర్ కే లూకాస్ సహాయక గురువు ఫాదర్ బై ప్రేమ్ కుమార్ స్టీఫెన్ మేరీ ఆధ్వర్యంలో యలమంచిలి క్రైస్తవ ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమం



భీమునిపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

భీమిలి మండలం, లక్ష్మీపురం -సింగనబంధ పంచాయితీలో విశాఖ జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ జెడ్పిటిసి గాడు వెంకటప్పుడు, భీమిలి నియోజకవర్గం బిసి సెల్ వైస్ ఎంపిపి బోని బంగారు నాయుడు ఆధ్వర్యంలో భీమిలి మండల సచివాలయ కన్వీనర్‌ల ఇన్‌చార్జ్ సరగడ రఘునాథ్ రెడ్డి సచివాలయం కన్వీనర్‌లకు జగనన్న నీవే మా నమ్మకంకి సంబంధించిన కిట్లను అందించి గడప గడపకు వెళ్ళి ప్రజలతో మమేకమై జగనన్న అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన కోసం వివరించి 2024 ఎలక్షన్‌లో వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. వెంకటప్పుడు, బోని బంగారు నాయుడు, కన్వీనర్‌లతో మాట్లాడుతూ పదవి అనేది అధికారం లేదా అలంకారంగా కాకూడదని పదవి అంటే బాధ్యతగా తీసుకుని సచివాలయ సిబ్బంది వాలంటీర్లతో గడప గడపకు సంక్షేమ పథకాలు అమలు చేసిన విధానాన్ని వివరించాలని మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమాన్ని సంపూర్ణంగా ప్రతీ గడపకు చేరేలా పూర్తి చేసి 2024 ఎన్నికల్లో వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి పేరు తీసుకురావాలని సూచనలిస్తూ మాట్లాడారు. రెండు పంచాయితీల నాయకులు సచివాలయం కన్వీనర్‌లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెరుగైన ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఆనందపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



సంపూర్ణ ఆరోగ్యానికి మెరుగైన ఆహారపు అలవాట్లే ప్రధానమని ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినం సందర్భంగా శుక్రవారం శొంఠ్యాం సచివాలయ పరిధిలోని శొంఠ్యాం గ్రామంలో ఆరోగ్య అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు పి.సన్యాసిరావు, ఆరోగ్య కార్యకర్తలు గొర్లు సత్యవతి, జి.రమేష్, ఆశా కార్యకర్త ఉల్లి భారతి పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం ప్రారంభం



ఆనందపురం, ఏప్రిల్7, ప్రభాతవార్త

మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యనారాయణ, జెసిఎస్ కన్వీనర్ ఇన్‌ఛార్జి గంగిరెడ్డి శ్రీను, మండల పార్టీ యూత్ ప్రెసిడెంట్ చందక స్వామి ఆధ్వర్యంలో 18 సచివాలయాల్లో మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందరికీ వివరించి సమస్యలు ఏమైనా ఉంటే అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథ కాలు పొందిన వారిని కొన్ని సమస్యలు ఏమైనా ఉన్నాయని తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేయాలని తెలిపారు. గండిగుండంలో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ ఇన్‌ఛార్జ్ శ్రీను బంక సత్యం స్వామి రామకృష్ణ పాల్గొన్నారు. సొంఠ్యాంలో జరిగిన కార్యక్రమాలు వైస్ ఎంపీపీ పాండ్రంకి లోకేష్ కోరాడ మునసి నాయుడు, రౌతు శ్రీను పాల్గొన్నారు. లోడగలవానిపాలెంలో జరిగిన కార్యక్రమంలో పాండ్రంగి అప్పారావు, లోడగల రమణ, ఎంపీటీసీ రౌతు శ్యామల తదితరులు పాల్గొన్నారు. కనుమంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఆబోతుల రాము సచివాలయం కన్వీనర్ సింహాచలం నాయుడు పాల్గొన్నారు. కుసులవాడ పంచాయితీ ఇన్ఛార్జులతో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మహంతి వెంకటలక్ష్మి శివాజీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. పాలవలసలో జరిగిన కార్యక్రమంలో రౌతు శ్రీను, నాగోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో సీనియర్ జాతీయస్థాయి కోచింగ్ క్యాంపుకు సత్యా కళాశాల విద్యార్థి ఎంపిక

మాధవధార, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



సత్య కళాశాల విద్యార్థి సీనియర్ జాతీయ స్థాయి కోచింగ్ క్యాంపుకు రాష్ట్రం నుంచి ఎంపిక అయింది. సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ బివి మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి కుమారి సేనపతి పల్లవి రాష్ట్రం తరఫున వెయిట్ లిఫ్టింగ్‌లో సీనియర్ జాతీయస్థాయి కోచింగ్ క్యాంపుకు ఎంపిక అయింది. ఈ క్యాంపు 4 ఏప్రిల్ నుండి 31 జూలై వరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, నేతాజీ సుభాష్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ పటియాలలో జరుగుతుంది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి, కళాశాల సంచాలకులు డా.ఎంఎస్ భూషణరావు, కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.వి.సాయి దేవమణి పల్లవిని అభినందిస్తూ ఫుడ్ కోసం, ఫిట్నెస్ కోసం డా.బొత్స సందీప్ ఆధ్వర్యంలో నడుపుతున్న ధీర్ ఫౌండేషన్ తరఫున, సత్య విద్యా సంస్థల తరఫున కలిసి రూ.30 వేల నగదును, డిగ్రీ, పీజీ, జై స్పోర్ట్స్‌ను పల్లవికి అందించారు. ఈ సందర్భంగా ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రం తరఫున స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు కోచింగ్ క్యాంపుకు పల్లవి ఎంపిక కావడం చాలా గర్వించదగ్గ విషయమని దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు ఎనలేని పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాలని కోరారు. సంచాలకులు శశిభూషణ్ రావు, విద్యార్థిని అభినందనలు తెలుపుతూ ట్రైనింగ్ పూర్తి అయిన తర్వాత జాతీయ అంతర్జాతీయ స్థాయిలో బాగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోచ్ చల్లా రాము అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనిల్ నీరుకొండ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం



భీమునిపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ప్రపంచ ఆరోగ్య సంస్థ, అందరికి ఆరోగ్యం అనే నినాదాన్ని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇవ్వడం జరిగింది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల వారు భీమిలి బీచ్ కూడలిలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. దీనికి ముఖ్య అతిధులుగా సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డా. సిద్దార్థ, అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.వంశీకృష్ణ రెడ్డి ముఖ్య అతిధులుగా విచ్చేశారు. దంత విద్యార్థులు నృత్య ప్రదర్శన ద్వారా చేతి శుభ్రత, నోటి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. అందరికి ఆరోగ్యం అనే అంశం మీద విద్యార్థులు ప్రజల్లో అవగాహన కల్పించాడని నాటక ప్రదర్శన చేశారు. ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. దంత కళాశాల జాతీయ సేవా పథకం అధికారి డా.శివకుమార్, ఉపాధ్యాయులు డా.అవినాష్, పీజీ విద్యార్థులు డా.వరప్రసాద్, డా.సాయి, దంత వైద్య విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



మాధవధార, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

లైఫ్ ఛేంజింగ్ రివైవల్ సెంటర్ పి.జె.స్టీఫెన్ పాల్ మినిస్ట్రీస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ పి.జె.స్టీఫెన్ పాల్, దైవజనురాలు షైలా పాల్ ఆధ్వర్యంలో సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో గుడ్ ఫ్రైడే వేడుకలు జరిగాయి. దైవజనులు డాక్టర్.పి.జె.స్టీఫెన్ పాల్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు మరణించిన దినమును ఎందుకు గుడ్ ఫ్రైడేగా పిలువ బడుతుందో, మానవాళి పాపముల నిమిత్తం ఏసుక్రీస్తు తనను తాను శిలువకు అప్పగించు కొన్న విధానాన్ని, ఆయన రక్తమును శిలువలో చిందించి మరణించక పోతే మానవాళికి పాప విమోచన లేదని రక్షణ లేదని, ప్రజలందరికి అర్థమయ్యే రీతిలో విశదీకరించి వాక్యసందేశ మందించారు. యేసుక్రీస్తు చేసిన త్యాగాన్ని భక్తి శ్రద్ధలతో కొనియాడి ప్రార్థిం చారు. ఆదివారం ఉదయం 6గం.ల నుండే ఈస్టర్ ఆరాధనలు యధావిధిగా జరుగుతాయని, అదే రోజు సాయంత్రం మరలా 6గం.కే ప్రత్యేక ఆరాధన ఉంటుందని తెలిపారు.

## సీతంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు



మాధవధార, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ నిర్వహణను మెరుగుపరచడానికి వ్యక్తిగత ఆరోగ్య డేటా బేస్ నిర్వహణ కీలకం అని అంతర్జాతీయ శాస్త్రవేత్త డా.విజయ్ తివారీ శాస్త్రవేత్తలు సీతం విద్యార్థులను సందర్శించి వారితో సంభాషించారు. అంతర్జాతీయ శాస్త్రవేత్తలు డా.విజయ్ తివారీ, జర్మనీ, యూరోపియన్ యూనియన్ నుండి డా.జితేంద్ర బధాయి, విశాఖపట్నం ఎన్ఆర్‌డిసి (నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) రీజినల్ మేనేజర్ డా.విజయ్ కుమార్ సాహుతో కలిసి సీతంను సందర్శించి విద్యార్థులు, సిబ్బందితో సంభాషించారు. ప్రపంచంలో హెల్త్ ఎకో సిస్టమ్‌ను ప్రోత్సహించడానికి ఇద్దరు శాస్త్రవేత్తలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్‌పై ప్రత్యేక ప్రాధాన్యతతో బయో మెడికల్ సైనెన్స్‌పై పని చేస్తున్నారు. భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ నిర్వహణను మెరుగుపరచడంలో వ్యక్తిగత హెల్త్ డేటా బేస్ మేనేజ్‌మెంట్ కీలక పాత్ర పోషిస్తుందని డా.విజయ్ తివారీ అభిప్రాయపడ్డారు. సైంటిస్టులు ఇద్దరూ సీతం లెర్నింగ్ ఎకో సిస్టమ్‌తో చాలా ఆకట్టుకున్నారు. స్మార్ట్ విజయనగరంలో హ్యాకథాన్ నిర్వహించినందుకు వారు సీతంని అభినందించారు. డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు ప్రముఖులందరికీ ధన్యవాదాలు తెలియజేసి వారిని సత్కరించారు. బ్రెయిన్ ఓ విజన్ సీఈవో డి.గణేష్ నాగ్, ప్రిన్సిపాల్ డా.రామమూర్తి, ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ సత్యవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం



హుకుంపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

కోటి 60 లక్షల కుటుంబాలను నేరుగా కలిసి జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టనున్నామని అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ తెలిపారు. శుక్రవారం పేటలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 14 రోజుల్లో పదాతి దళంగా గృహసారథులు సచివాలయ కన్వీనర్లు క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న మమ్మల్ని పంపించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుపై ప్రభుత్వ పనితీరుపై ఎలా ఉంది మీకందుతున్నాయా లేదా అని తెలుసుకుని వారికి ఎటువంటి సంక్షేమ ఫలాలు అందకపోతే అందేటట్టు కృషి చేయడం జరుగుతుందన్నారు. జగనన్న ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్‌కు ధీటుగా తీర్చిదిద్ది పేద విద్యార్థుల కోసం డిజిటల్ క్లాస్ రూమ్‌లో మెరుగైన టాయిలెట్లు సౌకర్యాలు కల్పించిన ఘనత వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని ఆయన అన్నారు. జగనన్న భవిష్యత్తు కార్యక్రమంలో ప్రజలతో నేరుగా ఆ వైఎస్సార్ సైనికులు జగన్ అధికారంలో రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా అభివృద్ధి చెందిందో జగన్మోహన్ రెడ్డి మరల కావాలని ప్రజలు ఎందుకు కోరుకుంటున్నారో వారితో మాట్లాడి తెలుసుకొని ప్రజా మద్దతు ద్వారా వ్యక్తపరిచే విధంగా జగనన్న మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ఎంపీపీ కూడా రాజబాబు సర్పంచ్ వెంకట పూర్ణిమ నాయకులు భూషణ్ అనిల్ కోటి పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభం : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



శుక్రవారం నుంచి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభమైందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. 14 రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7లక్షల మంది పార్టీ శ్రేణులు 1.60 కోట్ల మందిని నేరుగా కలిగే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతీ ఇంటికి గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై, ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైతే మద్దతు తెలియజేశారో డోర్, మొబైల్ స్టిక్కర్లు ఇవ్వడం, అలాగే 8396083960 నెంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని కోరారు.

## పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు : మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నంలోని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇంటి వద్ద ఉత్తరాంధ్ర జిల్లాలోని మొదటి స్థానంలో వేసిన క్లస్టర్ ఇన్‌చార్జ్ పోలవరపు త్రినాధుని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ సన్మానించారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో పార్టీకి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, అన్ని నియోజకవర్గాల్లో భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం కోసం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని చూడాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని అందుకు ఉదాహరణ మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో 108 నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల్ని గెలిపించారని తెలియజేస్తూ ప్రతి కార్యకర్త, నాయకులు, అందర్నీ కలుపుకొని పార్టీ విజయానికి కృషి చేయాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి గవర రాష్ట్ర ఇన్‌చార్జ్ మల్ల సురేంద్ర, అనకాపల్లి నియోజకవర్గ నాయకులు ఆకులు నానాజీ, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ భానుచంద్ర పాల్గొన్నారు.

## వాకపల్లి గిరిజన మహిళల అత్యాచార ఘటనలో విచారణ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు

నర్సీపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నంలోని విలేకరుల సమావేశంలో రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు మాట్లాడుతూ విశాఖ జిల్లా పాడేరు జి.మాడుగుల ఏరియా వాకపల్లిలో 2018లో 13 మంది గిరిజన మహిళలపై పోలీసు వారు అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ ఘటనలో దోషులను నిర్దోషులుగా కోర్టు పరిగణించడం కోర్టు కేసు కొట్టి వేయటం బాధాకరమని ఇదంతా ఎస్సీ, ఎస్టీ కేసులో విచారణ అధికారి అమ్ముడుపోయిన తీరే దీనికి నిదర్శనమని ఇటువంటి కేసులలో విచారణ అధికారుల తీరువలనే ఎస్సీ, ఎస్టీ కేసులు నిర్వీర్యం అవుతున్నాయని ఇటువంటి విచారణ అధికారులను మామూలుగా వదిలి పెడితే అత్యాచార మహిళలకే కాదు దేశంలో అట్రాసిటీ చట్టంలో దోషులు తప్పించుకునేందుకు అవకాశం ఉంటుందని ఇటువంటి ఘటనలు ఆసరాగా తీసుకొని దళిత గిరిజను లపై అరాచకాల అధికమవుతాయనేది అందుకనే అపెక్స్ కమిటీ సిఫార్సు చర్యలకు సిద్ధం పడిందని విచా రణ అధికారి కోర్టు నుండి తప్పించుకోవచ్చు కానీ ప్రజా తీర్పు నుండి తప్పించుకోలేరని హెచ్చరిక చేశా రు. పాపారావు ఇటువంటి అధికారుల వల్లే చాలా అట్రాసిటీ కేసులలో దోషులు నిర్దోషులుగా బయట పడుతున్నారు. ఇది చూస్తూ ఊరుకోబోమని చట్టం అమలుకు ఆందోళనకు సిద్ధపడతామని పాపారావు అన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల బాలుర వసతి గృహ ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

పాడేరు, ఏప్రిల్ 7,ప్రభాతవార్త

సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా అరకు పార్లమెంట్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి మత్స్య కొండ బాబు ఆధ్వర్యంలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర వసతి గృహ ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాడేరు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కూడ కృష్ణారావు పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్వచ్ఛ భారత్ ఆవశ్యకతను విద్యార్థులు యువతకు ఆయన వివరించారు. బీజేపీ పార్టీఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నేటి నుంచి వారం రోజుల పాటు పలు సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాడి కిషోర్ కుమార్ పలువురు యువత పాల్గొన్నారు.

## బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీ తీర్మానంపై సిఎం జగన్ ఇంటి ముట్టడికి 24న రాష్ట్ర ఆదివాసీ నాయకులు పిలుపు



పాడేరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

అఖిలపక్ష ఆదివాసీ మేధావులు వర్గ ఏప్రిల్ 24న రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటి ముట్టడికి రాష్ట్ర ఆదివాసీ నాయకులు కురుసా ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. విజయవాడ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష ఆదివాసీ మేధావులు సమావేశంలో మార్చి 24న అసెంబ్లీలో బోయ వాల్మీకి, బొంతు ఒరియా కులాలు ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన ప్రభుత్వ తీర్మానంపై సుదీర్ఘంగా చర్చించారు. మూ కుమ్మడిగా ఆదివాసీ మేధావులు వర్గం ఈ తీర్మానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తీర్మానాన్ని చేస్తూ పోరాటం రూపంగా చేయవలసిన కార్యక్రమాలు చర్చించారు. ఈ తీర్మానం కొరకు మనం వహించి ఆమోద ముద్ర తెలిపిన ఎస్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు నైతిక బాధ్యత వహించి రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామస్థాయి నుండి పోరాటం చేసి ఈ తీర్మానాన్ని అడ్డుకోటమని చెప్పారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, నిమ్మక జయరాజ్, మాజీ కెవి సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అనుముల వంశీకృష్ణ, మీడియం శ్రీనివాసులు, పద్మరాజు, బోజప్ప, స్వప్న కుమారి, వివిధ జిల్లా నుండి ఆదివాసీ మేధావులు పాల్గొన్నారు.

## ప్రతి లబ్ధిదారుడ్ని కలుస్తాం : జగనన్నే మా భవిష్యత్తు

### మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి

పాడేరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన ప్రతి ఒక్కరినీ కలుస్తామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. వైఎస్సార్సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి శ్రీకారం చుట్టారు. ముందుగా పాడేరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం గ్రామాలలో పర్యటించారు. ప్రతి లబ్ధిదారుడ్ని కలుస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. ప్రభుత్వం పనితీరు ఎలా ఉందన్న దానిపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రతి లబ్ధిదారున్ని కలవాలని ప్రధానమైనటువంటి ధ్యేయంగా ఈ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ప్రజలతో ఎమ్మెల్యే తెలిపారు. పాడేరు మండలంలో వంట్లమామిడి సచివాలయం పరిధిలో నందిగరువు, ఓనురు, కోతపాలెం, వంటిపాక, పిన్నలోచలి, చోడిపల్లి గ్రామాలలో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి లబ్ధిదారులను కలుసుకొని వారి పొందుతున్నటువంటి లబ్ధి గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్నటువంటి తేడాను అడిగి తెలుసుకుంటున్నారు. సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు గృహసారథులో ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వం పనితీరు గురించి ఆరా తీస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్లాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఆమె చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, స్థానిక సర్పంచ్ పాంగి రాంబాబు, జికెవీధి జెడ్పిటిసి కిముడు శివరత్నం, జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ మినుముల సరస్వతి, మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వనుగు బసవన్న దొర, సర్పంచ్‌లు వంతాల రాంబాబు, గెమ్మెలి అప్పలకొండ బాబు, కొర్ర మంగమ్మ, కిల్లి పరమేశ్వరి, జిలుగు బోయిన చిలుకమ్మ, ఎంపీటీసీలు లకే రామకృష్ణ పాత్రుడు, తూపురు ఎర్రయ్యమ్మ, పలాసి రాజేశ్వరి, చిప్పాడ మీనా సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, దూసురు గంగరాజు, పాంగి నవీన్, పాంగి శంకర్, తూపురు గంగరాజు, కొర్ర బాలరాజు, ఉల్లి రామారావు, మినుములు కన్నాపాత్రుడు, వేమల గోపి, వంతల చిట్టిబాబు, జీలుగు బోయిన ఈశ్వరరావు కిల్లు కృష్ణ, పాంగి కృష్ణ పాల్గొన్నారు.

## పీవో బదిలీపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాల ఐక్యవేదిక

పాడేరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

గిరిజన వ్యతిరేకి పాడేరు ఐ.టీ.డీ.ఏ.పీవో రోణంకి గోపాలకృష్ణ బదిలీపై హర్షం వ్యక్తం చేస్తున్నామని, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ అన్నారు. కో-కన్వీనర్ కే.ప్రభుదాస్ పి.లక్కు శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలలో వరు సగా 12 మంది విద్యార్థులు చనిపోయిన విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు కనీస చర్యలు చేపట్టలేని పీవో విద్యార్థుల మరణాలు అరికట్టాలని, ఆశ్రమంలో హెల్త్ అసిస్టెంట్ నియమించాలని, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఐటీడీఏ ముందు 43 రోజులు నిరాహార దీక్షలు చేపట్టిన కనీసం స్పందించలేదన్నారు. పీఓ బదిలీపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బి.నరేష్, లతకుమారి, రూపవతి, ఎం.లక్ష్మణరావు, చిన్నారావు, జీవన్ కృష్ణ, చంటిబాబు, వర్షం వ్యక్తం చేశారు.

## ఇంటింటికి.. మా నమ్మకం నువ్వే జగనన్న...

గొలుగొండ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా దక్షతను చాటుకునేందుకు మా నమ్మకం నువ్వే జగనన్న ముఖ్యమంత్రి ప్రారంభించిన కార్యక్రమాన్ని మండలంలో గడప గడపకు నాయకులు ప్రారంభించారు. 27 గ్రామపంచాయితీలో వైసిపి సర్పంచులు, పంచాయితీల ఇన్‌చార్జిలు, గ్రామ వాలంటీర్లు గృహ సారధులు ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్‌ను గృహాలకు అందిస్తున్నారు. ప్రజా సంక్షేమం, ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బలోపేతం అవ్వాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఆయా పంచాయితీల సర్పంచులతో పాటు గృహ సారధులు గ్రామ వాలంటీర్లు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఎల్ పురంలో సర్పంచ్ లోచుల సుజాత, ఎంపీపీ గజ్జల మణికుమారి, మండల సచివాలయ కన్వీనర్ కొరుప్రోలు పాణి శాంతారాం, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కలు సత్యనారాయణ, జడ్పిటిసి స్వర్ణ వెంకటగిరి బాబు, పిఏసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, కోమిర సర్పంచ్ అల్లు రాజు, పాత కృష్ణదేవిపేట సర్పంచ్ పందిరి సత్య నాయుడు, నాగాపురం సర్పంచ్ యలమంచిలి రఘు రామచంద్ర రావు రోబో టు ఆయా పంచాయితీ సర్పంచ్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఇంటింటికి ప్రారంభించారు.

## జై భారత్ సామాజిక విప్లవ రణభేరి కరపత్ర ఆవిష్కరణ



గొలుగొండ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ఈ నెల 16న మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం, విజయవాడలో జరగబోయే జైభారత్ సామాజిక విప్లవ రణభేరి కరపత్రాలు జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మాట్లాడుతూ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం, విజయవాడలో జరిగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సదస్సు (జైభారత్ ఎస్సీ, బిసి, ఎస్టీ సంస్థల ఐక్యవేదిక) విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జైభారత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడాల వెంకట రమణ మాట్లాడుతూ జైభారత్ కుల నిర్మూలనకీ, అసమానతల అంతానికి కట్టుబడి జైభారత్ ఎస్సీ, బిసి, ఎస్టీ పోరాట సంస్థల ఐక్యవేదిక అన్నారు. జైభారత్ ఎస్సి పోరాట వేదిక ఉపాధ్యక్షులు ఎం.త్రిమూర్తులు మాట్లాడుతూ ఈ పోరాట వేదికల ప్రధాన లక్ష్యం కులనిర్మూలన ఇవి కుల వాదులు సంస్థలు కావు, రాజీలేని కుల నిర్మూలన వాద సంస్థలుగా అభివర్ణించారు. కుల నిర్మూలన కోరుకునే వారు ఛలో విజయవాడ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ చిన్నాబ్బాయి,ఉపసర్పంచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### ఏపీ జెన్‌కో ఉద్యోగ సాధన కమిటీ



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మండలంలో సిలేరు జెన్ కో ఆధ్వర్యంలో నూతనంగా పంపు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్న తరుణంలో స్థానిక ఆదివాసి యువత ప్రాజెక్టులో ఉద్యోగాలు సంపాదించుకోవడం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం దుప్పులవాడ పంచాయితీ కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా జెన్ కో ఉద్యోగ సాధన కమిటీ అధ్యక్షుడు గొర్లే గణేశ్వరరావు ఆధ్వర్యంలో దుప్పులవాడ, దారకొండ, గుమ్మరేవుల పంచాయితీలలో గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ఆదివాసులను చైతన్య పరుస్తున్నారు. ప్రధానంగా భూమి కోల్పోయిన వారికి భూమి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అధికారులు ఈ ప్రాజెక్టు సమీపంలో ఉన్న 22 గ్రామాలకు అభివృద్ధి చేస్తామని అన్నారే గాని రాతపూర్వక హామీ ఇవ్వలేదని, ఇప్పటికే ఆరు దశాబ్దాలు దాటి ఏడవ దశాబ్దం నడుస్తున్న సీలేరు జల విద్యుత్ కేంద్రం నుండి పరిసర గ్రామాలకు ఎటువంటి అభివృద్ధి చేయకపోగా విద్యుత్ సరఫరా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న జల విద్యుత్ కేంద్రం నిర్మాణానికి ముందు జొన్న మామిడి గ్రామం సీలేరు జడ్పీ హైస్కూల్ వద్ద ఉండేదని ప్రాజెక్టు నిర్మాణం సమయంలో పెద్ద పెద్ద మిషనరీలు సీలేరు తీసుకురావడంతో భయకంపితులైన గ్రామస్తులు మూడు కిలోమీటర్ల దూరంలో గలకొండల వద్ద నివాసం ఏర్పాటు చేసుకున్నారని 1960లో ఆ గ్రామం ఎలా ఉందో నేటికీ అలాగే ఉందని వారన్నారు. సీలేరు మాత్రం పెద్ద పట్టణంగా తయారయిందని అదే సీలేరుకు బ్రతకటానికి వలస వచ్చిన వారు మాత్రం జెన్‌కోలో ఉద్యోగాలు వ్యాపారాలు చేసుకుంటూ బాగా స్థిరపడ్డారని అన్నారు. ఈ నూతన ప్రాజెక్ట్ నిర్మించాలంటే 90% స్థానిక ఆదివాసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం ఇవ్వాలని, భూ నిర్వాసితులకు భూమికి భూమి, సిఎస్ఆర్ ఫండ్‌తో మూడు పంచాయితీల్లో గల గ్రామాలలో రహదారులు, త్రాగునీటి, ఉచిత విద్యుత్, విద్యా వైద్యం అంబులెన్స్ సౌకర్యం అలాగే దారకొండ కేంద్రంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాల, 50 పడకల ఆసుపత్రి, ఒక ఫిజీషియన్, పీడియాట్రిక్, న్యూరాలజిస్ట్, గైనకాలజిస్ట్, సర్జన్, ఎనస్థిషియా వంటి ప్రత్యేక వైద్యులతో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అధ్యక్షుడు గొర్ల గణేశ్వరరాజుతో పాటు కార్యదర్శి చిట్టపులి గోపాలరావు ముఖ్య సలహాదారుడు కోడా ఆనంద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సుంకరి విష్ణుమూర్తి, పోతురాజు గోవింద్, కిల్లో మనోజ్, దుమంతి ధారా ఈశ్వరరావు, కోర్ర రాంబాబు, పోత్తూరు రాంబాబు, గొల్లోరి గురు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
శనివారం, 08 ఏప్రిల్ 2023



# వైనాట్ 174..!

## ఒకటి తగ్గింది.. అది విజయనగరమేనట..?

**విజయనగరం, ఏప్రిల్7 (ప్రభాత వార్త) :** ఒకటి తగ్గిందనా.. ఔను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా గెలిచే సీట్లలో ఒకటి తగ్గించేసుకున్నారని వినికిడి.. ఆ ఒక్కటీ ఏంటా.. నిస్సందేహంగా విజయనగరం..!

ఎటు నుంచి చూసినా విజయనగరం నియోజకవర్గం విషయంలో జగన్మోహన్ రెడ్డి వద్ద ఒక్క సానుకూల నివేదిక కూడా కనిపించడం లేదని సమాచారం. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిపినా.. షెడ్యూల్ ప్రకారం జరిగినా విజయనగరం నియోజకవర్గంలో వైసిపి ఓటమి తప్పదనేది అన్ని వైపుల నుంచి అధిష్టానానికి అందుతున్న సమాచారంగా తెలుస్తోంది. ఈ పరిస్థితిపై ముఖ్యమంత్రి చాలా సీరియస్ అట..!

ఇలాంటి కథనాలు విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామిని అంతులేని నిస్పృహకు గురిచేస్తున్నాయి. డిప్యూటీ స్పీకర్ పదవి వచ్చిందన్న ఆనందం కంటే తనకు వ్యతిరేకంగా వినిపిస్తున్న కథనాలు ఆయనలో తీవ్ర అసహనానికి కారణమవుతున్నాయి. విజయనగరం మునిసిపల్ కార్పొరేషన్ పూర్తిగా తన ఆధిపత్యంలో ఉండడం.. జిల్లా కేంద్రంలోనే మంత్రి సత్తిబాబు.. జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న సీను వంటి పెద్ద తలకాయలు ఉన్నా పార్టీ క్యాడర్ మొత్తం తన చెప్పు చేతల్లో నడుచుకోవడం వంటి బలమైన పాయింట్ల ప్రాతిపదికగా తన కుమార్తె శ్రావణిని ఎమ్మెల్యే చేసి విజయనగరంపై తన పెత్తనాన్ని ఇంకో తరం వరకు తీసుకువెళ్లాలన్న సంకల్పం అటుంచితే తాను స్వయంగా అభ్యర్థి అయినా గెలుపు దుర్లభం అనే మాటలు.. నివేదికల మూటలు కోలగట్ల స్వామికి నిద్రపట్టకుండా చేస్తున్నాయి.

స్వామికి వ్యతిరేకంగా చేరుతున్న నివేదికలు చేతబట్టుకుని మరీ ముఖ్యమంత్రి ఆయనను హెచ్చరించినట్టు తెలుస్తోంది. ఇప్పటికే పార్టీలో స్థానికంగా తీవ్ర స్వరంతో వినిపిస్తున్న బిసి గళం అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ ఇదే పరిస్థితి కొనసాగితే టికెట్ విషయంలో వేరే ఆలోచన చేయక తప్పదని ముఖ్యమంత్రి అన్నట్టు సమాచారం. ఈ పరిణామాలన్నీ స్వామిని కలవర పెడుతున్నాయి. ఇప్పుడు పరిస్థితిని చక్కబెట్టుకోవడం కూడా ఆయన పరంగా అంత సులభం కాదు.

పార్టీలో బిసిలు స్వామి ఒంటెత్తు పోకడలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆ బిసిలకు పెద్ద దిక్కుగా ఉన్న మంత్రి సత్తిబాబుతో స్వామికి ముందే నప్పదు. కనుక అటు నుంచి నరుక్కు రావడం కష్టం. అక్కడికీ ఇటీవల కాలంలో సత్తిబాబును మంచి చేసుకునేందుకు తాపత్రయ పడుతున్నా ఈ తరహా పోకడలను పసిగట్టడంలో ఆరితేరిన మంత్రి ముందు అవన్నీ కుప్పిగంతులే కదా.. రోజురోజుకూ తన పరిస్థితి మరింత బలహీనం అవుతున్నది అనుకుంటున్న దశలో క్యాడర్‌తో సామరస్య పూర్వక ధోరణిలో నడుచుకోవాల్సిన ఉపసభాపతి చీటికి మాటికి కసురుకుంటూ తన గొయ్యి తానే తవ్వు కుంటున్నారు. పనుల మీద వచ్చే జనం కూడా ఆయన అనవసర.. అకారణ ఆగ్రహాన్ని చవిచూసే సందర్భాలు పెరిగిపోతున్నాయని భోగట్టా. ఇదంతా చూస్తూ.. భరిస్తూ.. భరించలేక స్వామి శిబిరంలో అత్యంత సన్నిహితులు.. విశ్వాసపాత్రులైన కొందరు నాయకులు.. వారిలో కార్పొరేటర్లు కూడా.. నెమ్మదిగా ముఖం చాటేస్తున్నారని అంటున్నారు. ఇది పరిస్థితిని మరింతగా పలచన చేస్తోంది. మొత్తానికి స్వామి పరిస్థితి అడకత్తెరలో పోక చెక్క మాదిరి మారిందన్నది నిజం.

## జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు భేష్ : ఎంపీపీ



**మెంటాడ, ఏప్రిల్ 07 ప్రభాతవార్త :** గతపాలన కన్నా ప్రస్తుత జగన్ మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు అందించడం లో శభాష్ అని ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు అన్నారు. మండలపరిషత్ ఎంపిపి ఛాంబర్‌లో విలేకర్ల సమావేశంలో శుక్రవారం మండలసచివాలయ కన్వీనర్ కనిమెరక త్రినాథ్ అధ్వర్యంలో జరిగింది. ఈసమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు మాట్లాడుతూ మండలంలో 31 పంచాయితీలలో ఈనెల 7వతేదినుంచి 20వతేది వరకు మానమ్మకమే జగన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. గడపకు గడపకు వెళ్లి వాలంటీర్లు, గృహ రథసారథులు, సచివాలయ కన్వీనర్‌తో కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అమలు విషయంలో కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుంటూ గతపాలన లో సంక్షేమ పథకాలు అమలు తీరు,ప్రస్తుత జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు అందించిన తీరు ను గమనించాలన్నారు. కుటుఃబ యాజమాని అనుమతితో ఇంటి ముందర జగనన్న స్టిక్కర్ అంచించాలని, మొబైల్ ఫోన్‌కు స్టిక్కర్ అతికించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన వారు సాంకేతికపరమైన కారణంగా సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి అధిష్టానం దృష్టికి తీసుకు రావాలని వాలంటీర్లును కోరారు.అనంతరం మెంటాడలో మానమ్మకమే జగన్ కార్యక్రమంను ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు,మండల సచివాలయ కన్వీనర్ త్రినాథ్ పరిశీలించారు.ఈ పరిశీలనలో ఇళ్లు మంజూరు కాలేదని చెప్పడం జరిగింది.ఈనేపథ్యంలో ఎంపిపి కలుగుజేసుకుని తమకు ఇళ్లు మంజూరు కు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సారిక ఈశ్వరరావు, జెడ్పీటీసీ అధికార ప్రతినిధి లెంక రత్నాకర్ నాయుడు, స్థానిక ఎంపిటిసి ప్రతినిధి పతివాడ త్రినాథ్,ఇద్దపవలస సర్పంచ్ రాయిపిల్లి రామారావు, వైసిపి పార్టీ మండల సీనియర్ నేతలు పొరిపిరెడ్డి అప్పలనాయుడు,బాయి అప్పారావు, దాట్ల హనుమంతురాజు, సిరిశెట్టి నారాయణరావు, పొట్టంగి అచ్చుతరావు,రెడ్డినారాయణరావు, వగ్రి పైడపునాయుడు, వాలంటీర్లు, గృహరథసారధులు, సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## నవ ధాన్యాలుసాగు.. నేల తల్లి బాగు..

**– రీజనల్ తీమాటిక్ కో ఆర్డినేటర్ కె.ప్రకాష్**

**గరుగుబిల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** గరుగుబిల్లి మండలంలోని సంతోష్‌పురం పంచాయతీ పరిధిలోని, పిట్టలమెట్ట గ్రామం లోని రైతులతో శుక్రవారం నవ ధాన్యాలు సాగుపై అవగాహన సదస్సులో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయలో అధిక దిగు బడులు సాధించడానికి 10నుంచి 30రకాలు విత్తనాలు నవ ధాన్యాలు వేయడంతో సాధ్యం పడుతుందన్నారు. ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలు భూమిలో ఈ నవ ధాన్యాలు సాగు వల్ల లభ్యమవుతుందని ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఆరు జిల్లాల పరిధిలో తొలకరి వర్షాలు పడే ముందు ఒక ఎకరానికి పదికేజీల చొప్పున అన్ని రకాల విత్తనాలు కలుపులోని భూమిలో వేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. రాబోయే తరానికి, ప్రకృతిని పరిరక్షించడాన్ని అందరు రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ, అందుబాటులోని ఆర్‌బికెలోని సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో రీజనల్ టెక్నికల్ కో ఆర్డినేటర్ హేమ సుందర్, డివిజనల్ ఎంకర్ పర్షన్ ఎం.టి అన్నపూర్ణ, మహేష్, బాలామని, నరసింహ రైతులు, కార్యకర్తలు మహిళా సంగ సభ్యులు పాల్గొన్నారు.

## నవజీవన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు భోజనం



**సాలూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదురుగా ఉన్న నవజీవన్ పూర్ చిల్డ్రన్స్ హాస్టల్ ఆర్గనైజర్ సీ.హెచ్.చిన్నమ్మలు (శాంతి) ఆధ్వర్యంలో తిరుపతి నవజీవన్ ట్రస్ట్ ఫౌండర్ కె.శ్రీధర్ ఆచార్య ఆర్థిక సహాయంతో పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు శుక్రవారం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన వైయస్సార్ పార్టీ జోనల్ ఇన్‌ఛార్జి అవనాపు విక్రమ్, ఆయన సతీమణి డీసీఎంఎస్ చైర్మన్ భావన చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు, ఇతర రోగులకు మధ్యాహ్నం భోజనం పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఎంతో దూరం నుంచి వస్తున్న గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్నభోజన ఏర్పాటు చేయడం చాలా మంచి కార్యక్రమమని అవునపు భావన నవజీవన్ ట్రస్ట్ వారిని అభినందించారు. నవజీవన్ ఫౌండర్ శ్రీధర్ ఆచార్య ఆర్థిక సాయంతో ప్రతినెల మొదటి శుక్రవారం గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఆర్గనైజర్ చిన్నమ్మలు పత్రిక విలేకరులకు తెలియజేశారు. ఐ.ఆర్.డి.ఎస్.అధ్యక్షులు స్వాతి శ్రీ, డీసీఎంఎస్ డైరెక్టర్ రామకృష్ణ, ప్రభుత్వాసుపత్రి చీఫ్ డాక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

**అవనాపు దంపతులకు సత్కారం :**

గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజనం పంపిణీ కార్యక్రమం అనం తరం నవజీవన్ పూర్ చిల్డ్రన్ హాస్టల్‌లో వైఎస్ఆర్ పార్టీ జోనల్ ఇంచార్జ్ అవనాపు. విక్రమ్ దంపతులకు ఆర్గనైజర్ సి.హెచ్. చిన్నమ్మలు, స్వాతిశ్రీ చేతుల మీదుగా బొకేలు అందించి దుస్సాలువతో సత్కరించారు.

## జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం..



**గుర్ల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామలలో శుక్రవారం జరిగిన జగనన్న మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో పాలవలసలో ఎంపిపి పొట్నూరు ప్రమీల, మండల వైసీపీ యువ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు గ్రామాల్లో పర్యటించారు. అలాగే దమరసింగి లో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి సూర్యనారాయణరాజు పాల్గొని ఇంటి ఇంటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు, భూపాలపురంలో జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు పాల్గొని ప్రసంగించారు. గోషాడలో జేసిఎస్ మండల కన్వీనర్ బెల్లాన బంగారునాయుడు, సి.హెచ్.సి.మండల కన్వీనర్ మణి పాల్గొన్నారు ప్రచారం నిర్వించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజలకు వివరించారు. మీ ఆశీస్సులు ఎప్పుడూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఇవ్వాలని కోరారు. వారి అనుమతితో జగన్ బొమ్మతో ఉన్న స్టిక్కర్లను ఇంటి ఇంటికి వెళ్ళి అతికించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు, గృహ సారుదులు, తదితరులు పాల్గొన్నారు.

## వామ్మో... పులి!

**– దూడను చంపి తిన్న పులి**

**– భయాందోళనలో గ్రామస్తులు**



**శృంగవరపుకోట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** గత ఏడాదిగా ఎస్.కోట మండలంలోని బొడ్డవర ప్రాంతం పరిధిలో అటవీశాఖకు సంబంధించి గంటికొండ రిజర్వుఫారెస్టు ప్రాంతంలో అలాగే తాటిపూడి పరిసర ప్రాంతాల్లో పలుమార్లు పులి సంచరించినట్లు అందరికీ తెలిసిన విషయమే. ఏడాది క్రితం బొడ్డవర ప్రాంతంలోని గంటికొండ రిజర్వుఫారెస్టు పరిధిలో పులి పంజాకు ఒక ఆవు మృతి చెందింది. అలాగే పెదఖండేపల్లి గ్రామ సమీపంలో కొండప్రాంతానికి ఆనుకుని ఉన్న చెరువు పరిసర ప్రాంతంలో గొర్రెలపై దాడి ఘటనలో రెండు గొర్రెలు మృతి చెందాయి. మరి అలాంటి ఘటన శుక్రవారం మండలంలోని తాటిపూడి పరిదిలో ముషిడిపల్లి ప్రాంతంలో చోటుచేసుకుంది. ముషిడిపల్లి గ్రామానికి చెందిన ఎల్లపు గోవింద్ అనే రైతుకు సంబంధించి ఆవుదూడ పులి పంజాకు బలైంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. రైతు ఎల్లపు గోవింద్ గ్రామ సమీపంలో ఉన్న తన కళ్లాలు వద్ద ఎప్పటిలాగే పశువులను కట్టి ఉంచి అనంతరం తన ఇంటికి వెళ్లి పోయాడు. మరుసటి రోజు శుక్రవారం ఉదయం గోవింద్ తన కళ్లాలకు వెళ్లి మేతకోసం పశువులను తోలుకెళ్లేందుకు చూసేసరికి ఆవుదూడ కనిపించలేదు. దీంతో గోవింద్ పరిసర ప్రాంతాల్లో వెతుకుతుండగా కళ్లాలు సమీపంలో ఉన్న తాటిపూడి గోస్తనీనది తీర ప్రాంతంలో ఒకతోటలో ఆవుదూడ మృతిచెంది పడిఉన్నట్లు గుర్తించాడు. ఆవుదూడకు సంబంధించి మెడభాగం, వెనుక భాగంన మాంసం పూర్తిగా కొరికివేసి ఉంది.ఈమేరకు ఈవిషయాన్ని గోవింద్ గ్రామస్తులుకు తెలియజేసి అనంతరం ఎస్.కోట అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.ఈసందర్భంగా విజయనగరం అటవీశాఖ రేంజ్ అధికారి అప్పలరాజు, ఎస్.కోట డిప్యూటీ రేంజ్ అధికారి రవి కుమార్‌లు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ ప్రాంతంలో పులి జాడలను గుర్తించి పులి దాడిలో ఆవుదూడ మృతి చెందినట్లు నిర్ధారణకు వచ్చారు. ఈమేరకు ఆవుదూడకు పశు వైద్యాధికారి పోస్టుమార్టం పరీక్షలు నిర్వహించారు.రెండు రోజుల పాటు గ్రామ ప్రాంతంలో అటవీ సిబ్బందిని పహరా ఉంచుతామని పులి ఈప్రాంతంలో సంచరిస్తుందో లేదో గుర్తించి తరువాత పులిని బందించే విషయమై తగు ఏర్పాట్లుకు సంబంధించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని అటవీ అధికారులు తెలిపారు. ఈమేరకు పరిసర గ్రామ ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు సూచించారు.

## జగనన్నే మా భవిష్యత్తు : ఎమ్మెల్యే అలజంగి



**పార్వతీపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, వార్డులలో ఏక కాలంలో పెద్ద ఎత్తున ప్రారంభమైన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు నియోజకవర్గ కేంద్రంలో గల పురపాలక సంఘం 6వ వార్డు నవిరి కాలనీ వద్ద నుంచి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంనకు శ్రీకారం చుట్టి ఘనంగా ప్రారంభించడం జరిగింది. కార్యక్రమం ప్రారంభించే ముందుగా మీడియా సమావేశం నిర్వహించి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విధి విధానాలను తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగన్ అన్నది ప్రజల నినాదంగా మారుమోగుతోందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 3 వేళ మంది పార్టీ సైనికులు 14 రోజుల్లో (ఏప్రిల్ 7 నుంచి 20 వరకు) 75 వేళ కుటుంబాలను నేరుగా కలుస్తారన్నారు. జగనన్నే మా భవిష్యత్తు పేరిట మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని 1.60 కోట్ల కుటుంబాలను నేరుగా కలిసే భారీ కార్యక్రమానికి ఈరోజు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. అధికారంలో ఉన్న పార్టీగా, వైఎస్ఆర్‌సీపీ పదాతిదళం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలతో మమేకమయ్యే భారీ సర్వే కార్యక్రమంగా దీన్ని చూడాలన్నారు. 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం మొదలై ఈనెల 20 వరకు కొనసాగుతోందన్నారు. ప్రతీ ఇంటి గడపకు ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైనికులుగా మాపార్టీ పదాతిదళం, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు కలిసి ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తారు అని అన్నారు. గృహసారథులు ఇంటింటికీ వెళ్తారని వారిని సచివాలయ కన్వీనర్లు కోఆర్డినేట్ చేస్తారన్నారు. దాదాపు 5కోట్ల మంది ప్రజలను ప్రత్యక్షంగా కలిసి మమ్మల్ని జగనన్న పంపారు, మీతో మాట్లాడి.. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై, ప్రభుత్వ పనితీరుపై మీ అభిప్రాయాల్ని తెలుసుకునేందుకు వచ్చాం అని చెబుతారన్నారు. ఈ విధంగా మా పార్టీ పదాతిదళం కలిసే వారిలో అన్ని కులాలు, మతాలకు చెందిన వారితోపాటు రాజకీయంగా భిన్నాభిప్రాయాలు కలిగిన కుటుంబాలు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతిపురం పురపాలక సంఘం, రూరల్ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొండపల్లి రుక్మిణి, వైస్ చైర్మన్ గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వార్డు కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, అలానే పార్వతీపురం మండలం జడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు, వైసీపీ సీనియర్ నాయకులు, సచివాలయంల కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు వాలంటీర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా భక్త సమాజం పాదయాత్ర



**పాచిపెంట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** భక్తి విశ్వాసాలన పొందించడానికి ఇరుకైన మార్గంలో ప్రవేశించి జీవితానికి ధన్యత చేకూర్చే సిలువ మార్గమును పాచిపెంట బాల యేసు దేవాలయం నుండి కోడికాళ్ళవలస కల్వరి గిరికి భక్త సమాజం పాదయాత్ర చేపట్టారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా బాల యేసు దేవాలయ గురు మండల అధిపతి ఫాదర్ రాయప్ప సారథ్యంలో సుమారు మూడు కిలోమీటర్ల మేర భక్తి ప్రపత్తులతో యేసుక్రీస్తు మరణాన్ని స్మరిస్తూ ప్రార్థనలతో ముందుకు సాగారు. మానవాళి పాపముల నిమిత్తం ఏసుక్రీస్తు ప్రభువు సిలువలో మరణం పొంది మానవాళికి రక్షణను ప్రసాదించిన సందర్భాన్ని నెమరు వేసుకుంటూ సిలువ మార్గ స్థలాల వద్ద దుఃఖపూరితమైన పాటలు ప్రార్థనలు జపిస్తూ భక్త సమాజం తన్మయ మొందారు. అంతేకాకుండా కోడి కాళ్ళ వలస గ్రామంలో కల్వరి గిరి కొండపై 22 అడుగుల సిలువ నిర్మాణ కార్యక్రమాన్ని రెండు రోజుల క్రితం ప్రారంభించిన నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సిలువను దర్శించుకున్నారు. అలాగే బాల యేసు దేవాలయంలో సిలువ ముద్దు కార్యక్రమాన్ని క్యాథలిక్ సిద్ధాంతాన్ని అనుసరించి నిర్వహించారు. వందల మంది భక్తులు సిలువను ముద్దాడి ఏసుప్రభువు దివ్య ఆశీస్సులకై తహతహలాడడం కనిపించింది. దివ్యకారుణ్య పుణ్యక్షేత్రం వద్ద కూడా గుడ్ ఫ్రైడే ప్రార్థనలు జరిగాయి. పాచి పెంట మండలంలో వివిధ క్రైస్తవ సంఘాలు వారి వారి దేవాలయాలలో క్రీస్తు మరణ శుక్రవారంను భక్తి పారవశ్యంతో నిర్వహించారు.

### నౌకాదళ కమాండో గోవింద్‌కు

## ఘనంగా అంతిమ వీడ్కోలు

**స్వగ్రామం పర్లలో సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు**

**వందలాదిగా తరలివచ్చిన యువత**

**నివాళులర్పించిన మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ, నేవీ అధికారులు**





**విజయనగరం, ఏప్రిల్7 (ప్రభాత వార్త) :** తూర్పు నౌకాదళంలో మెరైన్ కమాండోగా శిక్షణ పొందుతూ కోల్‌కతాలో ప్రమాదవశాత్తూ మృతి చెందిన చీపురుపల్లి మండలం పర్ల గ్రామానికి చెందిన చందక గోవింద్ భౌతిక కాయానికి ఆయన స్వగ్రామమైన పర్లలో శుక్రవారం అభిమానులు, స్నేహితులు, బంధువుల అశ్రునయనాల మధ్య పూర్తి సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. విశాఖ నుంచి నావికాదళ అధికారులు గోవింద్ భౌతిక కాయాన్ని పర్ల గ్రామానికి శుక్రవారం ఉదయం సైనిక వాహనంలో తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన, పరిసర గ్రామాలకు చెందిన యువత పెద్ద ఎత్తున మోటారు సైకిళ్లతో అంతిమయాత్రలో పాల్గొని పర్లలోని గోవింద్ ఇంటికి ఆయన భౌతిక కాయాన్ని తీసుకు వెళ్లారు. గోవింద్ విధులు నిర్వహిస్తున్న విశాఖలోని ఐ.ఎన్.ఎస్.కర్ణ కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ చేతన్ ఆర్ ఉపాధ్యాయ గోవింద్ భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించారు. ఐ.ఎన్.ఎస్.కర్ణలో విధులు నిర్వహిస్తున్న గోవింద్ సహ అధికారులు, సిబ్బంది అంత్యక్రియల్లో పాల్గొని తమ సహచరుడికి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా యంత్రాంగం తరపున చీపురుపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి అప్పారావు, స్థానిక ఇన్‌ఛార్జి తహశీల్దార్‌లు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం తరపున గోవింద్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించారు. అంత్యక్రియలకు అవసరమైన ఏర్పాట్లు నిర్వహించారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అంత్యక్రియలకు హాజరయ్యారు.

**గోవింద్ కుటుంబాన్ని ఆదుకుంటాం : మాజీ ఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి**

అమర జవాన్ చందక గోవింద్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, మాజీ ఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి హామీ ఇచ్చారు. చీపురుపల్లి మండలంలోని పర్ల గ్రామంలో గోవింద్ మృత దేహానికి సైనిక లాంచనాలతో శుక్రవారం అంత్య క్రియలు జరిగాయి. ఈ కార్యక్రమానికి బొత్స ఝాన్సీ లక్ష్మి హాజరై, గోవింద్ కుటుంబాన్ని ఓదార్చారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంత్యక్రియలకు హాజరైన నేవీ, సైనిక సంక్షేమ శాఖ అధికారులతో మాట్లాడారు. వెంటనే పించన్ మంజూరు చేయాలని, ఆ కుటుంబానికి అందాల్సిన సహాయం త్వరగా అందేలా చూడాలని కోరారు. అవసరమైన సర్టిఫికెట్లను త్వరగా మంజూరు చేయాలని తహశీల్దార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు, ఇప్పిలి అనంత, బెళ్ళాన వంశీ, గణేష్, పలు తదితర నాయకులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## దేశంలోనే వినూత్నంగా 'జగనన్నే మా భవిష్యత్తు'



**విజయనగరం టౌన్, ఏప్రిల్7 (ప్రభాత వార్త) :** దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ జరగని వినూత్న కార్యక్రమం 'జగనన్నే మా భవిష్యత్తు" అని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. చేసిన వాగ్దానాలన్నీ నెర వేరుస్తూ తాము ఎప్పుడూ ప్రజల్లోనే ఉంటున్నామని.. ప్రతిపక్ష పార్టీ అంత ధైర్యంగా జనాల మధ్యకు వెళ్లలేకపోతుందని చెప్పారు. 'జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని విజయనగరం నియోజకవర్గ పరిధి 1వ డివిజన్లో శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఈనెల 7 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7 లక్షల మంది వైసీపీ సైనికులు.. దాదాపు కోటి 60 లక్షల కుటుంబాలను కలుస్తారని తెలిపారు. శాసనసభ్యుల నుంచి మేయర్లు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, కార్పొరేటర్లు, సర్పంచులు, పార్టీ స్థానిక అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల వరకూ ఇందులో భాగస్వామ్యం అవుతారని వివరించారు. వీరంతా జగన్ కుటుంబమని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల వైసీపీ పాలనను ప్రజలకు తెలియజేస్తామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను వివరిస్తామని తెలిపారు. సుమారు 11 నెలలుగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లోనూ దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని, సంక్షేమ పథకాల లబ్ధిని ఆరా తీస్తున్నామని చెప్పారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న సమస్యలను గుర్తించి అప్పటికప్పుడు పరిష్కారం చూపుతున్నామన్నారు. ప్రస్తుతం చేపడుతున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం.. ప్రజలకు తామంతా మరింత చేరువ కావడానికి దోహదపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి మధ్య తేడాను చెబుతూ ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామన్నారు. ప్రజలంతా ఎప్పుడూ మా నమ్మకం నువ్వే జగన్ అంటున్నారని తెలిపారు.

## నాలుగేళ్ల మీ పాలనపై చర్చకు సిద్ధమా?

**బొత్సకు నాగార్జున సవాల్**



**విజయనగరం, ఏప్రిల్7 (ప్రభాత వార్త) :** నాలుగేళ్ల వైసీపీ పాలనపై చర్చకు తాము సిద్ధమేనని, మంత్రి బొత్స సత్యనారాయణ సిద్ధమేనా అని విజయనగరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి కిమిడి నాగార్జున సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రి బొత్స సత్యనారాయణ తెలుగుదేశం పార్టీపై చేస్తున్న ఆరోపణలను నాగార్జున ఖండించారు. విశాఖపట్నం అభివృద్ధి చెందిందంటే దానికి ప్రధాన కారణం టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడే కారణమన్నారు. గతంలో ఎన్‌టిపిసి పవర్ ప్లాంట్, విశాఖపట్నం క్రికెట్ గ్రౌండ్ శంకుస్థాపన చేసింది, ఆనందపురం నుంచి అనకాపల్లి వరకు సిక్స్‌లైన్ వేసింది చంద్రబాబు నాయుడేనని గుర్తు చేశారు. పెట్రోలియం యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్, మిలియన్ టవర్స్ ఇలా అనేక సంస్థలను తీసుకువచ్చారన్నారు. గతంలో లులు కంపెనీ, అదానీ డేటా సెంటర్, ఫ్రాంక్లిన్ టెంప్లటన్ ఇలా అనేక సంస్థలు తీసుకు వచ్చారన్నారు. కానీ వైకాపా ప్రభుత్వ హయాంలో వచ్చిన కంపెనీలను వెనక్కు తరిమేశారని విమర్శించారు. విశాఖపట్నం అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత వైసీపీ నేతలకులేదన్నారు. చంద్రబాబు నాయుడు అనంతపురంలో కియా మోటార్స్ తీసుకురావడం వలన చుట్టుపక్కల ప్రాంతాలన్నీ ఎంతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. గతంలో మీరు ఓలక్స్‌వేగన్ తరిమేసి ఉండకపోతే ఈ ప్రాంతం కూడా ఎంతో అభివృద్ధి చెంది ఉండేదన్నారు. సంక్షేమం ముసుగులో వంద రూపాయలు ఇచ్చి ప్రజల నుండి వెయ్యి రూపాయలు లాక్కుంటున్నారని మండిపడ్డారు. గ్రామాల్లోకి వెళితే మీ పరిపాలన పట్ల ప్రజలు ఎంత విరక్తి చెంది ఉన్నారో తెలుస్తుందని నాగార్జున వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులు పురోగతి లేదన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతుందని, ఈ నాలుగేళ్లలో మీరు చేసిన అభివృద్ధి గురించి మాట్లాడండి, మీరు చేసిన అభివృద్ధి ఏమైనా ఉంటే మేము చర్చకు సిద్దంగా ఉన్నామని నాగార్జున సవాల్ విసిరారు.

## ప్రభుత్వం మేలు చేసిందనిపిస్తేనే.. ఓటు వేయండి



**- ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి**

**కురుపాం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** మా ప్రభుత్వం మేలు చేసిందనిపిస్తేనే మాకు మరోమారు ఓటు వేసి గెలిపించండంటూ మాజీ ఉపముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదంతో ప్రతి ఇంటికి వెళ్తున్నామని ఆమె అన్నారు. శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమానికి కురుపాం పంచాయతీ సివ్వన్నపేట నుండి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంనకు ముందుగా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమం ఈ నెల7 వ తేదీ నుండి 20వ తేది వరకు 14 రోజులు జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇటీవల అన్ని సమావేశంలో మా ప్రభుత్వం వేలు చేసిందినిపిస్తే మా ప్రభుత్వంనకు ఓటు వేసి ఆశీర్వదించండని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంటున్నారన్నారు. దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించారన్నారు. కని విని ఎరుగని విషయం అని అన్నారు. రాష్ట్రంలో ఏడు కోట్ల ప్రజలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్ఆర్ ప్రభుత్వానిదన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వం, జగన్ ప్రభుత్వం అందించిన పథకాలు కోసం అడిగి తెలుసుకోవటం జరుగుతుంది అని అన్నారు. .ప్రజల దగ్గరకు వెళ్లి అడిగి తెలుసుకొనే కార్యక్రమం ఇంత వరకు ఏ ముఖ్యమంత్రి చేయని పని జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారు అనిఅన్నారు. ముక్కు సూటి మనిషిగా గుర్తింపు పొందిన ముఖ్యమంత్రి ప్రజాలవద్ద కు వెళ్లి జగన్నానే మా భవిష్యత్ అనే నమ్మకాన్ని ప్రజలలో కల్పిస్తామని అని అన్నారు. మొదటగా సివ్వన్నపేట కోలని లో ఇంటి ఇంటి కి వెళ్లి వైస్సార్ ప్రభుత్వ పథకాలు వివరించారు. ఇంటి ఇంటికి వెళ్ళినప్పుడు ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి పై మహిళలు పువ్వులు జల్లుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ పార్టీ మన్యం జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరిక్షిత్ రాజు, కురుపాం, కోమరాడ మండలాల ఎంపీపీ లు శెట్టి పద్మావతి, జడ్పీటీసీలు గొర్లి సుజాత, కురుపాం సర్పంచ్ గార సుజాత, వాణిజ్య సంఘం జిల్లా అధ్యక్షులు అందవరపు కోటేశ్వరరావు, పార్టీ అధికార ప్రతినిధి శెట్టి నాగేశ్వరరావు, రాష్ట్ర కళింగ వైశ్య సంఘం రాష్ట్ర డైరెక్టర్ కొత్తకోట సురేష్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు గౌరి శంకరరావు, కురుపాం ఉపసర్పంచ్ ఆదిల్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ జిల్లా, మండల నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో మళ్లీ వైసీపీదే అధికారం

**- ఎమ్మెల్యే కడుబండి**



**శృంగవరపుకోట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో మళ్లీ వైసీపీ అధికారం చేపడుతుందని ఎమ్మెల్యే కడు బండి శ్రీనువాసరావు తెలిపారు. శుక్రవారం ఎస్.కోటలోని సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఎస్.కోట నియోజకవర్గ వైసీపీపార్టీ సమావేశంలో 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 175నియోజకవర్గాలలో 7లక్షల మంది గృహసారథులు, సచివాలయ కన్వీనర్లును నియమించారని 14 రోజులు పాటు వీరు 1.60 కోట్ల కుటుంబాలను కలుసుకుని సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తారని తెలిపారు. గత చంద్రబాబు పాలనలో అభివృద్ధి ఎలా ఉంది, ప్రస్తుతం జగన్ పాలనలో అభివృద్ధి ఎలా జరుగుతుందనే అంశంపై సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని మళ్లి సీఎంగా జగనన్ననే కోరుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గత నాలుగేళ్ళగా రాష్ట్రాభివృద్ధి తోపాటు అన్ని రంగాల ప్రజలకు సీఎం జగన్ అనేక సంక్షేమ పథకాలును అందించారని ఈపథకాలు వలనే రానున్న ఎన్నికల్లో వైసీపీ మళ్లి అధికారంలోకి వస్తుందని తెలిపారు.ఈసర్వేలో ప్రభుత్వానికి మద్దతు తెలిపిన వారిని 8296082960 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఆయన కోరారు. ఆతరువాత నిమషంలోనే సంబంధింత కుటుంభానికి ఐవిఆర్ఎస్ కల్ ద్వారా సీఎం జగన్ కృతజ్ఞతలు తెలియజేస్తారని తెలిపారు. అప్పటికి ఇప్పటికీ ప్రజలు వైసీపీ వైపే ఉన్నారని మల్లి సీఎంగా జగన్ పగ్గాలు చేపడతారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, జీసీసీ చైర్మన్ శోభా స్వాతిరాణీ,డిసిసిబి చైర్మన్ వేచలపు చినరామునాయుడు,రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడరాంబాబు, ఎఎంసి చైర్మన్ మూకల కస్తూరి,నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ఎంపీపీలు, సర్పంచ్, ఎంపీటీసీలు, వైసీపీ నేతలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్ రైటింగ్‌లో స్టేట్ ఫస్ట్ నందినికి సత్కారం



**సాలూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** జాతీయస్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంకు సా ధించిన సాలూరు పట్టణానికి చెందిన కొల్లి నందినికి వైఎస్సార్ పార్టీ జోనల్ ఇన్‌ఛార్జ్ అవనాపు విక్రమ్, భావ నదంపతుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. శుక్రవారం నవజీవన్ పూర్ చిల్డ్రన్ హాస్టల్ ఆర్గనైజర్ చిన్నమ్మలు ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అవునాపు దంపతులు హ్యాండ్ రైటింగ్ స్టేట్ ఫస్ట్ సాధించిన నందినిని సత్కరించడంతోపాటుగా బహుమతులు అందజేశారు. మున్ముందు మరిన్ని విజయాలను అందిపుచ్చు కోవాలని అవనాపు దంపతులు ఆకాంక్షించారు. నవజీవన్ నిరాశ్రిత వసతి గృహ నిర్వాకరాలు సి.హెచ్.చిన్నమ్మలు(శాంతి), ఐఆర్డీఎస్ అధ్యక్షులు సి.హెచ్.స్వాతిశ్రీ, డిసిఎంఎస్ డైరెక్టర్ పిరిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కురుపాంలో ఘనంగా గుడ్ ఫ్రైడే



**కురుపాం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కురుపాంలో పలు చర్చిలలో ఘనంగా గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రార్థనలు చేశారు. కురుపాం రావాడ రోడ్డులో ఉన్న గుడ్ సమారిటన్ లూథరన్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ పి.జీవన్ కుమార్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్‌ఫ్రైడే జరిగింది. యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు యొక్క ప్రాముఖ్యతను బోధించి ప్రత్యేక ప్రార్థనలు క్రైస్తవ భక్తులు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు డి.జాన్, డి.రాజారత్నం, డి.ప్రదీప్, డి.జయకుమార్, కె.సుదర్శన్, కె.ఈశ్వరరావు, జి.సుధాకర్, డి.మజ్జిబాబు, క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## ఊరూరా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం



**దత్తిరాజేరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** మండలంలోని 17 సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు. మా నమ్మకం నువ్వే జగన్ అని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. విందయావాసిలో ఎంపీపీ సింహాద్రి అప్పల నాయుడు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమమున ప్రారంభిం చారు. పెదమానాపురంలో జడ్పిటిసి రౌతు రాజేశ్వరి. ఇంగిలాపల్లిలో వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు. పోరలిలో రెండో వైస్ ఎంపిపి మిత్తిరెడ్డి రమేష్ నాయుడు దత్తిరాజేరులో జేసిఎస్ కన్వీనర్ ఫణీంద్ర గుచ్చిమిలో పార్టీ కన్వీనర్ కడుబండి రమేష్ నాయుడు. టిబూర్జవలసలో జిల్లా బీసీ సెల్ చైర్మన్ మంత్రి అప్పలనాయుడు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు వాలంటీర్లు ప్రతి గడప వద్దకు వెళ్లి ఐదు ప్రశ్నలతో ప్రజల అభిప్రాయం సేకరించి ప్రతి గడప. దగ్గర స్టిక్కర్లు ఫోన్ స్టిక్కర్ అతికించారు మీకు మంచి జరిగితే నాకు ఓటు వేయండని అడిగే హక్కు మా పార్టీకి ఉందని ఇది ప్రజా పరిపాలన జగన్ పాలనలో ప్రజలకు మంచి జరిగి అభివృద్ధి, సంక్షేమ పథకాలు నేరుగా ఇంటివద్దకే చేరుతున్నాయని అన్నారు జగన్మోహన్ రెడ్డి చేసిన పనులను పథకాలను ప్రజలకు తెలియపరచి గత ప్రభుత్వము ఈ ప్రభుత్వంలో తేడాను తెలియజేసి ప్రజలకు అర్థమయ్యే విధంగా గృహసారథులు చెప్పాలని కోరారు ఈ కార్యక్రమంలో గృహసారథులు వాలంటరీలు వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో అభివృద్ధి పథంలో డీసీఎంఎస్

**- చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన**



**బొబ్బిలి, ఏప్రిల్7 (ప్రభాత వార్త) :** బొబ్బిలిలో సహకార మార్కెటింగ్‌ను విస్తృతం చేయడంలో భాగంగా సంస్థ ఆస్తులను అభివృద్ధి చేసి, రైతులకు, వ్యాపారులకు అందుబాటులోకి తీసుకువస్తామని ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంస్) చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన అన్నారు. శుక్రవారం బొబ్బిలిలో పర్యటించిన ఆమె డిసిఎంఎస్ కార్యాలయాన్ని, సంస్థకు చెందిన స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఆ బాటలోనే తాము కూడా డిసిఎంఎస్ సేవలు విస్తృతం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని వివిధ దేవస్థానాలకు, పాఠశాలలకు అవసరమైన దినుసులను డిసిఎంఎస్ ద్వారా అందిస్తున్నామని, వైయస్ఆర్ పోషణ, వైఎస్ఆర్ కిట్లను విద్యార్థులకు ఐసిడిఎస్ ద్వారా డిసిఎంఎస్ సరఫరా చేస్తుందని తెలిపారు. స్మార్ట్ క్లాస్‌లకు సంబంధించిన పరికరాలను విజయనగరం, విశాఖ జిల్లాలకు సరఫరా చేస్తున్నామని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు గత ఏడాది అందించామని, రానున్న సీజన్‌లో కూడా డిసిఎంఎస్ రైతాంగానికి అంగడా నిలుస్తుందని ఆమె తెలిపారు. గత ఏడాది 19 కోట్ల టర్నోవర్ సాధించిన డిసిఎంఎస్ ఈ ఏడాది 21 కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించి ముందుకు సాగుతున్నామన్నారు. ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి, జిల్లాకు చెందిన మంత్రులు బొత్స సత్యనారాయణ, డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీఎంఎస్ డైరెక్టర్లు, సిబ్బంది సహకారంతో లక్ష్యాన్ని అధిగమిస్తామని భావన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ గొట్టాపు సూర్యనారాయణ, బొబ్బిలి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రియాజ్ ఖాన్, బిజినెస్ మేనేజర్ సాయి కుమార్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది, స్థానిక వ్యాపారులు నాగరాజు, శ్రీను, రాము, బలరాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జ్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అవనాపు విక్రమ్‌ని సత్కరించారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం



**గరివిడి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని గరివిడి ఎస్.ఐగా బాధ్యతలు స్వీకరించిన దామోదరరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తనను కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా విధులు నిర్వర్తించి, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు. సమస్యలు తెలిపేందుకు ప్రజలు నిరభ్యంతరంగా ఠానాకు రావొచ్చని ఆయన పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసుగా వ్యవహరిస్తామన్నారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



**మక్కువ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** మండలంలోని క్రైస్తవ సోదరులు గుడ్‌ఫ్రైడే వేడుకలు జరుపుకున్నారు. సిలువ వేయబడిన యేసుక్రీస్తును, ఆయన శ్రమలకు గురైన సంగతులను గుర్తు చేసుకుంటూ శుక్రవారం రోజు శుభ శుక్రవారంగా క్రైస్తవ సోదరులు జరుపుకొన్నారు. ఆర్‌సిఎం చర్చ్ దైవజనులు ఆధ్వర్యంలో శిలువ యాగం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక రెల్లివీధి జంక్షన్ నుంచి ఆర్సీఎం చర్చి వరకు ఊరేగింపు చేపట్టారు. శిలువ వద్ద యేసుక్రీస్తు ప్రాణం విడిచి మళ్ళీ సమాధి నుంచి ఆదివారం సజీవుడుగా లేచిన సందర్భాన్ని తలచుకుంటూ ఈస్టర్ పండగ కూడా జరుపుకుంటున్నామన్నారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

**మక్కువ, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** మండలం మక్కువ నుంచి మావుడి 33 కె.వి లైన్‌లను పటిష్టం చేసే వర్కు రోడ్డు క్రాసింగ్‌లు తక్కువ క్లియరెన్స్ ఉన్న దగ్గర కొత్త పోల్స్ ఎత్తే వర్క్ కారణంగా నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం కలగనుంది. విద్యుత్ అంతరాయం కలగనున్న గ్రామాలు కాముడువలస, ఎస్.పెద్దవలస, శంబరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని, వినియోగదారులందరూ సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.హరి ఒక ప్రకటనలో కోరారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే.. చర్చల్లో ప్రత్యేక ప్రార్థనలు



**వీరఘట్టం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** వీరఘట్టం తెలుగు బాపిస్ట్ చర్చ్ ఆలయంలో శుక్రవారం ప్రార్థనలు విజయవంతంగా ఎంతో ఘనంగా జరిగాయి. గడచిన 40 రోజుల్లో ప్రతి రోజు ప్రార్థనలు చేసుకుంటూ గడిచాయి. గుడ్‌ఫ్రైడే సందర్భంగా పాస్టర్ రెవరెండ్ పి.విన్స్ కుమార్ యేసుక్రీస్తు శిలువ వేయబడక ముందు తీర్పు గురించి మాట్లాడారు. అన్నా మొదులుకుని కైపా హెరోదు రాజు పిలాతు వరకు అన్యాయపు తీర్పు జరిగిందని, చట్ట విరుద్ధపు తీర్పు జరిగిందని, మన అందరి పాపములు ఆయన మీద మోపెను. పాపికి రక్షణ ఇచ్చే సమాధానపు తీర్పు భరించెను. అందుకు బదులుగా 39 కొరడా దెబ్బలు, 150 కేజీల శిలువ బరువు మోయించెను అని వివరించారు. అనంతరం సంఘ కార్యవర్గ ప్రెసిడెంట్ శైల సుహాస్, కార్యవర్గ సభ్యులు యేసు శిలువపైన పలికిన ఏడు మాటలుపై వాక్యోపదేశం చేశారు.

## ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు ఉదారత

**- రోగికి పది వేలు ఆర్థిక సాయం**

**నెల్లిమర్ల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ప్రమాదంలో గాయపడి కాలికి శస్త్ర చికిత్సచేయించుకున్న జరజాపుపేటకు చెందిన ఎల్డాటి సత్యంను ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అతని ఇంటికి వెళ్లి శుక్రవారం పరామర్శ చేశారు. తనవంతుగా పది వేల రూపాయిల ఆర్థిక సాయాన్ని కూడా అందజేశారు. అనంతరం అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న రిటైర్డు ఉపాధ్యాయుడు అలమండ అప్పారావును, పల్ల సత్యనారాయణను పరామర్శ చేశారు. అలాగే కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కనకల రాజారావును డాక్టర్ సురేష్‌బాబు పరామర్శ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి వెంట గ్రామ పెద్దలు, ఉషోదయ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆంధ్రాను డ్రగ్స్ మాఫియాగా మార్చారు



**వీరఘట్టం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతున్నాయని, ఆ దిశగా సిఎం జగన్మోహన్‌రెడ్డి మార్చారని పాలకొండ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశంలో ఏ ప్రాంతంలో పట్టుబడినా వాటి మూలాలు ఆంధ్రాలోనే ఉన్నట్లు కొన్ని నిఘా సంస్థలు వెల్లడించాయన్నారు. వీటిని నియంత్రించడంలో సిఎం విఫలమయ్యారన్నారు. కల్తీ మద్యం తాగి చాలా మంది మానసికంగా, శారీరకంగా కుటుంబాలలో హింసలకు గురువుతున్నారన్నారు. మద్యం మత్తులో అత్యాచారాలు, గ్యాంగ్‌రేప్‌లు ఎక్కువగా జరుగుతున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి అజిత్‌కుమార్ మిశ్రా స్పష్టం చేసినట్లు ఆయన గుర్తు చేశారు. అన్ని మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్లుకు అనుమతి ఇవ్వకుండా నగదు లావాదేవీలతో వ్యాపారం కొనసాగించడం వలన లాభాల్లో గోల్‌మాల్ చేస్తూ ప్రభుత్వ ఖాతాకు గండి కొడుతున్నారన్నారు. డ్రగ్స్ మాఫియాను అరికట్టి యువతను కాపాడే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

## దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయం : ఎమ్మెల్యే బొత్స



**గజపతినగరం ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** దేశ రాజకీయ చరిత్రలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నారని స్థానిక శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య అన్నారు .శుక్రవారం ఆయన స్థానిక వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'మా నమ్మకం నువ్వే జగన్' 'జగనన్నే మా భవిష్యత్తు' అనే బృహత్తర కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ఒకేసారి ప్రజల వద్దకు వెళ్లడం, వారి సమస్యలు తెలుసుకోవడం, చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుతు న్నాయో తెలుసుకోవడం వంటి కార్యక్రమాలు చేపట్టడం దేశంలో ఇదే మొదటిసారి అన్నారు. ఏ రాజకీయ పార్టీ కూడా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడే ధైర్యం చేయలేకపోయాయన్నారు. 7 లక్షల మంది జగన్ పదాతి దళం ఈ బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారని, సచివాలయ పరిధిలో ఉన్న కన్వీనర్ ,ఒక్కొక్క వాలంటీర్ పరిధిలో ఉన్న గృహసారథులు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కుటుంబానికి ఎంత మేలు చేసిందో తెలియజేస్తూ ప్రజాభిప్రాయ సేకరణ చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఎమ్మెల్యే బొత్స అన్నారు. గతంలో దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి కార్యక్రమం చేయడానికి ధైర్యం చేయలేదని ఎమ్మెల్యే బొత్స అన్నారు.గతంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం వైయస్సార్సీపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎంత మేరకు నెరవేర్చాయో సరిపోలుస్తూ తెలియజెప్పడమే నాడు-నేడు కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజలు చెప్పేది చేయడమే జగన్, యోచన అని, ప్రజాభిప్రాయం ప్రకారం ముఖ్యమంత్రి జగన్ ఎన్నికలకు వెళ్లడం ద్వారా ప్రజాస్వామ్యం పట్ల జగన్‌కి ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అటువంటి ముఖ్యమంత్రి దగ్గర శాసనసభ్యుడిగా పనిచేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, జడ్పిటిసి గార తౌడు, సోషల్ మీడియా ఇన్చార్జ్ నారాయణమూర్తి మండల నాయకులు మండల సురేష్, బెల్లాన త్రినాధ రావు, పిఏసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, పార్టీ అధ్యక్షులు బూడి వెంకట్రావు, జెసిఎస్ కన్వీనర్ కనకల సుబ్రహ్మణ్యం రేగ సురేష్, మండల లక్ష్మ నాయుడు, కర్రి రామినాయుడు, కర్రి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం ప్రాధాన్యత

**- ఎమ్మెల్యే శంబంగి**



**బొబ్బిలి, ఏప్రిల్7 (ప్రభాత వార్త) :** రాష్ట్ర అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. లోకబందు రెసిడెన్సీ లో శుక్రవారం ఎమ్మెలే విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల అభివృద్ధికి పని చేస్తుందన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు నాడు-నేడు పథకాన్ని అమలు చేస్తుంద న్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యను అందిస్తున్న ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇంటి వద్దకే వైద్యం అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద పేదలకు కార్పోరేట్ ఆసుపత్రిలలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. రైతులు సంక్షేమానికి వైసీపీ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. రైతులు వద్దకు ఎరువులు, విత్తనాలు అందించేందుకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు నుంచి సకాలంలో ఆహార ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజల వద్దకు పాలన అందించేందుకు సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు గడపగడపకు ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు చెప్పారు. వైసీపీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక టీడీపీ, ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు మురళీకృష్ణ, ఎంపిపి శంబంగి లక్ష్మీ, వైసీపీ పట్టణ, మండల అధ్యక్షులు ఇంటి గోపాలరావు, శంబంగి వేణుగోపాలనాయుడు, జేసీఎస్ పట్టణ, మండల కన్వీనర్లు ఆర్.వి.ఎస్.ఎస్.ఆర్.దామోదరరావు, కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

### తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న

## జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే బడ్డుకొండ కుటుంబ సభ్యులు



**విజయనగరం, ఏప్రిల్ 07 ప్రభాతవార్త :** బడ్డుకొండ ప్రదీప్‌బాబు, సిరి సహస్రల వివాహం జరిగి 16 రోజుల పండగను పురస్కరించుకుని శుక్రవారం జెడ్పీ ఛైర్‌పర్సన్ శ్రీ చిన్నశ్రీను, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు కుటుంబ సభ్యులు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ పండితులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. నవ వదూవరులైన సిరిసహస్ర, ప్రదీప్ బాబుల చేత స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. మజ్జి శ్రీనివాసరావు పుష్పాంజలి, బడ్డుకొండ అప్పలనాయుడు, పద్మావతి దంపతులు తమ పిల్లల వివాహం ఘనంగా జరిగించినందుకు శుక్రవారం వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరితో పాటు చిన్న శ్రీను కుమారుడు మజ్జి శ్రీసాయి మోహిత్, బడ్డుకొండ పెద్ద కుమారుడు, కోడలు మణిదీప్, స్నేహాతో పాటు ఇరువురి కుటుంబ సభ్యులు కోరాడ సత్యనారాయణ , కోరాడ అమృత వల్లి , లెంక క్రిష్ణ మూర్తి నాయుడు, లెంక సరళ కుమారి, వెలిచేటి మధు సుధనరావునరావు, వెలిచేటి సుచరిత, రెడ్డి మురళీధర రావు, రెడ్డి సీతారత్నం తదితరులు శ్రీవారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు.

## 'జగనన్నే మా భవిషత్తు' ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడుబండి



**కొత్తవలస ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** మండలంలో దేశపాత్రునిపాలెం గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ ప్రచార కార్యక్రమం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఆంధ్ర రాష్ట్రం లో గత మూడేళ్లుగా జగనాన్న ఇస్తున్న పదకాలవల్ల గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తిరుగుతూ ఉంటే ప్రతీ ఆడపడుచుల కళ్లల్లో ఏంతో అనందాలు కనిపిస్తున్నాయని తెలిపారు, దేశపాత్రునిపాలెం మహిళలు కుడా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు హారతులు పట్టి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం గెలవాలి కడుబండి రావాలి జగనన్న అని ఎమ్మెల్యేకు మహిళలు ఏక కంఠంతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసి యస్ చైర్మన్ గొరపల్లి శివ, జే.సి.ఎస్ ఇన్‌ఛార్జి బొంతల వెంకటరావు, బొడ్డు అప్పారావు, కొరుబిల్లి స్వామినాయుడు, డి అప్పన్న, ఏడు వాక నారాయణ, నక్క కృష్ణ, కార్యకర్తలు మరియు గృహ సారథులు గ్రామ వాలంటిరులు తదితరులు పాల్గొన్నారు.

## గరివిడిలో మీటర్ విజయోత్సవ వేడుకలు



**గరివిడి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** గరివిడిలో మీటర్ సినిమా విజయోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సహాయ్ ప్రతినిదులు, జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాస రావు, ఎస్.ఎం.ఎస్ డైరెక్టర్ వాకాడ గోపి, ఫేకర్ ఉద్యోగులు, స్థానిక యువత నేతృత్వంలో వైభవంగా వేడుకల నిర్వహించారు. గరివిడి బి.సి కాలనీకి చెందిన కాదూర్ రమేష్ మీటర్ చిత్రానికి దర్శకత్వం వహించడం పట్ల అభిమానులు రమేష్ బంధువులు ఇతర కుటుంబీకులు సమక్షంలో విజయోత్సవ వేడుకలు ఆనందకర వాతావరణంలో నిర్వహించారు. కేక్‌ని వాకాడ గోపి కట్ చేసి మిగతా సభ్యులతో సంతోషాన్ని పంచుకున్నారు. గరివిడి యువకుడు తెలుగు చిత్ర పరిశ్రమలో తనదైన శైలిలో దర్శకునిగా ఎదగడం పట్ల జడ్పీటీసీ వాకాడ శ్రీను, సహాయ్ అధ్యక్షులు ఉప్పుశ్రీను, రెడ్డి బాస్కర్, వాకాడ గోపి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, శివుకు కాంతారావు,హర్షం వ్యక్తం చేశారు.

## 44వ వార్డులో చలివేంద్రం ప్రారంభించిన కె కె రాజు



విశాఖపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వ వార్డు అక్కయ్యపాలెం ఎన్‌హెచ్-16 బస్ స్టాప్ వద్ద శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు వారి ఆశీస్సులతో వెంకట అన్నమాచార్య సేవా ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రంను ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు తో కలిసి ప్రారంభించిన విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్తరాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఈ కార్యక్రమంలో ప్రారంభించారు. 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, వెంకట అన్నమాచార్యసేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జివిఎంసిలో బిల్లుల గగ్గోలు

### - కమిషనర్ ఆకస్మిక బదిలీతో కాంట్రాక్టర్లకు అవస్థలు
### - జి20 పనుల చెల్లింపులకు గ్రహణం



గోపాలపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

"వెంకి పెళ్ళి సుబ్బి చావుకొచ్చింది" అన్న చందాన తయారయ్యింది జి 20 పనుల కాంట్రాక్టర్ల పరిస్థితి. నిన్నటి వరకు నామినేటెడ్ పనుల రూపాన దండిగా సంపాదించేసామన్న ఆనందంతో వున్న వారు ఇప్పుడు జివిఎంసి కమిషనర్ ఆకస్మిక బదిలీతో ఆందోళనలో పడిపోయారు. ఆఘమేఘాల మీద చేపట్టిన పనుల బిల్లులు అదే స్పీడుతో తమ ఖాతాలలోకి వచ్చేస్తాయన్న ఆశలతో తేలియాడుతున్న కాంట్రాక్టర్లు కమిషనర్ బదిలీ కారణంగా అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. జి20 వంటి అత్యున్నత శిఖరాగ్ర సదస్సుకు వేదిక అయిన విశాఖపట్నంను అందంగా తీర్చిదిద్దేందుకు 115 కోట్ల కేంద్ర నిధులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన విషయం విధితమే. దాదాపుగా నామినేటెడ్ పద్ధతిలో చేపట్టిన పనులపై అనేక రకాల విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. పైపై హంగులతో కోట్లాది రూపాయల దుర్వినియోగమయ్యాయన్న అభియోగాలు పెద్ద ఎత్తున దుమారం రేపాయి. తమ అనుయాయులకు అధిక ధరలకు పనులు కట్టబెట్టి తద్వారా కొందరు అధికారులు కూడా దండిగా సంపాదించుకున్నారన్న వాదనలు వినవచ్చాయి. ఎన్ని విమర్శలు వినవచ్చినా ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ స్థాయిలో చేపట్టిన జి 20 సదస్సు పనులు మాత్రం నిరాటంకంగా సాగిపోయాయి. వీటిని చేపట్టిన కాంట్రాక్టర్లు కూడా యుద్ధప్రాతిపదికన పనులను పూర్తి చేసారు. ఇదంతా బాగానే వున్నా చెల్లింపుల సమయానికి వచ్చే సరికి అకస్మాత్తుగా జివిఎంసి కమీషనరు బదిలీ అయిపోవడంతో ఇప్పుడు కాంట్రాక్టర్లు అంతా ఆంధోళన చెందుతున్నారు. 115 కోట్ల రూపాయల కేంద్ర నిధులు దాదాపుగా జివిఎంసి ద్వారానే చేపట్టారు. ఇంజనీరింగ్, హార్టికల్చరల్ విభాగాల ద్వారా నిధులు వెచ్చించాల్సి వుండగా సింహ భాగం జివిఎంసి ద్వారానే చెల్లించాల్సి వుంది. ఆయా పనుల చెల్లింపులకు జివిఎంసి కమీషనరు ఆమోద ముద్ర వేస్తేనే కాంట్రాక్టర్లకు సొమ్ములు అందుతాయి. అనుకోని విధంగా గురువారం సాయంత్ర్యం గంటల వ్యవధిలోనే జివిఎంసి కమీషనరు బదిలీ ఉత్తర్వులు వెలువడడం, శుక్రవారం సెలవు దినం కావడం వంటి పరిస్థితులు ఇప్పుడు పనుల ఆమోదానికి అడ్డుగా మారాయి. సాధారణంగా బదిలీ ఆయిన కమిషనర్ ఆయన కాలంలో చేపట్టిన పనులపై నూతనంగా బాధ్యతలు తీసుకునే కమిషనర్ ఆమోద ముద్ర వేయడం కొంత జఠిలమనే చెప్పాలి. ఈ నేపథ్యంలో జి20 సదస్సుకు చేపట్టిన అనేక పనులకు ఆమోదం వస్తుందా, లేదా అన్న సందేహాలు వెలువడుతున్నాయి. అసలే అధిక మొత్తాలకు పనులను ధారాధత్తం చేశారన్న విమర్శలు వెల్లువెత్తిన సందర్భంలో నూతన కమిషనర్ ఎంతమేరకు ఆమోదం తెలుపుతారోనన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పలుకుబడి వున్న కాంట్రాక్టర్లు పాత తేదీలతో బదిలీ అవుతున్న కమిషనర్‌తో సంతకాలు పెట్టించుకునే పనిలో పడినట్టు తెలుస్తుంది.

### కొందరు అధికారుల గొంతులో వెలక్కాయ

కాగా సంబంధిత విభాగాలకు చెందిన కొందరు అధికారులకు ప్రస్తుత పరిస్థితి గొంతులో వెలక్కాయ అడ్డంగా పడినట్టయ్యింది. నామినేటెడ్ పద్ధతిలో కట్టబెట్టిన పనులను తమ అనుయాయులకు అప్పజెప్పి లోపాయికారి ఒప్పందాలను చేసుకున్న అధికారులు ఇప్పుడు బిల్లులను ఏవిధంగా చేయించుకోవాలో అర్థం కాని స్థితిని ఎదుర్కొంటున్నారని తెలుస్తుంది. సాధారణంగా కాంట్రాక్టర్ల వద్ద నుంచి దొడ్డి దారిన ఇప్పటికే దండిగా దండేసుకున్నట్లు సమాచారం. బిల్లుల చెల్లింపులకు తామే బాధ్యత వహిస్తామని హామీలిచ్చేసిన సదరు అధికారులు ఇప్పుడు తలలు పట్టుకుంటున్నారు. మరికొందరు బినామీ కాంట్రాక్టర్లు ముసుగులో నేరుగా పనులు చేపట్టినట్లు తెలుస్తుంది. వీరంతా ఇప్పుడు రాబోతున్న కమిషనర్ పనుల చెల్లింపులపై సానుకూలంగా స్పందిస్తారో లేక సమగ్రంగా విచారించి కోత విధిస్తారోనని ఆందోళన చెందుతున్నారన్న వాఖ్యానాలు వినవస్తున్నాయి.

## సింహాద్రినాథుని దర్శించుకున్న శ్రీశ్యామ్ శర్మ



జగదాంబ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

భక్తజనుల ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి వారిని భారత్ వికాస్‌పరిషత్ జాతీయస్థాయి సెక్రటరీ జనరల్ శ్రీశ్యామ్‌శర్మ స్వామివారిని దర్శించు కున్నారు. వీరికి దేవస్థానం అధికారులు స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించిన అనంతరం అర్చకుల చేత ప్రత్యేక పూజలుజరిపించిన అనంతరం బేడామండపంలో వేద ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రంతోసత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరితోపాటు సింహాచలం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యురాలు వంకాయలసాయినిర్మల, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, భారత్ వికాస్‌పరిషత్ జాతీయస్థాయి ప్రతినిధి రమేష్ వండ్లైన్, ప్రాంతీయ స్థాయి ప్రతినిధి ఎం.వి.వి.సత్యనారాయణ, ఎంవిరావు తదితరులు పాల్గొన్నారు. శ్రీ శ్యామ్ శర్మ దేవస్థానం అధికారులకు ట్రస్టుబోర్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభం

పరవాడ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

జగనన్నే మా భవిష్యత్ అంటు జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు ఇంటింటి ప్రచారంను నిర్వహించారు. శుక్రవారం తాణాంలో గృహ సారథులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన జెడ్‌పిటిసి రాజు జగనన్న సందేశంను చదివి వినిపించారు. ఈసందర్భంగా వైసిపి సచివాలయ కన్వీనర్లు,వాలంటీర్లుతో కలసి గ్రామంలో జగనన్న భవిష్యత్ కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తాణాం వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యేసుప్రభువు సిలువలో తన రక్తం చిందించి మరణించకపోతే పాప విమోచన లేదు

### దైవజనుడు పి.జె.స్టీఫెన్‌పాల్



జగదాంబ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

లైఫ్‌చేంజింగ్ రివైవల్ సెంటర్ పిజె.స్టీఫెన్‌పాల్ మినిస్ట్రీస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ పిజె.స్టీఫెన్‌పాల్ దైవజనులు పైలాపాల్ ఆధ్వర్యంలో సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో గుడ్‌ఫ్రైడే వేడుకలు దేవుని మహిమకరంగా జరిగాయి. దైవజనులు డాక్టర్ పిజె స్టీఫెన్‌పాల్ ప్రజలందరిని ఉద్దేశించి ఏసుక్రీస్తు మరణించిన దినమునను ఎందుకు గుడ్‌ఫ్రైడేగా పిలవబడుతుందో మానవాళి పాపములు నిమిత్తమై ఏసుక్రీస్తు తనకు తాను సిలువకు అప్పగించుకొనిన విధానాన్ని, ఆయన రక్తమును సిలువలో చిందించి మరణించకపోతే మానవాళికి పాప విమోచనలేదని, రక్షణలేదని, ప్రజలందరికీ అర్థమయ్యే రీతిలో వివరిస్తూ వాక్యసందేశమందించారు. వేలాది ప్రజలు పాల్గొని ఏసుక్రీస్తు చేసిన త్యాగాన్ని భక్తిశ్రద్ధలతో కొనియాడి ప్రార్థించారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచే ఈస్టర్ సండే ఆరాధనలు యధావిధిగా జరుగుతాయని తెలియజేసి, ఆదేరోజు మరల సాయంత్రం 6 గంటలకే ప్రత్యేక ఆరాధన ఉంటుందని ప్రత్యేక ఆహ్వానాన్ని తెలిపారు. వచ్చిన ప్రజలందరికీ ప్రత్యేక ప్రార్థనలు చేయగా సంతోష హృదయాలతో దేవుని దీవెనలు పొందుకొని వెళ్లారు.

## ఘనంగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ప్రారంభించిన ఈర్ల అనురాధ



విశాఖపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మా నమ్మకం నువ్వే జగన్ అన్నది ప్రజల నినాదమని ప్రజలిచ్చిన విశ్వాసమే జగనన్నే మా భవిష్యత్తు ధ్యేయంగా సాగుతున్నామని జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ అన్నారు. మండలంలోని కంచర్ల వీధిలో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో గృహ సారధులు కన్వీనర్లుతో కలిసి ఆమె పాల్గొన్నారు. అనంతరం గృహస్థులు మద్దతుతో వారి ఇంటికి స్టిక్కర్ అతికించారు. వైసీపీ ప్రభుత్వం పట్ల నమ్మకం ఉన్న వారిని మరోసారి మద్దతుకోరి సెల్ ఫోన్‌లకు స్టికర్ అతికించి కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఏ రాష్ట్రప్రభుత్వాలు ఇవ్వని ఎన్నో పథకాలు పేదలకు అందిస్తున్న సిఎం జగన్మోహనరెడ్డి



అనకాపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

వైఎస్సార్సీపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ఆదేశాలతో అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ సూచనలతో జివిఎంసి 80వ వార్డు ఇన్‌చార్జి కొణతాల భాస్కర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం మా నమ్మకం నువ్వేజగన్ కార్యక్రమం గవరపాలెం పల్లపువీధి 19వ వార్డు సచివాలయం పరిధిలో నుండి ప్రారంభించారు. ఈ కార యక్రమాన్ని ముఖ్య అతిధిగా కార్పొరేటర్ కొణతాల నీలిమ పాల్గొని ప్రతి ఇంటికి వెళ్ళి మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం గురించి అందరికి వివరించారు.ప్రతి ఇంటికి వెళ్ళి గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం తేడాలు అడిగి తెల్సు కున్నారు. దేశంలోని రాష్ట్రప్రభుత్వాలు ఇవ్వని ఎన్నో పథకాలు పేద ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రతి ఇంటి యజమాని అనుమతితో జగన్మోహన్‌రెడ్డి స్టిక్కర్లు గోడకు అంటించారు. సెల్ఫ్‌స్టిక్కర్లు అందచేసారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అని తెల్సు కున్నారు. ప్రతి ఇంటి యజమాని నుండి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి విశేష స్పందన లభిస్తుందని ఆమె తెలిపారు. వైఎస్సార్సీపి సచివాలయ సమన్వయకర్త కొణతాల మురళీకృష్ణ మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమాన్ని పథకాలు వాలంటీర్లు, గృహసారధులు, సచివాలయ సిబ్బందితో ప్రజలకు అందిస్తున్నామన్నారు. ప్రతి ఇంటియజమాని కార్పొరేటర్‌కొణతాల నీలిమభాస్కర్ గెలిచిన నాడు నుండి ప్రతిరోజు వార్డు అంత పరిశీలిస్తూ రాష్ట ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రతి ఒక్కరిని ఆమె తెలుసుకుంటారని ప్రజలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సూరిశెట్టిగిరి, ఆళ్ళ శంకర్, పిట్ట నాగేశ్వరరావు, పెంటకోట సన్యాసినాయుడు, కాండ్రేగుల రాము దాడి త్రినాధ్, కాండ్రేగుల రామలింగేశ్వరరావు, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, దాడికృష్ణమహేస్, పిట్ల పరదేశి నాయుడు, సూరిశెట్టిగణేస్, టెక్కలి లక్ష్మి, మల్లహైమ, రాపేటి లోకేస్, వాలంటరీలు, గృహ సారధులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డు సింహాద్రిపురం ఆరోగ్యమాత దేవాలయంలో గుడ్ ఫ్రైడే వేడుకలు



జగదాంబ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

సింహాద్రిపురం ఆరోగ్యమాత విచారణలో గుడ్‌ఫ్రైడే వేడుకలు విచారణకర్తలు గురుశ్రీ సింహాద్రిపీటర్, సహాయ గురువులు గురుశ్రీబాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరపడం జరిగింది. గుడ్‌ఫ్రైడేలో భాగంగా సిలువమార్గం సింహాద్రిపురం నుండి హెచ్‌బి కాలనీ పురవీధులలో నిర్వహించి యేసుప్రభువు పడిన శ్రమలను వివరిస్తూప్రజలను భక్తులను నడిపించడం జరుగుతుంది. ఈ సందర్భంగా యేసుక్రీస్తు శిలువ మార్గంలో పడినశ్రమలను కళ్ళకు కట్టినట్టు భక్తులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విచారణలో ఉన్న ప్రజలు అందరూ భక్తిశ్రద్దలతో ఈ సిలువ మార్గంలో పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో ఇంటర్ తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపట్టండి


### ఎస్సీపిసిఆర్ సభ్యులు సీతారాం



జగదాంబ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం సూచించిన వేసవి సెలవులను పాటించకుండా, నిబంధలనకు విరుద్ధంగా రాష్ట్రంలో ఇష్టానుసారం ప్రైవేటు, కార్పొరేటు ఇంటర్మీడియేట్ కళాశాలలు తెరిస్తే వారిపై కఠినచర్యలు చేపట్టడం కాకుండా ఆయా కళాశాలల గుర్తింపును తక్షణమే రద్దుచేసేలా చర్యలు చేపట్టాలని ఆర్ఐఒలకు ఆదేశాలిచ్చినట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సీపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం అన్నారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేటు కళాశాలల్లో ఇంటర్ మొదటి, రెండో ఏడాది పరీక్షలు ముగిసినప్పటికి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎంసెట్, వివిధ పోటీ పరీక్షల పేరిట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. వాతావరణ శాఖ అధికారులు, వైద్య శాఖాధికారులు సూచనలకు విరుద్ధంగా అధిక ఉష్ణోగ్రతల నడుమ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు ఇప్పటికే రాష్టట బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టికి కోకొల్లలుగా ఫిర్యాదులందుతున్నాయన్నారు. ఏ ఒక్క విద్యార్థికి ఆరోగ్యపరంగా ఇబ్బంది, జరగరానిది జరిగితే ఆయా కళాశాలల గుర్తింపును రద్దుచేయడంతో పాటు క్రిమినల్‌కేసులు నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని అధిక సంఖ్యలో ఆకస్మిక తనిఖీలు, పరిశీలనలు జరపాని అన్నిన జిల్లాల ఇంటర్మీడియేట్‌బోర్డు అధికారులకు సూచించినట్టు చెప్పారు. కమిషన్‌చైర్‌పర్సన్ కేసలిఅప్పారావు సారథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్,ప్రైవేటు కళాశాలలను ఆకస్మిక తనిఖీలు చేపట్టితనదైన శైలిలోవ్యవహరించి బాలల హక్కుల పరిరక్షణలో విఘాతంకలగకుండా వ్యవహరిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు ఫిర్యాదులను ఆర్ఐలతో పాటు కమిషన్ మెయిల్ :ఎపిఎస్‌సిపిసిఆర్ 2018అట్‌ది రేట్‌ఆఫ్ జిమెయిల్.కామ్‌కు పంపించాలని సూచించారన్నారు.


## చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన భోగిరమణ



జగదాంబ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు భోగిరమణ తన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. పిఎం పాలెంలో జరిగిన తెలుగుదేశం పార్టీ జోన్1 సమీక్షా సమావేశంలో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు భోగిరమణకు కండువా వేసి పార్టీలోకి స్వాగతం పలికారు. రమణ 2019లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. అంతకుముందు జిల్లాస్థాయిలో పలు పదవులను చేపట్టారు. తెలుగుదేశం పార్టీకి ఆదరణ పెరుగుతుందని, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెంన్నాయుడు ప్రోత్సాహంతో పార్టీలో చేరినట్టు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే.. ప్రార్ధనలతో హోరెత్తిన చర్చిలు



కొయ్యూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

లోకపాపంకోసం ప్రభువైన యేసుక్రీస్తు తననుతాను అర్పించుకుని మరణించిన రోజైన శుక్రవారాన్ని గుడ్‌ఫ్రైడేగా ఓ పవిత్రదినంగా భావించే క్రైస్తవులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేకప్రార్ధనలు నిర్వహించారు. క్రైస్తవ విశ్వాసులంతా ఇంటిల్లిపాది రోజంతా ఉపవాసం ఉండటంతోపాటు స్థానిక చర్చిల్లో ప్రత్యేకప్రార్ధనలు నిర్వహించడంతో మండలంలోని పలుగ్రామాల్లోని క్రైస్తవ ప్రార్ధనామందిరాలన్ని విశ్వాసుల ప్రార్ధనలతో ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి. మండలంలోని పలుగ్రామాల్లోని చర్చిలతోపాటు, మండలకేంద్రంలోని యునైటెడ్, ఫిలదెల్ఫియా, ఫెంతుకోస్తు, ఒలీవల, క్రైస్ట్ తదితర ప్రారంధనామందిరాలన్నీ విశ్వాసులతో నిండిపోయాయి. భక్తుల ప్రార్ధనలతో హోరెత్తిపోయాయి.

## ప్రారంభమైన మా నమ్మకం నువ్వే జగన్

### తుమ్మపాలలో పాల్గొన్న మంత్రి అమర్నాథ్



అనకాపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామంలో "మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులతో మంత్రి అమర్నాథ్ తుమ్మపాలలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల తర్వాత ప్రజల్లోకి వెళ్ళాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించి 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఇటువంటి కార్యక్రమం దేశంలోని మరే రాష్ట్రంలోనూ జరగలేదని ఆయన చెప్పారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్న ధైర్యంతో ప్రజల ముందకు వెళ్తున్నామని అమర్నాథ్ చెప్పారు. అంతేకాకుండా స్థానిక సమస్యలను తెల్సుకుని వాటిని ఎక్కడికక్కడ పరిష్కరించడానికి లబ్దిపత్రాలను అమర్నాథ్ అందచేసారు. స్థానికులు తమ సమస్యలను మంత్రి అమర్నాథ్ అందచేసారు. స్థానికులు తమ సమస్యలను మంత్రి అమర్నాథ్‌కు తెలపగా, వాటని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. షోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌లో 5 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఆర్వోవాటర్‌ప్లాంట్‌ను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. హాస్టల్లో ఆయన పరిశీలించి విద్యార్థినులతో ముచ్చటించారు. ఆ తర్వాత స్థానిక సచివాలయంలో కూర్చుని మండల పరిధిలోని అపరిష్కృతంగాఉన్న ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వపరంగా చేపట్టాల్సి న నిర్మాణాలను పనులను వేగవంతంచేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఉండి, సాంకేతికపరంగా పథకాలు అందని వారు మంత్రి అమర్నాథ్ ను కలిసి వారి సమస్యలు చెప్పుకున్నారు.వీటికి వెంటనే పరిషా ్కరమార్గాలు చూపించాలని అధికారులను, సచివాలయసిబ్బందిని మంత్రి అమర్నాథ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపార్టీ కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్, జిల్లాపరిషత్ వైస్‌చైర్‌పర్సన్ భీశెట్టి వరాహసత్యవతి, ఎంపిపిలు గొర్లెసూరిబాబు, వైస్ ఎంపిపి విల్లూరి సూర్యకుమారి, సర్పంచ్ తట్టపెంటయ్య నాయుడు, వైస్‌సర్పంచ్ చిన్నా, పంచదార్ల కన్నారావు, వడ్డాది భారతి అశోక్ పన్నీరు వెంకటలక్ష్మి, ఆడారి సూరిబాబు, పి.కోటేశ్వరరావు, సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మపాల ఎల్లయ్య గ్రోయిన్లను పరిశీలించిన మాజీఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ



అనకాపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్యాకేజిలపై పెట్టిన శ్రద్ద అనకాపల్లి నియోజకవర్గంలోని రైతులు సమస్యలపై లేదనీ మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. గ్రోయిన్లు, దెబ్బతింటే పంటలు ఎలా పండుతాయని ప్రశ్నించారు. వైకాపా పాలనలో వ్యవసాయ రంగం నీర్వీర్యం అవుతుందని అన్నారు. ఈ రోజు అనకాపల్లి మండలం, తుమ్మపాలలోని దెబ్బతిన్న ఎల్లయ్య గ్రోయిన్ను స్థానిక టిడిపి నాయకులతో కలిసి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ పరిశీలించారు. అనకాపల్లి నియోజకవర్గంలోని గ్రోయిన్లు, ఆనకట్టలను దెబ్బతిని రైతులు కన్నీరు పెట్టుకుంటే మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు కనిపించడం లేదని ఆరోపించారు. వెంటనే దెబ్బతిన్న గ్రోయిన్లను మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేసారు. గడిచిన నాలుగుఏళ్ళకాలంలో ఇరిగేషన్‌కోసం ఒక ్కరూపాయి కూడా ఖర్చు చేయలేదని అన్నారు. అంతకు ముందు తుమ్మపాల గ్రామంలో కాఫీ విత్‌క్యాడర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొణతాల శ్రీనివాసరావు, కర్రిబాచీ, ఆడారిగోవిందరావు, నడిపల్లి గణేష్, లాపేటి రామ్‌కుమార్, చదితం కాశీ,డెక్కల శ్రీనివాసరావు, కొత్తపల్లి జయరాజు, సందినచినబాబు, నడిపల్లి బోసుబాబు, గొర్లెశ్రీను, ఆకుల శ్రీను, బలరాం, రమేస్ నాయుడు, ముత్తుర్తిమహేష్, కొణతాల రమణబాబు, సింహాచలం యాదవ్, బొడ్డపాటి గంగాశ్రీను, బొడ్డేడా రమణబాబు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సీనియర్ కెమెరా జర్నలిస్టు చిన్నా కుటుంబానికి ఆర్థిక సహాయం



జగదాంబ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

సీనియర్ కెమెరా జర్నలిస్టు దివంగత బోనుల చిన్న కుటుంబానికి తోటి ఎంసిహెచ్,ఆర్‌పి పేట స్కూల్-2002 బ్యాచ్ విద్యార్థులు రూ1.42 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందచేసారు.ఒకటో తరగతి నుండి నేటి వరకు కలిసి ఉండి ఒకరికి కష్టం వచ్చినప్పుడు ఆదుకుంటూ ఎంసిహెచ్ పేట 2002 బ్యాచ్ పారద్శంగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల అకాల మృతి ఇటీవల అకాలమృతిచెందిన చిన్న మెట్రో టివి కెమెరామెన్ చిన్నకుమారుడుకు ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తూ లక్షా ఐదు వేల రూపాయలను మినమా 25 వేల రూపాయల నగదునునేరుగా చిన్న వాళ్ళ అమ్మకు అందచేసామని స్నేహితులు తెలిపారు. ఇటీవల కంచరపాలెంలోఉన్న ఆర్‌పి పేట ఎంసిహెచ్ స్కూలు విద్యార్థుల 2002 బ్యాచ్ ఆత్మీయ కలయికలో ఉపాధ్యాయులకు ఎంతో ఘనసత్కారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గన్న చిన్నా అకాలమరణంతో భౌతికంగా దూరంకావడం జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. చిన్నకుమారుడుకు, భార్య, అమ్మకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## బిఎన్ఆర్ నగర్‌లో 'జగనన్నే మా భవిష్యత్తు'



ఆరిలోవ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు 33 సచివాలయం బిఎన్ఆర్ నగర్‌లో వార్డు కన్వీనర్లు కిలపర్తి గోవిందు, మొల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో 'జగనన్నే మా భవిష్యత్తు' అనే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు హాజరై ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు కోసం ప్రజలను అడిగితెలుసుకన్నారు. ఈ కార్యక్రమంలో గృహ సారధులు, సచివాలయం సిబ్బంది, వాలంటర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం



ఆరిలోవ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం పరిధిలోగల 10, 12, 13 వార్డులో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యకక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. 10వ వార్డులో.. స్థానిక 10వ వార్డులో వార్డు ఇంచార్జ్ జగుపిల్ల జయ అప్పలరాజు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన అక్కరమాని విజయనిర్మల ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. 'ప్రజా మద్దతు పుస్తకం' లో గల ప్రశ్నలను వారికి వివరించి వారి యొక్క అభిప్రాయా సేకరించారు. 12వ వార్డులో .. స్థానిక 12వ వార్డు నెహ్రూనగర్ ప్రాంతంలో వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో నిర్వహించారు. సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులతో కలిసి ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కన్నెటి సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవాధళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి,



కనీనర్లు అర్జున్, మోహన్ తదితరులు పాల్గొన్నారు. 13వ వార్డులో... 13వ వార్డు ఆరిలోవలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమంలో భాగంగా కార్యక్రమానికి సంబంధించిన కిట్లను ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రతి గడపకు వెళ్ళి ఇంటి యజమాని అనుమతితో జగన్మోహన్‌రెడ్డి స్టికర్లు గోడకు అంటించారు. అదే విధంగా పింఛన్ల పంపిణీ, ఇతర పథకాల పనితీరును అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే



విశాఖపట్నం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా అనకాపల్లి పట్టణంలో నాలుగు రోడ్ల దగ్గర్లో సబ్ జైల్లో గుడ్ ఫ్రైడే సందర్భంగా గోల్డ్ వాసు ఆధ్వర్యంలో సబ్ జైల్లో ఉన్న ఖైదీలకు, స్టాఫ్‌కు ఫ్రూట్స్, టవల్స్, డ్రింక్స్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి గవర రాష్ట్ర ఇన్‌చార్జ్ మల్ల సురేంద్ర చేతుల మీదుగా పంపిణీ చేపట్టారు. మల్ల సురేంద్ర మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే, యేసు క్రీస్తుకు సంబంధించిన అనేక ప్రత్యేక సమాచారం బైబిల్‌లో ఇవ్వబడిందని దీని ద్వారా చరిత్ర ను తెలుసు కునే అవకాశం ఉంటుందని చరిత్ర ప్రకా రం ఏసుక్రీస్తు గుడ్ ఫ్రైడే రోజునే శిలువ వేయబడ్డారని అందుకే ఈ రోజున ఒకరినొకరు అభినందించుకోవడానికి బదులుగా సంతాపాన్ని తెలియజేస్తామని చెబుతారని తప్పు చేసిన వారిని రక్షించే వ్యక్తి ఏసుక్రీస్తుని అన్నారు. జైల్ సూపరింటెండెంట్ ఎన్. గణేష్ రెడ్డి, స్టాఫ్ వీరన్న బాబు, జగన్నాథరావు, ఉమామహేశ్వరరావు, అపోస్టాలిక్ చర్చ్ పోస్టర్ ఎస్‌జే ప్రకాష్, జిఎల్ చంద్రశేఖర్, గోల్డ్ వాసు, మద్ది దొర, భానుచంద్ర, చందు, మామిడి శివ పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

### చూపరులను కన్నీరు పెట్టించిన ఏసుశిలువ ప్రదర్శన



నక్కపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ఏసును శిలువ వేసే కార్యక్రమం కళ్ళకు కట్టినట్లు చేయడం చూపరులను కన్నీరు పెట్టించింది. శుక్రవారం ఉదయం గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకుని తిమ్మాపురం గ్రామంలో నున్న ఆర్‌సిఎం చర్చ్ సభ్యులు ఏసు వేషధారణతో శిలువను మోయిస్తూ ఊరేగింపు చేపట్టారు. అనంతరం నాలుగురోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి ఏసు సువార్తను ఫాదర్ ప్రేమ్ కుమార్ వినిపించారు. ఏసును మరణించిన రోజును ప్రపంచవ్యాప్తంగా జరుపుకుని ఆయన అందించిన స్ఫూర్తిని మానవాళి అందింపుచ్చుకోవాలన్నారు. ఏసు శిలువ వేస్తున్న దృశ్యం హృదయాలను కదిలించింది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గోకులపాడులో జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమం




నక్కపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మేజర్ పంచాయితీ తిమ్మాపురం శివారు గోకులపాడు గ్రామంలో జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం గోకులపాడు దళిత కాలనీలో ఇంటింట ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. గత ప్రభుత్వ పనితీరు జగనన్న ప్రభుత్వ పనితీరుకు తేడాలను తెలిపిన ఆయన మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే జగనన్న ప్రభుత్వం మరల వచ్చేలా ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలన్నారు. సంక్షేమ ఫలాలు అందాలంటే జగనన్నే మనకు ఆశాకిరణమన్నారు. గత కొద్దిరోజులుగా గ్రూపు రాజకీయాలతో, అంతర్గత విభేదాలతో నాయకులు, కార్యకర్తల నడుమ ఘర్షణ వాతావరణం ఏర్పడిన పరిస్థితుల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిఐ నారాయణరావు నేతృత్వంలో బందోబస్తు నిర్వహించారు. వైకాపా నాయకులు జిల్లా వ్యవసాయం కమిటీ చైర్మన్ చిక్కాల రామారావు, జనపరెడ్డి శేషరత్నం, మాతా గురునాధరావు, పోలిశెట్టి పెదఈశ్వర్రావు, నూకినాయుడు, లోవరాజు, రాజారమేష్, మామిడిచంటి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన డిఎస్పి ప్రవీణ్ కుమార్



నక్కపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లిపట్నంలో బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకల్లో వైకాపా వర్గాల్లో జరిగిన సంఘటన విషయమై శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం డివిజన్ డిఎస్పీ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. వైకాపా ఇరు వర్గాల మధ్య జరిగిన సంఘటనపై ముగ్గురు వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైన విషయం తెలిసినదే. ఈ మేరకు ఇరు వర్గాల మధ్య ఎందుకు ఘర్షణ జరిగింది గల కారణాలపై పూర్తిస్థాయిలో పరిశీలించారు. నక్కపల్లి ఎస్సీ కాలనీ వద్ద ఉన్న కొంతమందితో డిఎస్పి మాట్లాడారు. ఎస్సై జి.శిరీష పూర్తి వివరాలను డీఎస్పీకి వివరించారు.

## పెదవలసలో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

### సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనితీరు -అల్లూరి జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మండలంలో పెదవలస పంచాయితీ కేంద్రంగా శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం వైసిపి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కన్వీనర్, పంచాయితీ సచివాలయం కన్వీనర్లు గృహసారథులు వైసిపి నాయకులను నేరుగా ప్రతి గృహానికి దర్శించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి ఆయన పరిపాలన గురించి వివరించారు. బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎటువంటి అవకతవకలు జరగకుండా లబ్ధిదారుల ఖాతాలోకే జమ అవుతున్నాయని అన్నారు. అనంతరం ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తూ వస్తున్నారని అన్నారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో మళ్లీ వైసీపీ ప్రభుత్వమే ఏర్పడేలా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, లోతా దేవుడు, మండల వైసీపీ కన్వీనర్ పోతురాజు కృష్ణమూర్తి, సోషల్ మీడియా మండల కన్వీనర్ అంజి, వైసిపి పంచాయితీ కన్వీనర్ లంబసింగి రమేష్, వైసీపీ సీనియర్ నాయకులు మామిడి చంద్రరావు పాల్గొన్నారు.

## రాజుపేటలో విస్తృతంగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం



వి.ఆర్.పురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మండలంలోని రాజుపేట సచివాలయం పరిధిలో శుక్రవారం వైసిపి నాయకులు, జగనన్నే మా నమ్మకం.. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. వైసిపి శ్రేణులు గడప గడపకు వెళ్ళి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రాలతో కూడిన స్టిక్కర్లను అతికించారు. వారు వైసిపి ప్రభుత్వ హయాంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఉపయోగ పడుతున్న తీరుతెన్నెలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. సర్పంచ్ పద్దాపు శారద, ఉప సర్పంచ్ ముంజపు రాము, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సత్యనారాయణ, మాచర్ల గంగయ్య, చిక్కాల బాలు, మాదిరెడ్డి సత్తిబాబు, ముత్యాల శ్రీనివాస్ రావు, చీమల కాంతారావు, గణిత్రి రామకృష్ణ, జొన్నాడుల నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.


## పూరిపాకకు అంటుకున్న నిప్పు.. మంటలు అదుపుకావటంతో తప్పిన ముప్పు

వి.ఆర్.పురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లి (గొల్లగూడెం) గ్రామంలో శుక్రవారం పినబోయిన సాయిబాబుకు చెందిన పూరిపాకకు వంటచేస్తుండగా, ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. దీంతో బాధిత కుటుంబ సభ్యులు కేకలు వేయటంతో, చుట్టుప్రక్కల వారు హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకొని, సమీప ఇళ్ళకు మంటలు వ్యాపించకుండా ఆర్పివేశారు. అగ్నిప్రమాదానికి గురైన ఇంటి చుట్టు ప్రక్కల పూరిళ్ళు, పరిగడ్డి వాములు ఉన్నాయి. అదే మంటలు అదుపు కాకుంటే పెను ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

## జగనన్న అద్భుత సృష్టి గడపగడపకు మన ప్రభుత్వం

చోడవరం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే అద్భుత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని ఈ కార్యక్రమం ద్వారా అనేక సమస్యలు పరిష్కారానికి వీలు కలుగుతుందని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చోడవరం మండలం లక్ష్మీపురం సచివాలయం పరిధిలో గల తిమ్మనపాలెం గ్రామంలో నిర్వహించిన గడప గడపకుమన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో ఏ పాలకులకు రాని ఆలోచన ఈ ముఖ్యమంత్రి వచ్చిందని ఫలితంగా ప్రజల నుంచి నేరుగా సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని చెప్పారు. గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి లభించిన సహాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించి, స్థానికంగా అత్యవసరం పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, స్థానిక ప్రతినిధులు అధికారులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే... మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు



నక్కపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మండలంలోని పలు చర్చిల్లో గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ శుభ శుక్రవారంగా పిలవబడే ఈ శుక్రవారం అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించడంతోపాటు లోక రక్షకుడుకి శిలువ వేసిన సందర్భంలో ఆయన లోకానికి పలికిన ఏడు మాటలను మరొకసారి గుర్తుకు తెచ్చుకోవడంతోపాటు నిర్వహించారు. ప్రధానంగా పెద్ద తీనార్ల పాస్టర్ స్టీవెన్ ఆధ్వర్యంలో ప్రత్యేకమైన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మండలంలోని పాస్టర్లు జాన్ డేవిడ్, మాసారాజు, అబ్రహం (నక్కపల్లి), జయరాజు యాకోబు రావు (గుడిచర్ల)లతోపాటు పలువురు ప్రత్యేకమైన సందేశాలను అందజేశారు. నక్కపల్లి, వేంపాడు, ఉపమాక, కాగిత, గుడిచర్ల, నెల్లిపూడి, గునుపూడి బంగారమ్మపేట, సిహెచ్‌ఎల్ పురం (పాస్టర్ రాజు), తదితర చర్చిల్లో ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్దఎత్తున క్రైస్తవులు ఉపవాసాలతో మందిరాల్లో ప్రార్థనలు చేశారు.

## దేవరాపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు.. దేవరపల్లిలో ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి




మాడుగుల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మా నమ్మకం నువ్వే జగన్ అన్న అనేది ప్రజల నినాదమని, ప్రజలిచ్చిన విశ్వాసమే జగనన్నే మా భవిష్యత్తు ధ్యేయంగా సాగుతున్నామని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. శుక్రవారం మండలంలో దేవరాపల్లి గ్రామ రెల్లివీధిలో ఈ కార్యక్రమం ప్రారంభించారు.వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు. వాలంటీర్ పరిధిలో ఏర్పాటుచేసిన గృహసారథుల సారథ్యంలో కన్వీనర్ల సమక్షం లో మంత్రి ముత్యాల నాయుడు గృహాలను సందర్శించి జగనన్న పరిపాలనలో అందిస్తున్న సంక్షేమంపై వివరించి, వారి మద్దతుతో ఇంటింటికి స్టిక్కర్స్ అతికించారు. వైసీపీ ప్రభుత్వం పట్ల నమ్మకం ఉన్న వారిని మరోసారి మద్దతుకోరి సెల్‌ఫోన్‌లకు స్టికర్ అతికించి, కరపత్రాలను అందించారు. మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు ఉరుకూటి అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, జడ్పిటిసి కర్రి సత్యం, మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, కన్వీనర్ రమణ గృహసారథులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్లు పరిశీలించిన ధర్మశ్రీ



చోడవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గం పరిధిలో గల రోలుగుంట మండలం నిండుగొండ జంక్షన్‌లో జరుగుతున్న ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్‌సిపి పార్టీ అధ్యక్షులు, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ శుక్రవారం పరిశీలించారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బిఈఎన్‌సి గోపాలరెడ్డి, ఎస్ఈ జోహాన్ సుధాకర్, ఈఈ రమేష్, డిఈ ప్రభు కాంట్రాక్టర్ ధర్మతేజ పాల్గొన్నారు.

## గుడ్‌ఫ్రైడే వేడుకలలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి బూడి



మాడుగుల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

దేవరాపల్లి మండలం కాశీపురం చర్చిలో శుక్రవారం జరిగిన గుడ్ ఫ్రైడే వేడుకలలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ గొర్లె టైటస్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఉరుకూటి అప్పారావు, పార్టీ ప్రెసిడెంట్ బూరె బాబురావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, జడ్పిటిసి కర్రి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల్లో జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్ ఆవిష్కరణ



మాడుగుల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం మాడుగుల ఆవిష్కరించారు. ఎంపీపీ ఛాంబర్లో జరిగిన కార్యక్రమంలో మాడుగుల మండల కన్వీనర్ బొమ్మిశెట్టి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని వాడవాడల ప్రతి కార్యకర్త పాల్గొన విధంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పోలిమేర విజయలక్ష్మి, కుక్కర్ మహేశ్వరి, షేక్ ఉన్నిషా, వార్డు సభ్యులు ఎస్ సత్తిబాబు, వి.గణేష్, వీ లీలావతి, పార్టీ నాయకులు కే భాస్కర్, వై.అప్పారావు, కొండలరావు పాల్గొన్నారు.

## పండుగకు ఉపముఖ్యమంత్రి ఆహ్వానించిన కాలనీవాసులు



మాడుగుల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ఈనెల 11న శ్రీ మోదమాంబ కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మాడుగుల మోద కొండమ్మ అమ్మవారి ఘటాల పండుగకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును శుక్రవారం కాలనీ పండుగ నిర్వాహకులు ఆహ్వానించారు. ప్రతి ఏటా మాదిరిగా మోదమాంబ కాలనీలో ఏడాది కూడా పండగ నిర్వహించడం జరుగుతుందని తప్పకుండా హాజరు కావాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రిని సాలువాతో సత్కరించారు. కాలనీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రీ-సర్వే పట్ల రైతులకు అవగాహన కలిగించాలి

### సీఎం అడిషనల్ సెక్రటరీ ముత్యాలరాజు రేవు



మాడుగుల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

రాష్ట్రంలో చేపడుతున్న భూముల రీ సర్వేపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ముత్యాలరాజు రేవు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టితో కలిసి జిల్లాలోని మాడుగుల మండలం వీరనారాయణం, సబ్బవరం మండలం అయ్యన్నపాలెం గ్రామాలలో జరుగుతున్న రీ సర్వే పనులను పరిశీలించారు. రోవర్సుతో స్టోన్ ప్లాంటేషన్ (సర్వే రాళ్లు వేయడం) ఏ విధంగా జరుగుతున్నది, ట్యాగ్ మార్కింగ్, తవ్వకం ఏ విధంగా ఎంతవరకు జరిగింది పరీ క్షించారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి సర్వే ఏ విధంగా చేస్తున్నది, రైతులకు అవగాహన కల్పించడం గూర్చి ఆయనకు వివరించారు. ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి ముత్యాలరాజు అక్షాంశ, రేఖాంశాలను అనుసరించి భూమి సరిహద్దులను, సరిహద్దు రాళ్ళను గుర్తించడం, కొలతల ప్రకారం పొలం విస్తీర్ణం గుర్తించడం వంటి అంశాలను పరిశీలించారు. ఆధునిక సాంకేతికతతో చేపట్టిన రీ సర్వే మూలంగా స్పష్టమైన మ్యాపింగ్ జరుగుతుందని చెప్పారు. దీనివల్ల భూ సరిహద్దు సమస్యలు పూర్తిగా సమసిపోతా యన్నారు. ఆయా గ్రామాల రైతులతో రీ సర్వే గూర్చి, అధికారులు ఏ విధంగా చేస్తున్నారు, దీని మూలం గా లాభం ఉందా అని అడిగి రైతులకు గల అవగాహనను తెలుసుకున్నారు. రీసర్వే పట్ల రైతులు సాను కూలంగా స్పందించారు. ప్రస్తుతం తమ పొలం సరిహద్దులు స్పష్టంగా తెలుస్తున్నాయని వారు ఆయనకు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, నర్సీపట్నం అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారులు చిన్ని కృష్ణ, జయరాం, తహశీల్దార్ పివి రత్నం అధికారులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు మండలంలో గాలివాన బీభత్సం

### ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం -పలు గ్రామాల్లో ధ్వంసమైన ఇళ్లు, షాపులు, విద్యుత్ వైర్లు

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలంలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం పడటంతో పాటు భీకరమైన గాల్లు వేయడంతో మండలంలోని పనసపుట్టు లబ్బూరు పంచాయితీలో పలు గ్రామాల్లో ఉరుములు మెరుపులు తోపాటు గాలులు వేయడంతో ఆయా గ్రామాల్లో పలు ఇళ్లు షాపులకు చెందిన పైకప్పులు గాలికి ఎగిరిపోవడంతో షాపుల్లో సామాన్లు ఇళ్లల్లో వస్తువులు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. అదే విధంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ వైర్లు తెగి పడటంతో వెంటనే స్పందించిన విద్యుత్ సిబ్బంది వాటిని మరమ్మత్తు చేసే పనిలో నిమగ్నమయ్యారు. పనసపుట్టు పంచాయితీ లుక్కురు గ్రామంలో అదే గ్రామానికి చెందిన జుర్లోయి చంద్రకళకు సంబంధించిన షాపు పైరేకులు ఎగిరిపోవడంతో షాపులో ఉన్న సుమారు రూ.5 లక్షలు విలువచేసే సామాన్లు రేకులు పూర్తిగా ధ్వంసం కావడంతో ఆ గిరిజన మహిళ కన్నీరు మున్నీరుగా వినిపిస్తోంది. అదేవిధంగా కడుతుల గ్రామం వద్ద విద్యుత్ వైర్లు తెగి పంట పొలాల్లో పడిపోయాయి. ఆ సమయంలో పంట పొలాల్లో ఎవరూ లేకపోవడంతో భారీ ప్రాణ నష్టం తప్పింది. అదేవిధంగా లబ్బూరు పంచాయితీ గ్రామానికి చెందిన వంతల బంగారి అనే మహిళకు చెందిన ఇంటి పై కప్పు పూర్తిగా ధ్వంసం కావడంతో ఇంట్లో ఉన్న వంట సామాగ్రి ధాన్యం ఇతర తిండిగింజలు పూర్తిగా తడిసి ముద్ద అవ్వడంతో ఆమె సైతం బోరన వినిపిస్తోంది విషయం తెలుసుకున్న పంచాయితీ కార్యదర్శులు చిన్నన్న, ఆయా పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది స్పందిస్తూ ఆయా గ్రామాల్లో సందర్శించి జరిగిన ఆస్తి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించనున్నట్టు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. అదే విధంగా గాలివాన బీభత్సానికి తీవ్రస్థాయిలో ఆస్తి నష్టం సంభవించి రోడ్డును పడ్డామని తమను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

## మద్దిలో జగనన్న నీవే మా నమ్మకం.. నీవే మా భవిష్యత్తు కార్యక్రమం ప్రారంభం



పద్మనాభం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం మద్ది గ్రామపంచాయితీలో శుక్రవారం భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు జగనన్న నీవే మా నమ్మకం.. నీవే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పద్మనాభం ఎంపీపీ కే రాంబాబు పిలుపు మేరకు మద్ది గ్రామానికి ఎమ్మెల్యే విచ్చేసి ముందుగా మద్ది జంక్షన్‌లో ఉన్న స్వర్గీయ రాజశేఖర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో ఎమ్మెల్యేను గ్రామంలోనికి తీసుకొని వచ్చి గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి సీఎం జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించి ముఖ్యమంత్రిని మరలా మనం గెలిపించుకోవాలని తెలిపారు. పద్మనాభ ఎంపీపీ కే రాంబాబు జడ్పిటిసి ఎస్.గిరిబాబు మండల పార్టీ అధ్యక్షులు కె లక్ష్మణ మద్ది గ్రామ సర్పంచ్ బి సన్యాసమ్మ మాజీ ఎంపిటిసి బి శ్రీనివాసరావు గన్నవరం సర్పంచ్ మురళి రాజు పద్మనాభ సర్పంచ్ టీ పద్దు సీనియర్ వైసీపీ నాయకులు బి.ఎర్రి నాయుడు తాలాడ నరసింహనాయుడు న్యాయవాది ఈశ్వరరావు రెడ్డిపల్లి సర్పంచ్ ఎస్ ఆదిబాబు వాలంటీర్లు వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యశాల భవనాన్ని ప్రారంభించిన భీమిలి ఎమ్మెల్యే



పద్మనాభం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర ఉన్న ఆయుర్వేద వైద్యశాల భవనాన్ని శుక్రవారం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ వైద్యశాల ఆరోగ్య పరంగా పేద ప్రజలందరికీ ఉపయోగపడుతుందని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని ఈ కార్యక్రమం ఎంతో మంది ఉపయోగపడుతుందని తెలిపారు. మాజీ మంత్రి నియోజక పార్టీ పరిశీలకులు పసుపులేటి బాలరాజు ఎంపీపీ కె రాంబాబు జడ్పిటిసి ఎస్ గిరిబాబు పార్టీ ప్రెసిడెంట్ కె లక్ష్మణ్ రేవిడి సర్పంచ్ కోన రమణ, పాండ్రంగి పిఎసిఎస్ చైర్మన్ అమజూరి అప్పారావు అన్ని గ్రామాల సర్పంచ్ ఎంపీటీసీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

యలమంచిలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

యలమంచిలి మండలం జాతీయ రహదారి పురుషోత్తం గ్రామం సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. యలమంచిలి రూరల్ ఎస్సై సన్నిబాబు తెలిపిన వివరాలు ప్రకారం పురుషోత్తపురం గ్రామానికి చెందిన రుత్తల చిన్న తల్లి(49) పొలం పనులు ముగించుకుని ఇంటికి తిరుగు ప్రయాణంలో రోడ్డు దాటుతుండగా తుని నుండి యలమంచిలి వైపు వస్తున్న వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడింది. వెంటనే యలమంచిలి ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా మెరుగైన చికిత్స కోసం విశాఖ కేజిహెచ్ తరలించారు. కెజిహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించిందని రూరల్ ఎస్సై శనిబాబు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు



చింతపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు శిలువ వేసిన దినాన్ని క్రైస్తవులు ప్రతి ఏటా గుడ్ ఫ్రైడేగా ఆచరించడం అనవాయితీగా వస్తుంది. శుక్రవారం క్రీస్తు మరణం పురస్కరించుకొని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో చర్చిలో ప్రార్థనలు చేశారు. క్రీస్తు శిలువలో ఉన్న కాలం మధ్యాహ్నం 12గం.ల నుంచి 3గం.ల వరకు క్రైస్తవులు చర్చిలో ప్రార్థనలు చేశారు. దేగలపాలెం ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో పాస్టర్ జాన్‌పీటర్, మెట్టవీధి ప్రార్థనామందిరంలో రాజు పాస్టర్ వాక్యోపదేశం చేశారు. క్రీస్తు మరణానికి చిహ్నంగా క్రైస్తవులు శిలువలను ప్రార్థన మందిరాలకు తీసుకొని వచ్చారు. పలుచోట్ల క్రైస్తవులు శిలువను ప్రదర్శిస్తూ ర్యాలీలు నిర్వహించారు.

## జలజీవన్ మిషన్ ద్వారా నీటి కుళాయిలు

చింతపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మన్యప్రాంతములో నీళ్ళు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని జలజీవన్ మిషన్ కార్యక్రమం చేపట్టామని ఎంపిపి అనుషాదేవి అన్నారు. శుక్రవారం మండలములోని చౌడుపల్లి పంచాయితీ మెట్ట వీధి గ్రామంలో వైసిపి మండల అధ్యక్షుడు మోరి రవితో కలసి నీళ్ళు టేంక నుండి నీళ్ళను విడుదల చేశారు. ఆమె మాట్లాడుతూ రూ.20 లక్షలతో ఈ కార్యక్రమంను ఇక్కడ చేపట్టామని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలో ఎక్కడ అయితే నీటి సమస్య ఉందో తెలుసుకొని పరిష్కరించేందుకు ఎమ్ఎల్ఎ భాగ్యలక్ష్మి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సర్పంచ్ లలిత, ఎంపిటిసి మీనా కుమారి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటికి వెళ్ళి సమస్యలు తెలుసుకోవాలి

### జగనన్న మా భవిష్యత్ మా నమ్మకం కార్యక్రమంలో జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపిపి అనూషాదేవి



చింతపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని మండలంలోని బెన్నవరం పంచాయితీలో జడ్పిటిసి పోతురాజు బాలయ్య ఎంపీపీ అనూషదేవితో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మాట తప్పకుండా అమలు చేస్తున్నారని, నవరత్నాలతో పాటు ఇతర పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలల్లో నాడు-నేడు ద్వారా ఆధునీకరణ, అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, డ్వాక్రా సంఘాలకు రుణాలు, ఫీజు రాయితులు, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ఆర్ పార్టీదేనని అన్నారు. పార్టీలకతీతంగా ప్రతీ ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి ఈ కార్యక్రమం ఒక మంచి అవకాశం అని తెలిపారు. వైసీపీ మండల అధ్యక్షుడు మోరి రవి మండల కన్వీనర్ కురుచ తిరుపతి సోషల్ మీడియా కన్వీనర్ జల్లి రవి, పార్టీ నాయకులు, లోవ సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు పాల్గొన్నారు.

## గుత్తేదారు నిర్లక్ష్యం..ప్రాణాలకు ప్రమాదం

### పెదవలస లక్కవరపుపేట ప్రధాన రహదారి మధ్యలో కల్వర్టు పనులకు బ్రేకులు

గూడెంకొత్తవీధి ఏప్రిల్ 7, ప్రభాతవార్త


మండలంలో పెదవలస లక్కవరపుపేట ప్రధాన రహదారి మధ్యలో కల్వర్టు నిర్మాణం అర్ధాంతరంగా బ్రేకులు పడ్డాయి. కల్వర్టు పనులు ప్రారంభించి రెండు నెలలు కావస్తున్న నిర్మాణం పూర్తి కాకపోవడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చినుకు పడిందంటే చాలు చిత్తడిగా మారి ప్రమాదాలకు ఆహ్వానిస్తుంది ఆ కల్వర్టు గుత్తేదారు నిర్లక్ష్యంతో ఎన్ని ప్రమాదాలు జరుగుతాయోనని ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు గుత్తేదారుపై చర్యలు చేపట్టి నిర్మాణం పూర్తి చేసి ప్రయాణికుల కష్టాలు తీర్చాలంటూ ఆ ప్రాంతీయులు కోరుతున్నారు.

## సీలేరు గ్రామాభివృద్ధికి ఏర్పడిన జేఏసీను గిరిజనేతర ముఠాగా అభివర్ణించడం తగదు

### ప్రాజెక్టు వల్ల ఎవరైతే నష్టపోతున్నారో వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వమని అడగడం ముఠా తత్వమా? : సీలేరు ఐక్య కార్యాచరణ సమితి

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

సీలేరు జలవిద్యుత్ కేంద్రం నిర్మాణానికి పూర్వం సీలేరు గ్రామం ఏర్పడలేదని నిర్మాణ సమయంలో కూలి పనులు చేయడానికి మా తాతలను మా తండ్రులను అప్పటి ఏపీఎస్ఈబి సీలేరు తీసుకు వచ్చిం దని సీలేరు ఐక్యకారచరణ సమితి జేఏసీ నాయకులు అన్నారు. భయంకరమైన విషసర్పాల మధ్య ప్రాణం తాక వ్యాధులతో పోరాడి జలవిద్యుత్ కేంద్రం నిర్మించడం జరిగిందని అయితే అప్పుడు జల విద్యుత్ కేంద్ర నిర్మాణం పూర్తయిన తర్వాత కొంతమందికి ఉద్యోగాలు రాగా మిగతావారు ఎక్కడకు వెళ్లలేక సీలేరులోను వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించారని వారికి పుట్టిన బిడ్డలమైన మేము మా తల్లిదండ్రులు ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి జీవనం కలిసి మెలిసి సాగిస్తున్నామని కొంతమంది వ్యక్తులు మాటలు విని సీలేరులో ఉన్నవారు అందరూ వలస వచ్చి గిరిజనేతరులు అంతా ముఠాగా ఏర్పడి నిర్వాసితుల పేరిట హడావిడి చేస్తున్నారని పత్రిక ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. వలస వచ్చిన వారంటే మా తాతలు మా తండ్రుల నుంచి సీలేరు గ్రామంలేని నాటి నుంచి చెట్ల కింద ఉండి గ్రామం ఏర్పడ్డాక జెన్ కో వారు దయతో చిన్న గృహాలు కట్టుకున్న వారు వలస వచ్చినవారా? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనేతరుల్ల ముఠాగా ఏర్పడి ఉంటే ప్రాజెక్టు వల్ల ఎవరైతే నష్టపోతారో వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వమని అడగడం ముఠా తత్వమా? అన్నారు. మేమేమీ ఆధార్ కార్డులు చిరునామలు మార్చుకుని ఇక్కడ గిరిజనులపై పెత్తనం చెలాయిస్తున్నామా లేదంటే గిరిజన నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వారి దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసి సాటి గిరిజనులను మోసం చేస్తున్నామా? కలిసికట్టుగా ఉంటున్న వారి పట్ల విభేదాలు సృష్టించేటట్లు ప్రకటనలు ఇవ్వడం సరికాదని అన్నారు.ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో చెప్పేదేమిటంటే సీలేరు ప్రాజెక్టుపై సర్వహక్కులు ఆ ప్రాంతీయులవేనని సీలేరు చుట్టుపక్కల గ్రామాల వారికి ఇందులో ఎటువంటి సందేహం లేదని వలస వచ్చిన కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం పెత్తనం చెలాయిద్దామనుకుంటే ఊరుకునేదిలేదని, ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ఇచ్చే ఉపాధిలకు ఉద్యోగులకు నష్టపరిహారంకు మద్దతు పలుకుతామని తెలిపారు. కిల్లో తిరుపతి, సాదే విజయ్‌కుమార్, కార్య శ్రీనివాస్, సిహెచ్ మర్రిబాబు, ఎన్ వెంకట్రావు, సిహెచ్ రాము, కే సన్యాసిరావు, కే వల్లి ప్రసాద్, పాల్గొన్నారు.



విశాఖపట్నంలోని రాష్ట్ర పరిశ్రమల ఐటీ శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఐటీ విభాగపు అధ్యక్షులు కాగిత సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ ఉన్న దృశ్యం... ఆయనతోపాటు మర్యాదపూర్వకంగా సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పిఏసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, ఎస్.గోవిందు, వైకాపా నాయకులు సీరం నరసింహమూర్తి, గొర్ల బాబురావులు ఉన్నారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

08-04Pg5:Layout 1 4/8/23 12:31 AM Page 1



# ముంబయిలో అక్రమ స్టుడియో నిర్మాణాలు కూల్చివేత



**ముంబయి, ఏప్రిల్ 7:** ముంబయి మహానగరంలోని మలద్‌ప్రాంతంలో డజన్లకొద్దీ అక్రమంగా నిర్మించిన చిత్రనిర్మాణ స్టుడియోలను బృహన్‌ముంబయి మున్సిపల్ అధికారులు కూల్చివేసేందుకు ఉపక్రమించారు. మహావికాస్ అగాధి ప్రభుత్వంలో వీటన్నింటినీ అక్రమంగా నిబంధనలు ఉల్లంఘించి నిర్మించారని బిజెపి నేత కిరిట్‌సోమయ్య ఆరోపించారు. ఎన్‌జిటి ఇచ్చిన ఉత్తర్వుల ఆధారంగా ఇపుడు బృహన్‌ముంబయి మున్సిపల్ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఎంవిఎ ప్రభుత్వ హయాంలో వీటన్నింటినీ అక్రమపత్రాలను చూపించి బోగస్ డాక్యుమెంట్ల సాయంతోనే నిర్మించారని, మహారాష్ట్ర కోస్టల్‌జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ నిబంధనలు కూడా ఉల్లంఘించారని కిరిట్‌సోమయ్య ఆరోపించారు. ఎన్జీటి పశ్చిమజోన్ బెంచ్ గురువారం ఈ నిర్మాణాలపై ఉన్న స్టే ఉత్తర్వులను రద్దుచేసింది. మధ్ ద్వీపప్రాంతంలో ఉన్న ఐదు స్టుడియోలను కూల్చివేయాలని ఉత్తర్వులు జారీచేసింది. అయితే స్టుడియో ఆపరేటర్లు దాఖలుచేసిన పిటిషన్‌ను ఎన్జీటి బెంచ్ కొట్టివేసింది. బిఎంసి కమిషనర్ ఇక్బాల్ చాహల్‌కు ఈ అక్రమనిర్మాణాలన్ని తెలుసునని, ఇదొక పెద్ద కుంభకోణం అని అయినా కూడా చర్యలు తీసుకోలేదన్నారు. న్యాయస్థానానికి వెళ్లి బిఎంసిని సైతం ప్రశ్నించామని, అక్రమ నిర్మాణాలను ఎలా అనుమతించారని కోరినా సమాధానం లేదని అంతేకాకుండా మహారాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటి ముఖ్యమంత్రులను ఈ కుంభకోణంపై దర్యాప్తుచేయాలనికూడా కోరినట్లు కిరీట్‌సోమయ్య తెలిపారు. ఈ ఐదు స్టుడియోలకు తాత్కాలిక అనుమతులు ఇచ్చారని, శాశ్వతప్రాతిపదికన నిర్మాణాలకు ఇవ్వలేదన్నారు. ఈప్రాంతంలో భారీ నిర్మాణాలు చేసారని, పెద్ద ఎత్తున సిమెంట్, స్టీల్ వినియోగించికాంక్రీటుతోనే నిర్మాణాలుచేసినట్లు ఆరోపించారు.

# ప్రతిపక్షాలను ఈ దేశం ఎన్నటికీ క్షమించదు

## యుపిలో కేంద్ర మంత్రి అమిత్ షా



**కౌశాంబీ(యుపి), ఏప్రిల్ 7:** పార్లమెంటును సజావుగా సాగనీయకుండా నిరసనలు, నినాదాలతో స్తంభింపచేస్తున్న ప్రతిపక్షాలను ఈ దేశం ఎన్నటికీ క్షమించదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. రాహుల్‌గాంధీపై అనర్హతవేటు ఆనాడు యుపిఎ హయాంలో తెచ్చిన చట్టానికి అనుగుణంగానే ప్రభుత్వం చేసిందని కక్షతోను, కుట్రలతోకానీ చేయలేదన్నారు. కౌశాంబి మహోత్సవ్‌ను ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగసభలో మోడీ మాట్లాడుతూ 2024లో కూడా దేశప్రజలు నరేంద్రమోడీని ఎన్నుకునేందుకు సిద్ధం అయ్యారని, ప్రతిపక్షాల ఆటలు ఇక సాగవని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి అవిరళ కృషిచేస్తున్న ప్రధానిమోడీ ప్రభుత్వానికే ప్రజలు మళ్లీ పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాహుల్‌గాంధీ అనర్హతవేటు సాకుగా తీసుకుని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటు సభా కార్యకలాపాలు సాగనీయకుండా రాద్ధాంతం చేసాయని, దేశప్రజలు ఎన్నటికీ ప్రతిపక్షాలను క్షమించరని అమిత్‌షాపేర్కొన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో లేదని, కులతత్వం, వంశపారంపర్య రాజకీయాలవల్లనే ప్రమాదం పొంచి ఉందని షా అన్నారు. యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉపముఖ్యమంత్రులు కేశవ్‌ప్రసాద్ మౌర్య, బ్రిజేష్ పాథక్, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు భూపేంద్రచౌదరిలు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీని గతనెల 24వ తేదీ లోక్‌సభసభ్యునిగా అనర్హతవేటు వేసిన సంగతి తెలిసిందే. సూరత్‌కోర్టు ఆయనకు ఇక పరువునష్టంకేసులో రెండేళ్ల జైలు శిక్ష విధించిన 24 గంటలకే ఆయనపై అనర్హత వేటు వేసారు. ఈ చర్యను కాంగ్రెస్‌పార్టీ కక్షపూరిత రాజకీయంగా అభివర్ణిస్తూ న్యాయపరంగాను, రాజకీయంగా కూడా పోరాడతామని హెచ్చరించింది. బిజెపి ఎమ్మెల్యేపూర్ణేష్‌మోడీ దాఖలు చేసినపిటిషన్ ఆధారంగా విచారించిన సూరత్‌కోర్టు రాహుల్‌కు రెండేళ్లజైలుశిక్ష విదించింది. ఈతీర్పుతో రాహుల్ ఎనిమిదేళ్ల పాటు ఎన్నికల్లో పోటీచేసేం దుకు అర్హతనుసైత ఒకోల్పో తారు. శిక్ష విధించిన న్యాయమూర్తి రాహు ల్‌కు 30 రోజులు అప్పీ లుకు అనుమతించి బెయిల్‌ను కూడా మంజూరుచేసింది. అయితే సెషన్స్‌కోర్టులో రాహుల్‌కు బెయిల్ మంజూరుచేసిన సంగతి తెలిసిందే. విచారణ పూర్తయ్యేంతవరకూ ఈ ఉత్త ర్వులు అమలులో ఉంటాయని సెషన్స్‌కోర్టు ఆదేశాలు జారీచేసింది.

## బీహార్ రాజకీయాల్లో సంచలనం..

# ప్రత్యక్ష ఎన్నికల్లో బోణీకొట్టిన ప్రశాంత్ కిషోర్ పార్టీ



**పాట్నా, ఏప్రిల్ 7:** బీహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ పార్టీ ప్రత్యక్ష ఎన్నికల్లో బోణీకొట్టింది. బీహార్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. గత యేడాది జన్ సురాజ్ పార్టీని స్థాపించిన ప్రశాంత్ కిషోర్, అక్టోబరు 2న ఆయన జన్ సురాజ్ యాత్రకు శ్రీకారం చుట్టడం విదితమే. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ అభ్యర్థి అఫాక్ అహ్మద్ విజయం సాధించారు. ప్రశాంత్ కిషోర్ పార్టీ ప్రత్యక్ష ఎన్నికల్లో సాధించిన తొలి విజయం ఇదే కావడం విశేషం. ఈ విజయంతో బీహార్ శాసనమండలిలో ప్రశాంత్ కిషోర్ పార్టీకి ప్రాతినిధ్యం దక్కినట్లయింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని ఐదు జిల్లా ఓటర్లు ప్రశాంత్ కిషోర్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం బీహార్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రశాంత్ కిషోర్ పాదయాత్ర చేపట్టినప్పటి నుంచే అఫాక్ అహ్మద్ ఆ పార్టీ వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన ఎమ్మెల్సీగా విజయం సాధించడం జన్ సురాజ్ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపుతోంది. తన యాత్ర సమయంలోనే ఉపాధ్యాయులతో రెండుసార్లు ప్రత్యేక సమావేశాలు నిర్వహించిన ప్రశాంత్ కిషోర్, తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. జెడియు, ఆర్జేడి, కాంగ్రెస్ నేతృత్వంలోని మహాగట్ బందన్ కూటమి అభ్యర్థి ఆనంద్ పుష్కర్‌పై 1500 ఓట్ల మెజార్టీతో అహ్మద్ విజయం సాధించారు. బిజెపి అభ్యర్థి ధర్మేంద్ర కుమార్ కేవలం 455 ఓట్లతో ఐదో స్థానంతో సరిపెట్టుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిల్లో జన్ సురాజ్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం బీహార్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ప్రశాంత్ కిషోర్ పార్టీ మరింత బలోపేతమై, ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా మారుతుందని ఆయన మద్దతుదారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రశాంత్ కిషోర్ పార్టీ బిజెపికి బీ టీమ్‌గా బీహార్ సిఎం నితీశ్ కుమార్, జెడియు నేతలు పదేపదే ఆరోపణలు చేయగా, ప్రశాంత్ కిషోర్ ఎప్పటికప్పుడు తోసిపుచ్చారు.

# కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరుతున్న మాజీ సిఎంలు!



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** కాంగ్రెస్‌పార్టీలో ఉన్నతపదవులు పొంది, ముఖ్యమంత్రులుగా పనిచేసి తర్వాత బిజెపిలో చేరిన నాయకులు ఇటీవలి కాలంలో పెరుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి తాజాగా బ ం ర త ీ య ా జనతాపార్టీలోచేరిపోయారు. పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. యుపిఎ హయాంలో కిరణ్‌కుమార్‌రెడ్డి రాష్ట్ర విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే రాష్ట్రవిభజన అనంతరం క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్న కిరణ్‌కుమార్ గతనెల 12వ తేదీన కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. జైసమైక్యాంధ్ర పార్టీని ఏర్పాటుచేసినా 2014 ఎన్నికల్లో కలిసిరాలేదు. తర్వాత మళ్లీ 2018లో కాంగ్రెస్‌పార్టీలోచేరారు. అలాగే గత ఏడాది సెప్టెంబరులో పంజాబ్ మాజీ సిఎం కెప్టెన్ అమరీందర్‌సింగ్ బిజెపిలో చేరారు. ఆయన స్థాపించిన సొంతపార్టీ పంజాబ్‌లోక్‌కాంగ్రెస్‌ను బిజెపిలో విలీనంచేసారు. 2021 నవంబరులోనే కాంగ్రెస్‌పార్టీనుంచి వేరుపడిన కెప్టెన్ తన సొంతపార్టీని ఏర్పాటుచేసారు. అప్పటి పిసిసి అధ్యక్షుడు నవ్‌జ్యోత్‌సిద్దుతో తలెత్తిన పార్టీ వివాదాలనేపథ్యంలో ఆయన పార్టీకి రాజీనామాచేసారు. అలాగే 2017లో ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి క ర్ణాటక సీనియర్‌నేత ఎస్‌ఎం కృష్ణ కాంగ్రెస్‌పార్టీకి రాజీనామాచేసి న్యూఢిల్లీలో భారతీయ జనతాపార్టీలోచేరారు. కర్ణాటక సిఎంగా ఆయన 1999, 2004 మేనెలల్లోపనిచేసారు. మహారాష్ట్ర గవర్నర్‌గా కూడా పనిచేసారు. 2009మేనుంచి అక్టోబరు 2012 వరకూ ఆయన విదేశాంగమంత్రిగా యుపిఎ హయాంలోపనిచేసారు. అదేవిదంగా గోవా మాజీ ముఖ్యమంత్రి దిగంబర్‌కామత్ కూడా గత ఏడాది సెప్టెంబరులో రెండోసారి బిజెపిలో చేరారు. అంతకుముందు 1994లో కాంగ్రెస్‌ను వీడి ఒకసారి బిజెపిలోచేరారు. మళ్లీ ఆయన కాంగ్రెస్‌లోకి 2005లో చేరారు. మనోహర్‌పారిక్కర్‌ప్రభుత్వాన్ని కూలదోయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. కామత్ గోవాకు 2007నుంచి 2012వరకూ ముఖ్యమంత్రిగాపనిచేసారు. అలాగే ఉత్తరాఖండ్ మాజీ సిఎం విజయ్‌బహుగుణ 2016మేనెలలో బిజెపిలో చేరారు. 2014 జనవరిలోనే విజయ్‌బహుగుణ కాంగ్రెస్‌కు రాజీనామాచేసారు. 2012 మార్చినుంచి జనవరి 2014వరకూ ఆయన ఉత్తరాఖండ్‌ముఖ్యమంత్రిగాపనిచేసారు. ఇక 2017 జనవరలో నారాయణ్‌దత్ తివారి కూడా రాజీనామాచేసి ఆయన కుమారుడు రోహిత్‌శేఖర్‌లతోకలిసి బిజెపిలోచేరారు. ఆయన సుదీర్ఘకాలంపాటు యుపి ముఖ్యమంత్రిగాపనిచేసారు. ఎన్‌డి తివారి ఉత్తరాఖండ్‌కు మూడో ముఖ్యమంత్రిగా కొనసాగారు. 2002నుంచి 2007వరకూ ఒకసారి, ఉత్తరప్రదేశ్‌కు 1976నుంచి 1989 వరకూ మూడుసార్లు ఆయన సిఎంగా పనిచేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 2007నుంచి 2009వరకూ గవర్నర్‌గాకూడాపనిచేసారు. అలాగే 2016 డిసెంబరులో ఈశాన్యరాష్ట్రగం అరుణాచల్‌ప్రదేశ్ పీపుల్స్‌పార్టీ అధ్యక్షుడు మాజీ సిఎం పెమా ఖండు బిజెపిలో తన 32 మంది ఎమ్మెల్యేలతోకలిసి చేరారు. 2016నుంచి పెమాఖండు ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆనాడు కాంగ్రెస్‌పార్టీ అధీనంలో ఉన్న ఖండు మొత్తం కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరితోనూ కలిసి పిపిఎను 2016 సెప్టెంబరులో బిజెపిలో విలీనంచేసారు. ఖండూను ముఖ్యమంత్రిగానే కొనసాగించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 6049, మృతులు 13 మంది

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,45,104

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి వైదరాబాద్, ఏప్రిల్ 7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6049 కేసులు నమోదయ్యాయి. మృతి 13 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,45,104 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,85,858 మంది కోలుకోగా 28,303 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,943కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.75 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,47,673కి చేరగా, 79,95,232 మంది వరకు కోలుకున్నారు. 1,48,454మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,44,402కి చేరింది. అందులో 67,63,336మంది కోలుకున్నారు. 71,644మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,78,984కి చేరింది. అందులో 40,37,138 మంది కోలుకున్నారు. 40,330మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,98,017కి చేరింది. అందులో 35,58,601 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# 50 శాతం పూర్తయిన రామాలయ నిర్మాణం

## ఈ యేడాది చివరికల్లా అయోధ్య ఆలయం రెడీ!



**అయోధ్య, ఏప్రిల్ 7:** ఉత్తర్యప్రదేశ్‌లోని అయోధ్యలో చేపట్టిన రామ మందిర నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయి. నిర్మాణానికి సంబంధించిన ఫోటోలను శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ ట్విట్టర్‌లో షేర్ చేశారు. 2023 చివరికల్లా రామమందిర నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. గర్భగుడిలో దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించిన తర్వాత 2024 జనవరిలో మకర సంక్రాంతి తర్వాత అయోధ్య రాముడిని దర్శించుకునేందుకు భక్తులకు అనుమతించనున్నట్లు ఇప్పటికే ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ ఆలయంలోని గర్భగుడిలో ప్రతిష్ఠించే రామ్‌లల్లా విగ్రహం 51 అంగుళాలు ఉంటుంది. వాస్తును పరిగణనలోకి తీసుకొని రామ మందిరం పరిసరాల విస్తీర్ణాన్ని 67 ఎకరాల నుంచి 110 ఎకరాలకు పెంచినట్లు ఆలయ ట్రస్టు వర్గాలు తెలిపాయి. రూ.1000 కోట్ల అంచనా వ్యయంతో ఈ ఆలయ నిర్మాణం చేపట్టారు. గోడల నిర్మాణంలో స్టీల్‌కు బదులు రాగిని వినియోగించనున్నారు. తుప్పు పట్టకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భారతీయ సంస్కృతిని తెలియజేసే చిత్రాలతో కూడిన కుడ్యాలను రామమందిరంలో నిర్మిస్తున్నారు. అందుకోసం ఢిల్లీలోని ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్‌తోపాటు మత పెద్దలు, కళా నిపుణుల బృందం పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రధాన ఆలయంతోపాటు మ్యూజియం, డిజిటల్ ఆర్కైవ్స్ పరిశోధనా కేంద్రం కూడా ఉంటాయని తెలి

# ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా రహస్య ప్లాన్ లీక్!



**మాస్కో, ఏప్రిల్ 7:** వేసవిలో రష్యాను ఎదుర్కొనేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా, నాటో దేశాలు ఎటువంటి సాయం చేయాలో క్షుణ్ణంగా సిద్ధం చేసిన ప్రణాళిక లీకైంది. ఇది ఇంటర్నెట్‌లో దర్శనమిస్తోంది. ఈ భద్రతా వైఫల్యాన్ని తాము పరిశీలిస్తున్నామని పెంటగాన్ వెల్లడించింది. మాకు ఆ సోషల్ మీడియా పోస్టుల విషయం తెలుసు. ఈ విషయాన్ని మా శాఖ విశ్లేషిస్తోంది అని పెంటగాన్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ సబ్రీనా సింగ్ వివరణ ఇచ్చారు. అమెరికా-నాటో వ్యూహ పత్రం ట్విట్టర్, టెలిగ్రామ్‌ల్లో దర్శనమిస్తోంది. దీనిలో ఛార్టులు, ఆయుధ డెలివరీల వివరాలు, బెటాలియన్ బలాలు, ఇతర సున్నితమైన సమాచారం ఉంది. ఈ పత్రం కనీసం 5 వారాల కిందటిదిగా తెలుస్తోంది. దీనిలో ఏప్రిల్ 1 తేదీ వరకు ప్లానింగ్ క్షుణ్ణంగా ఉంది. 12 ఉక్రెయిన్ బ్రిగేడ్లకు శిక్షణ వివరాలు కూడా ఉన్నాయి. వీటిల్లో తొమ్మిది బ్రిగేడ్లకు అమెరికా-నాటో శిక్షణ ఇచ్చాయి. ఉక్రెయిన్‌కు 250 ట్యాంకులు, 350 మోటరైజ్డ్ బ్రిగేడ్లు అవసరమని గుర్తించారు. లీకైన పత్రాల్లో ఒక టాప్ సీక్రెట్ డాక్యుమెంట్ కూడా ఉంది. ఇది రష్యా అనుకూల ప్రభుత్వ ఛానల్స్‌లో తిరుగుతోంది. దీంతో పాటు ఉక్రెయిన్ ఆధీనంలోని ప్రాంతాల్లో మందుగుండు ఖర్చును కూడా ఈ పత్రాల్లో వెల్లడించారు. వీటిల్లో హిమార్స్ రాకెట్ వ్యవస్థల ఖర్చు కూడా ఉంది. ఈ పత్రాలను కొందరు పశ్చిమ దేశాల నిపుణులు కొట్టిపారేస్తున్నారు. వీటిల్లో ఉక్రెయిన్ బలగాల నష్టాలను ఎక్కువగా, రష్యా బలగాల నష్టాలను తక్కువగా చూపుతున్నారని పేర్కొన్నారు.

# కోకోదీవుల్లోచైనా సాయంతో మైన్మార్ స్పైపోస్టు'

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** మైన్మార్ భారత్ సరిహద్దుల్లోని బంగాళా ఖాతంలోని ఒక చిన్న ద్వీపంలో చైనా మద్దతుతో మైన్మార్ నిఘా పోస్టుఏర్పాటుచేయడంపై భారత్‌తీవ్రంగా వ్యతిరేకించింది. మైన్మార్ దేశ ప్రతినిధులకు భారత్ ఈ శాటిలైట్ చిత్రాలను కూడా పంపించి తమ అభ్యంతరాలను వ్యక్తంచేసారు. హిందూమహాసముద్రంలో కోకో ద్వీపాల్లో ఈ పోస్టు నిర్మాణానికి చైనా సహకారం అందిస్తోందని ఆదేశప్రతనిధులు చెప్పారు. అంతేకాకుండా అక్కడే ఒక ఎయిర్‌స్ట్రిప్‌నుకూడా నిర్మాణంచేయడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. మైన్మార్ మిలిటరీ ప్రభుత్వం చైనా ప్రమేయం లేదని, భారత్ ఆందోళన చెందాల్సిన పనిలేదని కొట్టివేసింది. అయితే ఈ శాటిలైట్ నిఘా వ్యవస్థ నిర్మాణంపూర్తయితే చైనా మొత్తం నావికా స్థావరాలను పర్యవేక్షించుకునేందుకు వీలువుతంది. అంతేకాకుండా పరీక్షలప్రాంతాలనుంచి ప్రయోగించే క్షిపణులను కూడా కనిపెట్టే సౌలభ్యం ఏర్పడుతుందని తూర్పుకోస్తా తీరప్రాంతానికి ముప్పు ఎక్కువ ఉంటుందని భారత్ హెచ్చరించింది. మైన్మార్ ప్రభుత్వ పాలనా మండలి ప్రతినిధి మేజర్‌జనరల్ జామన్తిఉన్ మాట్లాడుతూ చైనా ఈ కోకోద్వీపాల్లో నిఘాపోస్టు నిర్మిస్తుందన్నది అబద్ధమని అన్నారు. ఈ అంశం అటుభారత్; మైన్మార్ లేదా చైనా అదికారులముందుకూడా ప్రస్తావనకు రాలేదన్నారు. విదేశీ దళాలకు మైన్మార్ ఎప్పటికీ అవకాశం ఇవ్వబోదని అన్నారు. మైన్మార్, భారత్ దేశాలు అనేక స్థాయిల్లో ఇప్పటికే చర్చలుజరిపాయన్నారు. మైన్మార్ సెక్యూరిటీ దళాలు ఇప్పటికే అక్క మొహరించి ఉన్నాయని, మైన్మార్‌కోసం మాత్రమే వారు రక్షణ చర్యలుచేపట్టారన్నారు. భారత విదేశాంగప్రతినిధి అరిందమ్‌బాగ్చి మాట్లాడుతూ ఈ ద్వీపంలో చైనా శాటిలైట్‌పోస్టు నిర్మాణంపై భారత్ తగిన చర్యలుచేపడుతుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నిరంతరాయంగా పరిస్థితులను సమీక్షిస్తోందని ఆయన అన్నారు. మైన్మార్‌లోని చైనా రాయబారి చెన్‌హాయ్ వీటిపై స్పందించలేదు. చైనా విదేశాంగకూడా ఇందుకు సంబంధించి ఎలాంటి వివరణ ఇవ్వలేదు. భారత్‌చైనాలమద్య మిలిటరీ ఉద్రిక్తతలు 2020నుంచి పెరిగిన సంగతి తెలిసిందే. హిమాలయ సరిహద్దుల్లో రెండుదేశాల మిలిటరీ దలాలమధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి. అంతేకాకుండా పలు చైనా లోన్‌యాప్‌లనుకూడా భారత్ రద్దుచేసింది. విదేశీ ఇన్వెస్టర్లు యాప్‌లరూపంలో భారత్ పెట్టుబడిదారులను దోచుకుంటున్నట్లు తెలిపారు. 1990నుంచే మైన్మార్ చైనా నిఘా వ్యవస్థలను ఆర్చిపెలాగో తీరం వద్ద ఆమోదించినట్లు తెలుస్తోంది. అప్పటినుంచే భారత్ తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేస్తోంది. లండన్ కేంద్రంగాపనిచేస్తున్న రీసెర్చి గ్రూప్ ఛాతమ్‌హౌస్ ఇందుకు సంబంధించి మైన్మార్ కోకో ద్వీపాలను మిలిటరీకరణచేస్తోందని, నదీజలాల ఉపరితలాలపై నిఘా వ్యవస్థను కొనసాగించేందుకు ఇక్కడ మిలిటరీని మొహరింప చేస్తోందన్నారు. ఇప్పటివరకూ ఆ ద్వీపాల్లో చైనా దేశస్థులు ఎవ్వరూ శాశ్వత నివాసంతో లేరన్నారు. 2021నుంచి మైన్మార్ మిలిటరీ జనరల్స్ చైనాపై ఎక్కువ ఆధారపడుతున్నారని, అమెరికా, యూరోప్ దేశాలు ఆంక్షలు విధించినవేపత్యంలో ఇపుడు మైన్మార్ చైనాకు చేరువ అవుతోందని చెపుతున్నారు. మైన్మార్‌కు చైనా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలుస్తోంది. ఓడరేవులు, ఇంధనపైపులైన్లలో ఎక్కువ పెట్టుబడులుపెట్టింది. ఆగ్నేయాసియా దేశంనుంచి మలక్కాసంధిని బైపాస్‌చేసుకుని వెళ్లేవిధంగా ప్రాజెక్టులుచేపడుతోంది. కోకో ద్వీపాలకు 60 కిలోమీటర్ల లోపే భారత్‌కు అండమాన్‌న ఇకోబార్ దీవుల్లో మిలిటరీ కేంద్రం ఉంది. ఏది ఏమైనా కోకోదీవుల్లో చైనాసాయంతో స్పైపోస్టు ఏర్పాటు భారత్‌కు ఎప్పటికీ ముప్పుగానే పరిణమిస్తుందని భారత్ విదేశాంగశాఖ ఆదేశ మిలిటరీప్రభుత్వానికి స్పష్టంచేసింది.

# సుధామూర్తిని విష్ చేసిన యుకె ప్రధాని సునాక్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** రచయిత్రి, విద్యావేత్త, వితరణశీలిగా దేశప్రజలకు సుపరిచితులైన సుధామూర్తి రెండు రోజుల క్రితం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నుంచి పద్మభూషణ్ పురస్కారం అందుకున్నారు. ఆమె ప్రముఖ టెక్ సంస్థ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులైన నారాయణ మూర్తి సతీమణి. ఆమె సాధించిన ఈ ఘనతపై బ్రిటన్ ప్రధాని, అల్లుడు రిషి సునాక్ స్పందించారు. సుధామూర్తి కుమార్తె అక్షతామూర్తి తన తల్లి సుధామూర్తికి దక్కిన గౌరవంపై గర్వపడ్డారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రాంలో పోస్టు పెట్టారు. రాష్ట్రపతి నుంచి మా అమ్మ పద్మభూషణ్‌ను అందుకుంటున్న క్షణాలను చూసి ఎంతో గర్వపడ్డాను. సమాజం కోసం ఆమె సేవకు ఈ పురస్కారాన్ని పొందారు. ఆమె జీవితం నాకొక ఉదాహరణ. గుర్తింపు కోసం ఆమె ఎప్పుడూ ఎదురుచూడరు. కానీ ఇప్పుడు ఆమె పొందిన గుర్తింపు గొప్ప అనుభూతినిచ్చింది అంటూ అక్షత చేసినపోస్టుపై రిషి సునాక్ స్పందించారు. గర్వించదగ్గ రోజు అంటూ వ్యాఖ్యను జోడించారు. ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్‌లో వృత్తి జీవితాన్ని ప్రారంభించిన సుధామూర్తి పలు అనాథాశ్రమాలను నెలకొల్పారు. గ్రామీణాభివృద్ధికి, విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు. కర్ణాటకలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్, గ్రంథాలయ వసతులు కల్పించారు.

# 'మోడీ మాటలకు గుండె తరుక్కుపోతోంది!'

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** ప్రధాని మోడీ విద్యార్హతలపై ఆమ్ ఆద్మీ పార్టీ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఇదే విషయంపై శుక్రవారం తీహార్ జైల్లో ఉన్న ఆప్ అగ్రనేత మనీశ్ సిసోడియా రాసిన లేఖను ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ట్విట్టర్ వేదికగా షేర్ చేశారు. ఈ కాలంలో యువత కొత్తగా ఏదైనా సాధించాలనే ఉత్సాహంతో ఉన్నారు. ఈ ప్రపంచవాన్ని జయించాలనే కసితో దూసుకెళ్తున్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అద్భుతాలు చేయాలనుకుంటున్నారు. మెరుగైన విద్యార్హతలు లేని ప్రధానికి వారి ఆకాంక్షలు నెరవేర్చే సామర్థ్యం ఉందా? ప్రపంచం కృత్రిమ మేధ గురించి మాట్లాడుతోంది. సైన్స్ గురించి ఒక్కో సారి మోడీ చెప్పే మాటలు వింటుంటే గుండె తరుక్కుపోతోంది. ఆయనకు తగిన విద్యార్హత లేదని ప్రపంచానికి తెలుసు. ఇటీవలకాలంలో ఆరు వేల పాఠశాలలను మూసివేశారు. దీన్ని బట్టే తెలు స్తుంది. ప్రభుత్వానికి విద్య ముఖ్యం కాదని విద్య అందించకపోతే, దేశం ఎలా అభివృద్ధి చెందుతుందన్నారు.

# 68.46 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.36 లక్షలకు చేరిన కరోనా మరణాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** భారత్‌లోనే కాకుండాప్రపంచదేశాల్లోసైతం కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.46 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.36 లక్షలమంది చనిపోయారు. మరో 39,731 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.75 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.80 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6426 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 16.24 లక్షలమందిచనిపోయారు. మరో 6998 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.14 కోట్లకుపైగా నమోదుకాగా 27.87 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి. ఆసియా దేశాల్లో మొత్తం 21.54 కోట్లకుపైగా కేసులురాగా వారిలో 15.41 లక్షల మరణాలు సంభవించాయి. మరో 15.512 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.99 కోట్లవరకూ ఉంటే మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.31 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,670 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,995 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లకుపైగా బాధితులున్నారు. వారిలో 26,792 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగామరో 1,50,280 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నట్లు తేలింది.

# సహజవాయువు ధర నియంత్రణకు కేంద్రం నిర్ణయం


## 10 శాతం తగ్గనున్న సిఎన్‌జి, పిఎన్‌జి ధరలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** సహజవాయువు ధరకు పరిమితి విధించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సంపీడన సహజవాయువు(సిఎన్‌జి)తోపాటు గొట్టపు మార్గాల ద్వారా సరఫరా చేసే గ్యాస్(పిఎన్‌జి) ధరను 10 శాతం తగ్గించేందుకు కేబినెట్ నిర్ణయం వీలు కల్పిస్తుంది. విదేశాల్లోని సహజవాయువు ధర ఆధారంగా కాకుండా, దిగుమతి చేసుకునే ముడి చమురు ధరను బట్టి ఇకపై వీటి ధరలు నిర్ణయించనున్నట్లు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. యేడాది కాలంలోనే సిఎన్‌జి, పిఎన్‌జి ధరలు 80 శాతంమేర పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ధరలపై పరిమితి రెండేళ్లపాటు అమలులో ఉంటుంది. ప్రైవేట్‌రంగ భాగస్వామ్యాన్ని పెంచేరీతిలో రూపొందించిన భారత అంతరిక్ష విధానం 2023కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆధునిక అంతరిక్ష సాంకేతికతలపై ఇస్రో దృష్టి సారించేందుకు ఇది వీలు కల్పిస్తుందని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. అంతరిక్ష ఆర్థిక రంగంలో మనదేశ వాటా ప్రస్తుతం 2 శాతం కంటె తక్కువగా ఉండగా, ఇకపై 10 శాతానికి పెరిగేందుకు నూతన విధానం తోడ్పడుతుందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ అన్నారు. మహారాష్ట్రలోని హింగోలీలో రూ.2600 కోట్లతో లేజర్ ఇంటర్ ఫెరోమీటర్ గ్రావిటేషనల్ వేవ్ అబ్జర్వేటర్షీని ఏర్పాటు చేయడానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

# ఖలిస్థాన్ నేత బింద్రన్‌వాలేలా కనిపించేందుకు శస్త్ర చికిత్స చేయించుకున్న అమృత్‌పాల్‌సింగ్

## నిఘా వర్గాల దర్యాప్తులో వెల్లడి

**చండీగఢ్, ఏప్రిల్ 7:** వారిస్ పంజాబ్ డ్గె చీఫ్ అమృత్‌పాల్‌సింగ్ తనను ఒకప్పటి ఖలిస్థాన్ నేత బింద్రన్‌వాలేగా ఫోకస్ చేసుకునేందుకు యత్నించాడని అతని సన్నిహితులు చెబుతున్నారు. అందుకు అనుగుణంగా తన రూపురేఖల్ని మార్చుకున్నాడని వారు పేర్కొన్నారు. 2022లో భారత్‌కు తిరిగి రావడానికి ముందు జార్జియాలో తన కంటికి ఆపరేషన్ కూడా చేయించుకున్నాడని తెలిపారు. ఇక్కడికి రావడానికి ముందు జార్జియాలోనే రెండేళ్లు ఉన్నాడని వారు తెలిపారు. జాతీయ భద్రతా చట్టం(ఎన్‌ఎస్‌ఎ) కింద అరెస్టయి, ప్రస్తుతం అస్సాంలోని దిబ్రూగఢ్ జైలులో ఉన్న అమృత్‌పాల్ అనుచరుల నుంచి నిఘావర్గాలు ఈ వివరాల్ని రాబట్టాయి. తనను బింద్రన్‌వాలే 2గా భావించి ఖలిస్థాన్ వేర్పాటువాదులంతా తన నాయకత్వం కిందికి రావాలని అమృత్‌పాల్ ఓ ప్రణాళికతోనే కార్యక్రమాలు ప్రారంభించాడని అర్థమవుతోంది. 1980లలో పంజాబ్‌లో ఖలిస్థాన్ ఉద్యమాన్ని తీవ్రస్థాయికి తీసుకెళ్లిన నేతగా బింద్రన్‌వాలేకు పేరుంది. ఓ దశలో ఖలిస్థాన్ ఉగ్రచర్యలకు పంజాబ్‌లోని సామాన్య ప్రజలు వణికిపోయిన పరిస్థితి. దాంతో, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఆపరేషన్ బ్లూస్టార్ పేరుతో భారీ సైనిక ఆపరేషన్ చేపట్టారు. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయంలో ఆశ్రయం పొందిన బింద్రన్‌వాలేసహా అతని అనుచరులు పలువురిని ఆ ఆపరేషన్‌లో సైన్యం హతమార్చింది. 1984, జూన్ 6న బింద్రన్‌వాలే హతమయ్యాడు. ఆ తర్వాత ఖలిస్థాన్ ఉద్యమం క్రమక్రమంగా సద్దుమణిగింది. ఇప్పుడు మరోసారి ఆనాటి పరిస్థితుల్ని పునరావృతం చేయాలన్న ప్రణాళికలతో అమృత్‌పాల్ ఉన్నట్లు నిఘా వర్గాలు రాబట్టిన సమాచారాన్ని బట్టి అర్థమవుతోంది. 2022 సెప్టెంబర్ 29న మోగా జిల్లాలోని రోడే గ్రామంలో(బింద్రన్‌వాలే స్వగ్రామం) జరిగిన ఓ కార్యక్రమంలో అమృత్‌పాల్‌ను వారిస్ పంజాబ్ డ్గె చీఫ్‌గా ఎన్నుకున్నారు. అనంతరం అతడు ఆనందపూర్ సాహిబ్‌లో జరిగిన అమృత్‌సెర్మనీలో బింద్రన్‌వాలేగా దుస్తులు ధరించి అందరి దృష్టినీ ఆకర్షించాడు. అమృత్‌పాల్‌ను పట్టుకునేందుకు మార్చి 18న పంజాబ్ పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌లో చిక్కినట్లే చిక్కి తప్పించుకున్నాడు. ఆరోజు నుంచి రకరకాల వేషాలు మారుస్తూ, ఓ పట్టణం నుంచి మరో పట్టణానికి మారుతూ పోలీసులు కళ్లుగప్పి తిరుగుతున్నాడు.



# పులి రెండడుగులు వెనక్కి వేసిందంటే పుష్ప వచ్చుంటాడు...



పాన్ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమా తెరకెక్కించిన చిత్రం పుష్ప.. ఈచిత్రం రికార్డుల గురించి కలెక్షన్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. పుష్ప సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులపై చూపించిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు. మైత్రీ మూవీ మేకర్స్ ఇన్ అసోసియేట్ విత్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తు న్నారు. ఈనెల 8న అల్లు అర్జున్ బర్త్‌డే సందర్భంగా రీసెంట్‌గా పుష్ప ది రూల్ చిత్రం యొక్క హంట్‌ఫర్ పుష్ప అనే కాన్సెప్ట్ వీడియోను యూనిట్ రిలీజ్ చేసింది.. పుష్ప ఏమి చేసి దుడ్డు సంపాదిస్తున్నాడో చెబుతున్నారు కానీ, సంపాదించిన దుడ్డు ఏమి చేస్తున్నాడో చెబుతున్నారా? లాంటి డైలాగులు పుష్పలోని మరో కోణాన్ని ఆవిష్కరించాయి. అడవిలో జంతువులు రెండు అడుగులు వెనక్కి వేశాయంటే పులి వచ్చింది అని అర్థం.. అదే పులి రెండు అడుగులు వెనక్కి వేసిందంటే పుష్ప వచ్చుంటాడు అని అర్థం.. అనే డైలాగ్‌తో పుష్ప క్యారెక్టర్‌ను అమాంతం ఎలివేట్ చేసి ప్రేక్షకులకు కిక్ ఇచ్చారు మేకర్స్.. హంట్ ఫర్ పుష్ప కాన్సెప్ట్ వీడియో గూస్‌బమ్స్ తెప్పించి,, సినిమాపై అంచనాలను పెంచేసింది..

# గోపీచంద్ 'రామబాణం' ఫస్ట్ సింగిల్

మాచో స్టార్ గోపీచంద్ 'రామబాణం' ప్రమోషన్ కార్యక్రమాలు ఇప్పటికే జోరుగా సాగుతున్నాయి. శ్రీవాస్ దర్శతకవనం వహించారు. ఈచిత్రం యాక్షన్ అంశాలతో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. క్యారెక్టర్ ఇంట్రడక్షన్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా శుక్రవారం రామబాణం ఫస్ట్‌సింగిల్ ఐఫోన్ లిరికల్ వీడియోను విడుదల చేశారు. మిక్కీ జేమేయర్ సంగీతం అందించారు.. అద్భుతమైన ఒకల్స్, సూపర్బ్ డ్యాన్సులు, క్లాసీ విజువల్స్‌తో ఇది మాసన యుఫోరియాను సృష్టిస్తోంది. మాస్ పాటలు రాయటంలో స్పెష లిస్ట్ అయిన కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. తెలంగాణ యాసలో ఈ పాటను రాశారు. రామ్ మిరియాల, మోహన భోగరాజు వోకల్స్‌లో కావాల్సిన ఎనర్జీ ఉంది.. గోపీచంద్, డింపుల్ హాయతి గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్‌తో ఆకట్టుకున్నారు. ఈ మాస్ డ్యూఎట్‌లో చాలా కూల్‌గా కన్పించింది రాకింగ్ కెమిస్ట్రీని పంచుకున్నారు. గోపీచంద్ స్టైలిష్ అవతార్‌లో కన్పించగా, డింపుల్ హాయతి సూపర్ హాట్‌గా కన్పించింది.. ఐఫోన్ మాస్‌ను ఆకట్టుకుంటోంది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మించగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈచిత్రంలో గోపీచంద్ పూర్తి భిన్నమైన పాత్రలో కన్పించనున్నారు. జగపతిబాబు, ఖుష్బూ ముఖ్యతారాగణంగా నటిస్తున్న ఈచిత్రంలో సచిన్ ఖేడేకర్, నాజర్, ఆలీ, రాజా రవీంద్ర, వెన్నెల కిశోర్, సప్తగిరి, కాశీ విశ్వనాథ్, సత్య, గెటప్ శ్రీను, సమీర్, తరుణ్ అరోరా తదితరులు నటిస్తున్నారు. సమ్మర్ కానుకగా మే 5న 'రామబాణం' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# 'ఎపిలో ప్రజలవద్దకు సినిమా సిఎం జగన్ లక్ష్యం'

సినిమా రిలీజైన రోజు ఇంట్లోనే ఫస్ట్‌డే ఫస్ట్‌షో చూసే అవకాశం ఎపి ఫైబర్ నెట్ కల్పింస్తోందని, ఎపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన మేరకు ప్రజల వద్దకు సినిమా తీసుకొస్తున్నామని ఎపి ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి అన్నారు. మార్మూల గ్రామాల్లో ఉన్నవారుకూడ రిలీజ్ రోజే సినిమా చూసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. శుక్రవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన మీడియా సమావేశంలో గౌతమ్‌రెడ్డి మాట్లాడారు.. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా నెట్ సేవలను ఎపిలో తక్కువ ధరకు అందిస్తున్నామని తెలిపారు.. పెద్ద హీరోలకు, నిర్మాతలకు మేం వ్యతిరేకంకాదని, సినిమాను బేస్ చేసుకుని ఫిఫ్టీ-ఫిఫ్టీ రేషియో ఉంటుందన్నారు. ఎపి ఎస్ఎఫ్ఎల్ పల్లెటూర్లలో ఎక్కువ కనెక్ట్ అయిందన్నారు. దీనివల్ల మార్మూల గ్రామాల్లో ఉన్నవారు కూడ రిలీజ్ రోజు సినిమా చూసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎపి ఎఫ్‌డిసి చైర్మన్ పోసాని కృష్ణమురళి మాట్లాడుతూ, ఏ రోజుసినిమా రిలీజ్ అవుతుందో అదేరోజు పల్లెటూరులో కూడసినిమా చూడవచ్చనే కాన్సెప్ట్ నాకు బాగా నచ్చిందన్నారు. చిరంజీవిలాంటి పెద్ద హీరో సినిమా కూడ ఫైబర్ నెట్‌లో రిలీజ్ అయితే ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎపి ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు ఆలీ మాట్లాడుతూ, ఒక నిర్మాత కష్టపడి సినిమా తీస్తే అది రిలీజ్ రోజునే పైరసీ అయిపోతుందని, ఇండస్ట్రీలో ఉన్న మనం పైరసీని ఎందుకు అరికట్టలేకపోతున్నామని అన్నారు. పెద్దలందరూ కూడ దీనిపై పోరాడాలని అన్నారు. ఫైబర్‌నెట్‌లో రిలీజ్ రోజున సినిమా చూడటం అనేది చిన్న సినిమాకు ఆక్సిజన్ లాంటిదన్నారు. చిన్న నిర్మాతలు ఫైబర్ నెట్‌లో కచ్చితంగా రిలీజ్ చేస్తారన్నారు. పెద్దనిర్మాతలు కూడ ముందుకు వస్తారని అనుకుంటున్నానని అన్నారు. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, ఎపి ప్రభుత్వం నియమించిన పోసాని, ఆలీ, జోగినాయుడు వల్ల సినిమా ఇండస్ట్రీకి మంచి జరుగుతోందన్నారు. ఫైబర్‌నెట్‌లో సినిమా రిలీజ్ అనేదిచిన్న నిర్మాతలకు సిఎం జగన్ ఇచ్చిన వరం లాంటిదన్నారు. చిన్న నిర్మాతకు అసలు థియేటర్లు ఇవ్వటం లేదన్నారు. ఎపి కల్చరల్ కమిటీ క్రియేటివ్ హెడ్ ప్రముఖ నటుడు జోగినాయుడు, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడారు.





# 'మిల్కీబ్యూటీ' హొయలు

మిల్కీబ్యూటీ తమన్నా భాటియా.. ఇటీవల సోషల్‌మీడియాలో తన అందచందాలతో రచ్చ చేస్తోంది.. గ్లామర్ షోలో ఏమాత్రం తగ్గటం లేదనే కామెంట్లు విన్పిస్తున్నాయి. ఈ స్టార్ భామ అందాల ఆరబోతతో కుర్రకారు కంటిమీద కునుకు రావటం మానేసింది.. తాజాగా ఈ బ్యూటీ ఫొటో లో సోషల్‌మీడియాలో వైరల్‌గామారాయి.. ప్రముఖ దిగ్గజ సంస్థ కోసం తమన్నా ఫొటోషూట్ చేసింది.. సింగపూర్‌లోని సెంటోసాలో అదిరిపోయే లుక్స్‌తో దర్శనమిచ్చింది. ఈ ఫొటోల్లో ఆమె జలకన్యగా ఫ్యాన్స్‌ను మురిపించింది. మల్టీ కలర్‌న అవుట్‌ఫిట్‌తో రచ్చచేసేసింది మిల్కీబ్యూటీ. కెరీర్ విషయానికొస్తే ఈభామ ప్రస్తుతం మెగాస్టార్ సరసన 'భోళాశంకర్' మూవీలో నటిస్తోంది. హిందీలో వెబ్‌సిరీస్‌లు చేస్తున్నట్టు సమాచారం.

# గ్వాలియర్ షెడ్యూల్ కంప్లీట్



యదార్ధ సంఘటనల స్ఫూర్తితో రూపొందు తున్న యాక్షన్ డ్రామా విటి 13.. అనుభవజ్ఞుడైన యాడ్ ఫిల్మ్ మేకర్, సినిమాటోగ్రాఫర్ , విఎఫ్ఎక్స్ నిపుణుడు శక్తి ప్రతాప్‌సింగ్ హాడా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతోంది.. ఈ చిత్రం నుంచి వరుణ్‌తేజ్ పాత్రను భారతీయ వైమానిక దళ పైలట్‌గా పరిచయం చేసిన వీడియో అందరిలో ఆసక్తిని పెంచింది.. ఈ సినిమాలో మాజీ మిస్ యూనివర్స్ మానుషి చిల్లర్ హీరో యిన్‌గా నటించింది. రాడార్ ఆఫీసర్‌గా ఆమె కన్పించనుంది.. తాజాగా ఈసినిమా గ్వాలియర్ షెడ్యూల్ పూర్తయింది.. ఇదే విషయాన్ని తెలియజేస్తూ వరుణ్‌తేజ్ ట్వీట్ చేశారు. విటి 13 గ్వాలియర్‌షెడ్యూల్‌ను పూర్తిచే శామని, తిరిగి బేస్‌కి వచ్చాను అన్నారు. ఈసందర్భంగా వరుణ్‌తేజ్ ఐఎఎఫ్ ఆఫీసర్‌గా కన్పించే ఫొటో పోస్ట్ చేయగా అది సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.. టైటిల్ ఖరారు కాని ఈచిత్రం దేశభక్తితో కూడుకున్న ఎడ్జ్ ఆఫ్ సీట్ ఎంటర్‌టైనర్.. భారతదేశం ఇప్పటి వరకు చూడని భీకర వైమానిక దాడుల్లో మన వీరుల పోరాటాన్ని వారు ఎదుర్కొనే సవాళ్ల ను చూపుతుంది.. శక్తిప్రతాప్ సింగ్ హాడా, అమీర్‌ఖాన్, సిద్ధార్థ్ రాజ్‌కుమార్ రాసిన ఈచిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ పిక్చర్స్‌పై సందీప్ ముద్దా భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. నందకుమార్

# ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జిలేబి'

సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు కె.విజయభాస్కర్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'జిలేబి'.. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ఆర్కే బ్యానర్‌పై ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. అంజు అశ్రాని చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్న ఈచిత్రంలో శివాని రాజశేఖర్ హీరోయిన్‌గా నటిస్తోంది. శుక్రవారం హీరో విక్టరీ వెంకటేష్ 'జిలేబి' ఫస్ట్‌లుక్ గ్లింప్స్‌ను విడుదల చేశారు ఈసంరదర్భంగా వెంకటేష్ మాట్లాడారు. ఇది నిజంగా స్వీట్ అకేషన్ అన్నారు. సినిమా కూడ జిలేబి లా స్వీట్‌గా ఉంటుందని నాకు



నమ్మకం ఉందన్నారు. విజయభాస్కర్‌గారు నాకు ఇష్టమైన డైరెక్టర్ అన్నారు. నా ఫేవరేట్ సినిమాలు నువ్వు నాకు నచ్చావ్, మల్లేశ్వరి చిత్రాలు ఆయన ఎంతో చక్కగా తీశారో మనకి తెలిసిందే అన్నారు. జిలేబి తప్పకుండా ఒక ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. నటుడిగా పరిచయం అవుతున్న కమల్‌కు ఆది దిబెస్ట్ అని అన్నారు. ఇది అందరూ చూసే సినిమా అవుతుందన్నారు. దర్శకుడు కె.విజయభాస్కర్ మాట్లాడుతూ ఇది బ్యూటిఫుల్ జర్నీ అన్నారు. టీం అంతా ఎంతో సపోర్ట్ చేసిందన్నారు. అందుకే ఇంత త్వరగా చేయగలిగామన్నారు. మణిశర్మ గారు మంచిఆల్బమ్ అందించారన్నారు. అంతా ఒక కుటుంబంలా కలిసి ఈసినిమాను తీశామన్నారు. హీరో శ్రీకమల్, శివాని, నిర్మాత రామకృష్ణ, అంజు, తదితరులు ప్రసంగించారు.



# ప్రియమైన వారితో..

వెండితెర బ్యూటీ ఆదితిరావ్ హైదరీ సోషల్‌మీడియాలో తాజాగా షేర్ చేసిన ఫొటో ఆకట్టు కుంటోంది. తన ప్రియమైన వారితో అంటూ తాను దిగిదన ఫొటోను అమ్మడు షేర్ చేయ టం ద్వారా మరోసారి సిద్ధార్థ్‌తో ప్రేమలో ఉన్నట్టు చెప్పకనే చెబుతోందని అంటున్నారు. హీరో యిన్‌గా ఆదితి రావ్ హైదరి ఈ మధ్య చాలా తక్కువగా సినిమాలు చేస్తోంది. ఇటీవల టాలీవుడ్‌కు చెందిన ఒక స్టార్ పెళ్లివేడుకలో సిద్ధార్థ్, అదితిరావ్ హైదరి చేసిన సందడి తెలిసిందే. ఈ జోడీ అక్కడున్న అందరి దృష్టికి ఆకర్షించింది కూడ.. మహాసముద్రం సినిమాలో వీరిద్దరూ కలిసి నటించిన సంగతి విదితమే..

# బర్త్‌డే స్పెషల్‌గా 'ఏజెంట్' పోస్టర్...



యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్ రెడ్డి మోస్ట్ అవైటెడ్ క్రేజీ పాన్‌ఇండియా మూవీ 'ఏజెంట్' ఫస్ట్‌లుక్, టీజర్, పాటల గ్లింప్స్‌తో అంచనాలు భారీగా నెలకొల్పింది.. ఏప్రిల్ 25న సినిమాను విడుదల చేస్తున్నట్టు శుక్రవారం ప్రకటించారు. అఖిల్ పుట్టినరోజు సందర్భంగా అల్ట్రా స్టైలిష్ లుక్ పోస్టర్ ను కూడ విడుదల చేశారు.. రిలీజ్ ప్రమోషన్స్‌ను కిక్‌స్టార్ట్ చేసిన రిలీజ్ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది.. రాబోయే రోజుల్లో చాలా ఎక్స్‌యిటింగ్ అప్‌డేట్‌లు రాబోతున్నాయి.. ఏజెంట్‌తో సమ్మర్ రేసులో అఖిల్ వచ్చారు. హాలిడేస్ సినిమాకు చాలా అడ్వాంటేజ్ కానున్నాయి.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో భారీ పేలుడు జరుగుతున్న పుడు మెషిన్ గన్ పట్టుకుని ఫెరోషియస్‌గా నడుచుకుంటూ వస్తూ అఖిల్ యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో కన్పించారు.. ఏజంట్ స్పై హై యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది. సురేందర్‌రెడ్డి మునుపెన్నడూ చూడని అవతార్ క్యారెక్టర్‌లో అఖిల్‌ను ప్రజెంట్ చేస్తున్నారు. ఈచిత్రంలో ప్రముఖ నటుడు మమ్ముట్టి కీలక పాత్రలో కన్పించనున్నారు.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈచిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ మాలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా విడుదల కానున్న ఈచిత్రానికి అజయ్ సుంకర, దీపారెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.


# సినీప్రెన్యూర్ గ్రాడ్యుయేట్స్‌కు అభినందనలు: జయేష్ రంజన్

తెలంగాణ ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా తీసుకుని స్టార్టప్ కంపెనీలకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించిన కేంద్రం టీ-హబ్.. శుక్రవారం హైదరాబాద్‌లోని టీహబ్‌లో సినీ ప్రెన్యూర్ గ్రాడ్యుయేషన్ వేడుకను నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో టీహబ్ సిఇఒ ఎం.శ్రీనివాసరావు, తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, తెలుగు సినిమాన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బసిరెడ్డి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్, సంగీత దర్శకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్, మీస్కూల్ సినీ ప్రెన్యూర్ ఫౌండర్ డైరెక్టర్ ప్రతిభ పులిజల తదితరులు పాల్గొన్నారు.. ముఖ్యఅతిథి జయేష్ రంజన్ మాట్లాడుతూ, మీ స్కూల్ ప్రోగ్రామ్ ద్వారా సినీ ప్రెన్యూర్‌లో మెంటార్‌షిప్ చేసిన వారందరికీ, డైరెక్టర్ ప్రతిభగారికి కృతజ్ఞతలు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపు నుంచి క్రియేటివ్‌గా పనిచేసే వారందరికీ మా మద్దతు ఎపుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీహబ్ సిఇఒ ఎం.శ్రీనివాసరావు, ప్రతిభ, బసిరెడ్డి, ఆర్పీపట్నాయక్, అనల్ కూర్మాచలం, సీని ప్రెన్యూర్ స్టూడెంట్ ఓ సాధియా నిర్మాత సుభాష్ కట్టా పాల్గొన్నారు.





# ఓటిటిలో 'దాస్ కా ధమ్కీ'



ప్రముఖ తెలుగుఓటిటి 'ఆహా' మరో సూపర్‌హిట్ మూవీ చేసింది.. అదే దాస్ కా ధమ్కీ. ఈచిత్రం ఏప్రిల్ 14 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానుంది.. మల్టీ టాలెంటెడ్ విశ్వక్‌సేన్ ఈచిత్రంలో హీరోగా నటించారు. వైవిధ్యమైన కథాంశాలతోపాటు తనదైన నటనతో విశ్వక్‌సేన్ యూత్‌లో, ఫ్యామిలీఆడియెన్స్‌లో మంచి క్రేజ్ ఉంది.. హీరోగి నటిస్తూనే, ఈసినిమాను ఆయన డైరెక్టు చేశారు. వన్మయే క్రియేషన్స్, విశ్వక్ సేన్స్ సినిమాస్ బ్యానర్లపై విశ్వక్‌సేన్, కరాటే రాజు ఈచిత్రాన్ని నిర్మించారు. మార్చి 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై ఈచిత్రంలో నివేదా పేతురాజ్, హైపరన ఆది, రంగస్థలం మహేష్, రావు రమేష్, రోహిణి తదితరులు నటించారు. డబ్బు కోసం ఎంతటి దారుణానికైనా ఒడిగట్టే వ్యక్తి సంజయ్ రుద్ర. పుట్టిన తర్వాత అనాథగా మారి చాలా కష్టపడి పెరిగి పెద్దైన మరోవ్యక్తి కృష్ణదాస్.. మధ్య జరిగే పోరాటమే దాస్ కా ధమ్కీ.. ఆసక్తికరమైన విషయం ఏంటంటే ఈ ఇద్దరూ ఒకేలా ఉండటం... అసలు వీరి మధ్య గొడవేంటి? ధనవంతుడు సంఘంలో పేరున్న సంజయ్ రుద్ర ఉన్నట్టుబడి కృష్ణదాస్ ను ట్రాప్ చేయాలనుకున్న విషయాలు, కథలో ఉండే ట్విస్టులు, టర్న్‌లు ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చొబెడతాయి.. అలాంటి మూమెంట్స్‌తో ఆడియెన్స్‌ను అలరించటానికి సిద్ధమైంది 'ఆహా'.. లియోన్ జేమ్స్, రామ్ మిర్యాల సంగీతం అందించారు.

# ఓటిటిలోకి వచ్చేసింది...



క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'రంగమార్తాండ'.. ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, రమ్యకృష్ణ, రాహుల్ సిప్లిగంజ్, శివాత్మిక రాజశేఖర్, అదర్శ్ బాలకృష్ణ, అనసూయ భరద్వాజ్ తదితరలు కీలకపాత్రల్లో నటించారు.. ఈ యాక్షన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ మూవీ ఇటీవల ఆడియెన్స్ ముందుకు వచ్చి పెద్ద విజయం సాధించింది.. మరాఠీ మూవీ నటసామ్రాట్ కి అధికారిక రీమేక్‌గా రూపొందిన రంగమార్తాండ చిత్రంలో ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, రమ్యకృష్ణ తమతమ పాత్రల్లో ఒదిగిపోయి కనబరిచిన అద్భుత సహజత్వ నటనకు అందరి ప్రశంసలు దక్కాయి.. శుక్రవారం నుంచి ఈ మూవీ ప్రముఖ ఓటిటి మాధ్యమం అమెజాన్ ప్రైమ్ ద్వారా బుల్లితెరప్రేక్షకులకు చేరువైంది..

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## పేదల అభ్యున్నతే వైసీపీ ధ్యేయం

-రణస్థలం ఏప్రిల్ 7 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేదల అభ్యున్నతధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రణస్థలం మండలం వైఎస్ ఎంపిపి రాయపురెడ్డి భుజంగరావు (బుజ్జి) అన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రం జెఆర్‌పురంలో చేపట్టిన జగనన్నే మా భవిష్యత్ ప్రచార కార్యక్రమానిఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంజగన్ పాలనలో అమలౌతున్న సంక్షేమ పథకాలు ఏప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో జెఆర్‌పురం సర్పంచ్ బవిరిరమణ, జెఆర్‌పురం సచివాలయం కన్వీనర్ దన్నాన సీతారాం, జెఆర్‌పురం-1 ఎంపీటీసీ ప్రతినిధి పచ్చిగుళ్ల సాయిరాం, శ్రీకాకుళం,పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు మూడు జిల్లాల వైసీపీ విద్యార్థి, సేవాదళ్ విభాగాల ఇన్‌చార్జీలు వడ్డాది పాణీకుమార్‌పిన్నింటి గౌరినాయుడు, వార్డు మెంబర్ ప్రతినిధి దన్నాన శ్రీరామ్, గృహ సారథులు దన్నాన అప్పలనాయుడు, దన్నాన సత్యనారాయణ,దన్నాన నారాయణరావు, రీసు గౌరిబాబు, వలంటీర్లు దన్నాన శ్రీదేవి, నలిరెడ్డి రాము, కె సంతోషి, నాగమణి, దేవిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే కిరణ్

రణస్థలం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



జగనన్నే మా భవిష్యత్ ప్రచార కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, స్థానిక నాయకులంతాచురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని పైడిభీమవరంలో శుక్రవారజగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి 20వ తేది వరకు జరుగనున్న జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమంపై వైసీపీ నాయకులకు పార్టీ శ్రేణులకు సచివాలయ కన్వీనర్లు, గృపసారధులకు ఎమ్మెల్యే దిశానిర్ధేశం చేశారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారితో మాట్లాడి అభిప్రాయాలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో రణస్థలం ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్‌జెడ్పీటిసీ టొంపల సీతారాం, రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల, జి.సిగడాం మండలాల ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రేపు బోరుభద్రలో ఉచిత మెగా వైద్యశిబిరం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మండలంలోని బోరుభద్ర గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గంగాధర్ క్లీనిక్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న ఈ శిబిరంలో డాక్టర్ మాతల ఆనందరావు ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు విశ్వనాథ్, చరిష్మ రోగులకు పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందిస్తారని అందులో పేర్కొన్నారు. బోరుభద్ర పరిసర గ్రామాల ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మాభవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న

హిరమండలం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మండలంలో శుక్రవారం వాడవాడలా మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం గృహసారథులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలుచే మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు అంధవరం వెంకట్ సురేష్‌ల సారథ్యంలో గొప్పగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సిఎం జగనన్న వాల్‌పోస్టర్లను ఇంటికి అంటించి వాళ్ల సెల్‌ఫోన్‌చే సిఎంకు మిస్డ్‌కాల్ ఇప్పించి సెల్‌ఫోన్‌కి సిఎం స్టిక్కర్ అంటించి జైజగన్ అంటూ నినాదాలు చేయించారు. పేద ప్రజలు సంక్షేమమే సిఎం జగన్ ధ్యేయమని మళ్లీ జగనన్నను సిఎం చేద్దామని ప్రజల చేత అనిపించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్‌లు బూర శ్రీనివాస్, పుల్లా రమణ, గృహ సారధులు, గొర్లెసురేష్, తోట రమణ, పి.శంకర్, గ్రామవాలంటీర్లు పి.స్వాతి, ఎ.శంకర్, టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సంఘానికి అంతర్గత ఆడిట్ తప్పనిసరి : ఏపిఎం

ఆమదాలవలస, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మండలంలో గల అన్ని గ్రామ సంఘాలకు మరియు స్వయంశక్తి సంఘాలకు కూడా అంతర్గత ఆడిట్ తప్పనిసరిగా చేయించుకోవాలని వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు సూచించారు. శుక్రవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత ఏడాది పనితీరు ఆధారంగా ప్రగతిలో వెనుకబడిన సిబ్బందికి పుస్తక నిర్వహణ తదితర అంశాలపై అదనపు శిక్షణ అవసరమని తెలిపారు. గ్రామస్థాయిలో కొంత మంది సిబ్బంది పనితీరును మెరుగుపర్చుకోకపోతే పర్యవసానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ప్రతి గ్రామ సంఘం వార్షిక ఆడిట్‌ను చార్టర్డ్ అకౌంటెంట్ వారిచే చేయించుకుని, జిల్లా సహకార అధికారికి సకాలంలో రిటర్న్లు సమర్పించవల్సి ఉన్నందున అందరూ అన్ని రకాల పుస్తకాలను ఆడిట్ చేయించుకోవడానికి సిద్ధపడాలని తెలిపారు. లీగల్ కంప్లైంట్స్ ఏపిఎం హరికృష్ణ గ్రామసంఘాల పుస్తకాలను వెరిఫై చేసి తగు సూచనలు చేశారు. గ్రామ సంఘాలతో పాటు, స్వయంశక్తి సంఘాలకు కూడా కమ్యూనిటీ ఆడిట్ రిసోర్స్ పర్సన్స్‌తో వెరిఫై చేయించుకుని తగు రిపోర్టులను తయారు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఓఎలతో పాటు మండల సమాఖ్య ప్రతినిధులు, అకౌంటెంట్ కళ్యాణి, క్లస్టర్ కోఆర్డినేటర్లు చంద్రరావు, రమణ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి వస్తే ఆక్రమణలు తొలగిస్తాం

ఆమదాలవలస, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆమదాలవలసలో ఇప్పటి వరకు జరిగిన దురాక్రమణలను తొలగించి ఆ స్థలాలను ప్రభుత్వ అవసరాలకు వినియోగిస్తామని తెలుగుదేశం పార్టీ లీగల్‌సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ స్పష్టం చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నాలుగేళ్లుగా పట్టణంలో దురాక్రమణలు మితిమీరిపోయాయని, అలాగే ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి బడ్డీలు ఏర్పాటు చేశారని అధికార పార్టీ అండదండలతో వారు అన్యాయాలు, దురాక్రమణలు చేసి పేదల కడుపు కొడుతున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆమదాలవలస నియోజకవర్గంలో గెలుపొందిన వెంటనే ఆక్రమణలన్నీ తొలగిస్తామని స్పష్టం చేశారు. ఆ స్థలాలు పేదవారికి అందించి మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంపొందిస్తామని వివరించారు. ఆయనతో పాటు టీడీపీ నాయకులు ఉన్నారు.

## కేన్సర్ బాధితునికి ఆర్థికసాయం

కంచిలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త




కంచిలి మండలం భిన్నల శ్రీరాంపురం గ్రామానికి చెందిన లండ యుగంధర్ గత కొద్ది నెలలుగా కేన్సర్ వ్యాధితో బాధ పడుతున్నాడు. శుక్రవారం సాలినపుట్టుగ లయన్స్ గ్రూప్ అలాగే సాలినపుట్టుగ గ్రామస్తులు తమ వంతు సాయంగా 25500 రూపాయలను ఆర్థికసాయం చేశారు.

## డీజీపురంలో మండలస్థాయి వ్యాసరచన పోటీలు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా డీజీపురం ఉన్నత పాఠశాలలో ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ ఆశయ సాధన సమితి కన్వీనర్ కామేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగం అంబేద్కర్ దార్శినికత అనే అంశంపై జరగనున్న ఈ పోటీల్లో 6 నుంచి 9 తరగతి విద్యార్థులకు అవకాశం ఉంటుందని అందులో పేర్కొన్నారు. జూనియర్, సీనియర్ విభాగంలో జరగనున్న ఈ పోటీల్లో పాల్గొనదల్చిన విద్యార్థులు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఉదయం 9.30 నుంచి 10.30 వరకు జరగనున్న ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు జ్ఞాపికలు అందిస్తామని తెలిపారు. మిగిలిన వివరాలు కోసం 9493044470 నెంబరుకు సంప్రదించాలని కోరారు.



## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

మందస, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మందస మండలం సాబకోట గ్రామ పంచాయతీలో సాబకోట, బలియాసాయి గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నేడు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం పార్టీ పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీష ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజలను కలుస్తూ జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. గిరిజనులు తమకు ఇంతకు ముందులా 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు వచ్చేవని, వ్యవసాయ రుణాలు ట్రైకార్ రుణాలు అందేవని ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అలాంటి పథకాలు రావడం లేదని వాపోయారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ మాయమాటలతో అధికారాన్ని దక్కించుకున్న జగన్మోహన్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలంతా సిద్ధం కావాలని, యువత చైతన్యం చెందాల్సిన అవసరం ఉందని, గిరిజనులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబునాయుడు గారికి ముఖ్యమంత్రిగా చేస్తేనే ఈ రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన హరికథ గానం

ఆమదాలవలస, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మండలంలోని కొత్తవలస గ్రామంలో కోదండ రామాలయం వద్ద శ్రీరామనవమి నుంచి శుక్రవారం వరకు హరికథాగానాన్ని (సంపూర్ణ రామాయణం) గ్రామస్తులు, కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిదిరోజులు పాటు హరికథాగానాన్ని నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించబడుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

## మూలపేట పోర్టు శంకుస్థాపనకు సన్నాహాలు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మూలపేటలో నిర్మాణం జరుగుతున్న పోర్టుకి సిఎం జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో విశ్వసముద్రం ఎండి జయచంద్ర, సుధీర్‌లు మూలపేట పోర్టు ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. హెలికాప్టర్‌లో వస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సభకి, సభా ప్రాంగణ స్థలం, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అలాగే శంకుస్థాపన చేసే స్థలాన్ని పరిశీలించి గుర్తించారు. మూలపేట పోర్టు శంకుస్థాపన ఏప్రిల్ 19న జరగనున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాటులో నిమగ్నమయ్యారు. అలాగే శనివారం మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, గుడివాడ అమర్‌నాథ్ మరికొందరు మంత్రులు ముఖ్యమంత్రి కార్యక్రమం ఏర్పాట్లుపై పరిశీలించడానికి మూలపేట రానున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చలమయ్య పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న అడిషనల్ ఎస్పీ

కోటబొమ్మాళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మతల్లిని అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ వాకచర్ల రాధాకృష్ణ ఆయనను దుశ్శాలువ కప్పి అమ్మవారి చిత్రపటం, ప్రసాదంను అందజేశారు. అంతకు ముందు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## సచివాలయాల పరిధిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం

మెళియాపుట్టి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలంలో జాడుపల్లి, పట్టుపురం, చాపర, మెళియాపుట్టి సచివాలయాల పరిధిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు కలిసి ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ప్రతి గడపలో పది నిమిషాలు సమయం కేటాయించి గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడాలు లబ్ధిదారులకు, ప్రజలకు వివరించాలని తెలిపారు. తర్వాత మన్నా చర్చిలో జరిగిన గుడ్‌ఫ్రైడే ఆరాధన కార్యక్రమంలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ శాంతి దూతగా యేసుక్రీస్తు వచ్చారని, అలాగే క్రీస్తు ప్రేమ గొప్ప ప్రేమ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధి పాడి అప్పారావు, వైస్ ఎంపీపీ సవర ఆదినాయుడు, ఎఎంసి మాజీ చైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు జనపరెడ్డి కన్నబాబు, పెద్దింటి చంద్రరావు, సర్పంచ్ ప్రతినిధి రేఖాన వాసు, పెద్దపద్మాపురం ఎంపీటిసి ప్రతినిధి ఉర్లానా రుషి ఎం.వి.జోసెఫ్, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు వెంకటరావు, జగన్ మరియు పలువురు పాల్గొన్నారు.

## సంఘ సేవకుల సేవలను ప్రభుత్వాలు గుర్తించాలి

సోంపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



ప్రజాప్రయోజనాలు, సంక్షేమ ఆకాంక్షతో నిరంతర సేవలతో పాటు తమ సొంత భూములను, ధనాన్ని త్యాగం చేస్తున్న సంఘ సేవకుల సేవలను ప్రభుత్వాలు, ప్రజలు గుర్తించి ప్రశంసించవల్సిన బాధ్యత ఎంతో ఉందని సంఘ సేవకురాలు, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సిఆర్‌పిఎఫ్) శ్రీకాకుళం జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సీపాన గుణవతి అన్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బుసాభద్ర గ్రామ మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి 25 సెంట్ల తన భూమిని దానం చేసిన నిరక్షరాస్యుడైన పల్లి హరిశ్చంద్రరావు (బిడ్డుస్వామి) ఆయన సతీమణి శకుంతలదంపతులకు గురువారం నాడు ఆమె పుష్పగుచ్ఛం ఇచ్చి పట్టుశాలువతో సన్మానించిన సందర్భంగా ఈ విషయం చెప్పారు. ఆయనకి చదువు లేనప్పటికి విద్య, నైతిక ప్రమాణాలు అభివృద్ధికి బుసాభద్ర గ్రామంలో పాఠశాల నిర్మాణానికి స్థలం ప్రధానంచేయడం ప్రశంసనీయమని అన్నారు. 6 సెప్టెంబర్ 2014 సంవత్సరం ఉంచిఈపాఠశాలలో 8వ తరగతి వరకు సుమారు 101 మంది విద్యార్థులు విద్యను అభ్యసించడం గమనార్హం. ఉన్నత విద్యను విస్మరిస్తున్న ఈ రోజుల్లో అక్షరం రాని హరిశ్చంద్రరావు లాంటి వారు విద్యాకాంతుల అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని డాక్టర్ గుణవతి తెలిపారు. స్వార్థప్రయోజనాలను ఆశించకుండా బిడ్డుస్వామి చేసిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని సిఆర్‌పిఎఫ్ గుర్తించి వారి దంపతులను సన్మానించినట్లు ఆమె చెప్పారు. ఆయన స్వయంఉపాధిలో అనేక మంది గిరిజన యువతకు ఉపాధి కల్పించి వారి కుటుంబాలకు వారధిగా ఉన్నారు. ఇటువంటి సామాజిక సేవాభావం గల వ్యక్తిని అధికారులు కానీ ప్రభుత్వం కాని ప్రజాప్రతినిధులు గాని గుర్తించకపోవడం పట్ల ఆమె విచారం వ్యక్తపరిచారు. మహోన్నత ఆశయాలు గల వ్యక్తులకు దక్కవల్సిన సేవా పురస్కారాలు ఎవరికి అందుతున్నాయని ఆమె అధికారులను ప్రశ్నించారు. తనను గుర్తించి సన్మానించిన డాక్టర్ గుణవతికి హరిశ్చంద్రరావు కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు ఆయన సేవలను గుర్తించి బుసాభద్ర పాఠశాలకు పల్లి హరిశ్చంద్రరావు పేరును నామకరణం చేయవల్సిందిగా గ్రామప్రజలు కోరారు. పాఠశాల విరామ సమయంలో చేసిన ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వి.లత, సిబ్బంది బి.ప్రదీప్‌రావు, బి.వెంకటేష్, జి.దివ్యభారతి, ఎం.శిరీష, బుసాభద్ర గ్రామ సర్పంచ్ బతకల విశ్వనాథం, నరసింహులు యాదవ్, మాజీ సర్పంచ్ పల్లి సదానందం, నాగేశ్వరరావు, పాఠశాల చైర్మన్ భవాని బెహరాతోపాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పార్టీకి తోడుగా నిలవాలి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

జగనన్న ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం చూసి ఆయనతో కలిసి నడవాలని గత ప్రభుత్వాలతో పోల్చి చూసుకోవాలని 2024 ప్రజాప్రభుత్వమైన వైఎస్సార్ పార్టీకి తోడుగా నిలవాలని ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యుడు దుబ్బ వెంకటరావులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలం కొత్తపల్లి గ్రామంలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సర్పంచ్ బొమ్మాళి ఇందు అధ్యక్షత వహించగా ఎంపీటీసీ పంకు లక్ష్మి రాము సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మెట్ట సింహాచలం, దుబ్బ సింహాచలం, సింగుపురం వినోద్, తర్ర రమణ, వాలంటీర్లు, గృహసారథులు, మహిళలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

పలు గ్రామాల్లో:

జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా కొత్తపేటలో సర్పంచ్ ఆర్.సావిత్రమ్మ, మండల ఉపాధ్యక్షుడు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రాజు రంజాన్‌భాయ్‌ల ఆధ్వర్యంలో అలాగే పట్టుపురం పంచాయతీ కూర్మనాథపురం గ్రామంలో సర్పంచ్ మెట్ట ఈశ్వరమ్మ, బూత్ కన్వీనర్ మెట్టసింహాచలంల ఆధ్వర్యంలో చిట్టివలస పంచాయతీలో సర్పంచ్ సంపతిరావు వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో, అలాగే కమలనాభపురం గ్రామంలో జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, అక్కురాడ సురేష్, ఎం.శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో సరియాపల్లిలో ఆ పంచాయతీ సర్పంచ్ పిట్ట భారతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

## శ్రీరాముని పట్టాభిషేకం



కంచిలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

కంచిలిలో శ్రీరాముని పట్టాభిషేకం కనుల పండువగా జరిగింది. స్థానిక రైల్వేస్టేషన్ కూడలి వద్ద రైల్వే అధికారులు, గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సీతారామాంజనేయ లక్ష్మణ విగ్రహాలకు పట్టాభిషేకం కార్యక్రమం ఘనంగా చేపట్టారు. ఈ పట్టాభిషేక కార్యక్రమంలో కంచిలితో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాముని సేవలో అశోక్:రాముని పట్టాభిషేక కార్యక్రమంలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేత కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో స్థానిక దేశం పార్టీనాయకులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం ప్రారంభం



ఆమదాలవలస, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం. ఈ నెల 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 14 రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ద్వారా నేరుగా కోటి 60లక్షలు మంది కుటుంబాలను కలిసే బృహత్కర కార్యక్రమం అన్నారు. ఇందులో భాగంగా పార్టీ నియమించిన కన్వీనర్లు, గృహసారథులు ఒక బాధ్యతగా, క్రమశిక్షణ కలిగిన సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ నాలుగు సంవత్సరాల్లో ప్రతి గడపకు వెళ్లగలుగుతున్నామంటే దానికి కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలే అని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మేనిఫెస్టోలో పొందుపర్చి దాన్ని పవిత్ర గ్రంథంగా భావించి 98 శాతం హామీలను అమలు పర్చిన ధీరుడని కొనియాడారు. వాలంటీర్ ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్ ఇచ్చేందుకు వాలంటీర్ వెళ్లినట్టే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ప్రతినెలలో రెండుసార్లు వైద్యుడు వారి గడప వద్ద వెళ్లి వైద్యాన్ని అందిస్తారని ఆయన పేర్కొన్నారు. డిబిటీ సిస్టం ద్వారా రెండు లక్షల కోట్ల రూపాయలు వివిధ పథకాల ద్వారా నేరుగా లబ్ధిదారుని ఖాతాలో జమ చేశామన్నారు. ప్రతిపక్షాలు వికృతి చేష్టలతో ముఖ్యమంత్రి చేపడుతున్న పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకుంటున్న తీరును ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని ఆయన సూచించారు. గత నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి చేపట్టిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలు పట్ల ప్రజల్లో వారి మనసుల్లో దాగి ఉన్న దృక్పథాన్ని తెలుసుకోవాలని కోరారు. పార్టీ అందజేసిన ప్రచార సామాగ్రిని ఆయా గ్రామాల్లో జెసిఎస్ కన్వీనరు, పార్టీ ముఖ్య క్యాడర్‌తో కలిసిపంపిణీ చేయాలన్నారు. సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు, స్థానిక సర్పంచ్ మరియు ఎంపీటీసీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏప్రిల్ 7వ తేదీ నుంచి సచివాలయాల పరిధిలో ఇంటింటికి జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమంను ప్రతి ఇంటి వద్ద సుమారు 15 నుంచి 20 నిమిషాలు పాటు గడపాలన్నారు. ప్రచార సందేశాన్ని వివరించి వారి మద్దతు కోరాలన్నారు. గత ప్రభుత్వం కంటే మన ప్రభుత్వ పాలనలో ప్రజలకు మరింత మంచి జరుగుతుందనే కరపత్రాన్ని చదివి, దానిని ఇంటి వారికి అందజేయాలన్నారు. ప్రజా మద్ధతు పుస్తకాలలో ఉన్న ప్రశ్నలను ఇంటి వారిని అడిగి సమాధానాలను పూరించి ఆ ఇంట్లో వారికి రశీదు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ఇంటి యజమాని అనుమతితో వారి ఫోన్ మరియు ఇంటి డోర్‌పై మొబైల్ మరియు డోర్ స్టిక్కర్లును అతికించాలన్నారు. జగనన్న పాలనకు మద్ధతు తెలిపేందుకు 8296082960 నెంబరుకు మిస్డ్‌కాల్ ఇవ్వాలని ఇంటి యజమానికి అభ్యర్థించాలన్నారు. మన కేడర్ ప్రవర్తన, ప్రజలతో వినయపూర్వకంగా మరియు ఒప్పించేలా ఉండాలన్నారు. ఏ పరిస్థితుల్లోను ఏ నివాసితోను తలపడకూడదు, వాదించకూడదు అన్నారు. ప్రతి గృహసారధికి కేటాయించిన క్లస్టర్లలో ప్రతిరోజు 10 నుంచి 15 గృహాలను సందర్శించాలన్నారు. ఈ సందర్భంగా జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 17వ వార్డు పూజారిపేటలో మా భవిష్యత్తు నువ్వే జగనన్న మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రారంభించి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించి ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలు మరియు మున్సిపాలిటీకి సంబంధించిన ఎంపీపీలు, జెడ్పీటిసిలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో 'జగనన్నే మా భవిష్యత్'




ఇచ్ఛాపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి ఈశాన్య సెంటిమెంట్ 4వ వార్డులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ప్రారంభించారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం జెసి కాలనీలో గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు, వలంటీర్లుతో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పథకాలు గురించి వివరించి మిస్డ్‌కాల్ ఇచ్చి గోడపైన, సెల్‌ఫోన్ వెనుక పైన స్టిక్కర్ అతికించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంఎల్‌సి నర్తు రామారావు, సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపిపి బోర పుష్ప, కంచిలి ఎంపిపి పైల దేవదాసురెడ్డి, వైస్‌చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, ఉప్పాడ రాజారెడ్డి, యలమంచిలి నీలయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు కాళ్ల దేవరాజు, చాట్ల తులసీదాస్‌రెడ్డి, జెసిఎస్‌కన్వీనర్ సాలిన ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

స్థానిక ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు నిర్వహించారు. యేసుక్రీస్తుకు శిలువ వేసిన దినాన్ని పురస్కరించుకుని గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ ప్రత్తి విజయ్‌కుమార్, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్, తాతాజీ, వజ్రపు వెంకటేష్, ఫాస్టర్ ప్రవీన్‌కుమార్, జోష్‌కుమార్, వీరకుమార్, లక్ష్మినారాయణ, కిరణ్‌కుమార్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇచ్ఛాపురం, కవిటి మండలాల ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం సురంగిరాజా మైదానం నుంచి ఎంపిడిఓ కార్యాలయం వరకు సన్‌ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించి బెల్లుపడ కాలనీ చర్చిలో ఉపవాస కూటములు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వైభవంగా శ్రీరామనవమి యాత్ర ఉత్సవాలు

సారవకోట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

అక్కివలస గ్రామంలో శ్రీరామ మందిరం ఆలయం 27వ వార్షికోత్సవం మరియు శ్రీరామనవమి శుభసందర్భంగా యాత్ర ఉత్సవాలు మార్చి 30వ తేదీనుంచి ఏప్రిల్ 7వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నారు. సీతారాముల కళ్యాణం, ఊరేగింపు కుంకుమపూజలు, హోమం వంటి కార్యక్రమాలు జరిగాయి. ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు 3 రోజులు సాంఘి, సాంస్కృతిక నాటక రంగ కళా ప్రదర్శనలు కళాకారులుచే ప్రదర్శింపబడతాయి. ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయం అర్చకులు పీసపాటి రామానుజాచార్యులుమరియు తన సోదరుడు రామాంజనేయులచే శాస్త్రోక్తంగా నిర్వహింపబడుతున్నాయి. భారీ అన్నదానం ప్రసాదించుచున్నారు. విద్యుత్ కాంతి అలంకరణలతో ఆలయంకు గ్రామంలో అలంకరణలతో ఉంటుంది. అంగరంగ వైభవంగా 3 రోజులు సినీ సెట్టింగులతో వినోద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమాలు గ్రామపెద్దలు, ఆలయ కమిటీ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆలయ ధర్మకర్త కీర్తిశేషులు మాజీ సర్పంచ్ హనుమంతు లింగంనాయుడు దంపతులు కుమారులు సంతోష్ దంపతులచే ఈ కార్యక్రమాలతో పాటు అక్కివలస గ్రామం శ్రీజగన్నాధసాయి భక్తి భజన మరియు భగవద్గీత, మండల గ్రామ పురజనులు వారిచే భజనలు చేస్తున్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

కంచిలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

కంచిలి మండలం సామంత రామచంద్రాపురం గ్రామానికి చెందిన పాలిన సీతారాం (39) గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దేశం కాని దేశంలో కూలిపని కోసం దుబాయ్ వెళ్లి ఉద్యోగం చేస్తున్నాడు. ఏడాదిన్నర క్రితం రిగ్గర్‌గా వెళ్లాడు. గురువారం రాత్రి స్నేహితులకుఫోన్ చేసి నిద్రపోయాడు. తెల్లవారి అయినప్పటికి లేవలేకపోవడంతో స్నేహితులు చూసినప్పటికి మృతి చెందియున్నాడు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, పెద్దకుమారుడు 6వ తరగతి, చిన్నకుమారుడు ఎల్‌కెజి చదువుతున్నారు. ఈయన మృతితో సామంత రామచంద్రాపురం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. వైస్‌ఎంపిపి పాలిన కామాక్షి, వైఎస్సార్ సీపీ నాయకుడు పాలిన చిరంజీవులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# తెలంగాణ అభివృద్ధి దిశగా సరికొత్త అధ్యాయం

## రూ.11,300 కోట్ల ప్రాజెక్టులు




### జెండా ఊపి ప్రారంభం, రైల్వేలు, రోడ్లు మరియు ఆరోగ్య రంగాలలో శంకుస్థాపనలు మరియు ప్రాజెక్టులను జాతికి అంకితం

**జెండా ఊపి ప్రారంభం**

## సికింద్రాబాదు-తిరుపతి మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్

• తిరుపతిలో వేంకటేశ్వర స్వామి వారి మందిర దర్శనానికి సౌకర్యవంతమైనది. • సికింద్రాబాద్ నుండి తిరుపతిల మధ్య ప్రస్తుత సుమారు 12 గంటల ప్రయాణాన్ని 8 గంటల 30 నిమిషాలకు తగ్గింపు • నల్గొండ, గుంటూరు, ఒంగోలు మరియు నెల్లూరులలో హాల్టులు • వారానికి ఆరు రోజులు • గంటకి 160 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని అందుకోగల సామర్థ్యం • కవచ్ పరికరంతో కూడినది (ట్రైన్ కొల్యూషన్ అవాయిడెన్స్ సిస్టమ్) • మేక్ ఇన్ ఇండియా ప్రాజెక్టు.

&

## హైదరాబాద్-సికింద్రాబాద్ జంటనగరాల ప్రాంతంలోని సబర్బన్ విభాగంలో 13 కొత్త MMTS సర్వీసులు

• సికింద్రాబాద్-మేడ్చల్ మరియు ఫలక్‌నుమా-ఉందానగర్ సబ్-అర్బన్ విభాగాల్లో తొలిసారిగా MMTS కార్యకలాపాలు ప్రారంభం • ప్రస్తుతమున్న 48 కిమీల నుండి 90 కిమీలకు MMTS సేవల నెట్‌వర్క్ పొడిగింపు • సబ్ అర్బన్ రవాణా యందు అత్యంత చవకైన మాధ్యమం • మహిళల బోగీలలో ఆన్‌బోర్డ్ CCTV ఏర్పాటుతో సురక్షితమైన ప్రయాణం • గరిష్ట సామర్థ్యం గల బోగీలు, విద్యార్థులకు, రోజువారీ ప్రయాణీకులకు మరియు మహిళలకు సౌకర్యవంతం.

**శంకుస్థాపనలు**

**సికింద్రాబాదు రైల్వే స్టేషను యొక్క పునరాభివృద్ధి**

• మల్టీ మోడల్ ఇంటిగ్రేషన్, రూఫ్ ప్లాజా, దివ్యాంగ జనులహితం, హరిత భవనం.

**NH-150C విభాగపు అక్కల్‌కోట్-కర్నూలు సెక్షన్ మధ్య 6-లేన్ల నియంత్రిత రాకపోకల జాతీయ రహదారి**

• సూరత్ మరియు చెన్నై మధ్య దూరం 280 కి.మీ. మరియు ప్రయాణ కాలం 06 గంటలు తగ్గింపు.

**NH-167N మహబూబ్‌నగర్ -చించోలి విభాగంలో వేయబడిన బాహువులను 2 లేన్ / 4 లేన్లుగా వెడల్పీకరణ**

• ఈ ప్రాంతంలో మెరుగైన సామాజిక-ఆర్థిక అభివృద్ధి, పర్యాటకానికి ప్రోత్సాహం

**NH-167 K కల్వకుర్తి-కొల్లాపూర్ విభాగంలో వేయబడిన బాహువులను 2 లేన్లుగా వెడెల్పీకరణ.**

• హైదరాబాద్ నుండి తిరుపతి, నంద్యాల నుండి చెన్నైల మధ్య 80 కిమీల దూరం తగ్గింపు మరియు ప్రయాణ సమయం తగ్గింపు.

**తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో (NH-365 BG) విభాగపు ఖమ్మం-దేవరపల్లి) సరికొత్త గ్రీన్‌ఫీల్డ్ హైవే విభాగంలో 4 లేన్ల రాకపోకల నియంత్రిత రహదారి నిర్మాణం.**

• తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతాల మధ్య మెరుగైన అనుసంధానం • హైదరాబాద్ నుండి విశాఖపట్నంల మధ్య మెరుగైన అనుసంధానం • రాజమండ్రి నుండి హైదరాబాద్‌ల మధ్య 56 కిమీ.ల దూరం తగ్గింపు.

**NH-161 B యొక్క నిజాంపేట-నారాయణపేట-బీదర్ విభాగంలో బాహువులతో సహా 2 లేన్లకు వెడెల్పీకరణ.**

• ప్రయాణీకుల రాకపోకల్లో అడ్డంకులు లేని మరియు వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఉత్పాదక సరుకుల రవాణాలో వేగవంతమైన,సౌకర్యవంతమైన రవాణా

**అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ, బీబీనగర్**

• మెడికల్ కేర్, అకడమిక్స్ & రీసెర్చ్‌ల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఎక్సలెన్స్
• తెలంగాణ ప్రజలకు సమగ్రమైన, నాణ్యత గల & సంపూర్ణమైన ఆరోగ్యసేవల అందజేత

**జాతికి అంకితం**

**సికింద్రాబాద్-మహబూబ్‌నగర్‌ల మధ్య విద్యుద్దీకరించబడిన డబ్లింగ్ రైల్వే లైను (85 కిమీ.లు)**

• సికింద్రాబాద్ నుండి చెన్నై మరియు సికింద్రాబాద్ నుండి బెంగుళూరుల మధ్య విద్యుత్ ఇంజను ద్వారా సగటు వేగంలో పెంపుదల

## నరేంద్రమోడీ

ప్రధానమంత్రి

ద్వారా

**8వ ఏప్రిల్ 2023 | పరేడ్‌గ్రౌండ్, సికింద్రాబాద్ | ఉ॥ 11.15 గం॥లు.**

**హాజరగు వారు**

| **తమిళిసై సౌందరరాజన్** | **కె.చంద్రశేఖర్ రావు** | **అశ్వినీ వైష్ణవ్** | **జి.కిషన్ రెడ్డి** |
|---|---|---|---|
| గవర్నరు<br>తెలంగాణ | ముఖ్యమంత్రి<br>తెలంగాణ | కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్‌లు మరియు శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖా మంత్రి | కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మరియు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మండలి శాఖా మంత్రి |

DD NEWS కార్యక్రమాన్ని డిడి న్యూస్‌పై ప్రత్యక్షంగా వీక్షించండి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.